
సూక్తులు

# తెలుగు జాతీయములు-1



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# తెలుఁగు జాతీయములు

## ప్రథమ భాగము

సంపాదకుఁడు :

**మధురకవి : నాళము కృష్ణరావు**

వ్యాఖ్యాతలు :

కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి

ఘట్టి లక్ష్మీనరసింహశాస్త్రి

వెల రు. 1—0—0

# తెలుఁగు జాతీయములు

అం అనిన ఢం అన నేరఁడు

ఏమియు రాని మూర్ఖుఁడు

ఓ అనిన నా రాదు అన్నట్లు

ఉ. ఉక్కట! పొట్ట చించిన నొకక్షరమైనను రాదు కుక్షిలుం
డక్కరలు గాని యమ్మనిన ఢమ్మన నేరఁడు వేదమందు
సాంగపటిష్ఠుఁడ న్నన్నివిద్యల నధీశుఁడ నేనని కాపువారిచే
ద్రెక్కులఁ గొంచు నాతఁడు సమున్నతగర్వము హత్తి
వర్తిలున్.

శుక. 2 ఆ. 96 ప.

అంకకాఁడు

చలపాది, కలహప్రియుఁడు

తే. ఎలసి యొప్రొప్పుగను వాఁడు నీక మరుఁగు
కలహములఁ గంకకాఁ డయి కాలు ద్రవ్వఁ
బాంతుబచ్చళ్ళతోఁ పొరపొరలు వెడలు
నింటిలో నేదుముల్లెయ్యి నింతుముఖకి.

అము. 5. 84

అంకాపొంకాలు

కోపము, విరోధము, తీవ్రము

క. కింకరులచేత నంతట
లంకకు వేగం దెనందినట విని యంకా
పొంకాలు దరికొనంగని
రంకుశసాహససమర్థుఁ డగు దశముఖుఁడున్.

రామాభ్యు. 7. 49

సీ. బెడిదమౌ శృంగార భీభత్సములకు నం
కాపొంకములు........

కవిసర్ప.

అంకురార్పణము

అంకుర మన మొలక. మొల కెత్తించుట.
ప్రారంభ మని భావము.
ఏవేని శుభకార్యముల జేయఁబోవు నపుడు తొల్దొల్తఁ
గావింపఁ బడు పని.

చ. హృదయము వ్రేఁ గొకింత శమియించెను జెల్వపుఁగ్రొవ్వు
పెంపునం బొదలెడు రంభకున్ సవతిపోరు గణించుట
కంకురార్పణం బిది యిటు గొంత చేసితి నపేక్షిత మంతయు
నైనయట్ల యాసుదతియ చాలు దానికి నసూయయు
నున్నది మాట లారయన్.

కళాపూ. 2. 3.

20823
23.3.73

అంగడిఁ బెట్టు

నలువురు వినునట్లు వీథిలో నెండవేయు.

బహిరంగము గావించు.

చ. తలఁపున నెంత మోహపరితాపము గల్గిన దాఁచుకొందురో
యలయిక లేక యీకరణి నంగడిఁ బెట్టుదురో వధూటులు
కువల. 3. 43

అంగరొల్లె

ఒకదినుసు భక్ష్యము

వ......... పొంగివిభంగాదులుఁ బేమనంబును బాలకా
యలుఁ జక్కిలమ్ములు మినుపచక్కిలమ్ములు మినుప
పోకలు మనోహరంబులు గారెలు బూరెలు మోదుండ
లంగరొల్లెలు మణుగుఁ బువ్వులుం బేణీలు... ... ...
హంస. 1. 105.

అంగలార్చు

దుఃఖించు, వెఁపుఁ సలచు

చ. కెళవున నాసవాలభుజగిం గని గోంగ్రణిని యంగలార్చుచున్.
ఆము. 3 ఆ.

సీ. శైవతంత్రంబులుం జెనఁచి యవ్వారల
మైకమత్యంబున కంగలార్చి
రామకథా. బాల. 7. 476

సీ. అంగలార్చిరి విచ్చి రారడిఁ బొందిరి
భ్రమసిరి పాటిరి పల్లటిలిరి
భారవి. 3. 10

అంగలార్పు

దుఃఖము

తే. కింకిరాటము, రాటమా, కింకిరాట
మా, వరాటము, నీరాటమా, వనాట
మా, తమిస్రాటమా, కవాటమా, లలాట
మా వచిఁపు మాయింపుమా యంగలార్పు.

ప్రభావత్య. 2 ఆ.

అంగవించు

ఉత్సహించు, అతిక్రమించు.

సీ. తే. అట్టి భవదీయచటులబాహాప్రతాప
విక్రమాటోపమున కంగవించి నిలువఁ
బద్మగర్భాదులకు నీఁతబంటి యనినఁ
జెరుకు మీటిన వస వల్చు శిశువు లెదురె?

జైమి. 6. 245.

గీ. నింగి నేలయు దాటింప నంగవించు
పగిది... ... ...

నైష. 7. ఆ.

సీ. ఈక్షణజితపద్మ నితని నేత్రమమున
విమతపద్మము లంగవింపఁ జాలు?

నైష. 5. ఆ.

అంచుక యించుక

ఏకొద్దియు

ఉ. ఆడదుగాని మాట లొక యించుక యించుక వీను లొగ్గి నా
యాడిన మాట లెల్ల విను నర్మిలితోఁ దను నేను జూచినం
జూడదుగాని యొండుదెసఁ జూచినఁ దానును జూచుచుండు నీ
జాడలు నాపయిం దగులు సంగతము లెందముఁ జేర్ప
నేర్పగున్.

శృం. శా. 2. 42 ప.

అంజనమున మాటలాడ నేల?

దొంగతనములు మున్నగునవి జరిగినపుడు చోరుల నెఱింగికొనుట కొకరకపు టంజనము వైతురు. ఆ అంజనమున నెవరో కనఁబడి చోరవిషయమును దేటతెల్లముగ నెఱిఁగింతురఁట. అటు లంజనము వేసి విషయ మెఱిఁగికొను సమయమున వేఱె తాను మాటలాడు టనవసరము గదా.

స్పష్టముగఁ దెలియుచున్నదాని విషయమై యుక్తులు, కుయుక్తులు, కాళియుక్తులు, ననవసరము లనుట.

ద్వి. అప్పటి నాపాటు లన్నియు మీకుఁ
జెప్పంగ నేల యీ శివునకే తెలియు
నంజనంబున మాట లాడ నేమిటికి
ముంజేతికంకణంబున కద్ద మేల?

సారం. 1. 844

అంజలి గుంజలి యార్చు

చేతులతోఁ బట్టుకొని నులిమివైచు.

వ. .........క్రుద్ధకాద్రరసముద్రుం డగు వీరభద్రుండు నరసింహు నంజలిగుంజలి యార్చి దివికి వైచువడువున పోడవుగా నెగఱవైచి.........

బసవ 4. 48

ద్వి. తొండంబు చేపట్టి త్రోఁచి రాఁ దిగిచి
యంజలి గుంజలి యార్చి మై వెంచి

భాగ. 4 స్కం.

అంట ముట్ట రాని అగ్రహారము

తాఁకుటకు, త్రొక్కుటకు రాని అగ్రహారము.
అంతు, పంతు లేక త్యజింపవలసిన విషయము.

అంటి కుంచి యాడు ప్రాయము

చిఱుతప్రాయము

ఆ. అంటి కుంచి యాడు నట్టి ప్రాయ మొకింత
నడచు నంతలోన నాదుసతులఁ
బుణ్యశీలయుతలఁ బోకార్చుకొన్నట్టి
నాకుఁ బుత్త్రు లనుట నగవు గాదె?

కళాపూ. 6. 75

అంటు సంటు

సంబంధము, పొత్తు, భేదభావము

తే. నొచ్చి చన బట్టుటకు నొక్క మచ్చుకంటి
ప్రోలఁ బఱచిన వేల నగ్గురము దాఁటెఁ
దొంటిపుట్టునఁ దన యంటు సంటువారి
మీఁది మమకారమనఁ బ్రేవ్వ నీదుకరణి.

పాండు. 5. 305.

తే. ఎలయు సీతాంశుకరములతోడ సీళ్ళు గ్రుక్కి
యంటుసంటులు పరికించి యంట్లఁ బోడిచ
గోరుముక్కల దిగదువ్వి తూరుపెత్తి
నెఱులఁ గలిగిన వేల నన్నింటి దిగిచె.

పాండు. 3. 30.

అంటు సంటు లేక యుండవచ్చు ముస్నగునవి.

అండ దండ

దిక్కు, దాపు; ప్రాఁపు.

సీ. తే. బుద్ధిమంతుఁడ నీవు మదోద్భవితమ్ము
బ్రహ్మమత మాశ్రయింపుము బహుమతమ్ము
నొంద నాదింపు మొందెద నే నోడితి నను
మొంద యను సద్గురుండెద మా కండ దండ.

శంకరవిజయ కథా......4. 10.

ఉ. మూనిమనోవిహారి! ఏరి మానకరాళిమృగార్తితుండనై
తానుసు భూష్వమత్సరనిదాఘుము సంసరణాంబు నాసర
ణ్యానిమపు కర్తి గ్రుమ్మరుచు నండయు దండయు లేక

యుంటె లక్ష్మీనరసింహా! నాకు దయసేయుము నీదుకరావ
లంబముఁ.

శ్రీవిద్యా. 3. ఆ.

అంతలపొంతలవాఁడు

పరంపరాసంబంధముగలవాఁడు

సీ. చనును బరంపరాసంబంధి యంతల
పొంతలవాఁ డంది పొందినట్టి
వాఁడనంగను.........

ఆంధ్రభాషా.

తే. అంతపొంతలదాన నటన్న నేమి
దానవారికి నీవంటిదాన నేను
గాన నీతోడి వంతుకు రా నటంచు
గర్వమును జెంది కలహింపఁ గార్య మగునె?

వేంకటే. 3. 228

ఉ. ఆపురపంచకంబు తన యంతలపొంతల యిండ్లపిండు సూ.

కతుత్థ్న. 4. 177

అంతు పంతు

తుది, మొదలు

ఈ అంతు పంతు లేని అఱవచాకిరికే జనియించితిం
గాఁబోలు.

అందని మ్రానిపండ్లకు నఱ్ఱులు సాఁచు

తన, కందక, ఎత్తుగ నున్న పండుకోసమై మెడ యెత్తి
ప్రయత్నించు.

అలభ్య మైన దానికై దేవులాడు అని భావము.

ఉ. కందిన యన్యకాంతయెడఁ గామము దర్పము నన్నుఁ
జేరరా దందని ప్రాఁనిపండునకు నఱ్ఱులు సాఁతురె ......
భాస్క. సుంద. 192

ఉ. సుందరి! రాజనందనునిఁ జూచినచూపులపజ్జఁ బోయి నా
డెందము పూవుఁదూఁపులఁ దొడింబడి మన్మథరాగ వార్ధిలోఁ
డిందె మరల్చి తెచ్చుట కడింది దురాశలఁ బొంది పొంది యే
నందనిప్రాఁనిపండ్లకును నఱ్ఱులు సాఁచెద నేమి సేయుదున్?
దశకు. 3. 131

తే. కమలనయనా చకోర రాకాసుధాంశుఁ
డైన యతఁ డేడ? నే నేడ? నని తలంప
కకట! యందని పంటికి నఱ్ఱు సాఁచెఁ
జిత్త మిటమీఁద నే నేమి సేయుదాన?
విక్ర. 1. 129

అందని ప్రాఁనిపండ్ల కాస వహించు
అందని చెట్ల పండ్ల నాసించు.

ఉ. అందనిప్రాఁనిపండులకు నాస వహించినరీతి దివ్యసం
క్రందనపట్టణద్వరదగామినిపొం దెదఁ గోరి వేడ్కమై
నిందుల కేగుదెంచుట కొంకించుక నెయ్య మెలర్ప నీజగ
త్సుందరి దా నను గవయఁ జూచునొ లేదొ కదా
సుహృద్వరా!
రసిక. 3. 14

అందని మ్రాని పండు

అలభ్య మగునది.

ఉ. అందని మ్రానిపం డని మహాత్ములు జెప్పిన ధిఃకరించి
మిమ్మందఱ ఘోరయుద్ధమున ........

పాండవవిజయము.

సీ. అతనిబింబాధరం బందని మ్రానిపం
డని విచారించె మదాలసాఖ్య

కవిరా. 3. ఆ.

ఉ. అందనిపంటి కేమిటికి నఱ్ఱు నిగిడ్చెదు విష్ణుఁ డున్న యా
కందువ చందమామగుటకల్ ......

విష్ణు 2 51

అందచందములు

చక్కఁదనము, తీరు

సీ. వర్ధిష్ణుఁడై శైశవంపుముగ్ధులు గులుకు
తనయుని యందచందములు చూచి

అనిరు 5. 91.

మ. అరవిందంబుల కందచందముల నర్ణాభ్యాస మీనోపుసుం
దర మాస్యమ్ము సితేతరచ్ఛవి వివర్ణం బయ్యె; శుష్కించెఁ
బీవర మంగ మ్మఖిలమ్ము తోఁచె భరమై భాష్యప్రబో
ధంబు; యేసరి కేమర్గతి గల్గునో యను చెదల్ సందేహా
ముదూ్భతమై.

శ్రీవిద్యా. 4. ఆ.

వ ......చేటుకును నటకుంచి లేచి తడ బడు నడుఁగు లెట్టుటో
యుల మోఁపుచు మెల్లమెల్లన నిల్లు వెడలి వెలికిం జని
మాఁగిటం దన యందచందమ్ములఁ, బడు నిడుమల నుప
లక్షించి వికవిక నగఁదొడంగెనో యన నెల్లివిరియు జల్లని
వెన్నెలనిస్తుల నల్లలోకిమ్ముల నుల్లసమ్మునఁ దేల్చి పొల్చు
జాబిల్లిం గనుంగొని.........

భద్రావత్య. 2 ఆ.

తే. నాఁనుపద్ద గల బాల యున్నింట రాను
లక్ష్మి నా పేర్మి సన్నలక్ష్మి చాని
వయసు సంపదంపదములు సర్వమ్ము వాడి
ముసుఁతపడిన సోము నుసురు నుసువ కేను.

భద్రావత్య. 1 ఆ.

ఉ. ఆఁటది నెవ్వతో వగలఁబొందను జందముఁ జూపఁ బూని
కోలుకటుము ప్రేయుఁ గవడిని లాలితదృక్స్వరళప్రభావళుల్
పాటిసెఁ గోఁగినించుకుని బాహ్యచ్ఛములం జరియింప వస్త్ర
ముల్ ధాటిగ జేయు నప్పలుక తట్టునఁ బెట్టు ఖణిల్
ఖణిల్లనన్.

హంస. 2. 13

...ఈకొమ్మలు, తీఁగలు పూసిన గుణాంగిలో నన్ను నొక
కొమ్మగా భావించినావు కాఁబోలు.....ఇట్టివానిని నా
అందచందములు, చేష్టలు, ఎట్లు వశము చేసుకొనఁగలవు?
కవిమాయ. అం 1. షే. 2. ఘం. 20,

అందిక, పొందిక

సరిపోవుట, కలుపుగోలు (సంబంధము)

చాలు, మూల అన్నట్లు.

అందిన సిగ, అందకున్నఁ గాళ్ళు

తనకు లోఁబడునట్లొనరించుకొనఁ బ్రయత్నించి యను కూలించిన జుట్టు, లేక యెదిరి గడుసరియై తన కొలందికి మీఱిన పాదము లంటి దాసోఽహ మనుట.

ఉన్నతస్థితియే ఆసించి ఎటు వీలయిన నటు ప్రవర్తించుట.

చ. శివుఁ డిటు ర మ్మటంచు దయ చేసినచోఁ దల కెక్కి తుగ్ర
వైభవమునఁ జూచు చో నడుగు పట్టితి వే మనవచ్చు నీ
గుణంబవు నవు నందినఁ సిగయు నందక యున్నను గాళ్ళు
పట్టుకొందువు హరిణాంక వేలకొలఁదుల్ గద నీనడకల్
దలంపఁగన్.

విజ. 3. 51

ఉ. కొందఱి భూతకోటి బురికొల్పుదు నం చదలించి లోగొనుం
గొందరి యింట నౌక రయి కొల్చి మతుల్ కరగించి
యిష్టుఁడౌ నందిన జుట్టు బట్టుకొను నందక యుండినఁ
గాళ్ళు బట్టు నప్పుండవిచారశీలుఁ డగు శైవమహీసుర
శేఖరుం డిలన్.

తెలుఁగునాఁడు. పే. 35

అంది పొందిన వారు

అంతల పొంతల వారు

సీ. చనును బరంపరాసంబంధి యంతల
పొంతలవాఁ డంది పొందినట్టి
వాఁ డనంగను......

ఆంధ్రభాషా.

సీ. అంది పొందిన వార లాచారపరులు సూ
బాగు గా దని బాహ్యపఱుతురొకొ?
శతకం. (కృష్ణ) 3. 43

అందె వేసిన చేయి

చేతికి తోడా తగిలింపఁబడినవాఁడు
మొనగాఁ డని యర్థము.

అందె వేయు

నేర్పు గలుగు
అష్టాంగ మైన యాయుర్వేదమునం దందె వేసిన వైద్యులను
ధర్మజ. పే. 13. పం. 20

అకటావికటము

వికావికలు, చిందరవందర, చీకాకు, తికమక, అస్తవ్యస్తము

క. అకటా! మఱుఁ జిపు డుల్లం
బకటావికటముగఁ జేసి యడలూడ్చె......
రసిక. 3 ఆ.

అకటావికటపు రాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారము,

అక్కఱగండఁడు

శ్రద్ధ గలవాఁడు

ద్వి. కోరిన ధనములు కొండు కొం డనుచు
నక్కఱగండఁ డై యప్పటప్పటికి
వెక్కసంబున నూర్లు వేలు న ప్పిచ్చి
హరిశ్చం. 2 భా. 477.

అక్కన్న మాదన్నలు

ఒకరి నొక రెడఁబాయక తోడుపడువారు.
(పూర్వము తానీషాయొద్ద మంత్రులుగ నుండిన రామదాసు మేనమామ లక్కన్నమాదన్నలు ఒకరి నొకరు సమర్థించుకొనుచు జంటఁబాయక ఒకకుత్తికగఁ నుండువారఁట.)

అక్షతలు పడు

తథాస్తని యనఁబడు (వివాహ మవు)

అక్షతలు వైచు

తథాస్తను, ఆశీర్వదించు
అందఱు తల కొక యక్షత యా వేదాంతిపై వైచిరి.
సాక్షి. పే. 135.

అక్షరాభ్యాస మొసఁగు

అక్షరములు నేర్పు, (మొదలిటినుండి నేర్పు)

సీ. ఇంపు సొంపులు గ్రుమ్మరింపు మాటల వీణ
పలుకుల కక్షరాభ్యాస మొసఁగు

అని. 2. 31

మ. అరవిందంబుల కందచందముల నక్షరాభ్యాస మొనోపు
సుందర మాస్యమ్ము సితేతరచ్ఛవి విపర్ణం బయ్యె;
శుషింపంచెఁ బీవర మంగ మ్మశులమ్మె; తోఁచె భరమై
భాష్యప్రబోధంబు; యేసరి కేదుర్గతి గల్గునో యను చెదర
సందేహ ముద్భూతమై.

శ్రీవిద్యా. 4 ఆ.

అక్షింత గింజలు పడు

పీటలపైఁ గూర్చుండియున్నపు డాశీర్వచనపు టక్షతలు
నెత్తిపైఁబడు, (వివాహాదు లగు)
ఎట్లో ఒకట్లు ఆ అక్షతగింజలు పడినవి.

అగపు తగపు

కార్యము, కరామతు (అభము, శుభము)

తే. అది విని చెలంగె మత్సతి యటుల గాదె
యల్లుఁ డని యాడుబి డ్డని యగవు తగవు
లంపకము శుభశోభన మని యి వెల్ల
సంతసముఁ జేయుఁ గన్యకాజనములకును.

దశా. (బల) ఆ. 9. పే. 289

తే. అట్టిదకదా వధూటుల కల్లుఁ డంచు
నగపు తగపు లటంచు నెయ్యంబు లంచు

సంపకము లంచు మఱి యెన్నియైనఁ గలవు
కాంక్ష లవి యుండె మీఁదటి కతలు వినుము.

కువల. 3. 65.

అగస్త్యభ్రాత

అగస్త్యభ్రాత యెవరో యాతని యూరు పే రేదియో నెందును గానరాదు.

ఊరు పేరు తెలియని కళ్ళనగాఁడు.

అగస్త్యమంత్రములు పలుకుట

(బొజ్జ నవరించుకొనుచు) జీర్ణం, జీర్ణం, వాతాపీ ! జీర్ణం అని అనుట.

సీ. కక్కుర్తి మెకిఁ యగస్త్యమంత్రము పల్కు
బొజ్జు నంటుచు నొక్క భూతనేత
తనివి తీఱినత్రేఁపు విన్ననకు నిక్కు
శతపదాల్ ద్రొక్కు నొక్కనిశాచరుండు
పలలరాసుల బువ్వంబుబంతివింపు
మించుబోడులతో నారగించువేళ.

కువల. 2. 150.

అగ్రతాంబూలము

ప్రథమతాంబూలము (శ్రైష్ఠ్యము) (మొదటిస్థానము)
...తుట్టతుదకుఁ గట్టుకొన్నదానిని బిలుచుటయైన చేత కాని చచ్చుపెద్దమ్మలతో నగ్రతాంబూలమునకు సిద్ధమయినాఁడే !

సాక్షి. 189 పే.

అగ్రతాంబూల మందికొను

మొదటి తాంబూలము పుచ్చుకొను
మిక్కిలి శ్రేష్ఠ మవు; అగ్రేసర మవు
......సంగీతశాస్త్రములో ఏపద్ధతి అగ్రతాంబూలము నందుకొనునో అది సంగీతజ్ఞుల కెఱుక. కాని, ప్రపంచము అనుకరణములలో మునిఁగి తేలుచున్నది......
కవిమాయ (భూమిక) పే iii

అగ్రహారములో తమ్మళి జోస్యము

పండితులకు బహుమానముగ నీఁబడు నూరి కగ్రహార మని పేరు. అట్టి అగ్రహారమున తంబళి జోస్యము చెప్పినట్లు.
అధికునియెదుట సల్పుఁను ప్రజ్ఞ చూపఁ బోయి పరిహాసాస్పదుఁ డగుట యని భావము.

క. ఎమ్మెలు నాముందఱనా
యమ్మకచెరా! చెల్ల వగ్రహారములోనన్
తమ్మళిజోస్యము లన్న వి
ధ మ్మిది నీవలన నాకుఁ దథ్య మ్మయ్యెన్.
రుక్మాం. 5. 88

అచటఁ బుట్టిన చిగురుకొమ్మైనఁ జేవ

అచటఁ బుట్టిన లేయిఁగుళ్ళతో నున్న కొమ్మైనను జాల సారముగలది.

అందలి ప్రతివస్తువు మిక్కిలి సారవంత మైన దని భావన

సీ. తే. అచటి వెలయాండ్రు రంభాదు లైన నారయఁ
గాసెకొంగున వారించి కడపఁగలరు
నాట్యరేఖాకళాధురంధరనిరూఢి
నచటఁ బుట్టిన చిగురుకొమ్మైనఁ జేవ.
మను. 1. 50

అచ్చట ముచ్చట

ముద్దు, మురిపెము.

అచ్చనలు

బాలాక్రీడావిశేషములు

అచ్చనలాడు = ఆటలాడు

క. వచ్చిన మానిని నెదురొ్కని
తెచ్చి యుచితరీతి నునిచి దీర్ఘతరంబై
హెచ్చిన శోకము మదిలో
నచ్చన లాడంగ ననియె నమ్మునితోడన్.
జైమిని. 1. 55

(ఇచటఁ 'గలతవారు' అని అర్థము.)

అచ్చనగండ్లు

అచ్చనకాయలంబోలు బాల క్రీడావిశేషములు.

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం బొమ్మపెండ్లిండ్లు,
గుజ్జెనగూ, ళ్ళచ్చనగండ్లు, పింపిళులు, కుచ్చీల్, గీరనం
గింజ, లోమన గుంటల్, గనుమూసిగంతనలు, కంబాలాట
లోనైన ఖేలనముల్ మీఱఁగ బోంట్లతో నలరె బాలా
రత్న మెల్లప్పుడున్.

కళాపూ. 6. 202.

సీ. పిప్పిళ్ళు త్రొక్కిళ్ళు బేడిసె తిరుగుళ్ళు
నచ్చనగండ్లు దాయాలు పొళ్ళు

హంస. 5. 155

అచ్చిక బుచ్చిక

కలుపుకోలుతనము, అభేదము; కలుపుకోలుమాటలు

క. అచ్చిక బుచ్చిక లప్పటి
మచ్చిక వెచ్చకుఁడుగామి మచ్చరములపై
యచ్చక యిచ్చిన విటుఁ గని
విచ్చిక మట సొమ్ము సుమ్ము వెలవెలఁదులకున్.

బహులా. 5. 85 వే.

ఉ. అక్కడఁ జూడ వేటి కల యచ్చిక బుచ్చిక సేయు నంచలన్.

విజయ. 3 ఆ

ద్వి. అచ్చుగాఁ దీర్తు మీ యప్పని కొన్ని
యచ్చికబుచ్చిక. లాడి పత్రములు

హరిశ్చ. (2. భా.) 638.

ఉ. చీఁకటియేనుఁగుం గెడపి చెండెడు సింగము తమ్మిమ్రోలచ్చికిన్
దాఁకు మహుంగు వాయి విటతాటము చేసిన వెజ్ఝ ప్రోఁడ
యక్కాఁకల నున్న జక్క-వల కచ్చిక బుచ్చిక చిందు వేసి బ
ల్లాఁకల వేల్పు ఱేఁడు తొలుగట్టుతుదం జెలువొందె నంతటన్.

సుదక్షి. 5. 25

అచ్చివచ్చు

అయివచ్చు, కలిసివచ్చు, మే లయివచ్చు

సీ. అచ్చివచ్చె ననంగ నై వచ్చె ననఁగ మే
లై వచ్చె ననుటయూ........

ఆంధ్రభాషా. 3. 91

సీ. తండ్రితద్దినము పెద్దలు వచ్చి చెప్పినఁ
దమ కచ్చిరా దన్న కుమతి వీఁడు

సానం. 2. 29.

అచ్చివచ్చిన భూమి అడిగెఁడే చాలును.

అచ్చు ముచ్చు

దొంగ, దొర.

సీ. తే. కూడ వచ్చిన నచ్చు ముచ్చో యెఱుంగ
కాడ రా దేల యీపాప మనెడువారు

శుక. 4. 182 ప.

ఉప్పు వోసి పెంచు

సుప్రసన్నంబి పెంచుట
(స్వేచ్ఛగా వదలి పెంచుట)

ఆ. నాఁటినుండి వెనుక నసుగు వంతయుఁ దీఱ
జాగ్రత్తఁ దిరుగ నాఁగి వెలిక
యుప్పు వెట్టి యుప్పుఁ బోసి పెంచిన
నట్టి యాలపోత యాపఁగ నలఁదు.

శ్రీరామాశ్వ. 1 ఆ.

అజగరోపవాసము

కొండచిలువ కదలక మెదలక యున్నచోటనే యుండి తనకు సమీపించిన జంతువు నాఁకొన్నప్పుడు బట్టి మ్రింగివేయును.
చూ. సకల న్యాయములు సే. 4

ఆ. కదిసి చూడ భూతకోటి బ్రహ్మస్వరూపము
మెంగ తాఁజనంబు మెట్టెడి
యజగరోపవాస మది పటిష్ఠంబు
నకట విడుచు మెట్టి నడుమను లేదు.

ప్రజ. 2. 19.

అనాగతప్రసవగోత్రములు

మీఁద సంక్రమించు ప్రేలాపు లనుటకు వచ్చువారు.
ఎంత లెక్కఁ బెట్టరాని వ్యక్తులు.

ఉ. మెచ్చి యొకింత గౌరవము మెచ్చక యుండి లఘుత్వలేశ
ముఁ దెచ్చుటకుఁ సమర్థులై కృతికిఁ గ్రియకుం గుకవిత్వ
గర్వితుల్ తచ్చరితం బుపేక్ష కుచితం బగుఁగాక నగంగ
నైన వారుచ్చి యజాగళస్తనసగోత్రులు వారల నెన్న
నేటికిఁ.

కళాపూ. 1. 7.

అటమట (రూ. అటమటము)

వంచన, దుఃఖము, అసత్యము, వ్యర్థము.

చ. కటకట! రాజచంద్ర! యిటు కర్జమె నిర్జరకన్యకామణిం
దటుకున ఘోరమారనిశితప్రదరంబులపాలుచేసి యి
చ్చటి కిటు చేరి నీవును విశంకటతాపభరాలసుండవై యట
మటఁ జెందదేల......

రసిక. 5 ఆ

క. ఇటు చూచినఁ జెలిపైఁ ద
ప్పటు చూచిన సుతునినేర మవుఁ గా దనఁగా
నెటువలె వచ్చునో మీఁదట
నటమటమో లేక నిజమొ యది యెఱుఁగముగా.

సారంగ. 2 ఆ

క. ఇటువలె వెదకియుఁ దమ్రతి
ప్పట గురువిరహితులమంత్రపఠనం బెటు ల
ట్లటమటమై పోఁజూచిన......

శామా, 6 ఆ

అటమటకాఁడు

వంచకుఁడు

రూ. అటమటీఁడు.

అటమటించు

చలించు, వంచించు, అపహరించు

వ. మెఱుఁగుతుమ్మెదవన్నె పెన్నెఱుల నటమటించు నెన్నడు
ములవిన్ను వెన్నుదన్ని ......

మను. 5 ఆ

ఆ. దండు విడిసినా రుదధియుత్తరపుఁదీర
మందు మందు లగుచు ముందు వెనుక
చూడ కటమటించి చొక్కి యన్నెలవున
నిద్ర సేసినారు నీరజాక్షి !

రామకథా. యుద్ధ. పూ. 4. 334.

తే. యతి ననుచు వేషభాషల నటమటించి
పొంచి తఱివేచి కన్నియఁ గొంచు నరిగె

విజయ. 3 ఆ.

క. తమ్ముఁడ వని ని న్నేగతి
నమ్మంగా వచ్చు నిట్లు నా కొసఁగక ర
త్న మ్మటమటించుకొంటివి
పొ మ్మిఁక నీతోడిపొత్తు పొరపొచ్చె మగుఁన్.

విష్ణుపు. 6 ఆ

అట్టిట్టు సేయు

కలఁచివైచు

సీ. త్రొక్కించి గొర్లలోఁ దోడేలు సొచ్చిన
ట్లీగబ్బి వేళ్ళ నట్టిట్టు సేయు
సారం. 1. 92

అట్టుపుట్టు

పుట్టుపూర్వోత్తరం
యావత్తు వివర మని అర్థము

అట్టుపుట్టానవాలు

పుట్టుపూర్వోత్తరం, ఆనవాళ్ళు

వ. అట్టుపుట్టానవాళ్ళతో నాగుట్టంతయు నీవే చెప్పుచుండ నేను లేదని మఱుగుపఱచుటవలన నేమిలాభము?
సౌందర్య స. 58

అట్టుడికెనట్టు

పెనముపై వేయఁబడిన యట్టు అంతయు నొక్కమాఱుగ పొక్కుచు నుడుకును. ఆమాదిరి.
ఈవార్త విని నేఁ దూరంతయు న ట్టుడికిన ట్టుడికిపోవు చున్నది.

అడపా తడపా

అపుడపుడు

ఉ పాయని మందనుండి యడపా తడపా చనుదెంచుబోయనిన్
బోయినఁ జీర చిక్కదఁట పుణ్యము లేదని మానసంబునన్
ద్రోయక హా! పరస్థలముఁ ద్రొక్కియుఁ జూచిన యేని
నాలుగేన్ గాయలు గాయ వచ్చెలువ గర్భమునం దెటు
వంటిపాపమో!

పంచ (వేం) 1. 56 పు.

అడకొత్తున నొత్తు

అడకొత్తున నిడి యొత్తఁబడిన పోక యిరువైపుల నలుగుడు పడును. అట్లే అన్ని విధముల అన్ని ముఖముల నొత్తిడి పెట్టు అని భావము.

ఉ. ఓర్వదు బంధుజాల మడకొత్తున నొత్తును మామగా, రిదే
బర్వసమాత్ర పంటఁ బగఁబట్టును బావ, మగం డటంటిమా
దుర్వ్యవహారోపభీషణతఁ దోడనె చంపఁగఁ జూచుఁ గావునన్
సర్వవిధంబులన్ సతికి జారసమాగమకాంక్ష చెల్లునే?

తారా. 3. 67

అడకొత్తులోని పోక యట్లు

అడకొత్తున నొత్తఁబడిన పోకవలె
అటు నిటు నన్నివైపుల బాధ ననుభవించుట సూచించును.

ఉ. వెట్టగ మందమారుతము వీవఁగఁ దోడనె వ్రాలెఁ బై విరుల్
మిట్టిపడంగ వీఁడెఁ దవిలెం బథికుం డడకొత్తులోని పో
కట్టుల నంచు గాలి గల యప్పుడె తూరుపుపాలఁ బట్టుకొ
న్నట్టిప్రకార మేర్పడ ననంగుఁడు నించిన తూఁపులో యనన్

సారం. 2. 166

అడపొడ

జాడ (పులుగు)

చ. కడు నుతి కెక్కినట్టి యధికంపుఁగులీనతచే సతంబు స
ద్గడల జనాధిపుల్ దగరుఁ గన్యల నిచ్చెదమంచు నెంపగే
బడిబడిఁ జెప్పి పంప నది పాటిగఁ బట్టక వారియూసుచే
నడపొడ లేక పోయె నఁట యల్పము లయ్యెఁ గులాభి
మానముల్.

కళాపూ. 7. 41

ఉ. తోడఁబడఁ బాఱి పై కుఱికి ధూర్జటికంటికడిందిమంటలో
నాడఁబొడ గానరాక తెగటాఱియుఁ గాలినయట్టి మ్రోడుఁ గ
వడి రతిలోచనాంబువులవాన నిగిర్చితి పాంథబాధకై
మడియ కనంగ! యవ్వెలఁదిమంగళసూత్రమహత్త్వ
మెట్టిదో!

మను. 3. 46

వ. తా నెక్కడ నడంగెనో కాని యడపొడ గనరాఁడు.

ప్రబోధ. 5. 2

అడవియామలకము, అంబుధిలవణము

అడవియుసిరికాయ, సముద్రపుటుప్పు కలిసినట్లు.
ఎక్కడెక్కడివారికో ఒకచో సమాగము గలుగుట.

ఆ. తడవు దినములకును ధరణీసురశ్రేష్ఠ
మాకు మీకు సంగమంబు గలిగె

నడవి మానులకును నంబుధి లవణాంబు
గూడినట్టు లయ్యె నేఁడు సూడ.

కుచే. 2. 78

లవణామలకీన్యాయ మనుట.
చూ. సంస్కృతన్యాయములు పే. 101

అడవిలోఁ గాచిన వెన్నెల

అడవిలోఁ గాచిన వెన్నెల యనుభవించి తనకు సార్థక్యము
గూర్చునా? యెవరు నుండమి ననవసరవృష్టివలె వ్యర్థమగును.
కావున నిరుపయోగ మని భావము.
వనచంద్రికాన్యాయము.
చూ. సంస్కృతన్యాయములు పే. 110

ఉ. వెన్నెల కీర్తి నొందు బలు వేఁదురు సీతాని తండ్రి యూళ్లు
టటఁ గన్నులఁ జూచియుఁ జూరిగాను కావలె నంచుఁ
నెంచెదె నూర పెక్కి న్నగరంబు లరణ్యవిఁ గాచిన వెన్నెల
సేసితమయ్యయో! విన్నును మూఁచె నిజజనకునిం గురిగూర్చిన
నెట్టి యుద్యోగమో.

ఉ. రా. 3. 116

సీ. కలయాగ నడవిలోఁ గాచిన వెన్నెల
లై నానాహారసంబు లవధిఁ బోవ

నృసిం. 2. 90

తే. యనుచు నొక్కొకింత నలిగి ధరామరుఁగాను
కువలయాక్షి! వాల్చూపుల గాంటిపెన

తోడు దప్పిన జాడ సిద్ధుండు చనినఁ
గానఁ గాచిన వెన్నెల గాదె బ్రతుకు.

సుదక్షి. 2. 74

ద్వి. చక్కని నాతండ్రి సరి నీకుఁ గలదె
నిను బాయలేనురా నీవెంట నేను
జనుదెంతు భోగంబు చాలు నాబ్రతుకు
నడవిఁ గాచిన వెన్నె లాయె......

సారంగ. 2. 579

ఉ. కామదురాపతాపతతిఁ గ్రాఁగుచుఁ జక్కని కోడెకాఁడెదఁ
వేమఱుఁ బ్రేమ ముల్లసిల వేఁడు కొనంగ ననంగసంగరో
ద్దామవిహారలీలల ముదం బొనరించి కలంచలేని యా
కామినిసోయగం బడవిఁ గాచిన వెన్నెల గాదె చూడఁగన్.

రసిక. 3. 98

తే. అడవిఁ గాసిన వెన్నెల యయ్యె నాదు
జవ్వనం బక్కుమారుతో సరసలీల
భావజోపభోగంబులఁ బడయనైతి
నీనితాంతతాపంబు నన్నేల సైచు?

మార్కం. 5. 8

అడుకులు తిన్నట్లు

అడుకులు తినునప్పుడుమాత్ర మేపాటికష్టమును లేక మధురముగ నుండి, తినినకొలఁది తిన మనసుపుట్టించును. కాని, అరుగక కడుపులోఁ గుట్టుచేసి వానివలన ననుభవింపవలసివచ్చు బాధ దేవుఁడే యెఱుఁగు.

తొల్దొల్త సుఖముగ, నుల్లాసముగ నుండి, తుదకు విషమ
ముగ పరిణమించుట అని భావము.

క. అడుకులు తిన్నట్లగునే
కడుపునఁ గుట్టెత్తినపుడు కడుఁ బఱచితి నాఁ
డొడ తెఱుఁగక పాండుసుతుల
నుడిగి మడఁగ వలసె నిప్పు డొకసాత్యకిచేన్.
భార. ద్రోణ. 4. 89

అడుగు దప్పక

అనినదాని కెదురాడక, శిరసా వహించి
లోఁబడి అని భావము.
'గీచిన గీటు దాఁటక' ఇదియు సమానభావబోధకములు.

క. పతిభక్తితోడ జరిపెడు
వ్రతములు వల దనెడునట్టి వనితలు గలరే!
పతిమాట కడుగు దప్పక
సతులకు ననుకూలబుద్ధిఁ జరియింపఁ దగున్.
రుక్మాం. 4. 79.

అడుగు బొడుగు

క్రింద, పైన
ఏమాఱుమూలనైన అని భావము.
ఇది అనుభూతశేషమును సూచించును.
అడుగు బొడు గింకేమైన దొఱకునేమో వెదకిచూడుము.

అడుగు మాలి పోవు

సమూలముగ నశించు.

తే. అనుజతనుజులుఁ జెలులు వియ్యములు నడుగు
మాలి పోదురు నీకుఁగా మనుజనాథ!
దొరకుఁ గులనాశనుం డను దూఱు మేలె
పాండవులతోడ నొడఁగూడి బ్రదుకవయ్య.
భార. ఉద్యో. 3 341.

అడుఁగులకు మడుగు లొత్తు

నడలో నడుగులు గసుగందనీక మడుగు లిడి యొత్తు.
మిక్కిలి గారాబమునఁ జూచు, విధేయతతో సేవించు,
అనువర్తించు.

సీ. రమణి! నాబాంధవరాజహంసాళి నీ
యడుగుల కేవేళ మడుగు లొత్తు
సారం. 2. 201.

క. అడుగులకు మడుగు లొత్తుచు
నుడిగంబులు చేయఁ జెలువ లున్న రటంచున్
వడ దాకి యంచ నడిచిన
వడువునఁ జెలి నడుచు మేను వడవడ వడఁకన్.
సుదక్షి 2. 98.

తే. వీడకను వార లడుగుకు మడుగు లొత్త
ఘనయశోదయు గారవమునను జూడ

గరిమ నందుండు గన్నులఁ గప్పుకొనఁగ
రాధ శోభింపఁ దగు నిళారాజవదన.

రాధి. 1. ఆ.

వ. ...ముందఱ భూభాగంబు నావరించు సమంచితరత్న నూపురపారిహార్యనిర్యాతనూతనప్రభాపటలపరంపరలచేత నడుగులకు మడుగు లొత్తుట దోఁప......

కళాపూ. 7. 69. 181 పే. పం. 5.

రూ. అడుగులకు మడుగు లొడ్డు.

వ. ...అడుగులకు మడుగు లొడ్డుచు నడుగునెడఁ బులి జున్నెనియుం దెచ్చి యిచ్చును.

పాండు. 2. 25.

అడుగనివానిదే పాపము

త న్నడిగిన ప్రతియొకవ్యక్తికిని దానము చేయు ననుట.

క. అడుగనివానిదె పాపము
పాడఁగని పద్యంబు చదివి పొగడఁగ నిడుఁ దా
నుడుగనియీవులు వలరా
నడగని నుడుగులమిటారినను వెట్టిదోకో.

బహులా. 5. 82.

అడుగుగులాము

పాదదాసుఁడు

క. రమ్మని పొమ్మని తెమ్మని
యిమ్మని కాని మ్మనంచు నేఁ గొమరుంబ్రా

యమ్మునన నానల నిడు సమ
యమ్మునన నీదృశులు నాదునడుగుగులాముల్.

భద్రావత్య. 2 ఆ.

అడుగు తప్పినచో బిడుగు తప్పును

ఒకచో నున్నపుడు సరిగ తలపైఁ బడనున్న పిడు గట నుండి యొక యడుగు తప్పినఁ దనకుఁ బ్రమాదము కలి గింపకుండునుగదా.

తలపై నున్న యరిష్ట మొకించుక యెడ గలిగిన తప్పి చను ననుట.

తే. అప్పు డాదారి గడ తేఱ నగు బ్రయత్న
మెట్లు చింతింపవలయు రాకేందువదన!
యడుగు దప్పినచోఁ దప్పుఁ బిడు గటంచు
నాడువ మును వింద వేగద పుడమిలోన.

శుక. 1. పే. 27

అడ్డగళ్లలు

అడ్డగాళ్ళు (అడ్డంకులు)

సీ. ఒకొ్కకరె ప్రసంగ మొసఁగెడుచోఁ గొంద
అడ్డగళ్లలు వల దత్రిమాని
శాస్త్రసాహిత్యములు మాకె చాల జీత
మంచు కలగూరగంప నేయకుము బాద
రాయణకవిత్వసందర్భరసము నిలుపు
మనుచు దౌవారికద్వార మపుడు దాఁటి.

బహులా. 1. 110

క. సీయడ్డగుడ్డమాటల
కీయెడఁ బని లేదు నిల్పు మెప్పటివలె నే
చేయున్నఁ గడమ రాగము
జేయుచునా మొటికె గల్గ చేడియ లెంకా?

రుక్మాం. 5. 90.

అడ్డగాలు

అడ్డగుడ్డ (అడ్డుకుమాట)

క. తల గొరిగినఁ గుఱ్ఱయొగా
గల నీ వగ నైన నీవు గొరిగెదఁ దాన్
కొల లరవము లెన్నఁ దెలిసిం
గలిగెనుఁ బోదు మని యడ్డగా లేయనుగా.

సారం. ౨. 15.

క. పనినికఁ జెలియుఁడు వేఁడొక
నికఁ జెలియుని యొంటఁ గార్యనిర్వహ మింతే
యని సకలగాత్రు లైనన్
యనిరా! యది యుండఁ జెలియ నటుగా వలయున్.

శుక. 3. ఆ. ప. 151.

అడ్డపట్టులపాప

పసు, వ నెలల పిల్లలను ఒడిలో నడ్డముగ పరుండఁబెట్టి ఎత్తుకొనుట, లాలించుట, తల్లులు చేయుచుందురు. దానిం బట్టి అడ్డపట్టులపాప యనఁ జంకలోని పసికూన యని యర్థము. దీనినే 'అడ్డాలపాప' అనియు వాడుదురు.

అడ్డపుల్లలు (అడ్డుపుల్లలు)

అడ్డుమాటలు, (అడ్డగాళ్ళు, అడ్డగట్టులు)
లేని పోని యీయడ్డుపుల్లలతో నీఁకేమి పని? యూర
కుండుము.

అడ్డవాటు

అడ్డగట్ట, అడ్డపుల్ల
అడ్డవాట్లువేసి చెఱచినం గాని నీకుఁ గునుకు పట్టదు.

అడ్డబాస

బులాకి.

అడ్డాదిడ్డులు

అక్రమములు, వ్యతిక్రమములు, తల్లక్రిందులువ్యవ
హారములు.

సీ. నిలుచుండి చంక చేతులు కట్టుకొనువాఁడె
కొలువ రా రేమంచుఁ గెలయ సాఁగె
వినయంబుతోఁ జేరి పని యేమి యనువాఁడె
యరయ కడ్డాదిడ్డు లనుప సాఁగె
తనవచోదోషము క్షమింపు మనెడువాఁడె
యే మనిన లేనివాతప్పు లెంచ సాఁగె
వినుము మహికాంత! కొండంతపనికైనఁ
బలుకు లేటికి కిల్లాకు పనుప సాఁగె.

కువల. 2. 24

అడ్డావిడ్డములు

సరిగాని తలక్రిందుమాటలు

క. సతులు సేయుదు [illegible] నాగదొర
గొ[illegible] [illegible] దప్పుగ గొట్టుచు [illegible]
వ[illegible] [illegible] గు[illegible]చు
న[illegible]ములు పలుకు[illegible].

బసవ. 6. 191

అడ్డావిడ్డము తిరుగు

ఆతని మాటలు అడ్డావిడ్డముగఁ దిరుగు

క. అడ్డావిడ్డము తిరిగెన్
[illegible] గుడ్డుగును [illegible]త్తితి .........

వేమన.

అతనిచేతులలోఁ బెంగలమ్మ గొట్టె

[illegible]

తన కనకము కరిగినప్పు డే[illegible]దులంగొట్టు [illegible]లుకునది.

సీ. [illegible] నా[illegible] [illegible]జేయు
[illegible] [illegible] నను, [illegible]ను గాక
[illegible] [illegible] గాఁగఁ [illegible] మ్మనుచుఁ గొట్టె
నతనిచేతులలోఁ బెంగలమ్మ గొట్టె.

శుక. 3 ఆ. 153 పే.

అత్తకోక తొలఁగినట్లు

అత్తకోక తొలఁగిన అత్తకు చెప్పుటకు వీలు లేదు; అట్లని ఊరకుండుటకు వీలు లేదు. లోలోన బిసికికొన వలసివచ్చును.

ఏమియు జేయ వీలు లేక లోలోనఁ దహతహపడుస్థితి.

ఆ. నక్క యురులలోనఁ జిక్కుకొన్నవితానఁ
గోరి మనము చేసికొన్న పనికిఁ
బేగులోని తీట విత మాయె ననరాదు
అత్తకోక తొలఁగి నటుల చిలుక.

రాధికా. 3. ఆ.

అత్తమీఁదఁ గన్ను లంగటిపైఁ జేతులు

చిత్తము శివునిమీఁద, భక్తి చెప్పులమీఁద అన్నట్లు ఏకోన్ముఖముగఁగాక అస్తవ్యస్తముగ నుండుట. ఒకటి యనుకొని మఱొకటి చేయుట మున్నగువానివలె. కన్ను లత్తపైఁ దగిలించి చేతులుమాత్ర మంగటిపై నుంచిన నవి యభిమత వస్తువుపైఁ బడక మఱొకదానిపైఁ బడును గదా.

ఆ. నందసుతుఁడు మున్ను నామీఁది ప్రేమచే
నొకటి సేయఁ బోయి యొకటి సేయు
అత్తమీఁదఁ గన్ను లంగటిపైఁ జేతు
లాయె ననుచుఁ దెలియ లరసి నవ్వ.

రాధి. 3. ఆ.

అదవద

గజిబిజి (కలఁగినది,) కలంత, వ్యత్యస్తము

చ. ఉదరమునన్ ధరించి ప్రసవార్థ్యవశాదనఁ గాంచి [illegible]
మానవుని [illegible] [illegible] మాత్రగభోగ బడి [illegible] మాను
గా నదవద [illegible] తల్లికిఁ బ్రియాంబా సుతుండను వృత్తి
మానసుర్మ్యఁ జగు తగ్రత్నికిఁ బ్రియురాలు మానసుసిద్ధిఁ
దలంచి మానవమా.

శౌరి. 2. 58.

తే. కీలిఁ గబళించి యాతప్పుచూలి నించి
తూలిఁ గదలించి యుగ్రగ్రహాళి నొంచి
తొండ నున్నదు ఔత్సు సింగుండునగను
నదవద నసుఁ జూడు మనవదల్ వదలి యసుఖ!

రామా. 5. ఆ.

వ. ...వాపోవనుంట తిరుగు వడి, [illegible], నుతి చెడి
మాలాపడుడినపు, నోపు దగి యొప్పునప్పుడు, యాస్పు దప్పి
యదవదప్పుడు, యంతంత నిచ్చి చరివసు, వాదుగెన సల
సల్లన, తెలఁగుపడి [illegible], [illegible] చెలాచె
దర్ద, పాడ వడంగి ప్రొన్నన నాకలనప్పుడు, [illegible]
[illegible] గని......

ఉ. హ. 1. 148

చ. అనవదప్పు [illegible] నాసనము తప్పి [illegible]...

సి్ర. 5. ఆ.

అదవదపడు

కలఁతపడు

సీ. భేతాళుఁ బురికొల్పి పృథివీశు నసిధార
నాతండుఁ దెగి కూల నదవదపడి
రామకథా. బాల. 7. 476.

అదను పదను

తగు తరుణము

తే. అదనుపదనునె కూర్చి మాయప్పు దీర్చి
పొమ్ము నీ వన్నఁ బోమె యీపోరు మాని
హరి. 4. 37.

అదురు బెదురు

జడుపు, గిడుపు

అదురుగుండె, పిక్కబెదురు

భయము, పాఱుఁబోతుతనము

ఆ. అంటి పొడిచి పోటుఁ గంటు వెంబడి దూరు
వీరవరులు పురుషకారపరులు
మేర మీఱుఁ సంఖ్య మెఱయుదు రవ్వీట
నదురుగుండె పిక్కబెదురు లేక
రంగా. 1. 13 పే.

అదుపు ఆజ్ఞ

నియమింపు

అనుపు, ఆజ్ఞ లేక ఆకతాయివై తిరుగు నీవా బాగు పడునది?

**అద్దములో నీడ కాసపడు**

యథార్థమైన వస్తువును ద్యజించి అయథార్థ మవు వస్తువుపైఁ దవులము గొను.
కలిగినదాని వదలి లేనిదానికి దేవురించు

ఉ. ముద్దియ ముద్దురాల్ వెసుక ముందట నొండొక కీడు
వేదనం బెద్దల కెల్లఁ బాట సయి పెట్టినపీటన యుండనైతి
నా బుద్ధులు తప్పె నేమిటికిఁ బోయిన నీళ్ళకుఁ గట్ట వెట్టి
నీయద్దములోని నీడ కెటు లాసపడం బాసఁగుం దలోదరీ!
ఉ. హ. 5. 157.

**అద్దములోని ముడుపు**

తనకుఁ గలిగిన యదృష్టము తొలఁగుటకుఁగాను దేవునకు మ్రొక్కుకొని తత్ప్రమాణముగ గట్టఁబడు వస్తువు ముడుపనఁబడును. అది వస్తురూపముగ నుండ నొప్పు. కాని అద్దములోఁ గట్టఁబడిన ప్రతిబింబము వెంటనె తొలఁగి మాపఱుఁగదా.

హుళక్కి, ఏమియు లే దనుట.

**అద్దమరేయి**

అర్ధరాత్రి

సీ. నడిరేయి యనఁగఁ గాందారి మాందారిప్రొ
ద్దన సరిప్రొద్దన నద్దమరేయి
యన నిశీధాఖ్య దగు......

ఆంధ్రభాషా. 1. 94.

ఉ. అద్దమరేయిదాఁక పొల మారసి మారశిలీముఖాహతిన్
నిద్దురఁ గాచియున్న మగనిన్ జగనీలిపిసాళిజంత యు
మ్ముద్దియ సేవ సేయ దొరక ముచ్చట యాడదు మూఁగ
బోలె నేసుద్దియు లేక కన్మొగిచి చూచు మనోగతిఁ
దోఁచు చెల్వనిన్.

పాండు. 3. 71.

సీ. అద్దమరేప్రొద్దు ప్రొద్దు దీండ్రింపించఁ
గుందేటికొదమకుఁ గొమ్ము సూప......

సుదక్షి. 4. 25.

చ. అడుగఁగఁ బీడరాక బలు నంగదమైఁ గడుఁ గ్రుస్సి యూతఁ
డీ వసువున రక్కసుఁ ద్రోడరి వారక యద్దమరేయి వొచ్చె..

రామకథా. యుద్ధ. పూ. 4. 376.

అద్దు, పద్దు

హద్దునుండి వాడుకగా వెలువడిన రూపము అద్దు.
నియమితపరిమాణములో నుండునది.
దానినిబట్టియే ఈగుడ్డ అద్దు రూపాయి యనుట.
కావున — పెద్ద, చిన్న, భేదము లేక అనవచ్చును, అన
రాదు అనునియమము, అవధి, హద్దు.
అద్దు పద్దు లేక నోరట్లు పాఱవైచికొనెదవేల ?

అట్టు, ముట్టు

ముద్దు, మురిపెము

క. పిన్నా ద్వేలిఁగిన ప్రాఁజనావ్రుల
ముద్దియలకు నద్దముద్దు ముదు వాసఁగెనువాఁ
డద్దిర! తలిసింద్రుల కేలు
ముద్దాలు చూపంగఁ దాడిర మోహముఁ బెనుపఁగా.

రామకథా. బాల. 5. 353

ఆ. అద్దు ముద్దు మీఱ నూడది మగఁ డంచు
గూడి మాడి యూప జూడఁ దలఁచి
బలిమి వింటఁ బట్టి మగఁ గొన్నచందానఁ
బెండ్లి చేసి నేన బేల నైతి.

రాధ. 3 ఆ.

అప్పైవము

చాడి స్తపు

అసఁగి, పెసఁగి

కలసి మెలసి యుండి

తే. వనిమిటియు నీవు నపుడు నసఁగి పెసఁగి
మసగువ! నామీఁది వల్లంబు మఱువకమ్మ

రాజశే. 3. 134.

తే. అనితంబిని మక్కువ నసఁగి పెనఁగి
యింపు పెంపిరివోవ న న్నేలికొనఁగఁ
దలఁచి పొందిన నది జన్మఫలము గాదె
యనుచు వలరాజుబారికి నగ్గమయ్యె.

భార. విరా. 2. 87.

సీ. తే. అరమరలు లేని కూరిమి నసఁగి పెనఁగి
కొదలు దీఱని కోర్కులఁ గూడిమాడి
కపట మెఱుఁగని మమతలఁ గలసిమెలసి
యున్న విభుడిట్లు సేయునే యోలతాంగి ?

పారి. 1. 94.

వ. ...ఒక్కనాఁ డేనునుం గామమంజరియునుం బ్రేమం జరింపఁ గలసి మెలసి కూడిమాడి పొంది పెనంగి యసఁగి పెనఁగి చొక్కి డక్కి యుండి...............

క్రీడాభి. 1. 58

అనాఘ్రాతపుష్పము

వాసనజూడనిపూవు
అననుభూతము. (అదివఱ కెక్కడను నలుగుడువడనిది.)
"అనాఘ్రాతం పుష్పం కిసలయ మలూనం కరరుహైః"

కాళిదాసీయశాకుంతలమ్.

మ. సుముఖాంతఃకరణంబు మత్సరము నౌత్సుక్యంబునుం బాసి
శాతమనీదర్పణదీప్తిఁ జెన్నుగఁ దదంతర్లగ్నమై యాదిత

త్త్వము దీపింపఁ దపం బొనర్చు జటిల వ్యాఘ్రుం బనాఘ్రాత
పుష్పము చాందం బగు మేన సూన నియమభ్రాష్ట్రాగ్నిఁ
దగ్గించుచున్.

పాండు. 5. 186

అనుము, మినుము

కిమ్మనఁ గూడ మాసనుగ్ర వహించుట
అనుము మినుము లేదు.

అనుపు దప్పు

పస చెడు

సీ. అనుపు దప్పిరి నొచ్చి గలసి రాపద నొంది
గనవడ్డిరి చీకాకుపడిరి
యూఁగలార్చిరి విచ్చి యాగడిఁ బొందిరి
బ్రమసిరి పాలిరి పల్లటిలిరి

హరవి. 3. 10

వ. ...వాహినులు చిక్కువడి చిందఱవందరై, మతి చెడి మూర్ఛామూర్ఛితులై, యేపు దెగి యుసురుసురై, యనువు దప్పి యుదవడ్డులు, యూఁతగంత విచ్చి యరవరలై........

ఉ. హ. 1. 148

అన్నదమ్ములగు

ఒకేరకముగనుండునవి (వారు) యగు

సీ. క్రేఁగంటిచూపున గిఱికొన్న సన్న గే
దంగి ఱేకుల కన్న దమ్మ్మ లగుచు
ఉ. హ. 1. 151.

అన్నమో రామచంద్రా యను

దారిద్ర్యము ననుభవించుచు క్షుధాతురులయి గోలెత్తు నపుడిది యూఁతగఁ బ్రయోగింపఁబడును.

దారిద్ర్యంబు తట్టుముట్టాడ, అన్నమో రామచంద్రా యనుచు .........

ధర్మజ. 6పు. 2 పం.

అన్నెము పున్నెము

అన్యాయము, న్యాయము; మంచి, చెడ్డ; పుణ్యము, పాపము.

సీ. ఎవ్వరిమన మెవ్వఁ డెఱుఁగు నన్నెము పున్నె
మును దేవుఁడె యెఱుంగు ననెడువారు
సారం. 3. 82.

ఉ. ఉన్నది యున్నయట్లు మధురోక్తులఁ జెప్పిన కబ్బ మెప్పుడున్
బన్నము నొంద దందఱును బాగని మెత్తురు, లేనిపోని దం
ధన్నలు కొన్ని పన్నుక కతల్ వెద బెట్టిన నేమి యన్నెమో
పున్నెమ, పూరుషార్థమ బుభుక్షువు సేసిన బ్రాహ్మణార్థమో?
తెలుఁగునాడు పే. 2

...ఇంతకు ప్రారబ్ధ మెవరికిని తప్పదు. రావలసిన వేరు వచ్చినదిగదా! పున్నెమో, అన్నెమో, అనుభవించి తీరవలెను.

కవిమాయ అం. 3. పే. 49

అన్ని యున్న విస్తరి

నిండుగ శాకపాకాదులు వడ్డింపఁబడిన విస్తరి గాలి కెగురక యణగిమణగి యుండును.

ఎగురుపాటు లేక అణగియుండువాఁడు.

అప్పు సప్పులు

ఋణఫణములు

సీ. అప్పుసప్పులు చేసి యడిగిన నియ్యక

బహుఋణంబుల పాలు పడెను వీఁడు

సానందో. 2. 32 పే.

ఉ. లేవడిమీఁద బానిసలు లేనికతంబున నూరకుండినం

బోవమి నప్పుసప్పులకుఁ బోవుట వేఱుగఁ దోచెనేమొకో.

శుక. 2. 88 పు.

అబ్బగాఁడు

(రూ. అబ్బకాఁడు) మూఢుఁడు

క. అని చింద రేగిన ట్లు

చ్చినఁటి ధరాసురుఁడు చెంతఁ జేపడినవిధిఁ

మునిగాలఁ దన్ని చనుగతి

ఘనజఘనం బాసి యబ్బగాఁడుగఁ బోయెన్.

పంచ. (వేం.) 4. 169

అభ్రపుష్పము

గగనకుసుమము
శూన్య మని భావము.
చూ. గగనకుసుమన్యాయము.
సంస్కృతన్యాయములు పే. 18

ఉ. పాపదురాపరూప మగు పద్మసమాహ్వయ తీర్థమాళి నీ
రే పురుషుండు గ్రోలు నొక యించుక యెన్నఁడునేని వాని
కిఁ బాపము లభ్రపుష్పములు, బంధనముల్ శశశాబ
శృంగముల్, తాపవికారముల్ మరుజలంబులు, పుట్టువు
లశ్మతైలముల్.

పాండు. 5. 72.

సీ. ఆ. కలలు కల్ల లయ్యెఁ, దలఁపు లభ్రసుమమ్ము
వలపు లయ్యెఁ, గానివావియయ్యెఁ
గోర్కులెల్లఁ, జెల్లెఁ గూఁకటివ్రేళ్ళతో
జీవనద్రుమమ్ము దేవదేవ !

వ్యాఖ్యాతలచాటువులు.

అమ్మచెల్ల

ఔర! (సంభ్రమాశ్చర్యసూచకము)

ఆ. అమ్మచెల్ల యిట్టు లనకుము గొండలు
లోనుగాఁగఁ బవనుచే నసాస్త
మహిమ ... ...........

భార. శాం. 3. 387

**అమ్మకచెల్ల**

అమ్మచెల్ల

ఉ. అమ్మకచెల్ల! నాహృదయ మమ్మక చెల్లదు వీని కియ్యెడన్
విజ. ఆ. 1

ఉ. అమ్మకచెల్ల!యుల్లమున నంగన యెవ్వతెయున్ రవంతయున్
నమ్మఁగ నొప్ప దెప్పుడు ననామకులం బురుషగ్రహమ్ములన్
నమ్మనుబో, లబో యని యనారతమున్ వగ మీఱి వారి
వాక్యమ్ముల పేటింగలమునందున బూఱియ కాక తక్కు నే?
భద్రావత్యా. 2 ఆ.

ఉ ......కిమ్మనిమ మోము గిరిక్రేఁపులు మూఁపులు కాను
గానరా దమ్మకచెల్ల ! వానివికచాంబకముల్ శతపత్రి
ఖైత్రముల్.

మను. 3. 6

అమ్మను బట్టి వసంతము జిమ్మినట్టు

బావమఱఁదులవావి గలచోట వసంతములాడుట జెల్లుఁ
గాని మాతృస్థానమున నట్టివి కూడనివి, పాపఫలప్రదములు.
కూడనితావునఁ బ్రవర్తించుట అని భావము.

క. కమ్మని తేనెలు జడిగొన
నమ్మల నిటు నింతురయ్య యజ్ఞాలయపై
నమ్మనుబట్టి వసంతముఁ
జిమ్మెద మను పలుకు నిజము చేసి మనోజా!
లక్ష్మీవి. 4 68

దీనినే మఱొకరకమున అవ్వను బట్టి వసంతము లాడుట అందురు. అపుడు తనకన్న పెద్దలయెడ తగనట్లు ప్రవర్తించి అగౌరవించుట అని భావము.

అమ్మయ్య

మిక్కిలి శ్రమచేసి అలసి యున్నపుడుగాని, ఏదేని యొక పని చేసి అది ఫలించినవెనుకఁగాని, తాఁ దనుమనశ్శాన్తి నొందునపు డుపయోగింపఁబడు పదము.

"అమ్మయ్యా! ఇప్పటికి గట్టెక్కినట్టే."

కవిమాయ. అం. 1. పే 20. పం. 22

అమ్మలక్కలు

వరుసకు అమ్మ, అక్క అని పరస్పరము పిలుచుకొనుచు నుండుస్త్రీలు.

ఇరుగు పొరుగున అమ్మలక్కలు జేరి మొగమోటము పెట్టి అడిగిన తప్పించుకొనలేక ఆమె సర్వము వారలతో చెప్పివైచెను............

కవిమాయ. అం. 4. పే. 65. పం. 7.

అయిదు పది సేయు

నమస్కరించు, ముందడుగు వెనుక వేయు

తే అయిదు పది చేసె నన ముందరడుగు వెనుకఁ
బెట్టె ననుటకుఁ బేరుగా వెలయుచుండు.

ఆంధ్రభాషా. 3. 105

అయ్యవారులగారి నట్టిల్లు

ఏదినమున కాదినము సంపాదించుకొనవలసియుండుచుగాన అయ్యవారినట్టి ల్లెప్పుడు చూచినను శూన్యముగనే యుండునట.

ఏమియు లేక శూన్యముగ నుండునది.

అయ్యవారులగారి నట్టిల్లువలె మీ యంగీకము లట్లు వట్టివై యున్న వేమి?

సాక్షి. 91 పే.

అరణ్యరోదనము

అడవిలో నేడ్చు నేడ్పునకుఁ బ్రయోజనమేమి? అర్చు వారా? తీర్చువారా అచ్చట?

దిక్కులేనితనము, నిష్ప్రయోజనము.

ఉ. తేరు హుటాహుటిం గదివి దృష్టి కగోచరమై యయోధ్య కుం జేరె నరణ్యరోదనము చేయుచు నమ్మిథిలేశపుత్త్రి మూర్ఛారభసంబునన్ ధరణి వ్రాలె మృగావలితో నుపాంతకాసారవిహంగముల్ తమ్ముపచారవిధుల్ ప్రకటించుచుండఁగన్

జైమి. 6. 77

వ. అని యనేకప్రకారంబులం బ్రలాపించి తనయరణ్యరోదనమునకు నొండు గతి లేకునికిం జేసి తన్నుం దా నుపశమించుకొని,

భోజ. 5. 56

చూ. అరణ్యరుదితన్యాయము
సంస్కృతన్యాయములు. పే. 6

అరటిపం డొలిచి చేతికిచ్చినట్లు

ఒలిచి చేతనిడిన కదళి ననుభవించుట మిక్కిలి సులభము గదా.

సులభగ్రాహ్య మగునట్లు.

పైచిక్కు లెడలించి యంతరార్థము విస్పష్టముగఁ దెలియ వచ్చునట్లు.

చ. పలుకఁ దలంప దవ్వులగు భారతరామకథార్థముల్ విభా
సిలఁగ నరంటిపం డొలిచి చేతికి నిచ్చిన రీతి నాంధ్రవా
క్సులలితశక్తి నందఱకు సుప్రథితంబులు సేసినట్టి ధన్యుల
నుతియింతు నన్నయబుధోత్తముఁ దిక్కన నెఱ్ఱసత్కవిన్.
కళాపూ. 1. 6.

అరదేశి, పరదేశి

అతిథి, అభ్యాగతులు మున్నగువారు.

అరవరలు

శుష్కము, సన్నము

క. విరహాగ్నివలన దేహము
లరవరలై హస్తభూషణావళు లెల్లన్
హారిఁ గోరి జాఱిపడఁగా
నరుదుగ నొకచోటఁ గూడి యందఱు దమలోన్.
విష్ణుపు. 7 ఆ.

25082
29.3.73



వ......వాహనులు చిక్కువడి చిందఱవందరలై, మతి చెడి మల్లామడియై, సోపుఁదెగి యవురుసవురై, యనువు దప్పి యదవదరమై, యంతంత విచ్చి యరవరలై, పాఱలేక పలపలనై, వెఱఁగుపడి వెల్లవెల్లనై .........

ఉ. హ. 1. 148

క. పరుసనైన యెండ మెండున
సరవగలై హాయి లేక యలజడి పడఁగా

కువ. 1. 101

అరిగాఁపులు

కప్పము గట్టువారు (సామంతులు)

సీ. వైదేహపాంచాలాదివసుధేశు లెవ్వాని
కడిమిసొంపున నరిగాఁపు లైరి.

భార. స్త్రీ. 2. 178

ఉ. చతురంభోధిపరీతమైనధరణీచక్రంబు శాసించి భూ
పతివర్గం బరిగాఁపులై కొలువ సేవాసక్తసురాజేంద్రమా
ళితలాలంకృతరత్నదీధితిసరోలీనుండవై యొప్పు నీ
స్థితి యీరీతిగ నేఁటికిం బరిణమించెంగాదె దుర్యోధనా!

పాండవవిజయము.

అరువు తెరువు

దోవ, డొంక; దిక్కు, మొక్కు

సీ. ఉభయభారతికి సహుత్తరం బిడనినాఁ
డద్వైతమత మిల నరుపు తెరువు
లేనిదై పోవదే......

శంకరవిజయకథా. 4. 44

అఱకాళ్ళకు నఱచేతు లొగ్గు

అతివిధేయతతో మెలఁగు, గారాబమునఁ బెనుచు.

తే. చెమరు నెత్తురు నవు బంధుసమితి కరముఁ
బ్రీతి నఱకాళులకు నఱచేతు లొగ్గ
నునికి యెక్కడ నీక్రూరదనుజుబారి
కగ్గమై వచ్చు టెక్కడ నకట! విధియు

నిర్వ. రా. 5. 104

సీ. అతిభక్తి నఱకాళ్ళ కఱచేతు లొగ్గడి
యత్త లేగతి నిర్దయాత్మ లైరి

పద్మపు. 9. 17

అఱగాలఁ గన్ను వచ్చినట్లు

అఱకాలిలోఁ గన్నున్న నెంత యంధకారముననైనఁ ద్రోవ గుర్తెఱిఁగి యెట్టివస్తువునైనఁ గాలే కనుఁగొని తనకార్యము చక్కగ చక్కఁబెట్టుకొనఁ గలదు.

చెదరక సరిగ గమ్యస్థానమును చేర నరుగుట నిది సూచించును.

సీ. తే. చెదర కఱకాలఁ గన్ను వచ్చిన విధాన
నాథసంకేతముల కేఁగు నడికిరేలు
కాయసంభవబాధాసహాయ మగుచు
స్వైరిణీకోటి నిర్భయస్వైరధాటి.

పాండు. 4. 28

అఱకాల ముల్లు గ్రొనక

మెత్తని అఱకాలిలో ముల్లైన గ్రుచ్చుకొనక
నిరపాయముగ, నిరాటంకముగ అని భావము.

క. అఱకాల ముల్లు గ్రొన కిటుఁ
దిరిగి రఘుస్వామి యేఁగుదెంచుఁ మదిలోఁ
దరుణీ! వెఱవకు విపినాం
తరమున నిను విడిచి పోకఁ దగ దిఁక నాకుఁ.

రామాభ్యు. 5. 172

అఱకాలఁ బెట్టి నేల రాయు

అఱకాలిక్రింద వైచికొని మట్టిలోఁ గలిసిపోవునట్లు రాచివైచు.
సమూలముగ రూపు మాయునట్లు చేయు.

తే. కాని పదరకు మిఁకమీఁద దాని మోము
గనఁగవ ద్దని శౌరినిఁ గట్టిపెట్టి
బింకములు కూల నఱకాలఁ బెట్టి నేల
రాచకున్నను నాపేరు రాధ గాదు.

రాధి. 3 ఆ.

**అఱకాలిమంట నడునెత్తి కెక్కు**

కోప మతిశయించు

చ. ముని యెదు రౌనొ యంచు సురముఖ్యుఁడు భీతిని బోవు
నంతలో ఘనఘుని గౌతముం గనియె నక్షిపదుండును వేష
ధారి నింద్రునిగ నెఱింగి యిట్టు లను రోషసముజ్జ్వలి
తాక్షుఁ డౌటఁ జెందిన యఱకాలిమంట నడునెత్తికి
నెక్క ఘటఘటంబునన్.

దశా. రామా. 288 పే.

**అఱచేతి యుసిరికాయ**

అఱచేతిలో నుంచఁబడిన యుసిరికాయ తా గ్రహింపనగునవై పస్పష్టముగఁ దెలియవచ్చును. అర్థే—స్పష్టముగ ననుట.

చూ. హస్తామలకన్యాయము, కరతలామలకన్యాయము.
సంస్కృతన్యాయములు పే. 186. పే. 13
సంపగిమన్న శత. 7

**అఱచేతిలో వైకుంఠము చూపినట్లు**

చాల అందుబాటులో, దగ్గఱగా, చాల తేలికగా.

**అఱచేతి నిమ్మపండువలె**

అఱచేతిలో నిమ్మపండు ముడుచుకొనుట మిక్కిలి సుకరము అర్థే.—తనలో నిముడ్చుకొని వికారము లేక అనుట,

మ. ఖరభానుప్రియసూనుఁ డిప్పుడు నినుం గారించునేకా, విభుం
డఱచేఁ గోపలి నిమ్మపంటివలె నత్యాసక్తి మన్నింప సౌ
ఖ్యరస్యైకస్థితి నుండి కావరమునం గన్గాన కాపత్పరం
పర రాఁ ద్రొక్కెదవేల యో విధి దరింపన్ నీతరంబే మహిన్

సారం. 2. 111

అఱచేతఁ బ్రాణము లిడుకొను

ప్రాణములు బిగఁబట్టుకొను

క. వెఱచెదిం గురుధరణీపతి
యఱచేతం బ్రాణములుగ నభియాతిబలం
బులు నిఁ దెగువ నుందటఁ బెన్
గొలుచుట చిత్తమునఁ బెట్టుకొని విహరించెన్.

భార. స్త్రీప. 2 ఆ.

అఱచేతఁ బండ్లు వచ్చు

అఱచేతిలో పండ్లు వచ్చునా ? రావు.
అంత శక్తి వచ్చు అని భావము.

క. అలుపు లుడిగి ప్రౌఢ ప్రౌఢ నీ
యఱచేతం బండ్లు వచ్చినప్పుడు మమ్మున్
గెలిచెదవు గాని తగునెడ
ములుగుఱుసు మది యెట్టిదైవములు వినియెడినో.

కళాపూ. 3. 218

క. బఱ పన్ని తప్పుచేతలఁ
బాలిక యుప్పు పోసినట్టి పాలఁతుకఁ దే నీ

యఱచేతఁ బండ్లు వచ్చినఁ
గఱకువు గాకిక్షుకార్ముకప్రతిపత్తీ!
నిరం. 3. 32

అఱచేతి మాణిక్యము

అఱచేతి యుసిరికాయవలెనే అఱచేతి మాణిక్యము సయితము సుస్పష్టముగ నుండును.

సుస్పష్టమైన దనుట.

సీ. శీతాంశుధరుఁ డఱచేతి మాణిక్యంబు
కద్రూజకటకుండు గాదె కొలుచు
శృం. శా. 4. పే. 82

అఱవ చాకిరి

అఱవలు చేయు చాకిరికి అంతు పంతు చాలు మూల యుండదఁట.

అంతు పంతు లేని యీ అఱవచాకిరికే జనించితిం గాఁబోలు.

అఱవయేతుపు

అఱవలు డబ్బు కాసించి తమ కేలాటి సంబంధము లేని శీనులఁగలం గుఱించి తెచ్చికోలుకుళ్ళమున నేస్తురఁట.

సంబంధము లేనిచోట సంబంధము తెచ్చిపెట్టుకొని వ్యవహరించుట.

అఱ్ఱులు సాఁచు

మెడ చాచి యాసించుచుండు
ఎప్పుఁ డెప్పుడా అని కాచుకొనియుండు

క. ఆవిప్రవతంసుఁడు ని
త్యావహితుఁడు సమరము లన నఱ్ఱులు సాఁచున్
భావం బుల్లాసమయం
బావిధమునవాఁడు నిలుచునా యట్టియెడన్

రామకథా. ఉత్త. కాం.

మ. సారిదిం గోమలకోకిలారుతము నైష్ఠుర్యమ్ము, రాకావిధు
స్ఫురదంగారత, దక్షిణానిలుఘృణాపూర్ణత్వ, మాతన్విని౦
బోరిగో నఱ్ఱులు సాచుచున్నయవి రేపున్ మాపుఁ బత్రాది
మురుమ్మరజాతమ్ము త్వదాగమభ్రమను నిరోధించుఁ
దద్యత్నముల్.

పుష్పబాణవి. పే. 13.

అలిగి తన్నినఁ బఱుపుపయిఁ బడినట్లు
తనపై నలిగి పెరవాఁ డొకరుఁడు కాలఁ దన్నఁ గ్రిందఁ
బడక పోయి మెత్తని దూదిపఱుపుపైఁ బడినట్లు.
త్రొక్కులు అనిష్టమే అయినను అది మేలుగా మాఱుట.

క. వెఱవకు కలలోఁ జేసిన
కొఱగామికి వగచుచోట గుణరత్నము చే
కుఱె నీకు నలిగి తన్నినఁ
బఱుపుపయిం బడినయట్లు పద్మదళాక్షీ!

ఉ. హ. 5. 153

అలో లక్ష్మణా
ఏడ్పునం దూఁతగఁ గొనఁబడు పదము.
అలో లక్ష్మణా యని యేడ్చుచు.

"అల్లో రక్షణా" యనియుఁ బ్రయోగములు గలవు.
"ఓ అల్లా! రక్షించవయ్యా" అని దాని యర్థము.
దిక్కు లేక దేవుఁడా యని పలవించుట.

శా. అల్లో నేరెడుపుడో యీయది మదర్థంబా ఫలంబంచుఁ
దా నుల్లంఘించెను బావమాని దివి రాహుం బట్టి భ్రమిం
గంగ నై యల్లో రక్షణ యంచుఁ బాఱె నతఁ డయ్యాఖం
డలుం జూచుచుఁ బెల్లె భీభర మేఁచ నింద్ర! మహీ
భృద్భేదీ! యటంచుఁ వెసన్.

రామకథా - ఉత్త. కాం. పూ. భా. 8. 48

అల్లముతాదే బెల్ల మయినది

అల్లము బెల్లముగా మాఱునా? మాఱదు. కాని అదే
కాలవశమున బెల్లముగా నయినది.
దిక్కు లేనపుడు అలుపవు వస్తువే ఉత్కృష్టవస్తువుగ
నుపయోగించుట అని భావము.
గతి లేనమ్మకు గంజే పానకము అన్న సామెతరకమున.

అల్లహా ల్లెఱుఁగని

రట్టు లేని.
ఎట్టి కళంకము నెఱుఁగని.

సీ. అల్లహా ల్లెఱుఁగని నాకులం బను మంచి
మడుఁగుఁజీరకుఁ జాల మైల సోఁకె

ఉ. హ. 5. 92

**అల్లాడి ఆకులు మేయు**

దిక్కు మ్రొక్కు లేక నలుగెలఁకులఁ బలవించుచుఁ దిరిగి.
నానాగడ్డి కఱచు.
నుడువరా నంతటి గోడు గుడుచు.

ఈ కఱవుదినములలోఁ బ్రజ లందఱు అల్లాడి ఆకులు మేయుచున్నారు.

**అల్లారుబెల్లము**

మిక్కిలి ప్రియము

క. అల్లారుబెల్లమై గలు
గల్లున నందియలు మొరయఁగా వేడుకపె
న్వెల్లి మునిఁగించె ధరణీ
వల్లభనందనుఁడు చూచువారలచూడ్కుల్.

రాజశే. 2. 5

అ. ఎల్లబంధువులకు నల్లారుబెల్లమై
యరిది గారవంబు నతిశయిలఁగఁ
దల్లిప్రేమ కరముఁ దనరారె ముంగిటి
ముత్తె మగుచుఁ గ్రొత్తక్రొత్తసిరుల.

కళాపూ. 6. 197

**అల్లారుముద్దు**

అల్లారుబెల్లము, మనోహరము,

మ. అనుఁగుం గ్రీడల నెల్లవారలకు ని ట్లల్లారుముద్దైనకూఁతు
నకుఁ ..................

వసు. 3. 32

క. అల్లారుముద్దు మేకొన
ముల్లోకము లేలు జాణ మురు విది యనుచుఁ
దల్లియుఁ దండ్రియు నిచ్చయు
నుల్లము లుల్లసితములుగ నుండిరి వేడ్కన్.

రామకథా. బాల. 5. 355

అల్లిబెల్లిమాటలు

ఒద్దికమాటలు
లోభింపఁజేయు కల్లబొల్లిపలుకులు

వెంక టే. 3. 161

అల్లానేరేడు

(రూ. అల్లోనేరేడు)
రాజజంబూవృక్షము, సంగీతవిశేషము, బాలక్రీడావిశేషము

సీ. లవణపాథోధి వేలావేష్టితంబైన
యల్లానేరెడుదీవి యతికరించి

కాశీఖం. ౯. 281

సీ. హాలాహాలం బన్న నల్లోనేరెడుఁబండు
ఖసిమంతుఁడును గాక మ్రింగినాఁడు

భీమఖం. 1 ఆ.

క. ఎల్లెడయుం జీఁకటిచే
సల్లన యయి తోఁడిమపట్టు నాఁ దూర్పునఁ బా
టిల్లెడు చిఱుగెంపున నభ
మల్లోనేరేడుఁబోటి యాకృతిఁ జూపెన్.

కవిక. 4 ఆ.

శా. అల్లోనేరెడుపండో యీయది మదర్హాంబా ఫలంబంచుఁ
దా నుల్లంఘించెను... ......

రామకథా-ఉత్త. కాం. పూ. భా. 8. 48.

శా. నీకే వచ్చు సువాలముల్ ధవళ మింతీ యల్లోనేరేళ్ళు గా
రీకళ్యాణము లంచు...............

పాంచా. 4 ఆ.

క. ఎల్లసుఖంబులఁ జేకొనఁ
జెల్లుట యౌవనమునందె చిక్కిన మఱి పా
టిల్లును నన్నిలదినముల
నల్లోనేరేళ్ళుగాక యావలఁ గలవే ?

రామా. సుం. కాం.

గగడ. మాయాస్థలిలో మధుసూదనునకు
నిరతం బల్లో నేరేళ్ళనుకొని

హంస. 4. 213

అవాకులు, చవాకులు

ఏవో నోటికి వచ్చిన అడ్డదిడ్డపు మాటలు
ఎవేవో అవాకులు, చవాకులు నాలుగు వాగి......

అవుఁగాములు

రూ. ఔఁగాములు

అగుట, కాకపోవుట; మంచిచెడ్డలు; మేలుగీళ్ళు; కలిమి లేములు.

సీ. తే. బంధమై ప్రాణముల వెలువడఁగ నీక
యూఁగి పెంచెడు మదనాగ్ని నహరహంబు
నీవు చని యవుగాములు నిశ్చయించి
యాశఁ దెగఁగోయు మదియు మత్ప్రాణరక్ష.

ప్రభావతీ. 3. 107

తే. దీనియాఁగాము లన్నియుఁ దెలిసి శిక్ష.........

పరమ. 3. ఆ.

క. చనునే వగవఁగ నొకయెడ
ననయము నగు నలువకైన నౌఁగాము లొగిన్.

యయాతి. 3.

క. అన నయ్యంగన నాకే
మన నో రున్నయది మీర లనినంతయుఁ జె
ల్లును మీ కౌఁగాములు దె
ల్ప నుపాయం బొకటి కానఁబడునందాఁకన్.

కళాపూ. 3. 180

వ......నలకూబరుండును దత్కాలం బెట్టిదియో కాని యౌఁగాములు వివేకింపలేక యిది యిట్టి శాపంబునకుం దగు నని పలికి.........

కళాపూ. 3. 234

తే. అట్లు పోద్రొబ్బుటయు నతఁ డాత్మ నిచ్చ
గింపకొని యుండెఁ గాని తా నెంచఁడయ్యె
రంభ యాగాము లా ప్రతిరంభమీఁది
ప్రేమఁ గాముకుల్ నూతనప్రియులు గారె?
కళాపూ. 3. 237

అపురు సపురు

నిస్సత్వము, నిస్సారము

సీ. అనువు దప్పిరి నొచ్చి రలసి రాపద నొంది
రదవదలైరి చీకాకుపడిరి
యఁగలార్చిరి విచ్చి రారడిఁ బొందిరి
బ్రమసిరి పాఱిరి పల్లటిలిరి
బెగ్గడిల్లిరి వికావికలైరి సొలసిరి
కులకులఁ గూసిరి కుతిలపడిరి
గగ్గులకాఱైరి కలఁగి రోటాఱిరి
వెలవెల్లనైరి నివ్వెఱఁగుపడిరి

అపురుసపురైరి గుజగుజమైరి డస్సి
రొల్లబోయిరి వెగ్గిరి తల్లడిలిరి
సిగ్గువడి రొచ్చపడిరి యుస్సియుస్సిరైరి
తారకునిచేత మునులు బృందారకులును.
హరవి. 3. 10

వ.... వాహినులు చిక్కవడి చిందఱవందరలై, మతి
మఱిపై, యేపు దెగి యపురుసవురై, యన
యదవదలై, యంతంత విచ్చి యరవరలై....
ఉ. హ. 1

అసిమిలోని దొకటి, అమ్మోడి దొకటి

సంచిలోని దొకటి, అమ్మిన దొకటి.
లో నొకటి, వెలి నొకటి అనుట.

ద్వి. అమ్మోడి దొకటియు నసిమిలో దొకటి
ఆడుమాటలు పరమార్థస్వార్థములు
కూడదు నడువడి కొంతైన నిందు
ప్రభులిం. 14. పే.

అ. అసిమిలోని దొకటి యమ్మోడి దొక్కటి
నీచరిత్ర మెల్ల నేఁడు తెలియ
వచ్చె మాకుఁ గపటవర్తనుఁడవు నీవు
చేరి నిన్ను విశ్వసింపఁ దగునె?
హరి. 2.

అసురుసురు

సొర ముడిగి తూలు; శ్రమమందలి ధ్వన్యనుకరణ

సీ. ఆయాసపడితిరె యాదిత్యవరులార
యసురుసు రయితిరి వసువులార
లక్ష్మీవి. 2.

క. ముసురుకొను జరభరంబున
నసురుసురై యున్న మమ్ము నడకించితివి......
మను. 4.

వ. ......విన్నంబోవుచు, వీణం బాణుల ముట్టక, బట్ట కట్టక, బోనంబు మెసవక, సురాపానంబు సేయక, ప్రాంతబాజుంగులం బలుకరింపక, సుడివడుచు, స్రుక్కుచు, నసురుసురనుచు, నడునెత్తి మొత్తుకొనుచు, నాయాసంబు నొందుచు, నారాటంబునఁ గుందుచు......
చంద్రరేఖా. 2. 56

వ. అత్తెఱంగునఁ దత్తరంపడుచు నంతకంతకు నంతుమీఱిన కంతుసంతాపమ్మునఁ దల్లడిల్లు నుల్లమ్మున గొల్లుమనుచు నల్లోలస్తని యసురుసు రనుచుం గసరికొనుచుం గిసుక్కునఁ బింగు పిసికికొనుచుం దటాలునఁ గపోలమ్ముఁ గేల నూని..
భద్రావత్యభ్యు. 2. ఆ.

క. కళవళపడు చేద్పుచుఁ జిం
దులు ద్రొక్కుచుఁ దన్నుకొనుచును బరుగిడుచు ది
క్కులు గనుచు రోజు చార్చుచు
నలయుచు సొలయుచుఁ దడఁబడు చసురుసు రనుచున్.
భద్రావత్యా. 2 ఆ.

ఆకతాయి

తిప్పగాయ

సీ. ఆకతాయి బికారి యడిబంఁడగుండఁడు
మొండికట్టై గులాము మొప్పె గోపు
హంస. 5. 113

ఆకాశపంచాంగము

పుక్కిటిపురాణము, లేనిపోని గాలి ప్రోఁగుచేయుట.
నీ యూకాశపంచాంగము నాచెంగట విప్పఁజనదు.
ధర్మజ. 62 పు.
ధర్మజ. 11 పు.

...వ్యాసలేఖనము పదునాలు, పదునేడు సంవత్సరముల బాలునకు నిరాధారముగ, నిష్ప్రయత్నముగ, నిస్సాధనముగ నాకాశపంచాంగముగ రాఁగలదా?......
సాక్షి. పే 24. పం. 12

ఆకాశరామన్న అర్జీలు

చేవ్రాలు లేకుండఁగా పంపు అర్జీలు.
ఊరు, పేరు, గుర్తు లేనివి.

ఆకాశచిత్రము

ఆకాశమున గీయఁబడిన బొమ్మ
అది గీయఁబడిన వెనువెంటన జలలిపివలె అప్పటికప్పుడు కనుపడక నశించును.
శూన్యము అని భావము.

మ. అని ధాత్రీవిభుఁ డంత కొంతవడి చింతాక్రాంతుఁడై
క్రమ్మఱం దనచిత్తమ్మున నిశ్చయించె నిటు లేఁ దరిఁగంప
నింకేల కణ్వుని లోకమ్మున నూర్ధ్వరేతుఁ డన విందుం
గాదె యట్లౌట నాయనఘుం డీచెలి నెట్లు గాంచుఁ గలదే
యాకాశచిత్రం బిలన్.

శకుం. (కృష్ణ) 2. 24

ఆకు, అలము

ఆకులు మున్నగునవి

క. ఎక్కడి వెక్కితసం బిది
యక్కటకట! యడవిలోని యాకును నలమున్
మెక్కంటి తెవులు మాన్పెనె
గ్రక్కున నే నౌషధంబు......

బసవపు. 3. 230

ద్వి. ఆకులు నలములు మాఱిమీఁద వైచి

ప్రభులిం. 7. 53 పు.

చ. వనమున నాకలంబు దిని వంతలఁ గుందుచు నింత కెన్నఁడే
నను జుఁడు దాను జచ్చు నడియాస లిఁకేటికి.........

భాస్క. సుంద. 186

ఆ. ఆకు నలము మెసవి యడవిలో వసియించు
తపసు లేడ రాజతనయు లేడ
నంచు నించుకైన నెంచక యక్కటా!
భుజుగవలసె నిట్లు వెడగుతపసి.

దశా. పరశు. 186 షే.

ద్వి. పుడమిని మాకు నీ భోగముల్ చాలు
నడవులలో నాకు నలములఁ దెచ్చి
కుడిచియుండెదమయ్య కువలయాధీశ !

సారంగ. 2. 454

క. ఇటుఁ బూజింతము నేర్చిన
యటుల గిరీశు నొక యాకు నలమునఁ గొండం
తటి దేవరకును గొండం
తటి పత్తిరి వెట్టువారు ధరణిం గలరే ?

సారం. 1. 7

చ. అకలుషభక్తియుక్తిఁ దిని యాకల ముగ్రవనమ్ములందు వా
రక తప మాచరించెడు నరప్రకరమ్ముల కీప్సితార్థముల్
సకలము లీయఁ దోయరుహాసంభవు మధ్యమ మాస్య
మందుఁ జేర్చుకరుణామై జనిం గనిన రుద్రుఁడు భద్రము
లిచ్చు హెచ్చుగన్.

వైశాఖమా. 1 ఆ.

ఆకుమఱుఁగుపిందెలరీతి

ఆకుమఱుగుననున్న పిందె లెండ, గాలి తగులక నిరపాయ
ములై కోమలములై యుండును.
అర్థ—మృదువుగ, సుకుమారముగ, గారాబముగ

సీ. ఈరీతి బాధల నెన్నఁడుఁ బొందక
నీచల్లఁదనమున నిండు వేడ్కఁ

దల్లితండ్రులయొద్దితనయులగతి నాకు
మఱుఁగుపిందెలరీతి నెఱి వహించి

హరిశ్చంద్ర. 1. 212

ఆ. అనుచుఁ దపతి పలికె నరుఁడు మాతండ్రి
యతనియాజ్ఞ మీఱ నడుగఁ డైన
నాకుమఱుఁగుపిందె నైన నా కేరీతి
నిను వరింప నగును నిర్మలాత్మ ?

తపతీ. 4. 88

ఉ. ఆకుమఱుంగుపిందె యయి యంతిపురంబునఁబోలెనున్న రా
కాకుముదప్రియాస్య భయగాఢతరత్వర నేఁగుఁగాని లో
నాఁకలి వెట్టియుఁ రవికరార్తియు నెన్నఁడు మన్మథాస్త్రకీ
లాకులతప్తచిత్తలకు లక్ష్యమె తక్కిన నొప్పు లెవ్వియున్.

పాండు. 3. 82

ఆకుచాటుపిందె

ఆకుమఱుఁగుపిందె

చ. నయగుణశీలురైన సుజనస్తవనీయులు మీర లెప్పుడున్
దయ దలిరొత్త భూభరము దాల్చి ప్రజావళిఁ బ్రోచి
కీర్తి సతుఁడుగతి నిల్పు మీపదయుగంబులదాఁపున నాకు
చాటుపిందియువలె నుండు నేను ధరణీతలభారముఁ బూన
నేర్తునే ?

నలచ. 2. 69

ఆగవేగము

అతివేగము

ఆహా కి

జాడ

ఆజోలి త్రవ్వ నేల ?

ఆవిషయమును గుఱించిన ప్రస్తావన యెందుకు? దానిని స్మరించరాదు అనుట.

తే. అనఘ! వేశ్యావిడంబవర్తనము లెన్న
నిసుకపాతఱ యాజోలి యేల త్రవ్వ
నప్పుడుపుఁగూటిపై నసహ్యత జనించి
నామనసు రోసినట్టి చందంబు వినుము.

ఆటవిడుపు

వీథిబడులలో వారము దినముల కొకమాఱు (అష్టమి, అమావాస్య, పూర్ణిమ మున్నగుతిథులు) విశ్రాంతికై సెల వొసంగు నలవాటు గలదు. దానిని ఆటవిడుపు అందురు. అనఁగా—వరుసగ ఏడెనిమిది దినములు కష్టించి చదివిన బాలుర నాట లాడికొనుటకై ఆరోజున విడిచి వేయుట అని అర్థము. దీనిని బట్టి పైపదము విశ్రాంతి దినము, సంతోషదినము మున్నగు నభిప్రాయములఁ బ్రావర్తిత మగుచున్నది.

సీ. తే. ఉడిగములవారలకు నాటవిడుపు గాఁగ

శుకస. 4, 101

శా. దిగ్దంతుల్ నిదురించె, నిర్భరతఁ జెందెన్ భూధరంబుల్,
మరుద్భుగ్గేవేంద్రుఁడు భోగిసిరతిసుఖంబుల్ గాంచె,
యజ్ఞాంగతిర్యగ్గ్రాహంబు శమించెఁ, నాటవిడు పైనెట్లుంచెఁ
గూర్మంబు, సమ్యగ్గోర్దండమునన్ ధరాభరము రామ
క్ష్మావరుం డూనినన్.

ఉత్తరా. 1. 137

ఆటు, పోటు

సముద్రప్రాంతములవారిది యనుదినము నుచ్చరించుచుఁ జూచుచునుందురు. చంద్రోదయాస్తమయములసమయమున సముద్రము అలలు పొంగి పోటు పొడుచును. ఆపోటువలన దరినున్న చింకలు మున్నగునవి నిండి దాదాపు నలుబది యేఁబది మైళ్ళవరకు నంటియున్న నదులలోని నీ రుబుకును. అపుడు ప్రవాహ మెదురు తన్నును. మఱల కొంతదిసేపటికి కది తగ్గిపోవును. ఆ తగ్గిపోవుటను ఆటు అందురు. దానిని బట్టి—

వృద్ధిక్షయములు (హెచ్చుతగ్గులు); ఒకరి ఒత్తిడి, గిత్తిడి మున్నగునవి అర్థములుగఁ గైకొనఁబడుచున్నవి.

తే. ఆటు పోటు దాకని ఘనయోధకోటి

భార. విరా. ౫. ఆ.

ఆగ్రహము, అనుగ్రహము అనునర్థమునఁగూడ వాడుదురు. వాని దంతయు ఆటు, పోటు.

ఆటపాటలు

ఆటలు, పాటలు
ఉల్లాసకరములగు క్రీడలు

తే. అట్టి హరికీర్తనములు నీ కాటపాట
లిందిరాప్రాణవిభుఁడు నీకిష్టదైవ
మతనిదాసవ్రజంబు నీ యాత్మబలము
లిట్టి నీకోర్కె చేకూఱ కేలయుండు!

నలచ. 2. 27

ఉ. ఆటలుఁ బాటలుం జెడు, నొయారము లాగుఁ, గళల్
దలంగు, సంపూటము లొత్తిగిల్లు, సతులాదురు మృత్యువు,
లంగ మెల్లెడం బీటలువాఱు, సౌఖ్యముల పెం పడఁగుగ్,
శిశిరాతపాదులం బాటులు సంఘటిల్లును దపంబు ఫలిం
చుట నోటిమాటయే.

త్రిశంకు. అం 2. పే. 21

ఆట మాని యొడ్డించుకొను

ఆటాడుట మానివైచియు ఓడించుకొను.
మధ్యలో నాట మానినను ఓడిపోయెనను నడి మాత్రము
తప్పక పైఁబడుట.

చమ. 2. 77

చ. సకియలు జాగు మానుఁ డికఁ జాలును బోవుద మాట
మాని యొడ్డుకొనఁబడెన్ నృపాత్మజ కదున్ బరితాపము

నొంది కుంద నేఁ డకట యి దేల **వచ్చితిమి యాశీకలం**
బడ నింక నొక్కనాఁటికి చెలి దేర నాయపసశిం బడ
కుందుమె యంచు నెంచుచున్.

నలచ. 3. 264

ఆటలో అరటిపండు

బాలు రాట లాడికొనునపు డొకవేళ దెబ్బతగిలినను దాని
లెక్కింపక అరటిపండు దొరకినటుల సంతసము నొందుదు
రేగాని విచారింపరు.

అడఁ బోయిన తీర్థ మెదు రగు

తాను మునుఁగునాసతోఁ బ్రయాసల కోర్చి పోవుచుండఁ
దన కభిమతమవు తీర్థము తనను వెదకికొనుచు నెదురుగ
వచ్చు.

అభిమతము తనంతన తా సమకూఱు.

సీ. ఎదురయ్యె నాడఁబోయినతీర్థ మద్భుత
మావహిల్లంగ నీయవసరమున

హరి **4. 102**

శా. చూడం బోయిన తీవ కాళ్ళఁ దవిలెౕ శూరోత్తమా!
సంగర క్రీడారోపితచాపటంకరణమూకీభూతలోకత్రయా!
యీడా నీకొక? రంశుమంతుఁడవె నీ వీడేర నాకోర్కి నేఁ
డాడం బోయెడు పుణ్యతీర్థ మెదురై యబ్బెం బురోధారుణిౕ

సుదక్షి. **2. 64**

క. మది నూఱను మిఁక సీతలఁ
పుఁ దలంపఁగ గూడె నాఁడఁ బోయినతీర్థ
మెదురుగ వచ్చిన క్రియ ని
మ్మది రేతుణ తాన వచ్చె మనకడ కర్థిన్.
దశకు. 3. 142

ద్వి. పుడమిపై మరుఁడ! నీపొందు నేఁ గోరఁ
తడ వాయె నేఁటికి దైవయోగమున
నాఁడఁ బోయినతీర్థ మరుదెంచినట్లు
నేఁడు మోహము దీఱ నినుఁ జూడగంటి.
సారంగ. 1. 571

ఉ. ఆడఁగఁ బోవు తీర్థ మెదురైనవిధంబున నెల్లి యేను నీ
పాడియ చంద్రశేఖరు నుపాస్తి యొనర్చ.........
హరవి. 7. 123

ఆడుచుఁ బాడుచు

ఉల్లాసపడుచు ననాయాసముగ

ద్వి. ఆడుచుఁ బాడుచు నభిమతార్థములు
వేఁడుక భక్తులు వేఁడిన నిత్తు
ప్రభులి. 14. 112 పు.

ఆతతాయి

దుడుకువాఁడు, అల్లరివాఁడు, దుష్టుఁడు, చంపఁ
దయారయినవాఁడు.

గీ. శీతకరుఁడ వైనఁ జెప్ప శక్యము గాని
చుఱుకుమినుకు లేల వఱలు నీకు?
మాఱుమాట లేల మాదృశజనతాతి
భీతికరుఁడ వౌదు వాతతాయి!

ఆతఁ డేయూరు? సత్యగరిమ యేయూరు?
అతఁ డెక్కడ? సత్యప్రశస్తి యెక్కడ?
పరస్పర మతిదూరము గల దని భావము.

సీ. తే. నీవ కాని హరిశ్చంద్రు నే నెఱుఁగనె
యాతఁ డేయూరు? సత్యవాక్యప్రశస్తి
గరిమ యేయూరు? నీమాట గట్టిపెట్టు
వాక్పరిశ్రాంతి పొందంగ వలదె నీకు.

హరి. 1. 152

ఆతనిపేరికూర నంజు

ఆతనిపేరు గల కూరను తిను
ఆతనిపేరు స్మరించు

క. పుడమిం గ్రోధుల కానతి
వడిఁ బెట్టినవాఁ డతండు పరికింపంగాఁ
గడుఁ గుటిలవర్తనుం డె
న్నఁడు నాతనిపేరికూర నంజకుము నృపా!

హరి. 2. 38

ఆదమఱచి నిద్రించు

నిర్విచారముగ నిదురించు

క. లే దింకం బగ యని ధను
రాదులదెస వాహనములయందును సంత్య
క్తాదరులై పగతురు నేఁ
డాద మఱచి నిద్రవోదు రది తఱి పోదువఁగా.
భార. సౌప్తి. 1. 51

క. పొదిగిళ్ళలోన బిడ్డల
ముదమున నిడి యాదమఱచి ముందటిరేతిఁ
గొదకొని నిద్రింపఁగ రా
దిది మిగులఁ బ్రమాద మయ్యె నిఁక నివ్వేటఁ.
హరి. 5. 131

ఆదరా బాదరా

హడావిడితో అయినట్టు, కానట్టు.
ఆదరా బాదరా నాలుగు మెతుకులు కొఱికి......

ఆనుపాను

పుట్టుపూర్వోత్తరం

ఆపసోపములు

అసురుసురులు. (అలసట సూచించును.)

మ. పలుతాపంబున నాపసోపములు చూపట్టంగ నిట్టట్టుగా
నలసెం బంటవలంతి దీని కిఁక శైత్యప్రక్రియల్ జేయఁగా
వలె......
భద్రాయు. 3. 191

ఆపేరికూర నంజు

అది స్మరించు

సీ. తే. భీమధన్వుండు దినిన నాపేరికూర
నంజ నే నిది వెలిగాఁగ నాకు నొక్క-
నిమిష మేనియు గడపంగ నేరరాదు
ప్రాణములతోడిపొం దిఁకఁ బాయువాఁడ.

దశకు. 10. 18

ఆయెంబోయె

ఐన దేమో అయినది

క. నీయంతవాని కిటు లా
నా ? యాయెంబోయె నిప్పు డైనం దపసిన్
డాయక నీ నా యసులుల
నేయనువున నేటుసేయ నెంచెదొ యనుచున్.

రామకథా. బాల. 4 ఆ.

భక్తవిధేయా! ఆయెం బోయె. నాచరితము నీ వెఱుంగ
నిదియా! పిష్టపేషణ మేల ?

కవిమాయ అం. 5. పే. 85.

ఆరంభశూరత్వము

కార్యారంభమునఁ బెద్ద పూనిక; రాను రాను నిరుత్సాహము.

ఆరుదూఱు

అల్లరి

సీ. అత్తమామలపోరు నారుదూ ఱెఱుఁగక
పొందొంద నిచ్చు కాఁపురము దనరె
హంస. 4. 146

ఉ. ఆరును దూఱును౦ బడియె నాచెలి యేమిటి కంటివేని నే
వీరును వారును౦ బలెను వెజ్జిదయర్థ వలపింపలేను ...
రాధా, 2. 18 పు.

తే. అంత నయ్యింతి యారుదూ ఱైనదాన
నైతినేకద తగువాని హత్తుకొన్న
నింతకన్నను నన్ను వీ రేమి సేయ
నేర్తు రని నెమ్మనమ్మున నిశ్చయించి.
శుక. 3. 141 పు.

ఆర్చు పేర్చు

విజృంభించు

ఆ. ఆర్చి పేర్చి మాఱుఁ డారీతి నేయంగఁ
గూర్చి కూర్చి చొల్లు గార్చికొనుచు
మూర్ఛ దెలిసి తనదుము౦జేయి నోటిలోఁ
దూర్చి యతనిఁగూర్చి దుఃఖపడియె.
చంద్రరేఖావి. 2. 42

ఆర్చు, తీర్చు

విచార ముడుగ నూరార్చు, కోరిక తీర్చు (ఈడేర్చు)

క. ఆర్పఁగఁ దీర్పఁగ మిక్కిలి
నేర్పు గల వయస్యలట్లు నెలఁతయు మీ మీ
నేర్పునఁ బలికెద రక్కట
యేర్పడ మీ కీ విచార మేటికిఁ జెపుఁడా.

ఆము. 5. 65

ఉ. 'ఆర్చెదో, తీర్చెదో తెలుప నయ్యెడి దే'మని యంతఁ
జేరి పార్శ్వమందుండఁగ కంటి సదయోత్తమ! నీ వెవ
రయ్య? నన్ను నీ దేర్చఁ దలంచి మానవుని రేవను వచ్చిన
శంకరుండవో కూర్చిన ప్రాణబంధుఁడవో కూరిమి రాఁగత
మెయ్య దియ్యెడన్ ?

సారం. 3. 185

ఆర్చి, తేళ్ళఁ దలఁ బెట్టు
ఊరార్చి తేళ్ళను తలలోఁ బెట్టు.
మంచి చేయ బోసి కీడు చేయు.

ఉ. ఏల చలంబు నీ వశిగఁ జేని వచించెద నాదుగోప్యమున్
బేలవ నార్చి తేళ్ళఁ దలఁ బెట్టు......

ప్రభా. 3. 147

ఆటితేలు

గడితేలు

తే. నాఁడు నాఁనాఁటి కభివృద్ధి వఱలఁ బెటిఁగి
కాకలను దేటి గడిమాటి గట్టిపారి

రాలుఁగాయతనాన బేరజపుదారి
నాటితేటియుఁ బలుగుంటమారి యయ్యె.

హంస. 5. 110

ఆఱుమూఁడగు

కార్యము చెడు

తే. ఆఱు మూఁడయ్యె గచ్చువిచ్చయ్యె ననఁగ
బెడసె బుసిపోయె ననఁగను జెడియె ననఁగ
నాఖ్య లగుఁ గార్యవైకల్య మయ్యెననుటకు

ఆంధ్రనామశేషము

చ. కనకము బిచ్చ మెత్త చెలికానికి నీయఁగలేని లోభికిన్
ధనదసమాఖ్య చొప్పడునె తన్నిధు లెన్నఁగ నాఱు
మూఁడునై పనులకు రావటంచు ధనపాలుని మెచ్చరు
మిత్రబంధుసజ్జనుల నుదాత్తవిత్తనిధిశాలులఁజేతురు వైశ్యు
లప్పురిన్.

రామవిలాసము. 1 ఆ. 57. పు.

"విధి చలపట్టి తన్నుఁ జిన్నచూపునఁ జూచుచున్నచోఁ
దలఁచుకొన్న పని యాఱుమూఁడు కాక మానునా?"

ధర్మజ. 73 పు. 10 పం.

ఆఱు మూఁడు చేయు

చెఱచు, పాడుచేయు

సీ. తే. అనిన మమతల నానాఁడె యాఱు మూఁడు
చేసి మఱచెను నే నేమి సేతునమ్మ

కలువాయిశ. 29.

నందక. 122 పు.

ఆఱు మూఁడైనను సరే, మూఁడు ఆఱైనను సరే

'౬' అంకెలో ఒక సున్న. '౩' అంకెలో సుమారుగ రెండు సున్నలు కానగును. కావున పరిణామము సగము పూజ్య మైనను సరే, లేక పూర్తిగ పూజ్య మైనను సరే అనుట; లేక, తలక్రిందు లైనను సరే అనుట. మొత్తముమీఁద— ఏది యెట్లైనను అని తన మనోనిశ్చయమునకు తెగించుట నిది సూచించును.

ఆవగింజలో అరసగము కాలేదు

అరసగ మన నాలుగవవంతు. ఆవగిం జెంత? దానిలో నాల్గవవం తెంత? అదియుఁ గాలేదఁట.
కావలసిన దంతయు ముందే యున్న దనుట.

ఆవులించినఁ బ్రేగులు లెక్కపెట్టు

ఆవులించిన నాకాలములోఁ గడుపులోఁ గల ప్రేవులను లెక్కించి తెలిసికొను.
ఎంత కఠినవిషయమైనను చూచినంతమాత్రమున కనిపెట్టు అసామాన్య ప్రజ్ఞ గల అసాధ్యునివిషయమున నియ్యది వాడఁబడును.

ఇంచుమించు

ఎచ్చుతగ్గులు (సుమారు)

ఇంటఁ గుడిచి యింటివాసములు లెక్కించు

ఇంటిలో భుజంచి ఆయింటికిఁగల వాసములు, దూలములు మున్నగువానిం గుణించి, ఆ యిల్లు నాదని వాదించు.
కుడిచినకొంపకే ఎసరు తెచ్చిపెట్టు.
పాలు ద్రావి ఱొమ్ము గ్రుద్దినట్లు.

ఆ. రాక రాక వచ్చె రాజు శిష్యుఁడు నని
గారవింప సపరివారుఁ డగుచు
నింటఁ దిని గణించె నింటివాసము లిట్టు
లేటి శిష్యు లింక నేటి గురులు?
త్రిశంకుస్వర్గం. అం. 2. పే. 15

ఇంట బల్లియుఁ జౌక సేయు

ఇంట బల్లియుఁ దక్కువగఁ జూచు.
ఇంటిల్లిపాదికి చాల తేలికవు.

క. ఇల్లిల నుండ నింటం
బల్లియు నను జౌకసేయుపలుకులు వినరే
యెల్లెడ లోకములో మగఁ
డొల్లని యా సతిని మారి యొల్ల దనంగన్.
శుక. 2. 64 పే.

ఇంటికి నిల్లు గట్టుకొను

ఇంటింటికి

ఉ. ఇంటికి నిల్లు గట్టుకొని యేలఁగ వచ్చు మురారివెంట నా
యింటికి వచ్చి పూజగొని యేఁగుట నన్నుఁ గృతార్థుఁ జేత
కకుత్థ్స. 2. 4

ఇంటిలో నేదుము ల్లగు

ఇంటిలో నేదుము ల్లున్న ట్లగు
ఇంటిలో శల్యమృగరోమమున్నఁ గలహకారణ మవు
నందురు. కావున, కలహకారణము అని పైవాక్యము
నభిప్రాయము.

తే. ఎలసి యేప్రొద్దు గను వ్రెంద నీక మరుఁడు
కలహమున కంకకాఁ డయి కాలు ద్రవ్వఁ
బాండుబహుళక్షపాపరంపరలు వెడల
నింటిలో నేదుముల్లయ్యె నిందుముఖికి.
ఆము. 5. 84

ఇంటిల్లిపాది

ఇంటిలోనివా రందఱు.
ఇంటిల్లిపాది నను జూకఁగఁ జూతురు.

ఇందు ర మ్మన్న ని ల్లెల్లఁ గై కొనినట్లు

ఇటు ర మ్మని పిలిచినంతమాత్రమున వచ్చి ఇల్లంతయుఁ
దానే స్వత్వముగ గ్రహించినట్లు.
(దుర్మార్గున కొక యంగుళము మేర నిలువ స్థల మొసఁ
గిన నెదురఖు వాఁ డిల్లంతయు లాఁగివేయును.)

సీ. తే. కామినీ మార వాఁడు నికర-ముగఁ జేసె
నింది ర మ్మన్న చోట నిల్లెల్లఁ గొనుట......
కువల. 2. 23

సీ. తే. కపట మింతేని తెలియదు గాన మేక
వన్నె పులి యయి యిందు ర మ్మన్న నిల్లు
గైకొనుట గాన లేక యూకాఁపురముల
గారవింతునె నమ్మి నే వీరిఁ డైతి.
కువల. 5. 44

ఇచ్చకములు

ముఖప్రీతిగాఁ బలుకు మాటలు.

ఇచ్చకబుచ్చకములు

ఇచ్చకములు

నలచ. 6. 162

ఇచ్చి పుచ్చుకొన్న యీలగ్రద్ద

ఒకరి కొక వస్తువు నిచ్చి లోభమున నద్దాని మఱలఁ గైకొనిన లోభి. (ఈలగ్రద్ద = లోభి.)

ఆ. ఏమి నలువురందు నెవ్వాఁడు గాఁజాలు
నిచ్చి పుచ్చుకొన్న యీలగ్రద్ద
మాకు నింపుగావు మాను మీ సుద్దులు
కలహములమొగంబ కలియుగంబ !
నైష. 7. 107

ఇడుమలు గుడుచు

కష్టము లనుభవించు

తే. బ్రహ్మరాక్షసుఁ డింతిపైఁ బాయకున్న
మంత్రవాదుల వెదకుచు మందు లెఱుఁగు
వారిఁ దడవుచుఁ గనుకలి వంతఁ జింత
నొంది యిడుమలు గుడుచుచు నున్నవాఁడు.
దశ. 11. 36

క. అనుచుఁ దగ డాసి చేష్టలు
కనుఁగొని ప్రజ విరియ నడచి గారుడమంత్రం
బున దోషంబుం దీర్చెద
నని యిడుమలు గుడిచి మంత్ర మఫలం బైనన్.
దశకు. 5. 98

సీ. అడవుల నిడుమలు గుడుచుచుఁ దిరుగు రా
ఘవుఁ డింక నిచటి కేకరణి వచ్చు?
అచ్చ. తె. రా. సుంద.

ఇడ్డబొట్టువోలె

మొగమున నిడుకొన్న బొట్టువలె.
కదలక, మెదలక నిరపాయముగ, పొంకముగ.

ఆ. ఇడ్డబొట్టువోలె నింటిలో నుండక
యాడుదాన వింత యడవిబాస

నడవిలోనఁ దపము వడఁ బోదు నను నింత
జలభితనము లెందుఁ గలిచి తీవు ?

కుమార. 6. 673

ఇనుపకచ్ఛదములు

లోహకౌపీనములు

సీ. తే. వారికంటెను నీమహాత్త్వంబు ఘనమె ?
పవనపర్ణాంబుభక్షులై నవసి యినుప
కచ్ఛడాల్ గట్టికొను మునిముచ్చు లెల్ల
తామరసనేత్రలిండ్ల బందాలు గారె ?

మను. 2. 73

సీ. విషయాంకురము గిల్లి వేయనివారికి
నినుపకచ్ఛడమున కెంత దవ్వ ?

పాండు. 4. 278

ఆ. ఆలతాంగి చూపు లల్లార్చి చూచిన
నతనుమహిమచేత యతులకైన
దెమలి యినుపకచ్ఛడము లూడి వడు నన్న
నున్నవారి నింక నెన్ననేల ?

విక్ర. 8 73

ఇనుపగజ్జెలతల్లి

లోహపుగజ్జెలు దాల్చు తల్లి యెంత సమర్థయై యుండ వలయు !

చాల అసాధ్యురా లని భావము.
గద్దఱితల్లి, పెద్దమ్మ. (నిర్భాగ్యదేవత)

చిన్నచూపు

చులకన

అంత చిన్నచూపు చూచెదేల ?
(అంత చులకనగా నెంతు వేల అని భావము.)

ఇరుసెవి యెఱుఁగక

ఇతరులచెవి యెఱుఁగకుండ.
ఒరులకుఁ దెలియక, గుట్టుగ.

క. ఇరుసెవి యెఱుఁగక యుండం
ధరణీసుఖ మనుభవింపఁ దలఁచినఁ బడి వే
వురకన్నులెదుటఁ బడితిని
సరివా రెల్లిదము సేయ జాణత నయితిన్.
ఉ. హ. 5. 197

ఇరుసున కందెనఁ బెట్టక

ఇరుసులో తారు, ఆముదము మున్నగువానితో తయారు చేసిన మసి బెట్టక.

క. ... ... ... ... ... ... ... ... ... ...
　　ఇరుసున కందెన బెట్టక
　　పరమేశ్వరుబండినైన పాఱదు సుమతీ!

సుమతీశ.

ఇల్లలికినఁ బండు గగునా ?

ఇల్లలికినంతమాత్రమున పండు గగునా? (ఏ అవాంతరములు రాక యెంత యయినఁ బండు గగుట?)

క. త్రుళ్ళఁగఁ నేటికి నిలు నిలు
　　మి ల్లలికినఁ బండు వగునె యింతటిలోనే
　　వల్లభునకుఁ గడు నచ్చిన
　　యిల్లాలివె? యేను లాఁతినే పోఁడోలఁ?

కళాపూ. 3. 190

ఇల్లు బొల్లు

కొంప, గోడు

శా. లోలత్వంబున మత్తకాశినుల కిల్లుం బొల్లునుం జెల్లఁగా
　　నేలా వెచ్చము సేయ నెవ్వలన మన్నీ లాఢ్యులుం జాలరే
　　కోలంబో జనియించు వేఁడినను వీడోఁ లాభమే తండ్రి,
　　దుశ్శీలాగారము వారయావతము నిస్నీ!మేటి వాటించునే.

పాండు. 3. 42.

ఇల్లును వాకిలి జూచికొను

ఇల్లు, వాఁకిలి చెడక కనిపెట్టుకొని చూచుచు నింటియొద్దనే సుఖముగ జీవయాత్ర చేయు.

శా. ......సంపల్లాభంబున వేగ వత్తు నిపు డాత్మన్ ఖేదముం
జెందకే యిల్లున్ వాఁకిలి జూచికొమ్ము మదమత్తేభేంద్ర
కుంభ స్తనీ!

తారా. 2. 125.

ఇల్లు గుల్ల చేయు.

ఇంటనున్న సొమ్మంతయు వెచ్చించి పాడుచేయు.

(గుల్ల యన లో నేమియు లేనిది.)

సీ. ఇల్లు గుల్లగఁ జేసి యిల్లాలి నెడ రోసి
వేశ్యకై యూరూరు వెడలువారు

చింతా. 4. 37. పు.

ఇల్లు నెత్తిఁ గట్టుకొని పోవు

ఇల్లుఁ బాయక తా నేదేని యూరికేఁగునపుడు దాని
నైతము నెత్తినఁ గట్టుకొని పోవు.

(గృహముపైఁ దీరని మమత)

క. ఇలు నెత్తిఁ గట్టుకొని పోఁ
గలుగుదురే దివికిఁ దాము కడపటఁ బోరుగా
రులవెంటఁ జనరె యపుడీ
యలమట వాట్లిల్లదే దయాస్థితి వలదే?

శుక. 3. 130 పే.

ఇసుకతక్కిడి, పేడతక్కిడి

ఒండొరుల కెదు రెదురుగ గ్రామాంతరముల కరుగుచున్న
ప్రయాణీకు లిరువు రొకచోఁ గలిసిరి. ఒకనిదగ్గఱ నొక

కావడి యిసుకయు, రెండవవానియొద్ద నొక కావడి పేడయుఁ గలదు. మాటలసందర్భమున నొకఁడు తన కావడిలోని వస్తువు ముడిబియ్య మని నుడివెను; రెండవు వాఁడు వండినయన్న మనెను. తమవస్తువుల యాథార్థ్యము నెఱిఁగిన వారౌట వారు పరస్పర మొండొరుల యుత్తమద్రవ్య మపహరించు తలంపున నట్లె మాటలు సాఁగించి తమ కావడులు మార్చుకొనునట్లు లనుకొనిరి. అట్లె వా రవి తీసికొని కొంత దూర మరిగిన వెనుక కావడి దింపి విప్పిచూచిరి. ఇసుకవానికిఁ బేడ, పేడవానికి ఇసుక వచ్చెను. అంత మోసగింపఁబోయి పరస్పరము మోసగింపఁబడినందులకు వారు విచారించుచుఁ జనిరి. తాఁడిఁ దన్నువాని తలఁ దన్నువాఁ డన్నట్లు ఒకమోస గానికి మించినమోసగాఁడు అని భావము.

ఇసుకపాతఱ

ఇసుకపాతఱ త్రవ్వుటకు వీలుగాక, అంతుపంతు లేక యుండును.

అంతులేనిది, కదల్ప వీలు గానిది.

తే. అనఘ! వేశ్యావిడంబవర్తనము లెన్న
నిసుకపాతఱ యాజోలి యేల త్రవ్వ?
నప్పుడుపుఁగూటిపై నసహ్యత జనించి
నామనసు రోసినట్టి చందంబు వినుము.

ఇసుము చల్లినను రాలదు

ఇసుక పైనఁ జల్లినను క్రింద రాలదు.
అంత దట్టమని భావము

తే. ...ఇసుము చల్లిన రాలని బిసరుహాస్త
కరనితాంతసురంతభీకరవనంబు.

రామాభ్యు. 2. 24.

క. కే లెత్తి యిసుము జల్లిన
రాలని యొకకానలో......

పంచ. (వేం) 1. 53 పు.

ఇసుక చల్లినను రాలదు

ఇసుము చల్లినను రాలదు

వ......అరుణగభస్తికికిరణపరంపరలకుఁ బ్రవేశింపఁ దరంబు గాక కరంబు సాంద్రం బయి యిసుక చల్లినం గ్రింద రాలక యిరులు గలియుచుం బసరుడాలు వింధ్యవసుధాధర పరిసరారణ్యంబు దరిసి.

హరి. 2. 15.

ఈకకు ఈక, తోకకు తోక

ఆభాగమున కాభాగము విడివిడిగా

ఈఁగకంట నైనఁ బడకుండ

ఈఁగక న్నతిసూక్ష్మతరముగదా. అద్దానికైనఁ గన రాక.
మిక్కిలి రహస్యముగ ననుట.

ఈఁగకంటనైనఁ బడకుండునంత రహస్యముగఁ దీసికొని వచ్చితిని.

చింతా. 4. 44 పు.

ఈఁగకుఁ బోక వెట్టినట్లు

బెల్లము మున్నగువస్తువులు బెట్టిన నీఁగ వాని ననుభవించునుగాని తీపిలేక గట్టిదగు పోకను గని దాని నంటక యే మిన్నకుండును.

తే. మిన్నకున్నార లిది యేమి మీరు ముగుర
యీఁగకును బోక వెట్టిన యిట్టిభంగి
హెచ్చు గుం దింత మాత్ర మిందేని గలదె
మిగులఁ గోపంబు మీకు లేమియును దోఁచె.

క్రీడాభి. 1. 246

ఈఁగకు నిసురు, పాముకు బలి పెట్టక,
మిక్కిలి పిసిఁడితనముతో

క. సామీ! పలుమఱు దేవర
కేమని వినిపింతు నింక నీఁగకు నిసురుం
బాముసకు బలియుఁ బెట్టక
యామొసలిగరాసు పిసిడియై వర్తించుఁ.

విప్రనా. 3. 16

ఈఁగకుఁ గాటు, పామునకు బలి పెట్టఁడు
మిక్కిలి పిసిడి యనుట.

ఉ. ఈభువిఁ బాముకుం బలియు నీఁగకుఁ గాటును నీక
యెంతయుఙ్ లోభపరాయణాత్మకులలోనఁ బ్రసిద్ధుఁ డితం
డనంగ............

హరి. 4. 100.

సీ. తే. ముంచి యీఁగకుఁ గాటు పామునకు బలియు
నొసఁగఁ డని భర్త కై పొక్కు- నువిద మదిని.

పాండు. 4. 149

ఈచెవిగాడ్పు పాచెవిఁ బోవు-

వేగముగ నీచెవిం జొఱఁబడిన వేఁడిగాడ్పు పచో నాగక
ఆచెవిన దూసికొని పోవు.

ఎండలు మెండుగ నుండి వేడిగాడ్పులు తీవ్రముగఁ గొట్టు
చుంట నిది సూచించును.

సీ. ఏచి యీచెవిగాడ్పు పాచెవిఁ బోవంగ
నుబ్బి లింగమువోలె నుండు నెండ

పాండు. 2. 29

ఈటారు-

తడియారు

ఇంకను అన్నము కొంచె మీటారవలెను.

ఈటార్చు.

వ్రేళ్ళతో సవరించుచుఁ దడి యార్చు

సీ. తే. తేట నులివెచ్చ నీరునఁ దీర్థ మాడి
వేణి యీటార్చి సురపొన్న విరులు ముడిచి
మడుఁగు కట్టి కాటుక యిడి తొడివి పూసి
భసితరేఖాత్రిపుండ్రంబు నొసటఁ దీర్చి.
హరవి. 2

ఈడుబండాడు

పాఱు

ద్వి. కుందేళ్ళఁ గన్నట్టి కుక్కలభాతి
నెందును నిలువక నీడుబండాడు
నింద్రియంబుల గెల్వ నెవ్వారివశము?
ప్రభులిం. 13. 106 పు.

ఈడు, జోడు

సరి, సమానము

తే. వసుధఁ బుట్టెడు పెరిగెడు వారిలోనఁ
గని విని యెఱుంగ మంతటి ఘనుని నౌర
యీడు, జోడును, సరి, సాటి, యెందు లే ద
తం డమర్త్యుండు గాక మర్త్యుండె తలఁప?
సారం. 1. 55.

ఈడుజోడాడు

సరితూగు

తే. అట్లు మామయు నల్లుండు నఖిలబంధు
సమితియును నీడుజోడాడి సంభ్రమింప...
రాజశే. 3. 190

ఈఁతబంటి

అరిది, అశక్యము

వ. ...నాచేఁబడిన జంతువుం గృతాంతకునంతవానికైన బల
వంతంబున విడిపింప నీఁతబంటి......
జైమి. 7. 211

సీ. ... అట్టి భవదీయచటులబాహాప్రతాప
విక్రమాటోపమున కంగవించి నిలువఁ
బద్మగర్భాదులకు నీఁతబంటి యనినఁ
జెక్కు మీటిన వస వల్చు శిశువు లెదురె?
జైమి. 6. 245

ఈఁతలు, ప్రోఁతలు నగు

గాలి వీచుచున్న నీఁతచెట్లు మిక్కిలి ధ్వనిచేయుచుండును.
అట్టి ఈఁతలు ప్రోఁతలు నగు.
ఆర్భాటమగు.

క. ప్రోఁత యగు మంత్రి తనకుం
జేఁతల కసుఖము జేసె ననుచు శిక్షించి యొరుల్
లాఁతిం బెట్టిన నీఁతలు
ప్రోఁతలు నై రాజు విడుచుఁ బొందక ఘూకల్.
పంచ. (నారా.) (మి. భే.) 290

ఈఁదా దన్నఁ గోఁ దాడను

(ఈఁదాడు = గిఱకతాఁడి, కోఁదాడు = పెద్దతాడి)
గిఱకతాడి, అనినఁ గాదు, పెద్దతాడి అనినట్లు.
ఏటికి లాగిన కోటికి, కోఁటికి లాగిన నేఁటికి నను విధమునఁ
గలిసిరాక యుద్ధతిఁ జూపుట.

క. వీఁదఁగ వియోగసాగర
మీఁదంగలవా లతాంగి! యే మెఱుఁగ వయో
యీఁదా దన్నను మదనుఁడు
కోఁదా డను వాఁడు బిగువు కొనసాగు నొకో.

విజ. 2. 192

ఈనిన పులి

అపుడే యీనిన పులి ఆఁకటిచిచ్చున దహింపఁబడుచు
నేది కనఁబడిన నోర్వక భగ్గున మండి వెనువెంటన పై
కుఱుకును. అట్లే—అప్పటి కప్పుడు చుఱ్ఱున నలిగి మండి
పడుట నియ్యది యెఱిఁగించును.

సీ. ఏణాక్షి యది విని యీనినపులిబోలె
పదరి భగ్గున మండిపడియె నొక్క

రాధి. 3. ఆ.

ఈపాటి చదువు చదువదా?

ఇంత నేర్వదా ?

క. ఆరయఁ గూఁతుం గవయుట
వారల కది యొప్పవచ్చు వసుమతి నినజుం

ఊరీతిఁ జేసెఁ బూర్వము
శారద యీపాటిచదువు చదువదె చెపుమా.

నలచ. 4. 122

ఠఱటార

వంకరదైన, సరిగాని, పరుషమైనది.

తే. మోఱకునిచందమున నిరతాఱచూపు
పాండవేయునిపైఁ బాఱ్చి బ్రాహ్మణుండు
పలికె నిష్ఠురంబైన భాషణములఁ
బరమనాస్తికభావంబు పరిమళింప.

హరవి. 7. 14

ఠుఱటాఱలు అని శకట రేఫముగఁ బ్రయోగములు గలవు.

తే. బహువిధంబులఁ బలుకునా పలుకు లెల్ల
జీవక న్నిధి తన పెడచెవులఁ బెట్టి
ఠుఱటారలు మాఱుమాట లిచ్చి యుపహా
సించె దుర్యోధనుఁడు వేయుఁ జెప్పనేల ?

భార. ఉద్యో. 4. 76

ఆ. బాల ముద్దరాలు పసిగాపు గసుగందు
కూన ముద్దుగుమ్మ గోల యబల
ఠుఱటారల లాడ నెట్లు నో రాడెనో
రామ రామ నిరపరాధ సుమ్ము.

శకుం. (కృష్ణ.) 3. 24

తే. మరలె దుర్మర్షణుఁడు త్రోన తెరలె సేన
యపుడు సమ్మోట కోలన నంకుశములఁ
జేఁకోలల వ్రేటుల నీఁటెలాఁటి
యదలుపుల వాహనంబుల చెదరి పఱచె.

భార. ద్రో. 3. ఆ.

తే. వంక యైన తలం పెల్ల వసుమతీశ!
యరయ మృత్యుపదం బగు నార్జవాన్వి
తంబు బ్రహ్మపదం బింత తథ్య; మేల
యీఱటాఱతలంపులు బీఱు వాఱ.

భార. అశ్వ. 1 ఆ.

ఊరు దివ్వఁ బేను వచ్చు

ఊపి యున్న దని తల దువ్వఁగాఁ బేను వచ్చినట్లు.
ఒక ప్రత్యవాయమును దొలగించుకొను నిచ్చఁ దత్ప్ర
యత్న మొనరింప నంతకన్న పెద్దదియే సంభవించుట.

ఆ. మీర లూరకుండ దీరు దివ్వఁగఁ బేను
వచ్చు ననుట వినరె వనితలార!
యూన పెట్టి యడుగ మానరా దిఁకఁ జెప్ప
వలసె మీరహస్యవర్తనములు.

ప్రభా. 5. 78

తే. చాలకుండిన నగుఁ జెట్ట బాలుఁ డిత్తఁడు
కొసరి గొంతెమకోరికల్ కోరెనేని

యుడుక వోఁ బోల దిడఁ బోల దీరు దివియఁ
జేను రాకున్న ప్రార్థికుల్ పెలుచు లంద్రు.

పాండు. 4. 166

ఇలకఱచు

ప్రాణము బిగబట్టు (ఇలకఱచు = నేలకంటుకొనిపోవు)

వ...అప్పు డప్పాండుపుత్త్రు బాణంబులం బీడితుండై సూత పుత్త్రుండు కుంభసంభవు నాలోకించి నావెస చూడుము, నీశిష్యుం డొప్పింప, నిలువం దగు నెల వగుట ననుఁ డింపక యిలుగఱచుకొని యున్నవాఁడు.

భార. ద్రో. 2. 104

క. పాండునృపుఁడు నగఁడు చెప్పటి
హతమునకు నిగిడి సేయుదుఁ బొలిచినఁ గూడం
గనుఁ గనుఁగొనఁ జని వెంచం
గడవఁగ నే నీలుకఱడి కాకము పాలుఁబ.

భార. కర్ణ. 2. 68

ఈశ్వరివేరు

వశీకరణౌషధములలో ఈశ్వరివేరు కొండకటిగ నుడువఁబడి యున్నది.

ఈశ్వరివేరు సర్పవిషమును బోఁగొట్టి నానికి బాధాజనక మగుచున్నది.

పై వానింబట్టి—వశముచేసికొనఁగలది, తలకంటగింపఁ జేయునది యవ్వానియం దిది యుపయోగింపఁబడును.

ఉ...ఏరే కవిభోగిభోగముల కీశ్వరవేఱు లటంచుఁ గొం
దఱీ లోకులు పలుకు-చంద్రు గుణాలుబ్ధులు కావున......
రామకృష్ణకవులచాటువులు.

ఉంగరాలచేతి మొట్టికాయ

సామాన్యులు చెప్పిన వినక తిరస్కరించి, ఏధనికుఁడో, అధికారియో, నియమించినఁ జప్పున నాయాపనులలోఁ బ్రవర్తించుట నిది తెలుపును.

ఉక్కు మడఁచు

కల బల మడఁచి యడఁగించు

సీ. తే. తల విఱిచెఁ గాలయవను మైందద్వివిదులు
ను బ్బడఁచె జాంబవంతుని యుక్కు మడఁచె
ఉ. హ. 2. 64

ఉక్కుతుక్కులు

మహాశూరులు

ఉ. ...గాళకు లాపురీభట శిఖామణు లెక్కటి యుక్కు-
తుక్కులు...
విజ. 1. 75

25082
2-3-73

ఉగ్గుతోఁ బెట్టు

ఉగ్గుపాలతోఁ గలిపి పెట్టు
పుట్టినప్పటినుండియు నేర్పు

సీ. తే. అతులసత్యవ్రతంబు చిన్నపుడె తల్లి
యుగ్గుతోఁ గూర్చి పెట్టె నా నోఁపు మిగుల.
షట్చక్ర. హరి. 2. 6

ఉచ్ఛ్వసితములు -

గౌరవాగౌరవములు

వ. కులవంశ మెంచును బ్రాహ్మణార్థములు బెక్కుల్ రాజకీ
యోద్యోగముల్ సమయము జూచును యాజ్ఞవల్క్యుఁడు ధరన్
నానోచ్ఛ్వసితంబులం దెడ లేక స్ఫురియించుఁ గాలము
గాలముగా జోస్యు లెంచెదరా గోడుగుం బట్టు ధనార్జనంబు
సకల విద్యా ముద్రల తగ్గేసునన్.
తెలుఁగునాడు. పే. 41

ఉచ్ఛ్వసితములకు, వానికి సూటామడలదూరము.

ఉట్టి గట్టుక సూఁపు -

ఎంత బరువైనను మోయుచు వ్రేలుచుండు నట్టి కాధా
రము పైఁ దగిలించి యుంచిన త్రాఁ డొకటియే. కర్మము
చాల కఠినమైనా ఉట్టి అంతయు తనలో నున్న సామా
నుతోఁ బాటు అధోగతి నొందవలసినదే. దీనింబట్టి పై

వాక్యమునకు 'అ దొకటియె లక్ష్యముగఁ జేసికొని ప్రవర్తించు' అని భావము నొందువునురు.

ద్వి. చెప్పఁగాఁ గల వెల్లఁ జెప్పితి దేవ
చెప్పినమాటలు చెవిఁ బెట్టఁ డయ్యె
గట్టిగాఁ జావుకుఁ గడు తెంపు జేసి
యుట్టిగట్టుక నూగుచున్నాఁడు దేవ!

రంగనా. యుద్ధ. 357. పే.

ఉట్టి కట్టుకొని వ్రేలు

ఉట్టి గట్టుక నూగు

మ. కులధర్మం బెడలించి శ్రీగురునకుం గోపంబు పుట్టించి
మిత్రుల సౌభ్రాత్రనివాసదేశముల నీతోఁబుట్టులం బాసి ని
శ్చలతన్ వ్రేలెద వుట్టి గట్టికొని దుస్సాధ్యంబునుమ్మీ స్మర
జ్వాలనజ్వాలిక సోఁక నీక నిలుపన్ జ్ఞానామృతస్యందమున్.

పాండు. 5. 211

ద్వి. నెట్టన సత్యంబు నెఱపెద ననుచు
నుట్టిఁ గట్టుక వ్రేలుచున్నాఁడు వానిఁ
గలఁచి బొంకింప నెక్కడ సందు లేక
తలపోసి యీరీతిఁ దపము సాలించి
తిట్టున కొాడిగట్టి తిరుగుచున్నాఁడ.

హరిశ్చ. 2 భా. 1758 పే. 257

ఉట్టిచేర్లు దెగు

ఉట్టికి పై వ్రేలాడఁదీయు త్రాళ్లు తెగు.
ఆ త్రాళ్ళు తెగిన నది నిరాధారమై అధఃపాతి యగునుగదా.
నిరాధారమై కూల నుండు.

తే. ఉట్టిచే ర్లన్నియుం దెగ నుడిలపడుచుఁ
దొంటిదర్పంపుటుయ్యేలఁ దోఁగఁగలవొ
వ్యసనపర వయి నీకు నీవ యిఁక నాకు
భార్య వగుదువొ ప్రార్థించుపనియు లేదు.
రామకథా. యుద్ధ. పూ. 4. 329.

ఉట్టిలోఁ బెట్టిన గుమ్మడికాయవలె

కదలక, మెదలక, పొంకముగ; మట్టముగ, కుదురుగ.

క. అమ్మగువ కనుంగొనియెన్
ముమ్మరముగఁ బట్టెనామములు మే నెల్లం
గ్రమ్మికొన నుట్టఁ బెట్టిన
గుమ్మడికాయయునుబోలెఁ గూర్చున్నతఱిన్.
వైజ. 2. 56.

ఉడిగి మడుగు

అడఁగు, గోడుపడు

తే. ఉపవసింతుము గాక నేఁ డుడిగి మడిగి.
కాశీ. 7. 153

గీ. అనిన ధౌమ్యుఁ డిట్టు లనియె నీవత్సర
మొకఁడు నెట్టు లయిన నుడిగి మడిగి
సంకటముల కోర్చి చరియించి యాపద
నిస్తరించి పిదప నెగడవలయు.

భార. విరా. 1. 142

సీ. భూరిదోషాగమస్ఫూర్తి వాటిల్లంగ
నుదితధర్మక్రియ లుడిగి మడఁగ

భాగ. 3. 83

క. అడుకులు తిన్న ట్లగు నే
కడుపునఁ గుట్టిత్తినపుడు కడుఁ బఱచితి నాఁ
డాడ లెఱుఁగక పాండుసుతుల
నుడిగి మడఁగ వలసె నిప్పు డొకసాత్యకిచేఁ.

భార. ద్రో. 4. 89

వ...కంసక్రౌర్యంబునకు నందగోపాలాదు లగు ఘోషజనంబు లందఱు తల్లడంబున నందంద మేనులు వడంక నొక్క-దెస నుడిగి మడిగి యుండిరి.

హరివం. పూర్వ. 8. 218 పే.

ఉడుతభక్తి

పూర్వము శ్రీరామచంద్రుఁడు దక్షిణవారాశికి వానరులచే సేతువు గట్టించుచుండ నొక యుడుత తానును శ్రీరామునియందలి భక్తిభావమున నాతనికిఁ గొంత సాయము సేయు తలంపున దరినున్న యిసుకపైఁ బొరలి

తన మేనున నంటిన యిసుకను వానరులు గట్టు సేతు భాగమున విదిర్చి, మఱల పొరలాడి, మఱల విదిర్చి యీతీరున నొక చిన్న యిసుకదిబ్బ తయారు చేసెనఁట. అది చూచి దాశరథి దాని భక్తిపారవశ్యమునకును, దత్ప్రయత్నమునకును గడుంగడు సంతసించెనఁట.

ఈకథనుబట్టి పై 'ఉడుతభక్తి' యనునది 'ఏకొంచెమో తనశక్తి చాలినంత' అను భావమునఁ బ్రయోగింపఁబడు చున్నది.

ఉత్తరకుమారప్రజ్ఞలు

కురుసైన్యమును జూడకమునుపు ఆడువారలవద్దఁ నే నొకరుఁడన కురుపతిం బట్టి గోవుల మఱల్చుకొని రాఁ గలనని యుత్తరుఁడు పలికిన డంబవాక్యములు.

పనికిరాని డాంబికపు పలుకులు.

ఉద్యోగరాఘవుఁడు

ఉన్మత్తరాఘవుఁ డట్లుగాక రావణాదిసంహారోద్యోగమున నున్న రాఘవునివలె నట్టిపురుషకారరతుండవు వానిం జూచినఁ దమతమపనులు సాలించి జను లెల్లఱు వానిపనికిఁ సాయపడ నుంకింతురు.

క. ఉద్యోగరాఘవుం డని
పద్యంబుల నూకఁ గేరి పంచలఁ జదువన్

విద్యాధికులకు వల్లము
చోద్యంబుగ విడిచి లంజ చూడఁగ నిచ్చున్.
బహులా. 5. 83 పే.

ఉప్పుకుఁ జప్పుకుఁ గాఁ జూచు

ఉప్పనకుఁ జప్పనకుఁ గాఁ జూచు
అలక్ష్యముగాఁ జూచుట.

క. ఒక తెవలె నాడి యాడిం
చుకొనుట నేయిరుగుపొరుగు చూచెనొకో యు
ప్పుకుఁ జప్పుకుఁగా నను జూ
చుక నడువఁగవలెఁ గుటీనశుకసల్లాపల్.
నిరం. 2. 59

ఉప్పనబట్టెలు

ఒకరకపు బాలక్రీడలు

ఉ. అప్పన మెంతగా వలె నహంకరణంబు దొఱంగి యిచ్చినం
గప్పము పేర నేఁడు నొడికారితనంబున మోసపుచ్చఁగా
నుప్పలు దెత్తురే సమరయోగ్యతలంబున వైరికోటితో
నుప్పనబట్టె లాడునెడ నుప్పలు దెత్తురు గాక యాదవుల్.
ఉ. హ. 4. 155

సీ. పడఁతి! నీచూపు లుప్పనబట్టె లాడించి
చెలులవక్త్రములఁ బూజించుఁగాక
ఉ. హ. 5. 141

ఉప్పిఁడి యుపవాసము

ఉప్పు లేని కటికి యుపవాసము. (ఉప్పు లేనిదే మనవారు అంటుగ పరిగణించరు.)
కటికి యుపవాసము

ద్వి. ఈపండుకోస మే నిన్నాళ్ళదనుకఁ
గాపాడితిని బహుకష్టాల కోర్చి
ఉప్పిడి యుపవాస మున్న నాయాస
తప్పించుకొని పోవ ధర్మంబు గాదు.

సారం. 2. 357

సీ. ఓర్పునై నుప్పిండి నుపవాస ముండనీ
మగనాలి సరి వోల్పఁ దగను విధవ

కాశీ. 2. 83

ఉప్పు, పత్రి

అద్దు, పద్దు.
ఆనోటి కుప్పు, పత్రి లేదు.

ఉప్పుకుఁ పత్రికి కాక

పనికి మాలి
వాఁ డుప్పుకుఁ బత్రికిఁ గాకపోయినాఁడు.

ఇఁక నీకత అంగడిబెట్టి నిన్నుప్పుకున్ బత్రికి గాకుండఁ జేయుదు,

**ఉప్పు లేక ముప్పందుము త్రాగు**

కించుఁదన మనుభవించు.

అద్దిరా! మీయెడళ్ళు మీయొద్ద లేవుగదా. ఉప్పు లేక ముప్పందుము త్రాగుచు గద్దెపాంకములు చాల దిద్దఁగలరే!

ధర్మజ. 46 పు. 14 పం.

**ఉప్పుగల్లువోలె నిలుచు**

ఉప్పుగల్లున కేదియు నంటుకొనదు.

సంబంధించినవా రెందును లేక ఏకాకియై యుండు.

సీ. సుతుల నేద్వ్వరను మ్రింగితివి తోఁడ్తో నిల్చెఁ
గడపట నొకఁ డుప్పు గల్లువోలె
జైమి. 4. 73

**ఉప్పు తిను**

సొత్తు దిను

వ......నీయుప్పు దిన్నవారము గావున నీతోడివారము.

ప్రబంధరా. 788

**ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టు**

నవరసభరితమవు మృష్టాన్నముం బెట్టు.

సీ. ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టి కృపణర
క్షణము గావించు నేగుణసముద్రు........
రామాభ్యు. 1. 107

ఉప్పుతోఁ దొమ్మిది యింట నుండ నిచ్చు

సవరసము లింట నుండ నిచ్చు

సీ. తే. అత్తమామలసేవ లాసక్తిఁ జేయు
వైరమున నేమి నొచ్చిన నోరఁ బలుక
దుప్పుతోడఁ దొమ్మిది నింట నుండ నిచ్చు
మంగళద్రవ్యరాజి నేమరక పూను.

బసవపు. 1. 68

ఉప్పుపిటికి

ఉప్పువలె నీరు నీరవు పిటికి.
చాల పిటికివాఁ డనుట.

ఆ. ఇక్కు ముట్టి చకిత నెకిరింగ మఱచి సం
భ్రమము నొంది పిఱుఁదఁ బ్రమథగణము
లార్వఁ బోతుమీఁద సడ్డంబు పడి యుప్పు
పిటికి వోలె వెఱచి పఱచె జముఁడు.

కుమార. 2. 206

ఉప్పెనఁ బోవు

ఉప్పెనలోఁ బడి కొట్టుకొనిపోవు.
తనకుఁ గాకపోవు, పాడగు.

సీ. కట్టుకొయ్యకుఁ జేరి కామధేనువు దప్పెఁ
గానవచ్చిన పెన్నిధాన మడఁగెఁ

గరతలంబున నున్న సురమణి పడిపోయెఁ
బండినతపము నిష్ఫలతఁ బొందె
మ్రోల వచ్చిన కల్పసాల ముప్పెనఁ బోయె
వచ్చిన భాగ్యదేవత దొలంగె
కాశ. 4. 111

**ఉమ్మాయ**

కృత్రిమము (మాయమైనది)
ఉమ్మాయముత్తియము (మాయముత్యము)

**ఉమ్మాయ జగ్గాయలు**

కొంటెపిల్లగాండ్రు

**ఉమ్మెత్తకాయకుఁ జిలుక పొంచి యున్నట్లు**

మధురఫలములం దిను చిలుక యుమ్మెత్తకాయపైఁ దవిలిన మనసునఁ దినఁ గోరి పొంచియున్నట్లు.

తగని దాని నాసించుట.

ద్వి. రాతికి సరివచ్చురా వీనిమనసు
కరఁగఁబో దుమ్మెత్తకాయకుఁ జిలుక
పొరసినవిధ మాయెఁబో తనవలపు.
సారం. 1. 551

**ఉయ్యాలో జంపాలో**

శిశువులం బరుండ నునిచి యూయెల లూచునపు డను నూఁతపదము,

క. జోలల్ వాడిరి యమృతపు
జాలుం జోకొట్టఁ జాలు సరసపుజూపుల్
డోలాయమానముగ ను
య్యాలో జంపాలో యనుచు నాలోలాక్షుల్.

సారం. I. 48

శా. నైలింపాంగన లగ్గిరీంద్రతటబృందంబుంగనం గ్రీడించు స్తా
హాళిన్ మేఘము లెక్కి వచ్చి యట యాతాయాతవంతో
హాతిన్ డోలాఖేలమునన్ సుఖింపఁ గని హృన్మోదంబు
సంధింప నుయ్యాలో జంపము లంచుఁ బాడుదురు ఫుల్లాం
భోజపత్రేక్షణల్.

తపతీ. 4. 93

ఉరిసినపుండ్లపై నుప్పుఁ జల్లు

మానక యేపైన పుండ్లపై నుప్పు చల్లు.
పరితపించుచున్నవారి మఱింత తపింపఁజేయు.

ద్వి. ఉరిసినపుండ్లపై నుప్పును జల్లి
కెరలఁ జేసెదవు నేఁ గినిసితివేని
చకచెఁబెట్టఁగ లేరు సాధువు రేఁగఁ
బాకిఁ నిల్వదు తల పొలమునఁగాని.

హరిశ్చ. 2 భా. 1255

తే. అరులు మనమీఁద నురవడి నరుగుదేర
నేను సిడిముడి పడుచుండ నిట్టు లనుట

యొప్ప దురిసిన పుండుల నుప్పు వెట్టె
దరయ దీనికి నిన్ను నే మందుఁ బార్థ!
భార. ద్రోణ. 5. 358

క్షతే క్షారన్యాయము
చూ. సంస్కృతన్యాయములు. పే. 247

ఉల్లము పల్లవించు

హృదయము చిగుర్చు
హృదయ ముల్లాసము వహించు.

సీ. ఆచంద్రతారార్క మైననిర్వాహముల్
గాంచి యుల్లము పల్లవించువారు
విక్ర. 5. 124

ఉ. ఉల్లము పల్లవింప నెవఁ డొక్కపరిక్ .........
భాగవతము.

...అది విని దుష్టబుద్ధి నిప్పు ద్రొక్కినరీతిని బొక్కి పడియుఁ గళవళంబు దక్కి కపటప్రీతి నల్లునియుల్లంబు పల్లవింపం జేసి యనిపి పుచ్చె.........
జైమినిభారతం (వచనం) 146 పే.

ఉల్లల నుడుకు

ఉల్లల అను ధ్వనితో నుడుకు
(ఉల్లల = ఉడుకుటయందలి ధ్వన్యనుకరణము.)

సీ.........................కర్ణభీతి
నుల్లల నుడుకుచు నుండుడుఁ గర్ణుండు
విడువక మోమున వ్రేలు నాకు

భార. కర్ణ. 3. 33

క. ధనము గలవాఁడు మృత్యువ
దనమున నున్నట్లు భయము దనచిత్తముసం
దనుకఁగ నుల్లల నుడుకును
విను శిఖిచోరాదిముఖ్యవిషయాపదకున్.

భార. శాం. 4 ఆ.

ఉల్లము తాయి చేసికొను.

గుండె తాయి చేసికొను

ఉ. కల్లరివేష మూని యతికాముకుఁడై సురరాజు వేఁడుచో
నుల్లము తాయి జేసికొని యారక నుండెను నీవు లోను
గాఁ జెల్లునె యిట్టిదుష్కృతముచే రఘురాముపదాబ్జ
దాఁక మే నెల్లను తాయి గాఁగ వసియింపుము నిర్జన
మివ్వనంబునన్.

దశా. రామా. 228 పే.

ఉల్లకుట్టుమాటలు

మర్మము భేదించు పరియాచకపు పలుకులు.

క. సమరమునకుఁ బురికొల్పుచు
మముఁ దలఁచిన నుల్లకుట్టుమాటలఁ దచ్చి

త్తము లుడికించుచుఁ బాండవ
సమితిం గడఁగించువా రచట నెవ్వారొకో.
భార. ఉద్యో. 2. 242

చ. విను మరిఁ జంపనుం జెఱుప వేచుట లెస్స ప్రతాపభాష
ణంబున వెడ నుల్లకుట్టులను బొంకుల వానిఁ గలంగఁజేసి
రేఁచినఁ దనపూఁపు దప్పు నటసేయనిచందము నమ్మి
యున్నచాడ్పును మెఱయంగఁ బలుకుచుఁ గడుఁ మది
నమ్మక యుండఁగాఁ దగుఁ.
భార. శాంతి. 3. 20.

ఉల్లి తిన్న కోమటివలె

సహజముగ నేవగిం పొదవించు కోమటి ఉల్లిగడ్డలు చెడఁ
దినిన దుర్వాసనకు సిగ్గిలి నోరు తెరువక యూరకుండును
గదా.

తే. ఘుటిక మ్రింగిన సిద్ధనియటుల నుల్లి
దిన్నకోమటివలె నూరకున్న వాఁడు
సారం. 3. 165

ఉసురుమను

నిట్టూర్పు పుచ్చుచు "ఉస్సు" అను; మిక్కిలి శ్రమమున
నుస్సురను.

క. అడుగులకు మడుగు లొత్తుచు
నుడిగంబులు చేయుఁ జెలువ లుస్సు రటంచుఁ

వడ దాఁకి యంచ నడిచిన
వడువుగఁ జెలి నడుచు మేను వడవడ వడఁకన్.

సుదక్షి. 2. 98

క. వసుధేశ! ముక్కు డుస్సిన
పసరముక్రియఁ గెరలి తిట్టెఁ బక్కున బుషి వా
రుసురుమని వెడలిపోయిరి
ముసలిగదా పుట్టినిల్లు ముఖ్యోష్ణతకున్.

మను. 6. 47

ఉస్సురను

శ్రమచే నుసురను, పరితాపమున నసురసురను.

చ. సురవరుఁ డంత నుస్సు రని స్రుక్కుచుఁ జొక్కుచు నొక్క
నాఁడు రాత్రిరి రయ మార మారకృతతిగ్మశరక్షతి కోడి
కోడివైఖరిఁ గని తాపసాశ్రమముఁ గాంచి తదంచితవేగి
నూఁది కుక్కురో యని కూసె సిగ్గడలి కుత్సిత మిట్టిద కా
రఘూత్తమా !

రామకథా. బాల. 4 ఆ.

ఇట్లు నిదురించుచున్న సుధవదనారవిందమును గన్నుల
కఱవు దీఱ నవలోకించి శరశ్చంద్రుఁ డుస్సురని వేఁడి
నిట్టూర్పులఁ బుచ్చుచు నావలికిఁ జనెను ... ... ... ...

ప్రేమసా. పే 20 పం. 21

ఊచముట్టుగ

నిశ్శేషముగ

తే. ఎంత దుర్బుద్ధి యెంత దుర్భ్రాంతి యహహ
సర్వధనములు నద్దురాచారశీలుఁ
డూచముట్టుఁగ నిలు దోఁచి యుఱికి చనుట
యెఱుఁగరో గాక యవ్వేళ యెఱుక గలరె.

పాండు. 3. 50

తే. కొడుక తమ్ములు దోడ్పడఁ గడఁగి శత్రు
వరుల గెలిచెద నంటి వ్రేకఱుఁడు దకఱ
కుండ నీతమ్ముగుఱ్ఱల నూచముట్టు
గొనియె నేవిధి యేగతిఁ జనుదుఁ జెపుమ.

భార. శల్య. 1 ఆ.

గీ. ఉద్దవిడిన పసుల నూచముట్టుగఁ దెత్తు

భార. విరా. 3 ఆ.

ఊటాడు

చలించు, సంభ్రమించు

మ. కలగెం దోయధిసప్తకంబు, గిరివర్గం బెల్ల నూటాడె, సం
చలతం బొందె వసుంధరావలయ, మాశాచక్ర మల్లాడెఁ,
గొందల మందెం ద్రిదశేంద్రపట్టణము, పాతాళంబు

ఘూర్ణిల్లె, నాకుల మయ్యెఁ గ్రహతారకాకులము, సంక్షో
భించె నవ్వేధయుఁ.

(భార. విరా.) నిర్వ. రా. 5. ఆ.

వ. వేఁటపైఁ గల తివుట నూటాడుచు...

పాండు. 3 ఆ.

ఊడనిఁబాదు

పాఱిపోవు, తొలఁగు.

క. ఒకనాఁటిరాత్రి పడు పడు
కకుఁ జెప్పక యిల్లు వెడలి గాఢతరతమో
నికరము తన దగు తోడుగ
నొకరుఁడు బేరడవి త్రోవ నూడనిఁబాడెఁ.

పాండు. 3. 49

...వేటకాఁ డిదె వెంబడించి పొంచికొని వచ్చుచున్నవాఁడు. మాటల కెడలేదు. సత్వరంబుగా నూడనిఁబాడుఁ డని హిర ణ్యకుఁ డొక్క లాఁగఁ దూఱెను...

నీతిచంద్రిక. పే. 41 పం. 6

వ. మన కింక దీనితోడిపొత్తు వల దనిన నవి యన్నియు నేక
గ్రీవంబుగా దానిమాట విశ్వసించి బిడాలంబుం బెడఁబాసి
యెటయేని యూడనింబాడె.........

శ్రీకృష్ణ భార. ఉద్యో. 6. 123. పం. 21

క. అకాంతామణినెచ్చెలు
లోకైకపనివేరు జెప్పి యూడనిఁ బాడన్....
కవిజ. 3 ఆ

క. ఆడుదునఁట లేకుంటే
యోడితి నందునఁట యనక యుండిన మునుపే
యూడనిఁబాడుదు నఁట యీ
వేడబముల నేడ నేర్చె వీఁడు తలంపన్.
నలచ. 5. 123

ఊఁతకోల

ఊనుకొనుకఱ్ఱ (ఊఁతగఱ్ఱ)

సీ. అనృతోక్తి వాని జిహ్వారంగనర్తకి
ఘాతుకత్వము వాని కూఁతకోల
రామలిం. 12

ఊలమాలగుడుచు

తహతహపడు

ద్వి. చిడిముడి బొందుచు సిగ మిట్టి మిట్టి
పడఁగఁ బలుకులు తొట్రుపడ నూలమాల
గుడుచుచు..... ........................
నవ. 3. భా

ఊవాడు

చలించు, ఆందోళించు (ఊఁగాడు)

క. అలరుంబోఁడులలోపల
నలరుం బోఁడుములు నీకు నగ్గల మన్నచుం
దల పూవాడక యుండుము
తల పూవు ధరించి వికచతామరసాక్షీ!

పారి. 1. ఆ

క. తల పూవాడక యుండఁగ
బలుసేన జయించి తిట్టి భార్యయుఁ గలదే!

విక్ర. 6. 98

ఋణము తీఱు

సంబంధము తీఱిపోవు

తే. ఇప్పటికి నాకు నీపిట ఋణము దీఱె .........

నందక. 141. పు

తే. నన్ను గైకొని యేనాఁడు నాతి సుఖముఁ
జెందె నీనాఁటి కిక్రితి సేయవలసెఁ
గా ఋణము దీఱె నాకు నాత్మజ యనుచు
బాష్పసంపిహితేక్షణపద్మఁ డగుచు.

రామకథా. ఉ. కాం ఉ. భా. 2. 103

ఋణము పణము

అప్పు, సప్పు

తే. పాలు గాఱెడు నీదుకపోలఫలక
మంటఁ గనుఁగొన నిమ్ము నాయకము నేఁడు

మొద్దు లద్దాలు గిద్దాలు మోటుగావె
ఋణమొ పణమో విచారింత మెప్పుడేని.

కవిమాయ. అం. 2. పే. 28

ఎంగిలిచేతఁ గాకి వే(నే)యనివాఁడు

బుద్ధిపూర్వకముగఁ బెట్టకుంట యటుండ నిచ్చు, తాను సుష్టుగ గుడిచివచ్చినవెనుక నాయెంగిలిచేతఁ గాకిని గసరి నైవనైన వైవఁడు. అప్పుడైనఁ దనచేత నంటియున్న మెతు కొకటి యేవలఁ బడి కాకికి లభించవచ్చునుగదా. అట్లును జేయఁడు.

మహాలోభియనుట.

సీ. కసరి యెంగిలిచేతఁ గాకి వేయనివాఁడు
సతతాన్నదానప్రశస్తుఁ డయ్యె

పాండు. 4. 210

సీ. కటకటా! యేట నొకఁ-టి సహస్రంబులై
ఫలియించు జీవులఁ బ్రతిదినంబు
సంఖ్యమాలినవానిఁ జంపి పొట్టలు నిండ
నాలు బిడ్డలు నీవు నారగింతు
పాతకుఁడకాన నెంగిలిచేతఁ గాకి
నేయఁజాలవు............

వరా. 2. 146

ఎంగిలిమంగలము

భుక్తశిష్టపదార్థములతో నిండి అమంగళ మైనది.

మ. కులదైవం బని పూని యల్కి గుడి ద్రుగ్గల్ వెట్టి కైసేయు
లోపలి కి క్లింగిలిమంగలంబు లగు దోప్పల్ రాఁగత్రం
బేమి? నిర్మలతోయస్నపనం బొనర్చిన శరీరం బేటికి నీచు
వట్టులు గట్టెం భవదాత్మశుద్ధి కిది కూడుం గా మహా
హేయముల్.

కాళ. 3. 96

ఎండక న్నెఱుఁగక

ఎండమొగమే యెఱుఁగక
వీధిమొగమే యెఱుఁగక (ఏకష్టము నెఱుఁగక)

ద్వి. ఎండక న్నెఱుఁగక యేప్రొద్దు నన్ను
నండఁ బాయనివాఁడ వయ్యో యో నేఁడు
ఇంతియింటికిఁ బోయి యేమంటి వన్న ?
సారం. 2. 531

ద్వి. ఎండక న్నెఱుఁగని యీరాజచంద్రుఁ
డవని శాత్రవులకు నర్పించి పెక్కు
గానల ద్రిమ్మరి కాయంబు డస్సి
పల్నాటి. 92 పే.

సీ. ఎండక న్నెఱుఁగని యింద్రుని యిల్లాలు
పలుపంచలను జాలిఁబడియె నేఁడు.
భాగ. ౭. 469

(ఎండయే లేని అనుట)

సీ. ఎండక న్నెఱుఁగక నుండు పూఁబోదరింటి
నీడను బొడమిన నిసువదలైన

మిత్రవిం. 4. 49

ఎండక న్నెఱుఁగడు

ఇలు దాఁటి యెఱుఁగఁడు, కష్ట మెట్టిదో తెలియఁడు.

ద్వి. వెన్నముద్దకు చూపు వెట్టినమాడ్కి-
నున్న మెత్తని మేను నొప్పెడువాఁడు
ఎన్నఁడు నెండక న్నెఱుఁగని శిశువు
కన్నుల ముత్యాలు గాఱ నేడ్చెడిని.

హరిశ్చ. 2. 924

చ. వయసున బాలుఁడయ్యుఁ బరువంబగు తెల్వని బాల పెద్ద
యెంతయు గృహకృత్యవర్తనల నెఱ్ఱ మెఱపించునునిచ్చలుఁ
సుఖోదయమున నెండక న్నెఱుఁగఁ డారయఁ జూచినఁ
గందు మేను సత్ప్రియహితవర్తనుం డితని వేఱుగ నెంచ
కుమా తలోదరీ!

తారాశ. 2. 129

ఎండకన్ను నీడకన్ను నెఱుఁగఁడు

ఎండ యెట్టిదో, నీడ యెట్టిదో యెఱుఁగఁడు.
వీధిమొగమే యెఱుఁగఁడు. (ఎట్టికష్టము నెఱుఁగఁడు.)

సీ. తే. ఎండకన్నును నీడక న్నెఱుఁగకున్న
పుట్టుభోగికి నయ్యోఁబో యిట్టి వెతలు
కడుపు దరికొనదా వీనిఁ గన్నయపుడె
యన్న యెటులోర్తురా ననుఁ గన్నతండ్రి!

సారం. 3. 87

తే. కావున రమేశుకృప నేను కడుపుచల్ల
కదల కెల్లపుడును నెండకన్ను నీడ
క న్నెఱుంగక యుంట్టము గాన నిపుడు
జగడములు పుట్ట విచ్చుట సంయమీంద్ర!

నలచ. 4. 40.

సీ. భవనంబులను వెండి పైఁడియుఁ దడఁబడ
గుఱి లేని పాడియుఁ గూడు గలిగి

క్రీడమై నెండకన్నును నీడకన్ను
నెఱుఁగకన్నలఁ దమ్ముల హితుల సుతులఁ
గూడి సుఖ మున్నవారము కోర్కు లొదవ
సత్యసల్లాప, యోహరిశ్చంద్రభూప!

హరిశ్చం. 1. 272.

తే. ఎండకన్నును నీడక న్నెఱుఁగకుండి
తనర నఱచేతియద్దంబు గనఁగ లేని
యలఘుతరరాజ్యగర్వాంధు లైనయట్టి
నరవరుల కేల వ్రతములు ధరణియందు?

రాజశే. ౩. 3. 25.

ఎండకన్నను వానకన్ను నెఱుఁగక

ఎండ వాన లెఱుఁగక.

లోపలికాలు బైట నిడు టెఱుఁగక.

ఆ. వచ్చి రెండకన్ను వానకన్నను నెఱుం
గని పురంధ్రులు...........

భార. ఆశ్ర. 1ఆ.

తే. ఎండకన్నును వానక న్నెఱుఁగఁబోక
పొందుగుపొ త్తిళ్ళలోఁ బడి పొరలుచుండి
నిన్న మొన్నటిదాఁక.....................

వ్యాఖ్యా. చాటు.

ఎండ కెండి వానకుఁ దడియు

అన్నికష్టముల కోర్చి పనిచేయు.

* ఎండమూరుపంట

ఎంత మీను వచ్చి యెంత మీనును మ్రింగె

మొదటి 'ఎంత' అల్పార్థద్యోతకము; రెండ 'ఎంత' అధికార్థద్యోతకము.

ఎంత చిన్న చేఁప వచ్చి ఎంత పెద్దచేఁపను మ్రింగినది! (ఆశ్చర్యము.)

ఎంత అలుపపు జంతువు, ఎంత బలిష్ఠజంతువు ననుభవింప సమకట్టినది! సమయము వచ్చినపు డల్పజంతువే బలవత్తర మవును.

తగరు కొండమీఁదఁ దాఁకఁ గోరినదాని
నెనుబు దన్ను దెలియ కింత పలికె
నెంత మీను వచ్చి యెంత మీఁచును ద్రింగెఁ
గాన త్రుళ్ళినెద్దె గంత మోయు.

రాధి. 3 ఆ

ంబెన్న

ఏమియురాని దంధన్న
ఓ యనిన స రాని యెంబెన్నలదే యీనాఁ డన్ని యెడల
నగ్ర తాంబూలము.

ఏకాయకి

వేగముగ, సూటిగ (మధ్య మజిలీ లేక)
ఏకాయకి నీ యింటికిం బొమ్ము.

ఒక్కడను బ్రొద్దు పొడుచు టెఱుఁగక

ప్రొ ద్దొక్కఁడఁ బొడుచునదియు నెఱుఁగక.
ఇతర మెఱుఁగక, అనన్యగతితో.

. ప్రొక్కెదము సామి నీదయ
నెక్కడనుం బ్రొద్దు పొడుచు టెఱుఁగక నీవే

దిక్కని యుందుము దాయలు
గ్రక్కతిలం గడుపుచల్ల గదలకయుండన్.

రామాభ్యు. 2. 7

ఎక్కడఁ బొడిచితే ప్రొద్దా?

ప్రొద్దెక్కడ బొడిచినదో తెలియనంతటి స్థితిలో నుండుట. అనఁగా నిర్విచారముగ, ఇతరచింత లెఱుంగక అనుట.

శా........మత్తిల్లి యుష్మత్కథాబోధం బొందితి మెక్కడం బొడిచితే ప్రొద్దా యటంచున్ సుఖశ్రీధన్యస్థితి రామరాజ్యమువలెం జే యొమ్ముపైఁ జేర్చుచున్.

బహులా. 1. 115

ఎక్కడఁ జూచినం దాన యై

అన్ని తావులఁ దానుగ నయి

వ...ఏదిక్కు జూచిన నాదిక్కననే వినంబడ నెక్కడఁ జూచినం దానయై.

మను. 4. 115

ఎగదిగ

క్రిందుమీఁదులు.
ఎగదిగ జూచుచున్నాఁడు

ఎగద్రోయు

పైకిఁ ద్రోయు
పురికొల్పు, రవులుకొల్పు అనిభావము.

ఆ ప్రాయిలోని కట్టెలు కొంచె మెగద్రోతువా?
నస్సనస్సగ వాఁ డిరువురఁ గలహామున కెగద్రోసెను.

ఎగవేయు

ఎత్తివేయు (లేదని)
ఈతఁడు నాఋణ మంతయు నెగవేసినాఁడు.

ఎడపఁ దడప

అడపా, దడపా (అపుడపుడు)

తే. ఎడపఁ దడపఁ దనూభవుం డెచట నుండుఁ
గానరాఁ డని గృహభర్త కాంత నడుగ
నింటపడవు నాయొద్ద నిచటనుండి
యరిగెఁ జనుపంగ నని భర్త కతివ మొఱఁగు.
కాశీ. 4. 85

సీ. కోణాగ్రసంఘర్ష ఘుమఘుమధ్వని తార
కంఠస్వరంబుతో గారవింప
మసిబొట్టు బోనాన నసలు కొల్పిన కన్ను
కొడుపుచేఁ దాటించు నెడపఁ దడప
క్రీడాభి. 1. 136

చ. పలికిన మాట నిల్పఁ డెడపం దడపం జెడనాడు
పం. (వేం) 1 ఆ. 43 పు.

సీ. తే. తగ్గిఁ బాయంగ లేని సంతాపజలము
సత్తవారింటి కేగెడు హర్షజలము

గోరునెచ్చెన పాలిండ్లకొనలు దడుప
నెడపఁ దడపనఁ బయ్యెదఁ దుడిచికొనుచు.
శృం. శా. 4. 93 పే.

ఎడమడుగు

వ్యత్యాసము, విరుద్ధము

క. పాడవునఁ బ్రాయంబునఁ గడుఁ
గడిఁదిబలంబునను జూడఁగా నసదృశు నీ
కొడుకని యీతని నెంతయు
నెడమడుగుగఁ జూపఁ దెత్తె యిందఱు నగఁగాఁ.
భార. ఆది. 4. 99

క. ఎడమడుగు లేని నెచ్చెలిఁ
బొడఁగాంచుట చచ్చి మరలఁ బుట్టుట గాదే
భాగ. 10. స్కం. పూ. 202.

క. ఉడు గుడుగు మోహనాస్త్రము
విడువకు మను నెలుఁగుతోడ వేగంబున న
య్యెడ కేగుదెంచి నారకుఁ
డెడమడు గించుకయు లేక యిట్లను నాతోఁ.
భార. ఉద్యో. 4 ఆ.

(పైయుదాహరణములయం దిది నామవాచకముగఁ బ్ర
యోగింపఁబడియున్నది. అట నట విశేషణముగఁ బ్రయో
గములు గలవు.)
రూ. ఎడమడువు.

ఎడ్డ కత్తెర నాలుక బెల్లము

హృదయము కత్తెర, నాలుక బెల్లము
హృదయము తీక్ష్ణాసిధార, మాటలమృత ప్రవాహములు.
"హృదయం క్షురధారాభమ్..."
"మధు తిష్ఠతి వాచి యోషితాం హృది హాలాహలమేవ తిష్ఠతి"
"విషకుంభం పయోముఖమ్"
మున్నగువానివిధమున.

క. విషవదనముఖుఁ డగుచు శాత్రవు
లకు హితు లగునట్టివారలం గని భూపా
లకుఁ డెడ్డకత్తెరయు నా
లుక బెల్లము నై మనంబులుం గనవలయున్.
భార. శాంతి. 3. 268

ఎత్తిపొడుచు

సెర్పుగ దోషము లుద్ఘాటించి మర్మములు వగుల నాడు.

సీ. తలిదండ్రు లెఱిఁగినఁ దల లెత్తకుందురు
శేరా లెఱింగిన నెత్తిపొడుచు
భాగ. 10. పూ. 978

ఎత్తువారి చేతి బిడ్డ

ఎత్తుకొనఁబడిన బిడ్డఁ డెత్తుకొనువారల చేతులం బడి యంతలంతలం బడు వాఁడెగాని యొకరిచేత నుండఁడు.

ఒకపద్ధతిన నడువక బహుముఖముల వర్తిలువాఁడు.

"ఈతఁడెత్తువారి చేతిబిడ్డ గాని యొకతెన్నునఁ బోవు వాఁడు గాఁడు. ఇట్టివానికొలువు మిక్కిలి కష్టము."

నీతిచంద్రిక. మి. భే. పే. 47. పం. 21

## ఎదురుచుక్క

'శుక్ర' తద్భవము 'చుక్క'. చుక్క (శుక్రుఁడు) ఎదురుగ నున్న అనిష్టము కలుగఁజేయు ననుట లోకసామాన్య విదితము. కాన ఈపదమునకు లక్షణయా అదే అర్థము (అనిష్టప్రదము) గ్రహింపఁబడుచున్నది.

తే. ఎలుగులకు వేరువిత్తు, దుప్పులకు గండ,
మేదులకు మిత్తి, లేళ్ళకు నెదురుచుక్క,
కాసరంబులపాలిటికంటినొప్పి
యసదు గాదుగదా భవదన్వయంబు.

శుకస. 2 ఆ. 80 పే.

సీ. మొగమోట కుడుగని పగ రాజసంబుల
యిక్కువ గురుసేవ కెదురుచుక్క

రాజశే. 2. 21

సీ. పోటుగంటులు దూఱిపోవుశూరులయిక్క
మదవద్విరోధుల కెదురచుక్క

రాజ. 3. 7

సీ. అనఘ! క్షమాగుణం బునకుఁ బెట్టనికోట
యీవణాత్రయమున కెదురుఁజుక్క.
విజ. 1. 85

ఎదురొమ్ము కుంపటి

ఎదురురొమ్మునఁ గలుగు వ్రణములలో నొకదినుసువ్రణమును 'ఎదురొమ్ముకుంపటి?' అందురు. అది పెట్టుబాధ యింతింతనరానిది.

మిక్కిలి వేధించునది, సంతాపకారణ మయినది అనుట.

చ. పతి కెదురొమ్ముకుంపటిగఁ బొల్పడకుండని లక్ష్మి...
శ్రీనివా. 1. 74

ఎదురు వెట్టి చదరంగమాడు

రెండవవానికి రొక్కము తా నెదురుపెట్టి వానితో జూదమాడుట.

వానివలన దనకుఁ బ్రయోజనము లేకపోఁగా తానే వాని కెదురువెట్టి కొల్లబోవుట.

లంచ మిచ్చి పీఁపు బ్రద్దలు కొట్టించుకొనినట్లు.

ఆ. ఎదురు వెట్టి వేడ్కఁ జదరంగ మాడెడు
పగిది నీకుఁ గల్గు పడుపుఁగూటి
సొమ్ముసంగి చేర రమ్మన్నఁ గైకొను
నట్టివాఁడు ముద్దుపట్టి! వినుము.
చంద్రరేఖా. 2. 61.

ఎదుగు పొదుగు

పెరుగుడు, విరుగుడు (హానివృద్ధులు)
వాఁకిట వ్రేలాడం గట్టఁబడిన కలబందకు వలె నెదుగు పొదుగు గాన్పింపదు.

ఎ ద్దీనె నన గొంది గట్టు మన్నట్టు

ఎ ద్దీనినది అన అవిచారముగ కొట్టములోఁ గట్టివేయు మన్నవిధమున.

మంచి, చెడ్డ విచారింపక ప్రవర్తించు మౌర్ఖ్యము నిది తెలుపును.

తే. పదర కధిపతి తెలియంగఁ బాడి యగునె
గాక యె ద్దీనె నన గొంది గట్టుమనికి
నేమనఁగవచ్చుఁ బ్రజలకు నెల్ల యెడలఁ
దల్లి దండ్రియు నేలికాతండు గాఁడె ?

విప్రనా. 5. 40

సీ. అది న్యాయ్య మిది న్యాయ్య మని చూడ కె ద్దీనె
నన గాటఁ గట్టుమం చాడు మనిరొ.
త్రిశంకుస్వర్గము అం. 2. పే.15

ఎనిమిదవ యట్టపు పారాయణము

సంహితాభాగము నందలి యట్టములలో నెనిమిదవది. తుదిది. దానిపారాయణము.
ఆఖరువ్యవహారము ఏకరువు పెట్టుట అని భావము.

ఎనుపోఁతుపై వాన

దున్నపోఁతుమీఁద వర్షము కురిసినట్లు.
మిన్ను విఱిఁగి పైఁ బడినను స్తబ్ధుఁడై యూరక నిర్లక్ష్య
ముగ నుండుట.

ద్వి. సుకవాసి పనిపంద, చూపుగుడ్డుంబు,
మామిడిక్రింది పోమరి, మేదకుండు
భూమితుంటరి, యెనుపోఁతుపై వాన,
మొండరి, చల్లచప్పుడు, గోడచేర్పు.

ఎన్ని తలలు గలవు

సమర్థుఁడా? అనుట

సీ. తే. అకట! యీప్రాణి యవిదితాత్మకుఁడు గాన
దైవికమున మహావిపత్ప్రాప్తుఁ డయ్యె
ననుచు దయచేయవలయు నిట్టినవారి
యెదుట నిలువంగఁ గ్రోధుని కెన్నితలలు?
ప్రబోధ. 4. 27

ఎన్ని గుండియలు గలవు

సమర్థుఁడా? చాలునా? అనుట.
ఎన్ని తలలు గలవు వలె.

ఆ. నాతి యిట్లు వేఁడు న న్నాదరింపక
పోవునిన్ను నింకఁ బురుషుఁ డొకఁడుఁ

డెవఁడునేఁ దలంక నేరికి నెన్ని గుం
డియలు గలవు నాదు ప్రియను జేర.

కళాపూ. 6. 38

క. ఇది నా పద మిది నా నద
ఱిది నా పొద చేర వెఱతు రెవ్వరు నేఁ డీ
మదవతికి నెన్ని గుండెలో
కదలక నే యున్నయునికి కార్య మెఱుంగన్.

శుక. 2 ఆ. 77 పే.

ఎల్లభాగ్యములకు నెల్ల

అన్నిభాగ్యములకుఁ బరమావధి.

సీ. తే. ఎల్లభాగ్యంబులకుఁ దాన యెల్ల యైన
కంచిఁ జూడని కన్నులు కన్ను లగునె?

విక్ర. 7. 114

ఎల్లుండి ప్రొద్దున ఏకాదశినాఁడు

ఎప్పుడూ లేదు, హుళక్కి అని భావము.

ఎవరికి వారే యమునాతీరే

ఎవరిత్రోవ వారిదే; ఒకరు లెవరును సాయము రారు అనుట.

ఏండ్లు, పూండ్లు

చాలసంవత్సరములు, చాలకాలము.

క. ఆపాటులనిలయంబులు
చూపట్టెం దొంటియట్లఁ జూడరె విప్రుల్
భూపాలక! యిది మొన్నటి
వ్యాపారం బేండ్లు పూండ్లు నవవలదుసుమీ.

బసవపు. 7. 108

క. నావుడు ముట్టిన జగడం
బీవేళ నె తీర్పవేని యేండ్లం బూండ్లన్
నీ వేమి తీర్చె దనుటయు
నావెలఁగుకఁ జూచి పలికె నాగ్రహ మెసఁగన్.

జైమి. 4. 68

తే. రామకరుణాతిశయము వర్ణనకు రాదు
మొదలుపెట్టిన నేండ్లును బూండ్లు పట్టు
నెఱిఁగి యెఱుఁగని చింతల నెనయఁజొచ్చి
రప్పగలి కల్ల చెల్లెంద్రు నతివమిన్న!

రామకథా. ఉత్త. ఉ. భా. 2. 109

ఉ. సాముల్లు రాలె, నెమ్మొగము సోలె, దృగంబుఝరంబు
లెక్కి-రాఁ జెమ్మట లమ్మెయిం దొడరి చేరిన నేండ్లును
బూండ్లు నయ్యె............

రామకథా. యుద్ధ. పూ. భా. 10. 71

క. ఆగుణమణి యొక్కని కిడు
బాగాలే చాలు బహుళపరిణయములకున్

బాగైన వెఱువ లోకనివి
భోగింపఁగ నీవు కేండ్లప్రాండ్లకుఁ జాలుదే.

పాంచా. 4. ఆ

చ. వెఱవక మీ కొసఁగు నొక విన్నప మిట్టివి యెల్లఁ జూచి రా
నెఱికలు గట్టుకొన్న మాఱి యేండ్లును బూండ్లును బట్టు
ప్రాయపుం జిఱుతతనంబు మీమొగము సెప్పక చెప్పెడు
నద్దిరయ్య! మా కెఱుఁగఁదరంబె మీమహిమ లీర యెఱుం
గుదు రేమి చెప్పుదే.

మను. 1. 73

...వాని జననచరిత్రంబు ......మొట్టమొదటినుండి తుట్టతుదవఱకు నభివర్ణించుటకు నేండ్లును బూండ్లును బట్టు. కట్టెఁ గొట్టెఁ దెచ్చె నన్నటుల మూఁడుమాటలతో ముడివెట్టి తెల్పువాఁడను.

ధర్మజ. 34 పు. 11 పం.

ఏకు మేకగు

మెత్తగా నుండు నేకు తీక్ష్ణమైన అంచు గల మేకుగా నగు. తనకు స్వాధీనములో నుండునది మీఁదుమిక్కిలి అలవి గాని స్థితికి వచ్చు.

సీ. తే. కాన వివరించితిని మీఁదికార్య మెట్లు
చక్కఁజేసెదొ నీయంత సిక్కులాట
మేళగాఁ జెవ్వఁ డిది మీఁదుమిక్కిలైన
దీర్పరా దేకు మేకైన దేవదేవ!

వెంకటే. 2. 21.

ఏకయి పచ్చి మేకయి బిగియు

ఏకు మేకగు
(పాతుకొని బలవంత మగు)

ఏకులకు వాడి పెట్టు

అల్పమైనదాని నధికముగ జేసి నొవ్వుట
మిక్కిలి మెత్తనై గాలి కెగరిపోవు దూదియేకులకు తీక్ష్ణ
మైన అంచు గలిగించి క్షురముల వలెఁ జేయు.

ఉ. నాకు లభీకదానవగణంబులతో సరిపోలువారె వీఁ
డేకుల వాఁడి వెట్టు దనయెన్నను దాను నిటుండి వీనిమ
న్నేకతమంత మజ్జమునియింటికి నంచుఁ గకుత్స్థుఁ డాఁకి
రా లోకము లగ్గ నల్ల నెటులో యట నెవ్వరో యంటి
నేనియుఁ.

కకుత్స్థ. 5. 45

ఆ. ముక్కుపచ్చ లార కెక్కి చకోరంపు
నిసువు మెసను కరము నిశిత మవుచు
నేకు వాడి చేసి యిపు జేల పలికెదు
వీనివిధముఁ జెలియ! వినుము తెలియ.

చంద్రాం. 5. 86

ఏటఁ బెంచువానిఁ బూటఁ బెంచు

సంవత్సరములోఁ బెంచనగువాని నొకపూటలోఁ బెంచు.
మిక్కిలి గారాబముతోఁ బెంచుట యనుట.

ఆ. ఇట్లు తల్లిదండ్రు లెంతయు గారాన
నేటఁ బెంచువానిఁ బూటఁ బెంచి......

సారం. 1. 52

సీ. తే. ......యిటు తొమ్మిది నెలలు కడుపు మోచి
మంచిలగ్నంబునను నిన్ను గాంచి నాదు
కరణ మొసరించి సంతోషకలిత నగుచు
నేటఁ బెంచినదానినిం బూటఁ బెంచి.

ప్రబంధ. 6. 45

ఏటావలిగిలిగింతలు

ఏటి కీదరి నున్నవారి కావరివారితో గిలిగింతలు.
అసంప్రాప్యములు, అలభ్యములు అని భావము.

క. కలువలు కిలకిల నవ్వెఁ
దొలిమల సెలయేటియవలి తుహినాంశుకరం
బులు గని యిప్పు డేటావలి
గిలిగింత లటంచు వానికిఁ సరిబోఁకెఁ.

సారం. 2.161

సీ. అతనిబింబాధరం బాదవిద్రుమానిపం
డని విచారించె మదాలసాఖ్య
యతనిచేసోఁకు నయ్యాట లేటావలి
గిలిగింత లని వితర్కించె రంభ

కవిరా. 3. ఆ

క. ...... యేటావలిగిలిగింతలు
సూటిగ మిముఁబోలు ఘనుల శుభదర్శనముల్
వ్యాఖ్యా. చాటు.

ఏటికోళ్ళు

నమస్కారములు

వ. అని ప్రార్థించుచు దైవంబుల కేటికోళ్ళు నిరూపించుచును...
భార. ద్రో. 2. 347

ఉ. కిమ్మనసీరు వృత్రభగశక్రుంలెసపండితుఁ డా నిలింపవర్గమ్ముల
యేటికోళ్ళు గొను ..........
వ్యాఖ్యా. చాటు.

ఏటిదరిమ్రాను

ఏటిదరి నున్న మ్రాను బలిష్ఠమే యైనను గట్టిపట్టి యొరపిడిచే ద్రోళ్ళు వంటియున్న మన్ను కోసిగి పోవును బలము లేక క్రమక్రమముగ నీటిలోని కొరిగి తుదకంది పూర్తిగఁ బడిపోవును.

క్రమముగ తఱిగి నశించున దని భావము.

క. నామాట లెల్ల నమ్మెడ
శ్యామా! చెవుడునకుఁ బట్టు శంఖము లయ్యెన్
నీమగనిరాజ్యవిభవ
స్థామము దలపోయ నేటిదరిమ్రాను లయ్యెన్.
నలచ, 5. 142,

ఏ[ట్రింతరాయబారము

(ఏ[ట్రింత = భారద్వాజపక్షి)
ఏనుఁగుమైథునమునకు ఏ[ట్రింతరాయబారమా అని సామెత.
మహాద్వ్యాపారమునకు అల్పుల సందేశము.

ఏడాకు లెక్కువ చదువు

మిక్కిలి అతిశయించు, (నేర్చు)

సీ. ఏరాజు వితరణస్మృతిలోనఁ గర్ణున
కవల నే డాకు లెక్కువ పఠించె
శ్రీనివా. 2. 41

ఏడులు, పూడులు

చాలకాలము (ఏండ్లు, పూండ్లు)

క. మరవక యేఁడులు పూఁడులు
గొాటికిన నాయొడలు మృదు వగునె నీ కేలా?
వెరవిడిచందము పుట్టిన
దరి దీనికి వెరవుఁ జెప్పెదన విను మర్థిన్.
పంచ. (వేం) 4. 196 పు.

ఏడుకట్లసవారీ

పాడె, శవవాహనం
దీనినే చమత్కారముగ — అనంతశయనం — అనిలోకమున
నాడుదురు.

ఏతులఁ బోవు

నిక్కు, గర్వించు

ఉ. చేతులు ద్రిప్పుచుం బ్రభులచెంతల నూరక మద్వినీతులై
యేతులఁ బోవుచుం దిరుగు నిప్పటి మంత్రులు తంత్రు
లిందఱుఁ గా భూతలకల్పవృక్షముఁ బ్రభూతగుణాఢ్యుని సర్వ
లోకవిఖ్యాతు వినీతు వేదగిరిఁ గాంతరచిత్తులు పోలనేర్తు రే?

పాండు. 1. 73

ఏఁదుపల్లుపోత

ఏదుపల్లు = అడవిపందికోఱ
వాఁడిగా, భంగము లేకుండ ననుట.

తే. మఱియు దానవసైన్యంబు మాఱు లేక
యొప్పి తప్పిన నిర్జనయోధవరులఁ
దోలి తొప్పర వెట్ట నింద్రుండు నిలిచెఁ
బవరమున నొక్కరుఁడు నేఁదుపల్లు పోలె.

నిర్వ. రా. 5. 88

ఏనాఁటి కేపాప మెఱుఁగని

ఏనాఁ డెట్టి దోసము నెఱుఁగని.

సీ. ఏనాఁటి కేపాప మెఱుఁగని కన్నుల
కిసిమోఁ గాటుకరేఖ లేపు గులుక.

హంస. 3. 75

ఏనుఁగు తిన్న వెలగపండు

ఏనుఁగు వెలగకాయ లాపాటన మ్రింగివేయును. కడుపులోనికి బోయినవెనుక ఆకాయలలోనిగుజ్జు కాయ ఆకారమేమియు చెడక యున్న దున్నట్లుండఁగనే లోనిది లోహరించిపోవును. అ ట్లదెట్లు హరించిపోవునో దైవమే యెఱుఁగునుగాని మఱెవరు నెఱుఁగ నేరరు.

లో నేమియు లేనిది.

లోపల లొటారం, పైన బొటారం.

తే. ముదమునను గడ్పునకుఁ బెట్టి మూతిజిడ్డు
మోమునను మేనఁ జమరి యమ్ముదితయకుఁ-
గలయ నిమిరి యేనుఁగు దిన్న వెలగపండు
నాఁగ నొప్పు గృష్ణుండు సాశ్రునయనుఁ డగుచు.
హరివం. (పూ. భా.) 5. ఆ. 122. పే.

తే. చిన్నబోయిన మోమునఁ జేర వచ్చి
దివిజపురియెల్ల నేనుఁగు దిన్న వెలగ
పంటివలె రిత్త యగుచు నప్పటికి నున్నఁ
గాంచి యతఁ డుండె నిఱుపేదకరణి నంత.
దశావ. కూర్మ. 48. పే.

మ. జగదాశ్చర్యకరప్రభావ మగు నీ సర్వజ్ఞవిఖ్యాతి యే
నుఁగు దిన్నట్టి వెలంగకాయగతి నొందుర్ లోన లోసైఁ
బయల్ సొగసై యుండెడిదో విశుద్ధతరమో చూడంగ

నాతోఁ బంతమ్ సొగసా లాడెదవే నవేందుకుసుమస్తోతవ్యా
జూటాంతికా !

నిరం. 3. 8.

క. అని విప్రవర్యుఁ డాత్మభ
వనమునఁ గలభూషణములు వస్త్రచయంబుల్
ధనములు రత్నము లారసి
కన నేనుఁగు దిన్న వెలగకాయవిధమునన్.

సానందో. 5. 79.

క. సిరి దా వచ్చిన వచ్చును
సరభసముగ నారికేళసలిలముభంగిన్
సిరి దాఁ బోయినఁ బోవును
గరి మ్రింగిన వెలగపండుకరణిని సుమతీ!

సుమతీశ.

ఏనుఁగుమీఁది సున్నము

ఏనుఁగుపై నున్న సున్నము మానవుని కందుట దుర్ఘటము
గదా. అలభ్య మనుట.

సీ. అతనిబింబాధరం బందని మ్రానిపం
డని విచారించె మదాలసాఖ్య
యతనిచేసోఁకుసయ్యాట లేటావలి
గిలిగింత లని వితర్కించె రంభ

యతనితాంబూలగంధాస్యాప్తి యేనుఁగు
మీఁది సున్నం బని మేన నెంచె
నతనికృపారసామృతవృష్టి పెదగంగ
యుదక మంచు ఘృతాచి మదిఁ దలంచె.
కవిరా. 3 ఆ.

ఏనుఁగుపాడి

ఏనుఁగునకుఁ బాడి శూన్యముగదా.
శూన్య మనుట.
ఒకవేళ నేనుఁగునకు బాడి వచ్చిన నంతుంచునా?
అంతు లేని దనుట.

సీ. ఏనుంగునకుఁ బాడి యి ట్లెన్ని యేనియుఁ
గష్టముల్ వడి రాక గలదు గాక
కుమార 6. 867

ఉ. ఆనతి యిచ్చెనా యచి శిలాక్షుర; నెవ్వనినేని మెచ్చెనా,
వానిఁ గృతార్థు జేయుఁ; బగవాఁ డయినన్ శరణంబు జొ
చ్చెనా, యానరు నేర మెంచక తనంతటివాని నొనర్చు; ని
చ్చెనా, యేనుఁగుబాడి యీడు గలదే రఘునాథనృపాల
మౌళికిన్.

విజ. 1. 54

ఏనుఁగుగవ్వ మీటినట్లు

గవ్వలలోఁ బెద్దరకపు గవ్వను ఏనుఁగుగవ్వ అందురు. ఒకపాటి మీటున కది కదలదు. పూన్కితో నెట్టవలసి యుండును.

అట్లే—కదలక యున్నయునికిన యుండుట.

ద్వి. పసిఁడిఁ దె మ్మనుచు నేఁ బలుమాఱు వేఁడ
మిసుక వేనుఁగుగవ్వ మీటినయట్లు
చదువు నంతర మాయె జాలు నీజాగు
తుద లేదు పీనుఁగుతోడిజాగరము

హరిశ్చ. ఉ. భా. 161. పే. 166

ఏనుఁగుబల్లు వట్టి చూతురె?

ఏనుఁగుదంతమును పట్టుకొని చూడఁగలరా?
గొప్పవానిదుండగముల నెన్నఁగలవా రుందురా?

చ. పురుషుఁడు పాపకర్ముఁ డనఁ బోలదు కాంతయె కాని కాంత
కుం బురుషుఁడు కీడు చేసినను భూషణ మేనుఁగుఁ బల్లు
వట్టి చూతురె మగవాఁడు చేసె నని తొయ్యలియుం
దురితంబు చేసినం బరమపతివ్రతాచరణభంగము గాదె
నరేంద్రశేఖరా!

విక్ర. 7. 174

ఏనుఁగుకొమ్మ

ఒకరకపు శాలిధాన్యము.

ఉ. ఇంచిన వేడ్కతోడ నను నేనుఁగుకొమ్ముల బాదిబొమ్మునం
బెంచిన తల్లిదండ్రులకుఁ బ్రేముడి నాయెడఁ బాయకుండను..
విక్ర. 7. 106.

సీ. ఏనుంగుకొమ్ము కాశేరికిఁ జేటాకు
విలికెలమ్ములు నెల్లు వెండసీటి
హంస. 5. 161

ఉ. సన్నుతరూపవైభవము శాశ్వతకాంతియు భోగభాగ్య మ
త్యున్నతశౌర్యరేఖయు సముజ్జ్వలతేజము నాఁడునాఁటికిన్
వన్నె దలిర్పఁగా ధరణివల్లభసూనుఁడు బాంధుకోటిలో
నెన్నిక మీఱుచుం బెరిగె నేనికకొమ్మున దాదిపొమ్మునన్.
రుక్మాం. 1. 148

సీ. ఇప్పుపూరాజనా లేనుంగుకొమ్ములు
మల్లెశ్రీగంధులు మదనగంధులు
హంస. 4 ఆ.

ఏనుఁగులకొమ్ములు వచ్చినట్లు

ఏనుఁగులకు కొమ్ములు కూడ వచ్చిన 'నింక నసాధ్య మే మున్నది?

చ. ఎనసి మనంబునందు సతికిం బతికిన్ వల పంకురించినన్
గొనకొని ధాత్రి నేనుఁగుల కొమ్ములు వచ్చినయట్లు లింక
నిప్పునికిఁ బ్రసూనసాయకుఁడె పైతరు వేమన సీక వీనిఁ
జెందిన వలరాచవెజ్జితరితీపుల చేఁ దల కెక్కఁజేసెదన్.
వైజ. 3. 10

ఏనుఁగు దాహము

ఏనుఁగునకు గలుగు దాహము సామాన్యముగఁ దీఱదు. దానికాహుతి సుమా రొక చెఱువునీరు కావలయును. అట్లే తీఱని దాహ మనుట.
అత్యాశ అని భావము.

ఏనుఁగునకు సిళ్ళు చూపినట్లు

మేకలు, దున్నపోతులు మున్నగువానిని దేవతాబలికై కొంపోవునపుడు ఒకరకపు జెండాలు గొంపోవుదురు. ఆ జెండాలకు, సిళ్ళు అని పేరు. అవి చూడఁగనే బలికేర్ప రుపఁబడిన జంతువులు కలవరపడి అల్లకల్లోలము చేయు చుండును. అట్టిచో నవి యేనుఁగులకుఁ జూపిన నవి కల వరపడి బెదరి జనమును నేలమట్టము చేయుచు వారి కల విగాక పోవును.

తే. అపుడు రాధేయుఁ డిమ్మొయి ననుజు పాటుఁ
జూచి యేనుంగునకు సిళ్ళు సూపినట్లు
గవిసి హయముల మత్స్యభూకాంతుతనయు
నేసి పండ్రెండు శరముల నేసె నరుని.

భార. విరా. 5. 84

క. కనుఁగొని సాత్యకి యేనుం
గునకు సిడులు సూపినట్లు కోపంబున భీ
ష్మునిమీఁదఁ గవిసి యుజ్జ్వల
సునిశితభల్లంబు లేసె సురలు నుతింపన్.

భార. భీష్మ. 2. 297

మ. హిమవత్పాదవనాంత కేలిరతిమై నేపారి కోపారుణ
క్రమనేత్రాంచలమై ప్రభూతమద రేఖంబైన గంధద్విపేం
ద్రము డాయం జని సిళ్ళు చూపుట సుమీ ధర్మాత్ము న
త్యుగ్రవిక్రముఁ గాంతేయు వరిష్ఠు నీవు దొడరంగాఁ జూచు
టూహింపఁగన్.

భార. అర. 6. ఆ.

ఏ నెక్కడ! తా నెక్కడ!

నే నెక్కడ! త నెక్కడ!
మా యిరువిరిలోఁ జాల యంతరము గల దనుట.

క. ఏ నెక్కడ! తా నెక్కడ!
ఏ నెక్కెడునట్టి పట్టపేనుఁగు నడుగన్...

ఐరావతచరిత్ర.

ఏ నెక్కడ! నీ వెక్కడ!

మనయిరువురికి నరకకు దేవలోకమునకు నున్నంత యంతర
మున్న దనుట.

క. ఏ నెక్కడ! నీ వెకడ!
మానవసామాన్యుఁ డనుచు మదమున నెఱుఁగం
గా నేరక ననుఁ బొదివెదు
హీనమతిం ధొలఁగి యరుగు మెందులకైనన్.

హరి. 3. 99

ఏనోరు పెట్టుకొని మాటలాడుదము ?

ము న్నొకరకముగ నాడిన మాట పాటిదప్పి మఱొకపద్ధతికి నుత్తరకాలమున నొకపుడు రావలసివచ్చినపుడును, సిగ్గు మాలినపని యేదేని జరిగియుండి మఱల మాటాడఁబోవు నపుడును కలుగు సిగ్గు, అభిమానము నిది తెలుపును.

వ... ఇంతలేసి సంసారచ్ఛేదంబులు మనయూరిపుణ్యాత్ముల వలననేకదా యయ్యె నింక నేనోరు పెట్టుకొని మాట లాడుద మనువారును............

ఉ. రా. 6. 343

ఏనోరు పెట్టుక పిలుతు?.

పై 'ఏనోరు పెట్టుక మాటలాడుదుము' వలెనే అనువు కానట్లు ప్రవర్తించి మఱల నెట్లు వానితో మాటలాడఁ గలను, పిలుతును అని సిగ్గిలుట.

తన యవిశ్వస్తత్వమునకు, అవినీతికి సిగ్గిలుట.

ద్వి. ఏనోరు పెట్టుక యిఁక వారిఁ బిలుతు
నానేర మింతన నావశ మగునె?

ప్రభులిం. 23. 176 పు.

ఏపనికిని బొడ్డు వంపకుండు.

ఏపనికిని నడుము వంచి పూనకుండు.
నడుము వంచి ఏపనియుఁ జేయకపోవు.

ఉ. ముందటిభంగి గాదు, కడు మూర్ఖతనంబులు, పెద్దయింటిలో
నిందఱిమోజయుం జెఱుచు, నేపని కైనను బొడ్డు వంప లే
దందుకుఁదోడు చీమ చిటుకన్నను వాదుకు వచ్చుచుండు నీ
సుందరిలాగు లేవలనఁ జూచిన లెస్సలు గావు తమ్ముఁడా!
భోజ. 6. 142.

ఏపోకలఁ బోయినఁ బోనిమ్ము

ఏనడక నడచినను నడువనిమ్ము.
ఎట్లు ప్రవర్తించిన నేమి? యనుట.

క. నాకంటెఁ దాను ఘనుఁడే
యాకొలఁదియు బయలు సేయునంతకు నే యే
పోకలఁ బోయినఁ బోని
మ్మాకరణిం జణిగిపోవ నిత్తునె వీనిన్ ?
కళాపూ. 2. 80

ఏ మొగమున జూతును ?

ఏనోరు పెట్టుక పిలుతు మున్నగువానితీరునఁ గొఱగామిం
బ్రవర్తిలి యిఁక వాని నేమొగమునఁ జూడఁ గలనని తన
కించుఁ దనమునకుఁ దానే సిగ్గువడుట.

సీ. అదె వచ్చె నిదె వచ్చె నని నా కెదురు చూచు
నీశు నీక్షింతు నే నేమొగమున
కాశీ. 5. 324

25082



ఏయూరి కేత్రోవ ?

ఏయూరో, ఏత్రోవయో ? ఆ యూరు తెలియదు; దానికిఁ ద్రోవ తెలియదు.

ఏదియుఁ దెలియ దనుట; ఏది ఎ ట్లానో అనుట; వా రెవరో వీ రెవరో; ఒకదాని కొకటి సంబంధములేదనుట.

మ. అసఘాత్ముల్ మును పెక్కుభంగుల ధనం బార్జించి పా
తాళమం దెసయం బాతుదు రూర్ధ్వలోకముల కంచేయూరి
కేత్రోవరా యని మా కేసన కేశవేశుగుడిపై నాచంద్ర
తారంబుగా నిసతుల్యంబగు హేమకుంభశిఖరం బెత్తించె
నత్యున్నతిన్.

పద్మపు. 1. 41

మ. వనితా! నీపతితోడఁ గూడవలతేన్ వా రేల? వీ రేల? నీ
కనిన న్నాయనిరుద్ధుఁ డున్నయెడ కెట్లైనన్ వెలార్తేనిఁ
బోయిన నాతండు కులాభిమానఘనుఁడై యేయూరి
కేత్రోవ యంచనుమానించినఁ ద్రోపసంగొలవిఁ జేయం
జూచదే క్రమ్మఱన్.

ఉ. హరి. 5. 160

క. తరుణీసంగమ మెక్కడ?
యిర వగు యోగదశ యెక్కడే యూరికి నే
తెరువు జితేంద్రియుఁ డగు దు
శ్చరితుని యోగంబు దంభసంజ్ఞమ కాదే ?

హరివంశ. పూ. 40. పే. 90

...రసమో, విరసమో; పాత్రపోషణమో, శోషణమో, ఏయూరికేత్రోవయో, కవులకు తెలియదు; ప్రేక్షకులకు తెలియదు...

కవిమాయ.(భూమిక)పే. ii

సీ. ఏను తత్త్వంబులు నెఱుఁగనివారికి
నెఱుకకు నేయూరి కేది తెరువు
పాండు. 4. ఆ. 278.

ఏయెండ కా గొడుగు పట్టు

ఎట్టి యెండ కట్టిదే గొడుగు పట్టు.
'ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటి కా మాటలాడి' అను పద్ధతిని వర్తించు.

మ. కుడువం జొచ్చును బ్రాహ్మణార్థములు బెకు(-ల్ రాజ
కీయార్థముల్ నడుపం జూచును యాజ్ఞవల్క్యుఁడు ధరన్
నానోచ్చనీచంబులన్ దెస లేక న్నటియించుఁ గాలము
కొలందిం బోవు నేయెండ కా గొడుగుం బట్టు ధనార్జనంబు
నకు నెగ్గున్ ప్రొుగ్గు త గ్గేమనున్.
తెలుఁగునాడు. పే. 41.

ఏళ్ళు కోళ్ళు ఏక మగు

ఏళ్ళు అన నదులు. కొద్దిపాటి కాలువలుగ నుండి అట నట నుండువాటిని కోళ్ళు అందురు. చాలలోతగు

నదులు, సామాన్యపుకోళ్ళు అన్నియు వెల్లువలుగఁ బాఱు జలమునఁ బొంగి ఏకమట్టమునకు వచ్చు.

స్థల మంతయు నేకజలమయ మగు.

ఐదు పదిసేయు

చేతులు జోడించుకొను; వెనుకడుగు వైచు.

తే. అయిదు పది చేసె నన ముందరడుగు వెనుక
బెట్ట ననుటకుఁ బేరుగా వెలయుచుండు.

ఆంధ్రభాషా. 3. 105

చ. అతులితధైర్యశౌర్యమహిమాద్భుతసాహసులై మహో
గ్రతా ప్రతతనిశాతనిషక్తపక్షపాణవిదారితదేహులై రణ
క్షితిఁ బడి వత్తురైదు పదిసేయక నాకఁపు యిట్టి నన్ను నీ
వితురులఁబోలెఁ గైకొనక యేఁచెదవకట పాండునందనా!

హరవి. 7. 131

సీ. తే. ఐదు పదిసేయ నేరఁ డాహవముఖమున.

శృం. శా. 1. 14 పే.

వ...కలంగక తిరుగుడు వడక యైదు పదిసేయక బీరంబులు
సెడక బీరువోక యోడక.........

ప్రబంధరా. 788

చ. ఉరవడిఁ బోరికై కవచ మొల్లరు మంత్రములందుఁ దక్కఁ
సుస్థిరనిజభక్తి నైదు పదిసేయరు దత్తినఁ దక్క మంటికై

పౌరల రథీశుఁ డీక మలబుద్ధి ఖళూరికఁ దక్క వజ్రదోః
పరిఘవశీకృతాన్యనరపాలకు లప్పురి రాకుమారకుల్.
ఆము. 2. 25

ఉ. పుట్టిననాటనుండియును బుణ్యులు సత్పుల మొందు నంతకున్
బట్టినకార్య మీశ్వరుఁడు పట్టిన నీని దృఢప్రతిజ్ఞ లే
పట్టున ధర్మముల్ విడని ప్రాజ్ఞుల తద్జ్ఞులపాలి వేలుపుం
జెట్టులు, పౌర నైదు పదిసేయని శూరులు వీటిరాసుతుల్.
పాండు. 1. 110

తే. నవసమాగమవేళ నయ్యవసరమున
నువిదలజ్జాభరంబున కోహటించి
యైదు పదిసేసె వలరాజు నంతవాఁడు
నరయ నెవ్వానిసొమ్ము జయాపజయములు.
నైష. 7. 168.

సీ. తే. ...ఐదు పదిసేయు కుత్సాహి యైన యాప్త
బలము నేలఁగవలయు భూపాలునకు
శృం. శా. 4. 105 పే.

ఐదుపది సేయక

సమస్కరింపక, వెనుకంజవేయక.

చ. ప్రిమఃలని శౌర్యసంపదలఁ బెట్టిన దండలు ద్రివ్వకే కదుం
గదుముచు హుంకరించుచును గ్రైదువుఁ బావుచు నట్ల
యిట్లయం,చదె యిదె యంచుఁ దప్పకొను మంచుఁ దగున్

బళి యాచు నెందు గన్,జెదరుట లేక మైదు పదిసేయక
పోరిరి పేరువాఱుచున్.

కళాపూ. 8. 100.

ఐపు అజ

అడపొడ

వాఁడు ఐపు, అజ లేకుండ పోయినాఁడు.

ఐసరుబొజ్జ

పెరవానిమాటల కుబ్బిపోవుటయందలి అనుభావమునఁ
బ్రయోగింపఁబడు నూఁతపదము.

ఉ. కాంతలమాట నమ్మికొని కంతునికిం గడు లోఁకువై తదీ
యాంతరభావముల్ దెలియ కైసరుబొజ్జ యటంచు నుబ్బు
చుం దెంత వివేకులైన మది నీవిషయంబు పరీక్ష సేయఁగా
నెంతయు బుద్ధి నమ్మికొని యేటను బడ్డ విధంబు కాదొకో.

శ్రవణా. 3. 75.

ఒకఁడు పోయినత్రోవ వేఱొకఁడు పోక

అందఱు అన్ని త్రోవలకయి

చెల్లాచెదరయి

సీ. తే. తిరిగిచూచుచు దల్లిగ దీసికొనుచు
దగలు దొట్టి యథాయథ లగుచు విఱిగి
యొకఁడు పోయిన త్రోవ వే ఱొకఁడు పోక
చెట్టొకఁడు గాఁగఁ బఱచిరి చెంచు లపుడు.

మను. 4. 103

ఒకఁడు చనిన తెరువున వేఱొకఁడు చనక

చెల్లాచెదరై యొకరిగతి మఱొకరెఱుంగక.

వ. ......బృందారకబృందంబులు ఘోరదండంబుల సమందంబులగు భయంబులం బొంది వికలతం బెగడు గుడుచుచు, నొక్కరుండు చనిన తెరవున గదిసి వేఱొక్కరుండు చనక నలుదిక్కులకుం బఱవందొడంగిరి.

హరి. 1-183.

ఒకకుత్తికై యుండు

ఒకటిగఁ గలసిమెలసి యుండు

క. ఒకకుత్తికై యుండెడి మీ
రకటా చెలియెడల నింత యతిసాహకమా
పికమా, శుకమా, యిఁక మా
నక మాసుకుమారగాత్రి నాయమె యేఁచక.

అని. 3. 35

ఒకటికిఁ బదాలు కల్పించు

లేని పోనికల్ల అల్లిక లల్లి నేరము లారోపించిచెప్పు.

సీ. తే. తగునె యక్కట బుధనుతోదారగుణావి
రాజి సన్మార్గవర్తనఁ దేజరిల్లు
పరమసాధువు సారంగధరునిమీఁద
నొకటికిఁ బదాలు కల్పించి తోలతాంగి!

సారం. 3. 47

'కొంచె మున్న గంపంత చేయు' అన్నట్లు.

ఒకఁ డొకని మొగంబు గానక చను

ఎవరికి వారుగ చెదరి పాఱు.

క. వికలగతి నున్న రాక్షసు
లొకఁ డొకని మొగంబు గాన కూరక చనిరి.........
ఉ. హ. 4. 270

ఒకగుడ్డు మునికిఁబోయిన నేమి?

పది గ్రుడ్లలో నొకగ్రుడ్డు అవిసిబోయిన నేమి నష్టము?

క. కులమునకు గొప్ప గుద్దలి
ఖలుఁడు కులాంగారకంబు కష్టుఁడు వీనిం
బొలియింపుఁడు ఘనశస్త్రం
బుల వెస నొక గుడ్డు మునికిఁబో నేమి యగున్ ?
నృసిం. 4. 25.

ఒకచంటఁ బాలు నొకచంట నెత్తురు గురియు

ఒకరిం జూచినఁ బ్రేమ, మరియొకరిం జూచిన గోపము కలుగుట.

క. కరుణయుఁ గోపముఁ గనుఁగవ
నొరయఁగ నొకచంటఁ బాలు నొకచంటను నె
త్తురు గురియుగతిఁ జనార్దను
ధరణీశసుతద్వయంబుఁ దప్పక చూచెన్.
ఉ. హ. 4. 59

ఒక కొలికికి వచ్చు

ఒక పరిణామమునకు వచ్చు.

క. జలచరములు తలచూపక
కలవరపాటునఁ జెలంగు గన్నుల సమత్తన్
జలరుహదళములు చిలుకల
కొలికిం గనుఁగొన్న నొక్క కొలికికి వచ్చున్.
విప్రనా. 2. 44

ఒక్క కుత్తుక యగు

ఒకటే కుత్తుకయగు, కలసిమెలసియుండు.

ఉ. ...కొమరు సెట్టియు బోటియు నొక్క-కుత్తుకై...
బసవపు. 4. 156

ఒక్క కుత్తుకై యుండు

ఒక్కటిగ భేదభావము లేక కలసిమెలసి యుండు.

తే. అందునది భూతి తొలుత నీ యనుఁగుభార్య
యందుకొనువాఁడ వీవు ననంతరమున
నాలు మగఁడును నొకకుత్తు కైనఁ గాక
యిట్టి ధర్మంబు మిన్నక యేల కలుగు ?
హరవి. 2. 60

ద్వి. చిలుకలు పిల్లులు చెరలాట లాడు
చిలువలును నెమళ్ళు చేరిక నుండు
తక్కిన జంతుసంతానంబు నట్ల
యొకక్కుత్తుకయు నై యుండు నాశ్రోవ.
ప్రభులిం. 20. 154 పు.

ప. ...సదాశివుం డుమాదేవితోడ నొక్కకుత్రికగా మను చున్నవాఁడు.

పరిబోధ 5. 42

ఒక్క గరిడిలోఁ జేసిన సామె

ఒక్క గరిడీలో సాము నేర్చుకొనినవా రొక రొకరి శక్తి సామర్థ్యములు మెలకువలు నెఱిఁగియే యుందురుకదా. అట్లే—ఒకరి నొక రెఱింగియె యున్నవార లని భావము. మన మొక్క గరిడిఁ జేసిన సామెకద.

చంద్రభాను.

సీ. గుట్టెఱుంగు ది దేల గురులతో గుటగుటల్
బిగియక చనఁగదే బిసరుహాక్షి
కుసిగుంపు లిడ కేగు కొన్న యంగడిలోన
మాఱుబేరము లేల మంజువాణి
తరితీపు లిఁక నేల తల్లిపుట్టిలు మేన
మామకుడాఁగునే మచ్చెకంటి
యొనుగుసేఁత లివేల పద యదే మన మొక్క
గరిడి సేసిన సామె కదె లతాంగి

రాజ టన్నను జెలి వలరాజటన్నఁ
జెల్లకే యుల్ల మెఱియించు వెల్లఁదనముఁ
దల్లడంబున దడబాటుఁ దత్తరంబు
నెప్పగిది విచ్చె వచ్చె సి గ్గెటుల ననుచు.

చంద్రాం. 6. 135

ఒక్కకోడికూయుపల్లె

ఒకేకోడి కూయుచుండు కుగ్రామము.

చాల చిన్నయూరు అనుట.

క. తిరునాళ్ళను దేరులు నన
వరతంబును సంగరంగవైభవములునుం
దిర మగును దేవళంబులఁ
బరఁగఁగ నొక కోడి గూయు పల్లియ నైనన్
విప్రనా. 1. 60

ఒజ్జలబంతి

అక్షరములను ఒరవడి వ్రాయుటలో తొల్దొల్త నేర్పరుపఁబడు మేలుబంతి.

ఆదర్శము అనుట.

సీ. తనకులాచారవర్తన వైష్ణవాచార
పర్యాయముల కొజ్జబంతి గాఁగ.
పాండు. 1. 20

ఒజ్జలపుచ్చకాయ

ఒక గురువు స్థూలతమములవు దనయండములను అంగవస్త్రముచేఁ గప్పికొని కూర్చుండి శిష్యునకుఁ జదువు చెప్పుచుండెను. అంతలో నొక వైదేశికుఁ డయ్యెడ కేతెంచి యద్దానిం జూచి శిష్యునితో నిదేమని ప్రశ్నించెను. ఆతఁడు కొంచె మాలోచించి 'అది పుచ్చకాయ లెండి' అనెను. అంత నాతఁడు "ఔనౌను, గురువుగారిది

కావున పుచ్చకాయయే" అనుచుఁ దనత్రోవన వోయెను.
పెద్దవారినలుసులను గప్పిపుచ్చుట.

చ. వయసునఁ గంటె కిం పయినవాని రమించుట ధర్మ మింతి క
ట్లయె మగవాఁడు చక్కనిమిటారికిఁ దక్కి రమింపఁగా
వలెన్ నయ మిది న్యాయశాస్త్రముల నమ్మకు మొజ్జల
పుచ్చకాయయా, నయవిదుఁ డా గురుండు మదనత్వర
నగ్రజుభార్యఁ గూడఁడే.

దశావ. రామా. 218 పే.

శా. ఓహోహో పురుహూతుఁ డెంతటి గృహస్థో యిట్లు దాఁ
బల్కె నీయూహాపోహము లెందుఁ బోయెనో కా ప్రత్యూ
షంబునం గోడియై మోహోద్వృత్తి నహల్యఁ గూడు
నెడలన్ బోధింప నే నొల్ల నిట్లాహా యొజ్జలపుచ్చకాయ
విత మారా వేయు నిం కేటికిన్. తారా. 4. 181

చ. విలసితవీచికాయతరవిప్రతిబింబమిషంబునన్ మహాజలనిధి
లక్ష్మ్య పార్శ్వశయ చక్రిపయిం జేయి చాచి యొప్పు
సంద్యలఁ బురలక్ష్మి ధర్మవిధు లన్నియునొజ్జలపుచ్చకాయ
గావలయు విడండతండురసవత్పరిఖామిష బాహుబంధమున్.

కళాపూ. I. 113

శా. .............చని తా రూరూరు నిప్పౌరుషుల్
ద్రోహం బెద్దియొ యంటగట్టి వెలి నీరోధింత్రు కాల్వట్ట మ
మ్మాహా! యొజ్జలపుచ్చకాయవిత మారా వీరిచారిత్రముల్

వ్యాఖ్యా. చాటు.

ఒట్టిగొడ్డు తాకట్టు

నిరుపయోగకరమైనదని భావము.

ఉ. పట్టపగళ్ళు రే లిచటఁ బాయకయుంటివి మంచివాఁడవే
చుట్టము వచ్చుటెట్లు నినుఁ జూచిన నీగొడవేల కట్టుకో
బట్టయినట్లొ కూరకొక పాతిక కాసులొ యొట్టిగొడ్డు తా
కట్టని తాడనాస్పదకృకాటికి చేటిక కన్నుగీటినన్.

బహులా. 5 ఆ. 90 పే.

ఒడలు దాచు

ప్రాలుమాలు

శా. బాహాస్తంభవిజృంభమాణబలసంభత్కీర్తికిన్ జూప వి
ద్యాహంకారపరాక్రమక్రమణదక్షారాతికిన్ ఖ్యాతికై
యాహా! నేఁ డిదె కేల విల్లుగొని లక్ష్యం బేసి పాంచాలిఁ
గొన్ బాహూత్పన్నన కిట్టిచో నొడలు డాఁపం జెల్ల
దొక్కింతయున్.

పాంచా. 2. ఆ.

సీ. నేఁ జేతఁ బనివట్టితేఁ జూచి ముందుగాఁ
దా నందుకొను నొడల్ దాఁచుకొనదు.

వైజ.

ఒడలు ఓడగు

శరీరము గుల్లయగు

సీ. గుటి తప్పిపోవు ముందటి విచారము లేక
సావడి కుఱ్ఱఁగు మత్సరము వుట్టు
నగరివారు హసింతు రగ నేను బిన్న పె
ద్దలకుఁ జాలని తలిదండ్రు లోర్వ
రింటికి సేగి యటా నెవరు మెచ్చరు లేని
గర్వంబు గొట్టుఁ జేకాను నల్లు
నోడ లోకు గాఁ జొచ్చు నోనువుల పా లగు
సందులు దూఱు విశ్వాస మెడలు

చిన్నపని గాను లంజరి నున్న వినుము
ప్రజలు మీ రోకటైన మాపయికి వచ్చుఁ
బదుచడవు నీవు మాబిడ్డ పసరు మొగ్గ
మొక్కదను రాకు నీ విది మొదలుచేసి.

నిరం. 2. 129

ఒడలు చిదిమినఁ బాలు వచ్చు

పసితన మనుట.

సీ. తే. పతి జనించినకోలెను బరహితైక
లోలమతి యొడల్ సిదిమినఁ బాలు వచ్చు
నాతఁ డిది కార్య మని నిశ్చయంబుచేత
నాయభాగ్యంబ యొం డొక చేయు నేల?

నిర్వ. రా. 9. 22

ఒడ లెల్లఁ గన్నులుగఁ జూచు

కన్నార్పక తదేకదృష్టితోఁ జూచు.

చ. ... ... ...సహస్రదృక్తనూజుని నోడ లెల్లఁ గన్నులుగఁ
జూచిరి మానసముల్ గలంగఁగన్.

విజయ.

ఒడి దప్పిన పామువోలె

ఒడినుండిదప్పించుకొనినపామువలె.

క. కడు వెఱఁ గంది మురాంతకుఁ
డోడి దప్పిన పామువోలె నుండఁగ మఱి దా
నోడిసెల జొన్నల కాడెడు
వడువునఁ బౌండ్రుండు తాల వైచెం బెలుచన్.

ఉ. హ. 3. 103.

ఒడిగట్టు

పాల్పడు, (భరింప నీకొను)
లోకనింద కొడిగట్టితిగా

సారం.

ద్వి. తిట్టున కొడిగట్టి తిరుగుచున్నాఁడ......

హరిశ్చ.

ద్వి. చెప్పఁగాఁ గల వెల్లఁ జెప్పితి దేవ
చెప్పినమాటలు చెవిఁ బెట్టఁ డయ్యె
గట్టిగాఁ జావుకుఁ గడు తెంపు జేసి
యొట్టి గట్టుక నూగుచున్నాఁడు దేవ.

రంగనా. యుద్ధ. 357

ఒఱఁగుబిళ్ళ (ఒరగుబిల్ల)

ఒరగుదిండు (బాలీసులోనగునది.)

సీ. కూటసాక్ష్యమువాని కూర్చుండుగద్దె జూ
పోపమివానికి నొరుగుబిళ్ళ.

రామలిం. 22

ఒఱగొడ్డెము.

మనసు నొప్పించు కాపట్యగర్భితమవు మాట.

క. బిడ్డలకు బుద్ధి సెప్పని
గ్రుడ్డికిఁ బిండంబు వండి కొనిపొం డిదె పై
బడ్డాఁ డని భీముం డొఱ
గొడ్డెము లాడంగఁ గూడు కుడిచెద వధిపా!

భాగ. 1. స్కం.

ఓం అను.

అంగీకరించు, అల్లె యను

ఉ. ఆమెయి రాయబారమున కత్యధికక్రుథ బూని భాస్కరుం
డోమని భీమనాదరభసోచ్ఛ్రితభేదవాదవా
త్యామయచక్రచంక్రమతతంబుగఁ బోరఁగ శైలశీలియై
శ్రీమహితస్వకీయమతరీతి జయించు జయి న్నయించెదన్.

శంకరవిజయకథా. 5. 60

ఓడ విడిచి వదరు పట్టినట్లు.

పడవ వదలి సొరకాయ బుఱ్ఱను పట్టుకొన్నట్లు.

తే. అనిన మనుజేంద్రుఁ డిట్లను మునివరేణ్య!
మత్కులాచార మెడలి యామానవతుల
గూడి యుండుట వివరింప నోడ విడిచి
వదరు పట్టినయట్లు పో త్రిదశవంద్య!

హరి. 2. 182

ఆ. శకనరేంద్రచంద్రచరణాబ్జసంసేవ
విడిచి యావిదర్భవిభుని గలసి
వచ్చు టోడ విడిచి వదరు పట్టుట సుమీ
చెప్పఁ దగిన మాట చెప్పినాఁడ.

విక్ర. 4. 64

ఓడలు బండ్ల వచ్చు బం డ్లోడల వచ్చు

ఓడలపై బండ్లు వచ్చును; బండ్లపై నోడలు వచ్చును. ఒకప్పు డోడలపై వచ్చిన బండ్లపై నోడలు రావచ్చుఁ గదా !

ఆయాసమయములందు నాయావస్తువులు తమ కనుకూలము లవు తావులఁ గాలవశమున గలియుచుండు ననుట.

ఆయాపరిస్థితులు అయాసమయములందుఁ గాలవశమునఁ గలుగుచుండు ననుట.

క. ఓడల బండ్లును వచ్చును
ఓడలు నాబండ్లమీఁద నొప్పుగ వచ్చున్ ........

ఉ. పాడిఁ దొలంగఁ జన్నె యొకపట్టునఁ గొల్చెదనంచు మా
టాడితి సర్వదైవతకులాధిప యోడలు బండ్ల వచ్చు బం
డ్లోడల వచ్చు నొండొరుల కొక్కొకచో ననువైనతావులం
గూడుట యిష్టబంధులకుఁ గ్రొత్తయె నిత్తఱి నింత యేటికిన్
ప్రభా. 1. 94

ఉ. చేడియ రమ్ము వెన్నెలయుఁ జీఁకటివంటివి సుమ్ము మేలునుం
గీడును గొంతకాలము సుఖించిన వార కృశింతు రాత్రిమై
నాడిక లొందు వార సుఖమందుదు, రోడలు బండ్లువచ్చు బం
డ్లోడల వచ్చు, నీవు నిటు లూరక చింతిల నేల మానినీ!
సారం. 3. 106

ద్వి. భావింప సుఖదుఃఖఫలములు రెండు
కావడికుండలు కావటే తల్లి
వినుమమ్మ చీఁకటి వెన్నెల సమము
అనువొంద సంసార మని వినలేదె
ఓడలు బండ్ల బం డ్లోడల వచ్చు
వేడుక కొన్నాళ్ళు వెతలు కొన్నాళ్ళు.
సారం. 2. 617

ఓమనగాయలు

ఓమనగుంట లాడు గింజలు.

వ. ......క్రొత్తయగు మచ్చికం గచ్చు వదలక గోము
మెఱసి యోమనగాయలం గా నోముచు...
పాండు. 2. 25

ఓమనగుంటలు

చిన్న చిన్న గుంటలలోఁ బోసి చింతగింజలు, సన్న సన్న రాళ్ళు మున్నగు వానితో నాడుకొను నొకరకపుటాటలు.

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం బొమ్మ పెండ్లిండ్లు
గుజ్జెనగూ, ళ్లచ్చనగండ్లు, పింపిళులు, కుచ్చీల్, గీరనంగింజ,
లోమనగుంటల్, కనుమూసిగంతనలు, కంబాలాట లోనైన
ఖేలనముల్ మీఱఁగ బోంట్లతో నలరె బాలారత్న
మెల్లప్పుడున్.

కళాపూ. 6. 202

ఓసి యన్న ఓ యను మాత్రమున కైన నుండవలదా!

పిలిచిన ఓయని పలుకునంతకైన నుండవలదా?

కొంత గాకున్నఁ గొంతకైనఁ బనికిరావలదా? అనుట.

తే. తిథులయం దైన మఱి యపత్నీకుఁ డనుచు
బ్రాహ్మణార్థంబు జెప్ప రేపాటివారు
నొకతె రూపసి గాకున్న నోసి యన్న
నో యనెడుమాత్రమునకైన నుండవలదె?

శుక. 3. 146 పే.

ఓరపారలు దిద్దు

నెరసులు (పొల్లులు) సరిచేయు, సరిదిద్దు.

సీ. తే. సత్కవీంద్రులు రచియించి చదువు పద్య
సమితియం దోరపారలు చక్కదిద్ది

ప్రౌఢి గనిపింపఁజేయు భూపాలుకొలువు
ప్రజల కవ్వేళఁ గన్నులపండువయ్యె.

కువల. 2. 9

ఓరంతప్రొద్దు

దినమంతయు, అపుడు నిపుడు ననక యెల్లపుడు.

సీ. ఏను బోయిన జాడ యెఱుఁగక నాతల్లి
దండ్రులు మది నెంత తల్లడిలుచు
నుండుమరో, నన్ను నోరంత ప్రొద్దును
నెత్తి పెంచిన దాది యెంత వగచు
చుండునో... ....... ...

భోజ. 4. 120

సీ. ఓరంతప్రొద్దును ఘోరని విసరుచుఁ
గెరలు కరువలి నకీబు గాఁగ.

వరాహ. 10. 29

మ. ......బ్రహ్మమిత్రుండు శిష్యులకుం గంటను వత్తి బెట్టు
కొని యాయుర్వేద మోరంతప్రొద్దులు జెప్పఁగ......

మను. 5. 7

తే. వెఱువ కోడక యొకరుండ వ్రేలఁ జూప
నెంతవాఁ డక్కుమారు నోరంతప్రొద్దు
గలసి పాసి పోఁ జాలని కతన మనకు
నేల తల గాళ్ళు నిలువమి నిజముగాక.

ఉ. హ. 5. 282.

సీ. తే. నెఱయ నాఱని గారాము నిజతనుజుల
కన్న శాస్త్రమర్యాద నిషక్కలుపవృత్తి
సంకసదులకుఁ గఱపె నోరంతప్రొద్దు
గనుల వ త్తిడుకొని యొక ఘనమనీషి.

వాఖ్యా. చాటు.

ఓలచెంగనాలు

అపజయము

సీ. అపజయసంజ్ఞయై యలరు బన్నము విఱు
గోటమి యోడుట యోలచెంగ
నాలు విఱుగుడు నోటు నా......

ఆంధ్రభాషా. 2

ఓహరిసాహరి

తండోపతండములు

సీ. ...ఓహారిసాహారి నుయ్యాల చేరుగా
వెనుకొంచుఁ దెరలుచుఁ బెనఁగు నెడలు.

భార. విరా. 3. 165

వ......దుశ్శాసను ము న్నిడుకొని మనదిక్కు-రాజకుమార
వర్గంబు వారలతోఁ దలపడిన నుభయబలంబులుం బురి
కొని యోహరి సాహరిం బెనంగుచుండె నప్పు డక్కడ.

భార. ద్రోణ. 3. 140

ఉ. .........యుద్ధతుల్
ముప్పిరిగాఁ గిలార్చి బలముల్ బురికొల్పి తుపాకి నాదుచే
నుప్పరవీది బిట్టదర నోహరిసాహరిగాఁ బెనంగఁగన్.
రంగారా. 3. 111

వ. ఇట్లోహరిసాహరి నల్లాడు హరార్జునులయందు.......
హరవి. 7. 73

ఔఁగాదను

అవునని, కాదని విమర్శించు.

ఉ. యాదవసింహ! నాతలపు నప్పుడు వారలపాటొకింతయౌఁ
గా దనుదాఁక లేదు గలకం బడజొచ్చె......
ప్రభా. 1. 83

ఉ. ఆకమలాయతాక్షిఁ దమసాపరపారమునం దెలర్చు వా
ల్మీకికులయాశ్రమం బడరు మేదినికిం దగ నింతనంత మం
దాకినిపొంత నిర్జనవనాధ్వమునం డిగఁబెట్టి వేగ మి
క్ష్వాకుకులేశ ! పొమ్మగును గా దనఁబోకుము నీకు మే
లగున్.
రామకథా. ఉత్త. ఉ. భా. 2. 96

ఔఁగాములు

అగుట, కాకపోవుట; మేలుకీళ్ళు; మంచిచెడ్డలు.

తే. దీని:యౌఁగాములన్నియుఁ దెలిసి శిష.........
పరమయోగివి. 3. ఆ,

క. చనునే వగవఁగ నొకయెడ
ననయము నగు నలువకైన నోఁగాము లొగిన్
యయాతి. 3

క. అన నయ్యంగన నా కే
మన నో రున్నయది మీర లనినంతయుఁ జె
ల్లును మీ కోఁగాములు దె
ల్ప నుపాయం బొకటి కానఁబడునందాఁకన్.
కళాపూ. 3. 180

వ... నలకూబరుండును దత్కాలం బెట్టిదియొ కాని యా
గాములు వివేకింపలేక యిది యిట్టి శాపంబునకుం దగు
నని పలికి.........
కళాపూ. 3. 234

తే. అట్లు పోద్రొబ్బుటయు నతఁ డాత్మ నిచ్చ
గించుకొని యుండెఁ గాని తా నెంచఁ డయ్యొ
రంభయాఁగాము లా ప్రతిరంభ మీఁది
ప్రేమఁ గాముకుల్ నూతనప్రియులు గారె ?
కళాపూ. 3. 237

కంకణముగట్టు

దీక్షబూను

సీ. తే. ...కంకణముగట్టినాఁడు రక్షణము కొఱకు
రాజవా. 1. 34

సీ. సింహాసనముమాట శిథిల మాటలు విని
గట్టిగా నిలుపఁ గంకణము గట్టె.
విజ. 1. 57

కువల. 4. 132:

తే. ...క్షితితలేశ్వర నిన్ను బొంకింపఁ బూని
కంకణము గట్టుకొన్నాఁడు గాధిపట్టి
హరిశ్చ. 4. 40

సీ. ముఖ్యవ్రతస్ఫూర్తి ముంజిఁ గట్టెడునాఁడె
కవులఁ బ్రోచుటకుఁ గంకణము గట్టె
పాండు. 1. 41

కంచముచెంత పిల్లి

సద్దుచేయక ఎప్పుడు సమయము దొరకునా తినుటకు లేక ఎప్పుడు పిడికెడు మెతుకులు కనికరించి నా కిడుదురా భుజించువారు అని ఆసించుచు పిల్లి కంచముచెంత నడఁగి కనిపెట్టుకొని కూర్చుండియుండును.

తే. ఆతఁ డది యాదిగాగ నయ్యబల మగని
మొఱఁగి చావడిలో నిల్చి మొగము సూపుఁ
జిన్నలకు లోఁగుఁ గంచంబుచెంత పిల్లి
కరణి నెదురింటివాఁకిటఁ గాచి యుండు.
శుక. 2. ఆ. 70. పే

కంచములోపలిరాయి

కంచములో రాయిగొట్టునది.

ఆహారమున కడ్డు దగులునది. (అనఁగా—కూడు లేకుండ చేయునది.)

సీ. చంద్రికాపాయి కంచంబులోపలిరాయి
కౌశికావళికిఁ గన్మూసిగంత.

చమ. 3. 39

కంచంతకాపురము

పెద్దదై చిక్కుపుట్టగా పెనవేసుకొనినకాపురము.

తే. కాపుకోడలు కంచంతకాఁపురంబుఁ
బాలవంటికులంబు గాడ్పఱచి యుటికె,
మగని నటువెట్టి రెండవమగని వెంట
నువిదలకు బుద్ధి పెడతల నుండుఁగాదె.

పాండు. 3. 81

ఉ. ఇంతిరొ పాలవంటికుల మీవు జనించిన దాట నెన్నఁగా
నెంతయు వన్నె వాసి గను నింటను జొచ్చిన దేమి చెప్పు
కంచంతటికాపురంబు సతు లౌ ననఁ జేసెదు జాతి నీతి
యొక్కింత దలంప కిప్పునికి నేటికి నేఁటికి క్రొత్తఁగాఁ జొరన్.

తారా. 3. 66

కంచుకాగడా వెలిగించి చూచినను గనపడదు

బొత్తిగ లేదుఅనుట.

సీ. తే. కంచుకాఁగడ వెలిగించి కనినఁ గాని
వలపు కన్పట్టునే వారవనితలకును

క్రీడా. 4-51

కంచుమించు

అగోచరము

వ. ...కంచుమించై చిందరవందరై చీకాకై తారుమారై
పంచ బంగాళమై చెల్లాచెదరై గజిబిజియై బెండాబెడగై
కకావికలై పటాపంచలై యథాయథలై జలకట్టైల
తండంబులై గొట్టెదాటులై జీరుకుబుడమీఁది పోకలై...
ప్రబంధరా. 788

గీ. కాఁకమించులవినుమానికంపుజోడు
మంచుగమిఁ గంచుమించు గావించుకరణి. ......

వసు.

వ. పటుభుజాస్ఫాలనంబుల ఖగంబులు మృగంబులుఁ గంచు
మించులై పఱవ......

రామా. 5. ఆ.

ద్వి. వసుధ మూర్కొని చూచు వాల మల్లార్చు
దెసలకుఁ జెవి చేర్చుఁ దెలియ నాలించుఁ
గంచుమించై పాఱుఁ గ్రమ్మఱఁ జేరుఁ
గుంచితాకృతి చెవి కొనఁ గదలించు
రంగనా. ఆరణ్య. 172. పే.
సారం. 1. 83.

కంచుపదను

కంచునకుఁ బదను వెట్టిన నతిసునిశితముగ నుండును. అట్లే—కఠోరమైనదనుట.

చ. ...ఎం తని వచియింతుఁ గంచుపదు నాచెలి నెమ్మన మెంచ నుద్ధవా!

రాధా. 2 ఆ. 19 పు.

సీ తాత కశ్యపులచిత్తము కంచుపదను సూ
దుర్వృత్తి యని ప్రేమ దొఱఁగునొకొ-
శకుం. (కృష్ణ) 3. 43

కంచిగరుడసేవ

కంచిలోని గరుడాళ్వారు విగ్రహ మసాధారణమైనది. ఒక పాటి రథమంత యుండును. స్వామికి గరుడసేవ చేయ దలఁచిన పెద్దప్రయత్నముతో కాని కడముట్టదు.
సులభముగఁ గాని దనుట.

కంటకమగు.

కంటకప్రాయమగు, సరిపడకపోవు

"అదియట్లుండ, సఖురాంద్ర కందఱకు కంటకమైతినిగదా"
కవిమాయ. అం. 3, పే. 50

ఉ. ఇంట భుజంచితిం గడఁగి యింటికిఁ జేటు బొసర్చితిం దుదిం
గంటక మైతి నీమదికి గాసి ఘటించితి తేయునుం బవల్

గంటికి రెప్పచందమునఁ గాచెడి ని న్నెడ సేసికొంటి నా
కంటె ఖలుండు నిర్దయుఁడు గానఁగ నేఁడు జగాన గల్గునే?
త్రిశంకుస్వర్గం. అం. 7. పే. 82

కంటఁ బడినరాతి కెల్ల

ప్రతియొక రాతికి.

సీ. ఆత్మజాత నొసంగుఁ డనుచు దేవుం డని
యే కంటఁ బడు రాతికెల్ల మ్రొక్కి.
కువల. 3. 65

కంటఁ బిడుకఁ బ్రాము

కంట పిడకలు వైచు (చూచుచుండగనే వంచించు.)

ఆ. కంటఁ బిడుకఁ బ్రామి కడిమిఁ ద్రికూటాద్రి
యాక్రమించి రింక నధికభయము
సేయఁగలరు సకలసేనలతో వారి
దాఁకి గెలుత మొండు తలఁపు లేల.
భాస్క. యుద్ధ. 299

ఆ. తొలుతి త్తి వడసి తోరంపుఁ గాపవై
నీవు చిఱుమ నేల నేఁటిరాత్రి
కంటఁ బిడుకఁ బ్రామి గర్వంబు గిర్వంబు
నుడుపనైతి నేని నొట్టు పెట్టు.
దశకు. 6. 69

కంట బిడకలు గట్టు

కంటఁ బిడుకఁ బ్రాము.

ద్వి. అచ్చుగాఁ దీర్తు మీాయప్పని కొన్ని
యచ్చిక బుచ్చిక లాడి పత్రములు
గెంటక యిచ్చి యాక్రియ నూఱు వేలు
కంటఁ బిడకలు గట్టి కైకొని పిదప.

హరి. 2 భా. 638

కంటను వత్తిఁబెట్టుకొను

ఏమఱక, నిద్రాహారవిహారవిరామాదులు మాని, కంట వత్తులుబెట్టుకొని.

మ. కలఁ డుల్లోకయశఃపురంధ్రి జగతిన్ గంధర్వవంశంబునన్
నలనాభాహ్వయుఁ డేఁ దదీయతనయుండన్ బ్రహ్మ
మిత్రుండు శిష్యులకుం గంటను వత్తిఁ బెట్టుకొని యా
యుర్వేద మోరంతప్రౌఢులఁ జెప్పన్ వినుచుండి మాన
సమునందుం దజ్జిఘృక్షారతిన్.

మను. 5. 7

సీ. తే. వట్టికూడును వేనీళ్ళు పెట్టి యొడ్డి
గలుగు పీడ్యంబు లిప్పించి వలఁతియైన
వెజ్జునెచరించి, యరయించె విప్రసుతుని
కంట వత్తిడుకొని సైరికప్రభుండు.

పాండు. 3. 55

(కంటిలో దీపపువత్తి పెట్టుకొని రాత్రివేళ దీపము పెట్టు కొనికూడ అని మనుచరిత్రవ్యాఖ్య.)

సీ. తే. నెఱయ నాఱని గారాము నిజతనుజుల
కన్న శాస్త్రమర్యాద నిష్కలుషవృత్తి
సంకసదులకుఁ గఱపె నోరంతప్రొద్దు
గనుల వత్తిడుకొని యొక ఘనమనీషి.

వ్యాఖ్యా. చాటు.

కంటిముంటిబడు

కన్నెఱ్ఱనగు

చ. తనధన మించుకంతయు వృథా వ్యయమైనది లేదు వైష్ణవా
ర్చనలకు వెచ్చపోయినది సర్వము సైరణ యొప్ప నీయెడం
దనకును గంటి ముంటి బడినం బదు టింతి యుకాని సొమ్ము మా
రా దని మహిభర్తకుం దెలిపి యంపుము నీ వని యంపె
నాతఁడున్.

పరమయో. 4. 148

కంటికిఁ గంటకించు

చూచి సహింపలేకపోవు.

చ. సరసనయానుభావమునఁ జక్కని చక్కెర బొమ్మలాగుగా
దొరకె నటంచు నమ్మితిని దోడన యింటిమగం డనూయఁ బ
ట్టాలుకుచు వచ్చె గందవొడిలోపల బూరుగు వట్టినట్టు లి
ద్దఱ కొక సౌఖ్య మబ్బినను దైవము కంటికిఁ గంటకించెనో.

తారా. 4. 58.

కంటికిఱెప్ప

నలుసుకూడ పడనీక ఱెప్ప కంటిని గాపాడునట్లు.

విడువక వెన్నంటి యేయపాయము రానీక కాపాడు చుండుట కుపమానము.

చ. ...పాండురాజసుతు లేవురు గంటికి రెప్పచందమై
హారితముఁ గావఁగా వెలసి రక్షితదేహవిలాససంపదన్
భార. శల్య. 1..54

కంటికి ఱెప్పవలెఁ బ్రోచు

ఎట్టి అపాయములు రానీక అనుక్షణము వెన్నంటి కాపాడు

తే. ...అనఘ కంటికి ఱెప్పయె ట్లట్ల నన్ను
నరసి ప్రోచితి, కలఁడె నీయట్టి హితుఁడు.
నలచ. 6. 256

ఉ. ఇంట భుజించితిం గడఁగి యింటికి జేటుఁ బొనర్చితిం దుదిం
గంటక మైతి నీమదికి గాసి ఘటించితి జేయునుం బవల్
గంటికి రెప్పచందమునఁ గాచెడి ని న్నెడ సేసికొంటి నా
కంటె ఖలుండు నిర్దయుఁడు గానఁగ నేఁడు జగానఁ గల్గునే?
త్రిశంకుస్వర్గం. అం. 7. పే. 82

క. ఇంటికిఁ బ్రాపై యెప్పుడు
కంటికి ఱెప్పవలెఁ గదిసి కాచు నితని కా
కంటికి నన్నం బడి వా
ల్గంటీ కడు ప్రేమ బ్రోవఁగాఁ దగు సుమ్మీ.
శారా, 2, 130

కంటికి ధార మగు

చూపు లేక పోవు

సీ. తే. ఇపుడు విధికంటి కకట మే మింత ధార
మైతిమే యంచుఁ దలపోసి యలమటించు
నలచ. 5. 145

కంటికి మంటి కేకమవు

కన్నీరు నేలపటుకు నేకధారగ నవు.

ఉ. కంటికి మంటి కేకమయి కాలువగట్టెడు ధార గట్ట నే
వెంటన మాన కేడ్చెడు సవిత్రిని నన్నిటఁ బెట్టి పోవు వె
న్వెంటన వారి నంటి చనె వీడి మనం బికఁ గట్టెనెన నే
నొంటరి నుంటి నిట్టి వెత లొందఁగ నెవ్వరు నేని యుందు రే.
శ్రీకృష్ణభారతం. ఉద్యో 4 258

కంటిలో నలుసు

అనుక్షణము మిగుల బాధ నొందించునది.

చ. సురలకు గుండెతల్లడము, సూరుల డెందములోని కొఱ్ఱు, ఖే
చరతతికంటిలో నలుసు, సాధ్యులకొంగున నున్న చిచ్చు, భూ
సురులకు నెల్ల నాఁడు మెడఁ జుట్టినపాము, మునీంద్రకోటిపైఁ
బ్రాఁకఁ బడనున్న యాపిడుగుఁ బొల్పఱ జేసితి వీవు రాఘవా!
భాస్క. యుద్ధ. 246

ఆ. చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ,
కంటిలోని నలుసు, కాలిముల్లు,

ఇంటిలోని పోరు యింతింతకాదయా
విశ్వదాభిరామ! వినుర వేమ!

వేమన.

కంటిలోని నెరసువలె

కంటిలోనలకతీరున.

పడరానిబాధ కలుగఁ జేయునదియై.

ఉ. ...పుష్కరుసేఁత యుల్లమం
దున్నది కంటిలోన నెర సున్న విధంబున......

నలచ. 6. 260

ఆ. మగనికంటి నెరుసు వగలాడి శివసత్తి
బలుగయాళి పొరుగుపాలిజాలి.

చెన్నబ. 2. 24

కంఠగతప్రాణము

ప్రాణము తావు దప్పి కంఠమువఱకు వచ్చినది.

చావఁ దయా రయినది.

వ. ఇట్లు క్షుధాతురత్వంబునఁ గంఠగతప్రాణంబై నోరం దడి
లేక..........

హంస. 1. 192

కండతుండములు

ముక్కలుముక్కలు,

మ. మునుమున్ దెల్పును దూఱఁదూఱ మఱి కెంపున్ వెండి
యుం దూఱఁ గండనగాయం గల నల్పు ద్రోఁప నఖకోణ
శ్రేణిచే విక్రమంబున వాఁ డుగ్రితఁ గొన్నయట్టి విలస
న్మాత్రిత్రయీ తేజమున్ గొను లీలం విదళింపఁ జేయు సుర
వక్షోభిత్తి మిథ్యా హరీ.

ఆము. 4. అ

ఉ. కందనగాయ యేయెడను గందదు డిందదు, నేకొలందియుం
గొందల మొందఁబోవను.........

వ్యాఖ్యా. చాటు.

ఉ. సందియ మింత లేదు పెలుచన్ నను మొగ్గల మిట్టకోలలన్
గందనకాయ చేసె సుమకార్ముకుఁ డేమని చెప్పువాఁడ,

రాజ. శే. 3. 146

కందాలరాజు

జమీాందారులు తమ యింట్లకు వచ్చు చుట్టపక్కములు, అరదేశి, పరదేశిమున్నగువారు భుజించుటకుఁగాను భోజనశాల యొకటి యేర్పఱచి యుంతురు. దానిలో నన్ని తెగలవారు నుందురు. కాని, వారివారివిషయములు విచారించువారుండరు. ఆభోజనమునకు కందా యనిపేరు. ఒకొకపుడు భోజనార్థమై యేరాజబంధువో వచ్చి వేళ దప్పక భుజించిపోవుచుండును. సాధారణముగ వాని నెఱిఁగినవా రం దుండరు. ఎవరేని వానివిషయమడిగిన, అతఁడా,

ఒక కందాలరాజు, అనగా తేరగవచ్చిన భోజనము చేసి తిరుగు పెద్దమనిషి యని సమాధాన మిత్తురు. దానిం బట్టి—

ఊరక భోజనము చేసి సోమరివలెఁ దిరుగు వానిపరముగ నిద్దాని నుపయోగింతురు.

నందక. 79 పు.

కంపలఁ బడ్డ కాకి

కంపలోఁ బడి చిక్కుకొనిన కాకి.

అటు నిటు గాని స్థితి.

ఉ. డక్కిన విష్ణుభక్తియు దృఢంపు విరక్తియుఁ గల్గు నమ్మురు
ద్భుకరటకుఁడ భజించుమతి పుట్టక కంపలఁబడ్డ కాకినై
యక్కట! మోసపోయితిఁగదా.........

పాండు. 2. 184

కంబళపురీషము

కంబళములోని మలము

అంటుకొనిన మఱల విడిపోనిది.

ద్వి. మటుమాయలాఁడు కంబళపురీషంబు
పటికిరింతలపిల్లి పట్టిన దొబ్బ

హరిశ్చం. 2 భా. 482

కకబిక

గజిబిజి

క. వలచి యతఁడు కడు మోహము
తలముసుఁకలు గాఁగ మరుని తామరవిరితూ
పులకకబికలకు లోఁబడి
మలయుచుఁ దా వెంట జాలిమాలిం దిరుగన్

హంస. 5. 127

రూ. కకవికలు

క. కకవికలుగఁ బోల్లాడుచు
వికసిల్లెడు నాకడిందివీరులయందున్ ......

కళాపూ. 8 ఆ.

కకావికలు

(రూ. కకవికలు)

యథాయథలు అనఁగా చెల్లాచెదరు

తే. కైదువలు విడిచి యొడళ్ళు గగురుపొడువ
నంతనంతఁ గకావికలైనవారి, ... ... ...

ఉ. హ. 1. 41

సీ. గర్వంబు విడిచి కకావికలైరి మ
రుత్తులు విద్యాధరులు దనుజులు

వరాహ. 3. 59

ఉ. ఈడితశక్తి నంగజగతీశ్వరసైనికు లట్లు చెండుబెం
డాడఁగ నాత్మసైనికచయంబు కకావికలై కలంగి య

వ్రీడతఁ బాఱఁ జొచ్చుటయు వీఁకన గాఢధరాతలేశ్వరుం
డోడకుఁ డోడకుం డని పటూక్తులచే నిజసేన నిల్పెచుగ్.

కళాపూ. 8. 58.

వ...కంచుమించైచిందరవందరై చీకాకై తారుమారై పంచ
బంగాళమై చెల్లాచెదరై గజిబిజియై బెండాబెడగై కకావి
కలై పటాపంచలై యథాయథలై జలకట్టెలతండంబులై
గొట్టెదాటులై జీరుకుబండమీఁదిపోకలై... ...

ప్రబంధరా. 788.

కట్టికుడుపు

గట్టిగ అనుభవింపఁజేయు.

క. వల దన్న మాన కరిగెగ్
జలమునఁ దనపాలి విధి వెసగ్ గొని పోవగ్
దొలుజన్మంబునఁ జేసిన
కొలయును బుణ్యంబు కట్టి కుడుపక యున్నే?

సారం. 2. 32

క. మదమత్సరంబు వదలక
మదవతులం గోరి తవిలి మదనాతురతగ్
మది యెఱిఁగి చేయు దురితము
కొదగక మిమ్మింకఁ గట్టికుడుపక యున్నే?

సానం 2. 26 పు.

కకుత్థ్స. 1-163

క. అనుమాన ముడిగి వినుమా
  నను మారునిబారిఁ ద్రోచి ననఁబోఁడి వెసం
  జనఁ జూచెద నల విధి నె
  క్కొను నిక్కాల నిన్నుఁ గట్టి కుడిపెడిఁజుమ్మీ.

రసిక. 3. 93

తే. తిట్టితే గుద్దినట్లును గట్టి కుడిపె
  నితనికుమ్మ్కృత మని పలికి రితరజనులు.

రంగా. 3. 36 పే.

ఆ. చిన్నవాఁడు గొల్లకన్నెల వంచించి
  వెన్నఁ దిన్నయట్టి వెకలితనము
  కట్టి కుడిపె నేఁడు కంజాతనేత్రున
  కితరచోరగతుల నెన్న నేల ?

శ్రీనివా. 5. 86

చెట్టతన మరిపోవునా
      ప్రాణేశ
కట్టి కుడుపక విడుచునా

వ్యాఖ్యాతల ప్రణయగీతాలు

మ. క్రమ మౌనట్టులు మూలకారణముగాఁ గల్పించి కాసంత
  దోష మదోషమ్మొ యొకం డొకానొకనిదా శాపమ్ము
  సౌఖ్యాంత ముగ్రము కాలగట్టి భుజింపఁజేసి జగమ్ముఁ
  రక్షింతు ప్రత్యక్షరూపమునఁ గూరిమి గూరి దూరిత
  నృపాపా, పాండురంగేశ్వరా !

కవిమాయ. అంకం 3. రం. 2

కట్టికుడుచు

గట్టిగ అనుభవించు

ద్వి. కట్టిడి నీ కిట్లు కాకుండ నగునె
కట్టి కుడ్వక పోవె కర్మబంధంబు

సారం. 3. 172

కట్టు తప్పు

నీతి నతిక్రమించు. (స్వతంత్ర మవు)

క. ఏడర్ మీాకొాల మింటం
జూడము ముంగురులఁ గూడుచుం గొనబున ని
ట్లీడేరి కట్టు తప్పిన
చేడియ నీకనైనఁ బెండ్లిసేయం దగదే?

యయాతి. 3 ఆ.

**కడి మాడసేయు**

అమూల్య మవు, తృప్తి గలుగు

సీ. అమృతోపమానంబు లైన యన్నంబులు
కడి మాడ సేయంగఁ గుడుచువారు.

విక్ర. 5. 124

తే. శీతకాలంబు కడి మాడ సేయఁ గుడుచు
భాగ్యవంతుండు రేపాడి పల్లెపట్లఁ
గొఱ్ఱెయోరంబు గిగురావకూరతోడఁ
బిచ్చిలంబైన నేతితోఁ బెరుగుతోడ.

క్రీడాభి. 1. 57

తక్కరినారదుం డతఁడు దైవతమార్గమునందు నేగఁగా
నక్కట నన్నుఁ బేర్కొనితి వాతఁడు విన్న ననర్థ మొందదే?
నిరం. 4. 18.

కడుపునఁ బెట్టుకొను.

వధించు

క. ఓరీ చక్కని మృగమును
గోరికఁ గడుపునను బెట్టుకొంటివి నాదా
స్త్రీరత్నంబుల నేచితి
వౌరా నీరాజధర్మ మధమం బయ్యెన్.
షట్చక్ర. 2. 143

కడుపుఁజిచ్చు.

క్షుధాగ్ని

వ... ఇప్పు డేనశనంబు గానక కానక కన్న యిక్కన్నియం
గైలాసకాననంబునం గుసుమంబులు గోయుదానిం గని
కనికరం బుడిగి కడుపుఁజిచ్చునకు బ్రమింగం దలఁచు
కొనివచ్చి.........
మను. 5. 27

కడుపు కందవిత్తు గాఁగ

కందవిత్తువలె నెక్కుడు మొలకల నిచ్చునది.

ఆ. సకలజీవరాశిసంభవస్థానమై
వెలయు కడుపు కందవి త్తనంగ

నమరు నేమహాత్ముఁ డాకశ్యపప్రజా
నాథు నపరభువననాథుఁ దలఁతు. సుదక్షి. 1. 28

కడుపు చల్ల నగు

సంతతివలనిశోకము లేకుండు.

సీ. తే. కడచె నింక మారతిదేవి కడుపు చల్ల
నగుట విధి యిన్ని గలిగించె నకటకట.
ఉ. హ. 5. 280

సీ. తే. అట్టి ప్రణవంబు హేమసింహాసనముగ
భాస్కరుం డను మాణిక్యపదకభూష
యటుత ధరియించి దేవి గాయత్రి యొప్పుఁ
గడుపు చల్లంగ వేదాలఁ గన్నతల్లి.
కాశీ. 3. 186

తే. వీఁడె భరతవంశం బెల్ల వెలుఁగఁ గుంతి
కడుపుచల్లగాఁ బుట్టిన ఘనభుజుండు.
భార. ఆది. 6. 18

కడుపే కైలాసము

తనకడుపుకన్న మఱొండు లేదను నూహ

సీ. తే. స్నాన మొనరింపఁ డోంకారజపముఁ దడవఁ
డాంతముగఁ జూడఁ డంత వేదాంతవిద్య
కడుపు కైలాస మరయ నకటా యతికి
పంచ. (వేం) ఆ. 2. 94 పే

సీ. కడుపు చుమ్మలు చుట్టఁగా నెట్లు నే నిర్వ
హించెద నను నూరడించరయ్య

ప్రబోధ. 5. 8

గీ. కడుపు చుమ్మలుచుట్టగాఁ గన్నకన్నె
చిలుక నెడఁబాసి యేరీతి నిలుచువాఁడ

శుక. 1. 41 పు.

క. నీపైఁ దేపా కోపము
చూపితిఁ గద వెనుకఁ గడుపు చుమ్మలు చుట్టెన్.

బహులా. 5. 89 పు.

కడుపులోని చల్ల కదలకుండ

శ్రమ యెఱుఁగక, సుఖముగ

తే. కావున రమేశు కృప నేము కడుపుచల్ల
కదల కెల్లపుడును నెండకన్ను నీడ
కన్నెఱుంగక యుందుము గాన నిపుడు
జగడములు పుట్ట విచ్చుట సంయమీంద్ర!

నలచ. 4. 40

క. మ్రొక్కెదము సామి నీదయ
నెక్కడనుం బ్రొద్దు పోడుచు నెఱుఁగక నీవే
దిక్కని యుందుము దాయలు
గ్రక్కతిలన్ గడుపుచల్ల గదలకయుండన్.

రామాభ్యు. 2 7

క. నిసుగులు మేమును నీదయ
నసి చొప్పడ నడవిఁ గడుపుచల్ల గదలకె
ద్దెసఁ బొద్దు వుచ్చుచు మెలఁగక
యొసపరిగీముల సుకించి యుంటిమి సామీ!

రామే. 5. 69

తే. కడుపులోఁ జల్ల గదలక కలికి వినుము
నేఁడు రేపటఁ దలపువ్వు వాడ కతఁడు
రాఁగలఁ డటంచు శపథ మేర్పడఁగఁ జెప్పి
యపుడు దానిల్లు వెలువడి యతఁడు చనియె.

హం. 4. 60

తే. ఇసుకపాతఱ యది తీఱునే వచింపఁ
బూనునెడ నొక యేండ్లను బూండ్లఁ బట్టుఁ
జల్లఁగా గదలకయుండఁ జల్ల గడుపు
లోనివి ప్రకృత మరయఁగ నౌనుగాక.

వ్యాఖ్యా. చాటు.
నందక. 73 పు.

కడుపులోఁ జెయి వెట్టి కలఁచు.

మజ్జిగ చిలికినట్లు కడుపులోఁ జెయి వెట్టి కలఁచి, తల క్రిందులు చేయు (మిక్కిలి వేధించు)

ద్వి. అనయంబు వగచుచు నశ్రువు లొలుక
దనతెఱం గప్పు డంతయుఁ జెప్పుటయును
గడుపులోఁ జెయి వెట్టి కలఁచిన ట్లైన

హరిశ్చం. ఉ. భా. పం. 1723 పే. 255

కడుపు నిండిన బేరము

అక్కఱలేని ప్రసంగము

అది కడుపు నిండిన బేరము లెండు.

కడుపుకక్కుర్తి

తిండికై దేవురులాట (అత్యాశ)

ప్రభులి. 1. 6 పు.

చ. తడవులఁ బట్టి యేము సతతంబును బోసుము వానివీటికిఁ
గడు మతి చాలమిం గడుపుకక్కుఱితిఁ సురలోకనాథ

ప్రభా.

సీ. కాసుకప్పురకును గాక పృష్ఠోష్ఠప
ర్యంతమ్ము కక్కుర్తి యడర మెక్కి

వ్యాఖ్యా. చాటు.

కతపత్రము

ప్రమాణపత్రము, ధ్రువపత్రము.

సీ. కతపత్ర మిడవచ్చుఁ గల గాంచునప్పుడైనఁ
గోరికఁ బరకాంత గోరఁ డనుచు.

పాండు. 1. 163

కతకుఁ గాళ్లు, ముంతకుఁ జెవులు

కథకు ముక్కు, మొగము, ముంతకు నవయవవిశేషములు.

(లేనిపోనికల్పనలు.)

క. కొండుకుపయి నీకుఁ గడుఁ బ్రే
ముడి గావునఁ గతకుఁ గాళ్ళు ముంతకుఁ జెవు లీ
వడిగెదవు రాజ నీ కె
క్కుడి యభిమాన మని పలుకఁ గాంతుం డలుకన్.

సారం. 3. 18.

కత్తెరిఁగలయు.

వర్ణసంకర మగు

క. పొరిది ననాచారంబుల
మురువవ్వుచుఁ బ్రథమపాదమునఁ గలిమహిమం
బెరుగును వస్లును కలిపిన
కరణిన్ వర్ణాశ్రమములు కత్తెరిఁగలయున్.

జైమి. 8. 213

(పెరుగులోవస్లు గలుపుట అసదృశ వస్తుసమ్మేళనముగదా. అట్లే అనులోమవిలోమజాతులన్నియు తలక్రిందులై కలిసి పోవుట.)

కత్తులబోను.

అన్ని వైపుల కత్తులతో నమర్పఁబడిన బోను.

(ఎటు కదలినను, మెదలినను బాధించునది.)

క. అత్తయు మామయు మగఁడును
గత్తులబోనులయి భిక్షుసు గావలె నెవ్వడున్

మత్తచకోరాక్షులకును
జిత్తము పరపురుషభోగశీలం బగుటన్.

జైమి. 3. 33.

ఉ. అత్తయు మామయున్ మగఁడు నాగ్రహవిగ్రహదుర్ని
రీక్ష్యులై కత్తులబోనులై పదరి కారములున్ మిరియాలుఁ
ద్రోలఁగాన్ హత్తిన పెత్తనమ్మున ననాంద పదింబది
వేఁపఁ గూర్చెఁబో బొత్తిగ వంటయింటిశశముల్ బలెఁ
గ్రుంగ నజుండు చేడెలన్.

వ్యాఖ్యా. చాటు.

కత్తులు నూరు (ఋ)

పంతగించు, పగఁగొను

ఉ. ఎచ్చటనుండి వచ్చె నిపు డీమధుమాసము వచ్చెఁగాక మా
కిచ్చ వనీవిహారమున కిప్పుడ యేటికిఁ బుట్టెఁ బుట్టెఁగా
కచ్చటి కప్పు డన్నరవరాగ్రణి రాఁ గతమేమి యింతలోఁ
బచ్చనివింటివాఁ డోక నెపం బడి కత్తులునూర నేటికిన్.

రాజశే. 3. 103

ఉ. ఆమెలప్రాయమున్ భవనుదంచితకీర్తియు గోళ్లు రాచఁగాఁ
గాయజుఁ డాకెపై నరిగి కత్తులు నూఱుచు నుండునంతటన్
నీయవలోకనం బొదవ.........

కళాపూ. 7. 35

ఇత్తరి మనపైఁ గత్తి నూఱుచున్నవాఁ డెవండో యెఱుఁగరా

ధర్మజ. 72. పు. 2 పం.

కత్తిమీఁదిసాము :

కత్తిమీఁద నిల బడి చేయు సాము.

ఎట్లైనను అపాయకరము.

క. దొర నయ్యెద నని కోరుదు
రరయఁగ జను లెవ్వరైన నాపెను బెడదల్
పరికింపరు దొరతనపుఁ
సరవుల్ మఱి కత్తిమీఁదిసాములు సుమ్మా.
కువల. 4. 82

కథకుఁ గాళ్లు ముంతకుఁ జెవులు గల్పించు.

లేనిపోని అపకల్పనలు కల్పించు.

అసాధ్యములు సాధించు.

సీ. పరువెత్తుఫణులకుఁ బదములు గల్పింప
నల్ల నేరేడుఁబండ్లు తెల్లఁజేయ
నద్దమరేయప్రొద్దు ప్రొద్దు దీండ్రింపించఁ
గుందేటికొమ్మకుఁ గొమ్ము సూపఁ
బయలఁ జిత్రంబులు ప్రత్యక్షముగ వ్రాయఁ
జుక్క లిన్ని యటంచు లెక్క సేయఁ
బన్నీరు గిలకొట్టి వెన్నముద్ద లొనర్ప
నుడుపథం బంతయుఁ బిడికిలింపఁ

గడమవన్నియు నిఁక నేల కతకుఁ గాళ్ళు
ముంతకుఁ జెవులు గల్పింప ముజ్జగములఁ

బడుపుజవరాంౘ్రకును దృణప్రాయ మహాహా
తపసిఁ దేల్చుట వింతయే తరుణి నీకు!

సుదక్షి. 4. 25

కథలకామరాజు

ఎడ తెఱిపి లేక రేయింబవళ్ళు పుక్కిటిపురాణములు (లోకాభిరామాయణము) చెప్పునాతఁడు.

కని గ్రుడ్డి, విని చెవుడు

చూచుచు గ్రుడ్డి; వినుచుఁ జెవిటి.

మొద్దులు, పాములు, మాయికులు.

క. దనుజాంతక రేతస్కృత
జన మనవరతానుభూతిశాస్త్రంబులచేఁ
గని గ్రుడ్డియు విని చెవుడును
జనవర నీమాయ కిఁక నసాధ్యము గలదే ?

కవిక.

...కనిగ్రుడ్డి విని చెవు డన్నమాట నిక్క మయ్యెనపుడ...

మధురావిజయము.

కను గానక

కన్ను తెలియక, ఒడ లెఱుఁగక

క. ధనరాజ్యరమామదమునఁ
గనుగానని నిన్ను శిష్యుఁగాఁ గైకొనుకం

ఱెను నేరమి గలదే ననుఁ
గసలించుచుఁ బ్రేల కిఁకఁ బూ కాలు మటన్నన్.

మను. 5. 11

కనుపుగొట్టు

నిశ్శేషముగ ఖండించు, భంగపఱుచు.

తే. కనుపుగొట్టె ననంగను దనరు నూఁచ
ముట్టుగాఁ గొట్టె ననుమాట.........

ఆంధ్రభాషా. 3. 129

వ. కాలుబలంబులం గనుపుగొట్టినం గాలు చెయి తల డొక్క
యని యేఱుపాటు లేక వాడం దఱిగినయట్లున్న...

భార. భీష్మ. 3 ఆ.

వ. అందు మందాకినీనందనుం డమందపరాక్రమక్రీడం గాం
తేయబలంబు గనుపుగొట్టె.

భార. భీష్మ. 2 ఆ.

కనుబ్రాము

వంచించు, కనుగప్పు

కం. నినువంటివారి నెందఱఁ
గనుబ్రామినవాఁడొ వీఁడు కటకట నీచూ
పునకుఁ నితఁ డెట్టివాఁడై
కనుపించెనొ యెట్టివేళఁ గలసితొ వీనిన్.

ప్రబంధరా. 633.

కనుసన్న మెలఁగు

ఆజ్ఞకు లోఁబడి వర్తించు.

సీ. ఎయ్యది పనిచిన నొయ్యనఁ జేయుచుఁ
గనుసన్న మెలఁగు భూజనులఁ దలఁచి

విక్ర. 6. 59.

కం. నాకులకాంతల నెల్లను
నీకుం బనిసేయఁ బనిచి నెయ్యంబున నే
నీకనుసన్నన మెలఁగెద
నేకార్యంబైన నడపు మీవ తగంగన్.

భార. విరా. 2. 124

సీ. గాంధర్వకవితాప్రకారజ్ఞ లున్నారు
కనుసన్న నెలయించు గతికి నగుచు

శంకరవిజయకథా. 4. 48

కనువేఁదుఱు

కంటిపిచ్చి, చూచినమాత్రన వలపుగొని తపించుట.

ఉ. పూఁతపసిండివంటి వలపుం బచరించుకులంబు నీతికిన్
లేఁత గదమ్మ యిత్తెఱఁగు లేమ సురాంగన లెల్ల నిట్టినీ
చేఁతకు మెత్తురమ్మ దయసేయక తిన్నని మేను వెన్నెలన్
వేఁతురఁటమ్మ యింత కనువేఁదుఱు నెల్లునఁటమ్మ
యింతికిన్.

మను. 3. 33

ఉ. ఎన్నిభవంబులం గలుగు నిక్షుశరాసనసాయకవ్యథా
ఖిన్నత వాడి వత్తలయి కేలఁ గపోలము లూఁది చూపులన్
విన్నఁదనంబు తోఁపఁ గను వేదుఱునం బయిగాలి సోఁకినన్
వెన్నవలెం గరంగునలివేణులఁ గౌఁగిటఁ జేర్చుభాగ్యముల్
మను. 2. 57

కన్నదే గాతి

(గాతి=తిండి, గ్రాసము)

చూచినదే తిండి.

శా. తండ్రీ!సారెకు నువ్వు నాగ్రహముమీఁదం గన్నదే గాతిగా
గుండ్రాలం గొని దాయగాక యిది నాకుం దల్లి యే యెన్నడున్
పీండ్రం జూచిన జాడ నన్ను యమునన్ వీక్షింప దంతంతకున్
బిండ్రం బయ్యెఁ గసింపికోఁత వలదా మీకున్ విచారింపగన్
వరాహ. 5. 93

కన్నాఁకు

రక్షకుఁడు, అగ్రేసరుఁడు, ముఖ్యుఁడు, ఆకులకట్టలోని మొదటి ఆకు.

క. కన్నాకు మనకు భీష్ముఁడు......
భార. భీష్మ. 1 ఆ

మ. చల మెచ్చంగ దినాష్టకం బిటులు వాచాస్ఫూర్తి శోభిల్లఁ
జిద్వలితశ్రీకులు వారు వారనివివాదప్రౌఢి రూఢిం గసం
గలయం గన్గొని పద్మపాదముని సకృచ్చం జేరి మ్రొకచ్చంగ మా

త్కలితుండో ద్విజు నట్ల మెప్పుఁ గను మా కన్నయ్య కన్నాఁ కగుణ.

శంకరవిజయకథా. 3 ని. 10 ప.

కన్నాఁగు. (కన్ను + ఆగు)

చూడకుండు

శా. అన్నా లక్ష్మణ భ్రాతృవత్సల దురంతాయాసఖిన్నుండ వ
య్యు న్నిద్రారహితుండవై యకట ము న్నుగ్రాటవీభూము
లం దన్నుణ గొల్తుగదన్న నేఁడు రణశయ్యణ భూవిభుం
డుండఁగా గన్నాఁగం దగునయ్య నీనిదురకుం గాలం
బయోధ్యంగదా !

భాస్క. యుద్ధ. 583

కన్నీళ్ళు తుడుచు

అప్పటికి సమాధానపరచు.

తే. మమ్ము గన్నీళ్ళు దుడిచి వే పొమ్మనియెను
తాను ముందెన్నఁడో వచ్చి తగవు దీర్తు
నన్నమాటలు నమ్మంగ నగునె మాకు...

నందక. 43 పు.

కన్నీరు మున్నీరై పాఱు

కంటిధార సముద్రమట్లు ప్రవహించు

శా. ఈరీతిణ జగముల్ దలంకఁగను వేయేండ్లార్తుఁడై కూయఁగా
నారక్షోవిభుదైన్యపాటు గని దైత్యశ్రేణి కన్నీరు మున్నీరై

పాఱఁగ నే మొనర్తు మనుచుఞ్ నిర్విణ్ణతం జెంద....
ఉ. రా. 3. 87

కన్నుల నిప్పులు రాలు,
కోపమునఁ గన్ను లెఱ్ఱవడు.

చ. కనుఁగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల...
భార. విరా .2. 133

చ. ...మనుజవిభుండు శోకరసమగ్నత మార్గముఁ గేవ నిల్చినఞ్
గనుఁగొని కౌశికుం డలిగి కన్నుల నిప్పులు రాల నిట్లనుఞ్.
మార్కం. 1. 228

క. అప్పుడు విశ్వామిత్రుఁడు
ముప్పిరిగొనునట్టి కోపమునఁ గన్గొనలఞ్
నిప్పులు రాలఁగ నమ్మునిఁ
దప్పక వీక్షించి పలికె దారుణభంగిఞ్.
హరి. 1. 150

కన్నులపండువు,
చూడ ముచ్చట

సీ. గీ. నిండుకొలువుండెఁ గన్నులపండు వగుచు.
కాశీ. 1. 45

ఉ. కన్నులపండువై యలరుఁగా జవరాంద్రకు వీనియుండముల్.
రసిక. 3. 50.

క. ఎన్నఁడు చూతు నయో నిఞ్
గన్నులపండువుగ నిఁక జోకారపునవలా

మిన్నా పూబోన్నా కడు
నెన్నికఁ గను మరుని యాముకేనుఁగుగున్నా!

రసిక. 6. 48

ఉ. మోము వికాసముం బొరయ మోదమునన్ మది పల్ల
వింపఁగా సోమకళావతంసుఁడు ......... గామితదాయి
యయ్యె విధి గన్నులపండువు సేయఁ గాంచితిన్.

దశకుమా. 3. 155

తే. సత్కవీంద్రులు రచియించి చదువు పద్య
సమితియం దొరపారలు చక్కదిద్ది
ప్రౌఢిఁ గనిపింపఁజేయు భూపాలుకొలువు
ప్రజల కవ్వేళఁ గన్నుల పండు వయ్యె.

కువల. 2. ?

ఉ. కందనగాయ మేమెడను గందదు.........అవధాని
బృందసంక్రందనుఁ డొప్పి తద్వపువుగాఁ గనుపండువు
సేఁత మా కిటుల్.  వ్యాఖ్యా. చాటు.

కన్నులనె ప్రాణము నిల్పు

చాల అలసి యుండు, సత్త్వ ముడిగి యుండు.

ఉ. పూని కరంబులం బొదివి బోఁటులు తోడ్కొని తేఱ మన్మథ
గ్లాని వహించి బాలఁ గనుగంది శకుంతల ప్రాణనాయక
ధ్యానముతోడఁ గన్నులనె ప్రాణము నిల్ప శరీరమాత్రయై
తా నట కేగుదెంచె వడ దాఁకిన చెందొవ కాఁడ కైవడిన్

శృం. శా. 3. 74 పే.

చ. ...విక్రయింపనుం గొనఁ దిన లేమిఁ గూటికిని గోకకు
సీదిరిమైఁ గృశింపుచుఁ గనుఁగవ బ్రాణము న్నిలిపి
కాటియ గాఁగ నతండు నిచ్చలుఁ.
పంచ. (వేం) 1. 75 పే.

కన్నులకఱవు దీఱు

కన్నులు తృప్తి వహించు

సీ. తే. కోటిరవితుల్యమైన నీమేటిరూపు
కంటి నెంతయుఁ గన్నులకఱవు దీఱ.
మైరా. 2. 161

తే. సకలసద్గుణ సౌందర్యసారమూర్తి
యనియు ముని నారదుఁడు దెల్ప వినియయుంటి
మిమ్మహాభుజు నిప్పు డో కొమ్మలార
కంటిమిగదమ్మ కన్నులకఱవు దీఱ. విజ. 1. 72

సీ. కనుపింపవే నాసుగమునోముతొలిపంట
క్రన్ననఁ గన్నులకఱవు దీఱ
భద్రావత్య. 2 ఆ.
ప్రేమసా. పే. 20. పం. 19.

కన్ను మొగము యేర్పడు

ఆకారము కలుగు

తే. అల్లనల్లన మూఁడేడు లయ్యె నకట
కన్ను మొగ మేరుపడదు నాగర్భమునకు.
బసవపు. 1. 96

దీనినే ' ముకుౕ, మొగము పర్వడు ' అనియు వాడుదురు.

కన్నుల ముత్యాలు గాఱు

కన్నుల ముత్త్యాల వలె సొబఁగు గులుకు నశ్రువులుగాఱు

ద్వి. వెన్నముద్దకు రూపు వెట్టినమాడ్కి
నున్న మెత్తని మేన నొప్పెడువాఁడు
ఎన్నఁడు నెండక న్నెఱుఁగని శిశువు
కన్నుల ముత్త్యాలు గాఱ నేడ్చెడిని.

హరిశ్చ. 2. 924

కన్నులలో నిప్పులు పోసికొను

అసూయపడు, చూచి యోర్వలేకపోవు.

మనము నేర్చుచున్న విద్యను గాంచి తాను గన్నులలో నిప్పులు పోసికొనుచున్నాఁడు.

సాక్షి. 47 పు.

కన్నుమొఱఁగు

వంచించు

తే. కపటములు పన్ని యిపుడు నన్ గన్నుమొఱఁగి
సురుగఁ జూచెద వేమఱఁ జుమ్ము నిన్ను.

హరి. 4. 152

కన్నువైచు

వలచు, ఆసించు, కనిపెట్టియుండు.

క. ఏమేమి సింగభూపతి
సీమీఁదం గన్నువైచి నిష్ఠురజవన
తాం(కమశరజాలనిర్దళి
తామేయసామంతుఁ డయ్యెనా మేలు భళీ!
చంద్ర రే. 2. 5.

సీ. సితభానుఁ డాచార్యచిగురాకుఁబోఁడిపైఁ
గన్నువైచిన కన్నె కలుపు మరులు
నైష. 7. 151

కన్నుసన్నల మెలఁగు

ఆజ్ఞలకు లోఁబడి యుండు.

క. కులశీలరూపగుణములు
గలిగిన సతి భార్య యగుచుఁ గనుసన్నల ని
చ్చలు మెలఁగ నుండు పురుషుని
చెలువము చెలువమ్ము గంధసింధురగమనా!
హరి. 4. 49

కన్ను మి న్నెఱుఁగక

క్రిందు మీఁ దెఱుఁగక
పంచ. (వేం.) 5. 205 పు.

కన్నులార్చు

కన్నుబ్రామ

చ. ...వనితకుఁ గన్ను లార్ప నిటు వచ్చినవాఁడవె... ...
రుక్మాం 5. 22

కన్ను కుట్టు

ఈర్ష్య కలుగు

వాని సిరిం జూచి కన్నుగుట్టినది

ధర్మజ.

కన్నుఁబ్రామ

వంచించు, కన్నుగప్పు.

శా. ...శూరుల్ వీరలఁ గన్నుఁ బ్రామి పురిలో శోధించు లా
వెట్లొకో........

మొల్ల. సుం. 23

ఆ. నీడఁ గడవఁ బాఱ, నేలకు వెలిగాఁగ
నడుగు వెట్టి తిరుగ నాత్మ మొఱఁగి
యొకటిఁ దలప, నరుల కొదవిన నొదవ దే
కరణి మృత్యుదేవిఁ గన్నుఁ బ్రాము.

మను. 4. 106

క. చీమా దోమా పామా
కామాంధం గన్నుఁబ్రామి కాంతుఁడు సనె నే
సీమకొ మీ ర్గనరా మా
రామా తెలుపర యతనిసరణి కరుణమెయిన్.

భద్రావత్య. 2 ఆ.

చ. తలవరులన్ నిజాధిపుల దర్పకునేర్పునఁ గన్నుఁబ్రామి యు
త్తలఁ దమపిన్నపాపల నుదారత మీఱఁగ నిద్రబుచ్చి ని

ర్మలకరకంకణావళులు రట్టుగఁ దా మటు మ్రోఁగనీక వి
చ్చలవిడిగాఁ జరించి రొఁగి జారలతాంగులు మధ్యరాత్రులన్

మొల్లరామా.

సీ. తే. అహాహా! నను గన్నుఁ బ్రామినయట్టి గడుస!
యుండుదువుగాని యింక నోరోరి! యనుచు....

విప్రనా. 4. 29.

కన్నువేయు

ఆసించు, వలచు, కనిపెట్టియుండు.

సీ. కలనైన నన్యకాంతకుఁ గాని కాపును
గనువేసి విటుని జేసిన గయాళి
యేఁచి వల్లము దోఁచి గోఁచి చేతికి నిచ్చి
చిఱుతసన్యాసిఁ జేసిన పిసాళి

బహులా. 5 ఆ. 87 పే.

క. ఏమేమి? సింగభూపతి
నీమీఁదం గన్ను నైచి నిష్ఠురజవవ
తాఁకుమశరజాలనిర్దళి
తామేయస్వాంతుఁ డయ్యెనా? మేలు భళీ!

చంద్రరే. 2. 5.

చ. ... ఏవధూటిపైఁ
దమిఁ గనువేసితో......

విప్రనా. 4. 37

ఆ. పిన్న నాఁటనుండి కన్నుల కింపయి
యున్న రాధమీఁదఁ గన్ను వేసి
యున్నవాఁడు గాన వెన్నుఁ డా ప్రాయంపు
గన్నెపొందు గోరి సన్న సేయు.

దశావ. బల. 308 పే.

... కాఁబట్టి సకలకృత్యంబులయందును రాజభృత్యులపై నొక కన్ను వేసి యుండవలయు...

ధర్మజ. పే 11. పం 1.

కన్నులు తల కెక్కు—

గర్వమున క్రిందుమీఁదు కానరాకుండు (గర్వించు, పోతరించు)

చింతా. 6 అం. 59 పు.

కన్నులు వాచు

రాక కెదురు చూచి చూచి కను లుబ్బు.

ఉ. కన్నులువాచు నీమొగము గానక యెప్పుడుఁ జూడకున్న.

యయా. 2 ఆ.

శా. ...నన్నుఁ జూడఁ జనుదే వెన్నాళ్ళనో యుండి చ
క్షూరాజీవయుగంబు వాచె నినుఁ గన్గోకున్కి మీబావ
యున్, నీరాఁకఁ మదిఁ గోరుఁ జంద్రుపాడుపున్ నీరాక
రంబుంబలెన్.

పాండు. 3. 33.
నందక. 114 పు.

కన్నులు పైకివచ్చు

మదము గలుఁగు, గర్వము నొందు.

కన్నుల నూపిరి పెట్టుకొను

చాల శ్రమించి అలయు.

ఎం డనక వా ననక యరకకొయ్య కొట్టుకొని కొట్టుకొని కనుల నూపిరి పెట్టుకొని యున్న చోఁ జేటుపాటు మీకుఁ దెలియకుండునా.

ధర్మజ. 47 పు. 2 పం.

కన్నుగానక

యుక్తాయుక్త విచారము లేక.

తే. అతనుదర్పాంధకార మంతంతఁ గవియ
గన్నుఁ గానక సాధ్వి రాఘవుని దేవి
జనకకన్య జగన్మాన్యఁ జెనక వచ్చి
కన్నుఁ గానక చనెఁ బలుగాకి కాకి.

రామాభ్యు. 5. 70

కన్నులు చల్లఁగా గనుఁగొను

కనులపండువుగఁ జూచు.

సీ. కన్నులుచల్లఁగాఁ గనుఁగొందు నేను మి
మ్మిరువుర దేవి దేవరను బోలె.

నైష. 2. 86

**కన్నులఁ గట్టినట్టు తోఁచు**

కన్నులతోఁ గలిపి కట్టిన ట్లనుక్షణము తోఁచు.

ద్వి. మలయుచూడ్కులు గల మంచి సీమోహుఁ
గన్నులఁగట్టినకైవడిఁ దోఁచు.

హరి. 2 భా. 1879

తే. అతిభయంకరదృశ్య మయ్యాది కనుఁగవ
కెదుటఁ గట్టినట్టులు గానుపింపఁ దొడర
సారెసారెకు నానదీనీరమందుఁ
దోఁడివారలతోఁ దాన మాడువాఁడ.

శ్రీవిద్యాశం. 4 ఆ.

**కన్నులఁ గప్పికొను**

కనులకద్దుకొను, మిక్కిలి గౌరవించు, గారాబముచేయు (పొందు) అనుభవించు.

తే. వచ్చి యభివాదన మొనర్చు వసునృపాలుఁ
గరము లాలించి కన్నులఁ గప్పికొనియు
మందమందారమకరందమధురవచన
రచన లిరవొందఁ బలికెఁ బురందరుండు.

వసు. 3. 5

సీ. తమిఁ జకోరములార మిముఁ గాంచినపుడె మా
కలకంఠి కన్నులఁ గప్పుకొనును.

సారం. 2. 169

తే. పీడకను వార లడుగుకు మడుగులొత్త
ఘనయశోదయు గావరమునను జూడ
గరిమ నందుండు గన్నులఁ గప్పుకొనఁగ
రాధ పోషింప దగు నిశారాజవదన.

రాధి. 1

సీ. నీరూపులని కదా నెత్తమ్మిరేకుల
గారవమ్మునఁ గండ్లఁ గప్పికొందు

శకుం. (కృష్ణ) 2. 180

ఉ. ఇన్నిదినంబులున్ సవతు లిందఱులోఁ గను గారవంబునన్
గన్నియ నన్ను వల్లభుఁడు గన్నులఁ గప్పుకొనంగ నుండియా
వన్నెయు వాసియుం దఱిగి వారు ననుం దల లెత్తి చూడఁ
గా సన్నలఁ జాయలం బలుక సైఁతునె ప్రాణము లింత
తీపొకో.

పారి. 1. 88

సీ. సారంగముల నటు చంపినపాపంబు
తప్పునె కన్నులఁ గప్పుకొనక.

కవిరా. 2 ఆ.

క. నన్నుఁ గని కోడ లనుచును
గన్నులఁ గప్పుకొని ప్రియము గావింతురు మీ
యన్నయు వదినెయు నటువలె
మన్నింపఁగఁ దగదె నీవు మామవు గాదే.

ఉ. రా. 4. 209.

క. కన్నెప్పుడు పొడగన్నం
గన్నులఁ గప్పుకొనుఁ బ్రియము గైకొను నామా
టన్న జవదాఁటఁ డతఁ డీ
కన్నియఁ దనప్రాణపదముగా భావించున్.

విప్రనా. 4. 66.

ఉ. సీమపొలంతు లెల్లఁ దమ చేతికి వచ్చినదాఁక నోయి నా
సామి వితీర్ణ కర్ణ యన సాగుదు రంతటిలోన నోయి నీ
గ్రామము నామ మెయ్యదియొకో యనఁ జూతురు కూతు
రావగన్, గామిశికత్తె గాదు మిముఁ గన్నులఁ గప్పు
కొనంగ నేరుచున్.

బహులా. 5. 80 పే.

కన్నుండఁ గనుపాపఁ దీయు

కన్ను చెడకుండ కనుపాప దీయు.

చాల నేర్పుతో వర్తించు మునిముచ్చు.

క. విను వల్లభ కన్నుండం
గనుపాపం దివియ నేర్పు గల మునిముచ్చీ
వనిత తగ దిచట నుండన్
వెనుకను దిప్పుకొనవచ్చునే యొకపైనన్.

కళాపూ. 3. 188

క. కన్నుండఁగఁ గనుపాపను
గొన్నపిధంబునను సతులఁ గూడకయును దాఁ

గన్న మిడి మనోధనములు
గ్రన్ననఁ గొనిపోవుఁ గన్నకాఁడుం బోలెఱ్.

విక్ర 8. 9

కన్నుండఁ గంటిపాపం
గొన్నట్లు మొఱంగి బాలుఁ గొనిపోవుటకుఱ్
అన్నిచు బంధుయుతముగ
మన్నిగొనక యున్న నేటిమాటలు మనకున్.

ఉ. హ. 5. 288

న్నెఱుఁగు

జాడ తెలిసికొను, భావము తెలిసికొను.

ఇట్లున్న యక్కన్నియ కన్నెఱింగి చిత్రరేఖ మధుమథను మనుమనిం బొదవిన మాయామోహంబు నెడలించి పరిబోధపరచిత్తుం జేసి యత్తరుణితో రాత్రి కడచన్న కొలంది చెప్పి ప్రొద్దువోయెం బోయి వచ్చెద నని వీడుకొని వెడలె.

ఉ. హ. 5. 203.

...తన్నుం దాన యుపశమించుకొని యున్నం గనుంగొని కౌరవేశ్వరుం డతని కన్నెఱింగినవాఁడై.

భార. భీష్మ. 3. 187

తే. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ
కండు గాదని ఖండించుఁ గన్నెఱింగి

యిరువురను గాదనక కొల్వు విరిసి మీఁద
నల్ల వాఁ డెన్నినది సేయ నగు నిజంబు.

అము. 4. 227

కన్నెఱ్ఱజేయు

కోపగించు

సీ. పద ముహూర్తము డాసెఁ బతిచెంత కని తెల్పు
చేడెపైఁ గన్నెఱ్ఱజేసె దేమి.

రసిక. 5. 164

కన్నెఱ్ఱనగు

కోపము గలుగు

తే. ఎఱుఁగుదువుగాదె మము వార లెట్టియెట్టి
యిక్కటులపాలు సేయఁగా నిష్టపడిరొ
వానిఁ దలఁచినఁ గన్నెఱ్ఱనౌ నకైన
నిన్ను మన్నించుటకు సంధి కున్నవాఁడ.

శ్రీకృష్ణభార. ఉద్యో. 1. 413

కన్మూసిగంత

కనులకు గంతలు గట్టి ఆడుకొను ఆట.

గంతలు కట్టినట్లు కనులు కనపడకుండఁ జేయునది.

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం బొమ్మ పెం
డ్లిండ్లు, గుజ్జెనగూ, ళ్ళచ్చనగండ్లు, పిప్పిళులు, కుచ్చీల్
గీరనం గింజ, లోమనగుంటల్, కనుమూసిగంతలు, కంబా

లాటు, లోనైన శ్రీలసనములఁ మీఱుఁగ బోంట్లతో నలరె
బాలారత్న మెల్లప్పుడున్.

కళాపూ. 6. 202.

సీ. చంద్రికాపాయి కంచంబులోపలిరాయి
కౌశికావళికిఁ గప్పాసిగంత

చమ. 3. 39.

కప్పదాటులు వేయుట

కప్ప క్రమముగ నడచిపోక అచటచట గంతులు వైచి ముందుకి పోవుట సహజము.

అట్లే ఏదియు సక్రమముగ గొనసాగింపక అచటచట కొంచెము కొంచెము చూచి ముందునకు పోవుచుండుట.

కప్పయెలుఁగుపాము

పామునోటఁబడిన కప్ప ఒకరకపుకంఠధ్వనితో నఱచుచుండును.

ఒకరకపురాగముతోఁ గప్ప అఱచునపు డది విని ఏమో కప్ప అఱచుచున్నది చూచి వత్తమని ఆధ్వనివచ్చినజాడం బడి పోయి చూచిన అచట పాముండును. మొట్టమొదట కప్ప అనియే అనుకొందుము గాని దాని యథార్థస్థితి మాత్రము పాము అగును. అట్లే— మొట్టమొదట నొక విధముగ ననుకొని నమ్మి తుట్టతుదకు విషమముగ పరిణమించుట నిద్దానితోఁ బోల్చి జెప్పుదురు.

కొన్ని పాములు కప్ప గొంతువంటి గొంతుతో అఱచుచు, అది కప్ప యనుభ్రాంతితో దగ్గఱిన కప్పలను మ్రింగు చుండును.

ఉ. ... తప్పక నీవె నే ననుచుఁ దద్దయు నమ్మితి నాఁడు నేఁడు నిక్క, గప్పయెలుంగు చిల్వ యని కాంతుఁడ నే నెఱుఁగంగనైతిరా.
రాధికా. 4 ఆ.

చ. నిను నవలీల దాఁటి ప్రజ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్న యగ్రజును దల యెత్తియైన నటు సూడవు పాండపక్షపాతి నీ మన మటుగాన యెప్పుడును మాదెసఁ గప్పయెలుంగు పామవై, యునికి యెఱుంగవచ్చె నెటు లూరటగా వర మిచ్చినాఁడవో!
భార. ద్రోణ. 3. 107

కప్పురంబు పెట్టి యుప్పు గొనుట
కర్పూర మిచ్చి ఉప్పు గొనుట.

ఆ. పూఁత నీరుచెలఁది నేత మూటాయిటి
దూదిమెండ పఘుపు దొట్టి యకర-
రంబు మేను దీని రహిఁ బుణ్య మమ్మట
కప్పురంబుపెట్టి యుప్పు గొనుట.
ఆము. 6. 62

కప్పల తక్కెడ
ఒక డాక కొన్ని కప్పలను తక్కెడలో రెండువైపుల నుంచి వానిని తూచ నారంభించఁగా తక్కెడలో కప్పలు స్థిర

ముగ నిలువక క్రిందికి దిగుచుకుచు అటు విటు, ఇటు వటు పోవుచు నాని మచ్చుమాపెను. ఇట్లెంతసేపు తూఁచినను త్రాసు సమముగ నుండకుండెను.

చూ. మండూకతులాన్యాయము.

సంస్కృతన్యాయములు పే. 73

కయ్యమునకుఁ గాలు ద్రవ్వ

ఊరక పోరునకుఁ గడంగు

ఆ. కయ్యమునకె యెపుడుఁ గాలుద్రవ్వెదు కార్య

గతికిఁ జొరవు... ... ...

భార. విరా. 4. 207

వ. ............తదీయసైన్యం బెల్లను బ్రమోదభరితంబై

కయ్యంబునకుం గాలు ద్రవ్వుచుండె నాసమయంబున ...

భార. ద్రోణ. 5. 22

క. కయ్యానకుఁ గాల్ ద్రవ్వుచు

గయ్యాళితనంబు మీఱఁగా డగ్గఱి యా

త్రొయ్యలి యూఁచక యూఁచక

పయ్యెదకొంగును బటానబయలుగఁ జేసెన్.

సారం. 3. 16

వ. .........రాజ్యగర్వంబునఁ గన్నుగానక కయ్యంబునకుఁ

గాలుద్రవ్వి.........

దశకు. 2. 4

చ. అమలచరిత్రుఁడైన నిషధాధిపుఁ బ్రేల్చెద సంచు నేల
కయ్యమునకుఁ గాలు ద్రవ్వెదు......

నలచ. 4. 256

తే. క్రొవ్వి కయ్యంబునకుఁ గాలు ద్రవ్వ నొక్క-
పదితలలరక్క-సునిచేతఁ బడనిపాట్లఁ
బడితి మా ర్తశరణ్య నీప్రాపు గలిగి
యుండఁగా నిట్టి కొదవ మా కొదవనేల?

రామాభ్యు. 3. 66

రాజశే. 3. 47

క. కయ్యాడక నాముందఱఁ
గయ్యాలకుఁ గాలు ద్రవ్వఁ గడఁగెను దీనిఁ
దయ్యాలకు బలి వెట్టెద
వయ్యలుగా నఱికి యెల్లవారును జూడన్.

మొల్ల. సుం. 69

...స్తాపీరుని కుడివైపుననున్న ముసలమ్మయు, నెడమ వైపుననున్న తరుణియు నత్యుత్సాహముతోఁ దేజరిల్లుచుఁ దమచూపులు భావములు నాపురుషు నత్యంతపరవశుఁ జేయఁ గయ్యమునకుఁ గాలు దువ్వుచుండిరి.

విదుల. 5వ ప్రకర.

కయ్యమునకుఁ గాలు దాచు

కయ్యమునకు కాలు ద్రవ్వు.

మ. తమిఁ బూఁదీఁగెలతూఁగుటుయ్యెలలఁ బంతాలాడుచుం
దూఁగు నా కొమరుం బ్రాయపుగబ్బిగుబ్బెతల యంఘ్రుల్
చకచ్చకగా జాఁగి మింటిమొగంబై చనుదెంచు శీవిఁ గనుఁ
గొంటే దివ్యమహీంద్ర నాకమృగీనేత్రలమీఁదఁ గయ్యాము
సకుం గాల్ దాఁచు లాఁ గొప్పెడుక్.

కళాపూ. 1. 147

కయ్యాలక్రచ్చ

కలహశీలుఁడు.

ద్వి. కయ్యాలక్రచ్చలై కడఁగి యీవచ్చు
దయ్యాల ముక్కు-లు దఱిగి ఖండింతు.

హరి. 1 భా. 1981

సీ. కయ్యాలక్రచ్చయై కాలు ద్రవ్వుచు సదా
మండువాఁ డతిశాంతమహితుఁ డయ్యె.

పాండు. 4. 210

కరతలామలకము

చేతిలోని యుసిరికాయ

గుప్పిలిలో యుసిరికాయ చాల సులభముగ ఇమిడియుం
డును. అట్లే సులభముగ తనకు స్వాధీనమయినది.

సీ. సకలవేదంబులు శాస్త్రంబులును బురా
ణంబులుఁ బిన్నప్రాయంబునందుఁ
గరతలామలకంబుగా నభ్యసించి........

వరాహ. 1. 104

వ. తనకు నఖిలవిద్యలుం గరతలామలకం బగుటయు

ప్రభా. 2. 91

క. ... ఆవీరుని యక్కజ మగు
లావు వెరవుఁ గరతలామలకమై తోఁచెన్.

భార. ద్రో. 3. 154

సీ. వేదశాస్త్రపురాణవివిధాగమంబులు
కరతలామలకంబుగా నెఱింగి.

విక్ర. 1. 190

కరతలామలక న్యాయము.

చూ. సంస్కృత న్యాయములు పే. 13

కరికోతఁ బెట్టు

మిక్కిలి యొత్తిడిఁబెట్టు, బాధించు.

సీ. హరిమధ్య యెవ్వతె కరికోతఁ బెట్టునో
యదలించి మత్తేభయానలార!

రాధి. 3 ఆ.

కర్ణాకర్ణిక

ఆచెవిని, ఆచెవిని.

శా. .........తచ్చరిత్రములు నాచేఁ గ్రొత్తగా నేల క
ర్ణాకర్ణిం గథలందు మున్ను వినమే నానాప్రకారంబులన్.

ఉ. హ. 5. 296

క. అర్ణవము గట్టి దిక్కు-లు
ఘూర్ణిల్లఁగ రిపులు లెక్క-గొనక సువేలా
భ్యర్ణమున వచ్చి విడియుట
కర్ణాకర్ణికఁగ నెఱిఁగి కలఁగినమదితో౯.

భాస్క. యుద్ధ. 289

క. కర్ణాకర్ణిక వినియు య
పర్ణార్చనధుర్య యార్య స్వసుతప్రవృత్తి౯
దూర్ణగతిం జని కనుఁగొని
చూర్ణీజలసంస్థు నేకసుతు వగ మిగుల౯.

శ్రీవిద్యాశం. 1 ఆ.

కర్కటిగర్భము

ఎండ్రకాయ గర్భము దాల్చుట ఆత్మనాశనమునకు కారణమగును. ఏలనన, దానికి గర్భ మభివృద్ధియైనపిమ్మట గర్భస్థసంతానము దానికడుపు బ్రద్దలుచేసుకొని యీవలకు వచ్చును.

(కర్కటిగర్భ, వృశ్చికీగర్భ, అశ్వతరీగర్భ న్యాయము లట్లు)

ఉ. కర్కటిగర్భమట్లు నను గాసిలివెట్టెడు......

బసవపు 1. 97

క. దుర్భర యగు నినుఁ గర్కటి
గర్భము భరియించినట్లు గైకొని నాకై
నిర్భరవిధ్వంసదశా
విర్భావము దెచ్చికొనుట వెరవై యున్నే.

భార. విరా. 1. 322

సీ. అశనికల్పము లివి యర్జునుబాణముల్
గాని, శిఖండివి గావుసుమ్ము
కరకటిగర్భంబుకరణి గాత్రము వ్రచ్చె
నిట్టివి వీనికి నెందుఁ గలవు ?
భార. భీష్మ. 3. 404

కర్ణుఁడులేని భారతము
ముఖ్యుఁడు లేని విషయము.

కఱకుట్లును చంకలో బొత్తములును
మాంసపుముక్కలు, చంకలోఁ బుస్తకము
కపటనడవడి యనుట.

చ. వలను మహామునీశ్వరులు వారె సదాశివచింతచేత నిశ్చల
గతి నున్న వాఁడి పిశాచనివాసము గాదు మీరుఁగుకకలుఁ
గవియంగఁ బాఱెడి మృగంబులఁ జూచి సహింపరాదహో,
నిలువుడు వేయునేల తగునే కఱకుట్లును జంకఁ బొత్తముల్
ఉ. హ. 2. 137

కఱవునకుఁ దోడు ఆవపంట గలిగినట్లు
ఆవాలు మఱింత యుష్ణగుణము గలవగుట అన్నములేక
మలమలమాడువారి కవి మఱింత కడుపుమంట గలిగిం
చునుగదా.

పరుసైన మొండె మొండున
నరవరలై హాయిలేక యలజడి పడఁగా

సురగాలి యేచెఁ బ్రజలం
గలవ్రస్కుఁ దో డావపంట గలిగిన కరణిన్.

కువ. 1. 101

కలసిమెలసి

కూడిమాడి.

సీ. తే. కొలది యిడరాని కోర్కులఁ గలసిమెలసి

రాజశే. 3. 97

తే. అట్లు మణితంపుగుణములు ననఁగి పెనఁగి
కుసుమగంధంబులట్టులఁ గూడిమాడి
చెలఁగి తిలతైలములరీతిఁ గలసిమెలసి
యున్న విభుఁ డిట్టు చేసె నో సన్నుతాంగి!

రాధి. 3. ఆ.

సీ. తే. అరమరలు లేని కూరిమి ననఁగి పెనఁగి
కొదలు దీఱని కోర్కులఁ గూడిమాడి
కపట మెఱుఁగని మమతలఁ గలసి మెలసి
యున్న విభుఁ డిట్లు సేయునే యోలతాంగి!

పారి. 1. 94

కలపనఁబిండి

(కలపడము + పిండి) క్షోభము.

క. కలసెదఁ బతి నతఁ డిచ్చుట
తొలఁగుట మాతండ్రి విన్న మేలగునే ప్రే

వులలోన సురియఁ ద్రిప్పిన
కలపనఁబింఁడైనఁ జెలిమికత్తెలు నగరే.

ఉ. హ. 5. 163

కలలోనివార్త

అపరూపము (నిజమునకు లేనిది.)

సీ. తే. మించు ననబోడి చందంబు మేలు కనిన
వాఁడు తలపోయఁ గలలోని వార్త యయ్యె.

పాండు. 4. 238.

కలసి కట్టుగ నుండు

అందఱు నొకఁడై ఒకేమాటమీఁద నుండు.

తే. కలసి కట్టుగ నుందుము గాక యున్న
జులుకఁదనమగుఁ జుమ్మి......

వేంకటే. 3. 216

కలహమె కల్యాణముగ నెంచు

పోట్లాట యన నుల్లాసపడు.

క. పలుదెఱఁగు ముళ్ళమాటలు
కలహామె కల్యాణ మని జగంబులవెంటన్
మెలఁగెడు మౌనికి సహజము
వల దని వారింపవలదె వల్లభుఁ డతనిన్.

పారి. 1. 85

కలహమె కూడుగా మెలఁగు గయ్యాళి

కలహమె ప్రధానముగ ప్రవర్తిలు గడుసరి.

సీ. తే. బేరజపుగట్టిజంత, పాడూరిసంత,
చలము సాధించుదిట్ట, రోసాలపుట్ట,
లోకముల కెల్ల సూచి, యల్లుండ్రఁబూచి,
నొంచగల యుచ్చమల్లి, యయ్యింతితల్లి.
శుక. 3. 114

కలహమునకుఁ గాలు ద్రవ్వు

పోట్లాడుటకు సంసిద్ధముగనుండి ముందడుగు వేయు.

తే. ఎలసి యెప్పొద్దుఁ గనువొందనీక మరుఁడు
కలహమున కంకకాఁ డయి కాలు ద్రవ్వఁ
జాంసుబహుళక్షపాపరంపరలు వెడల
నింటిలో నేదుము ల్లయ్యె నిందుముఖికి.
ఆము. 5. 84

ద్వి. కలహంబునకుఁ జాల కాలు ద్రవ్వెదరు.
ప్రభులిం. 13. 99 పే.

సీ. తే. స్వర్గమర్త్యవధూటులచక్కఁదనము
తుచ్ఛ మని నాగకన్యలతోడి కలహ
మునకుఁ గాల్ ద్రవ్వెదవు లేక బొటనవ్రేలఁ
బుడమి వ్రాసెద విది యేల పువ్వుబోఁడి!
దశా. కూర్మ. 82 పు.

కలగంపకడుపు

సమృద్ధి గల గర్భము.

సీ. తే. వారి కలగంపకడుపుల నేరుపరుల
నరిది బిడ్డలఁ బడసిన బిరుదుసతుల
నామములు నన్వయంబులు నీమనంబు
పూనఁ జెప్పెదు వినవయ్య మానవేంద్ర.

భాగ. 10 ఉ. 255

కలపనగంప

లేనిపోనిఅసత్యములు కల్పించువాఁడు.

ఉ. కలపనగంప యీతపసి కాలును నోరును బాదు గాన కె
వ్వలనఁ బరిభ్రమించుచు నుపాయపు ప్రేలరి మాట లాడి
ధీరులమదికైన నూరక విరోధ మొనర్చుచు నుండు రాజులం
బెలుచన రేచి తెచ్చి తలపెట్టు వినోదపుఁదీఁట వోవఁగఁ.

హరివం. పూ. 5. 110

కలగూరగంప

నానాగోత్రేభ్యః అన్నట్లు అవి యివి అన్నియు నొకచోఁ
జేర్పఁబడినది.

సీ. తే. శాస్త్రసాహిత్యములు మాకె చాల జీత
మంచుఁ గలగూరగంప సేయకుము బాద
రాయణకవిత్వసందర్భరసము నిలుపు
మనుచు దౌవారికద్వార మపుడ దాఁటి.

బహులా. 1. 110

కలలోనికాన్పు

అసంభవము, మిథ్య, (నిజమునకు లేనిది.)

చ. అది కలలోని కానుపయి యంబికయానతి మున్న కల్గియ
ట్లొదవుట ముగ్ధతం దలఁప కుగ్మలి నిక్కముగాఁగఁ జూచి
పెల్లొదవెడు బాష్పవారి నయనోత్పలపీడ యొనర్ప రోద
నాభ్యుదయమనోజ్ఞమై వదన మొప్ప వడంకుచు నార్తి
నొందఁగాన్.

హరివంశ. ఉత్తర. 7. 174

కలిని ద్రచ్చి వెన్న దీయు

గంజి తఱచి వెన్నదీయు
అసంభవములు కల్పించు.

సీ. ఆ. ...కలియుఁ ద్రచ్చి వెన్న గొనఁగఁ
గడవ నేర్చు గలిగి కందువ మానెఁదై
కత్తిగొంటు లయిన యత్త గంతు.

కుమార. 8. 135

కలి బోసిన వెనుక నుట్టి కనుఁగొనుమాడ్కి

గంజి పోసివేసినపిదప నుట్టిని చూచినచొప్పున.
కావలసినపని యయినపిదపఁ దడవిచూచికొనుట.

క. తల కెక్కిన వలపున హరి
యిళకుం దాసానుదాసుఁడై మెలఁగంగాఁ

గలవె యిఁక నేటి యాసలు
కలి బోసిన వెనుక నుట్టి కనుఁగొనుమాడ్కిన్.

రాధి. 3 ఆ.

కలికంబునకైన

బొత్తిగ.
వివేకంబను మాట కలికంబున కేని లేనిచోట సిరులు చేరువఁ జేర వెఱచుఁగదా.

ధర్మజ. 32. పు. 11. పం.

కలికములో కైన దొరుకదు

బొత్తిగ దొరకదు. (ఎచటను లే దనుట)

కవకవ

నవ్వుటయందలి ధ్వన్యనుకరణము.

చ. కవకవ నవ్వరే త్రిదశకాంతలు వింతలు సేయు నాపనిన్.

ఉ. హ. 1. 80

చ. కవకవ నవ్వి యజ్ఞతురగంబు మెడం దనయుత్తరీయమున్
లవుఁడు తవిల్చి.........

జైమి. 6 ఆ.

కసమస

తొట్రుపాటు

క. అంతట నిద్దఱ మనసులు
కంతునిపసఁ గలిసె వింత కసమస లొలయన్

మంతనమునఁ బెదవులు నిసి
చింతలు వాఱంగ నగవు చెప్పలు గోరన్.

విక్ర. 8 ఆ.

కసవు గఱచు

పూరి మేయు, వశ మవు, చచ్చు.

కసవు, గట్ర

చెత్త, చీకుడు

వ. ......పసిండినాగటం గసవు గట్రం జిక్కకుండం బెకు-
చాళ్ళు దున్ని ములకవిత్తులు వెదపెట్టు విధమున.

బసవపు. 7. 334

కసిమసఁగు

విజృంభించు

వ. ...కసిమసంగిన మారి పిసికి పిండలివండు చేసినచందం
బునఁ గొండ లైన కండలతోఁ గలసి......

ఉ. హ. 4. 229

కసిడికోఁత

అల్పపుటాత్రిడి, నాలిపోరు.

సీ. కలహాశనుండు తరక్రియాకుశలుండు
సంగతోన్మాదోత్తమాంగకుండు
నగునదేనియు నటువంటి మగనితోడఁ
గాపురము సేయు సతి దొడ్డ గరిత యగుచుఁ

గసిడికోఁతకు నోర్చి లో విసిగికొనక
ధాత దూరక తండ్రిసేఁతకు వగవక.

పాండు. 4. 145

కహకహ నవ్వు

కోపముతో నవ్వు

చ. కహకహ నవ్వి దంష్ట్రికల గల్లమెఱుంగులు భానుదీప్తి
సంగ్రహముఁ దిరస్కరింప శితికంఠుఁ డకుంఠితరోషదీప్తుఁడై
యహహ దురాత్మ కాశిపయి నల్గెదవే? యను పల్కు
పల్కె నాగ్రహమున నేను దంతిగణరాజు నెదిర్చితి
మమ్మునీంద్రుఁ డన్.

కాశీ. 7. 29

మహాస్రగ్ధర—గళగర్తక్రోడనిర్యత్కహాకహానినదో
ద్గాఢహాసంబు భూభృ
ద్బిలముల్ మ్రోయింప......

మను. 4. 95

కాందారి మాందారి ప్రొద్దు

నడిరేయి

సీ. నడిరేయి యనఁగఁ గాందారిమాందారి ప్రొ
ద్దన సరిప్రొద్దన నద్దమరేయి
యన నిశీథాఖ్య దగు

ఆంధ్రభాషా. 1. 94

తే. వడివడిం జని పట్టి యోవాలుగంటి
నీను పేరేమి యెవ్వఁడు నీదుమగఁడు
పూని కాందారిమాందారి ప్రొద్దుకడను
నెందు వోయెదు తలిదండ్రు లెవ్వ రనిన.

యయా. 2. ఆ

సీ. కాసుకప్పురకును గాక పృష్ఠోష్ఠప
ర్యంతమ్ము కకుబ్భర్తి యడర మెక్కి
యాకాశపంచాంగ మల్లికొంచును వీది
నడుమఁ గాందారిమాందారిప్రొద్దు
చనుదాఁక మిట్టపెత్తనములు......

వ్యాఖ్యా. చాటు.

కాకః కాకః, పికః పికః

కాకి కాకియే, కోవెల కోవెలయే.
కాకులు, కోవెలలు కలిసి యొకచో నున్నను వేని కవి వేఱువేఱుగ స్పష్టరూపమునఁ గన్పడుచునే యుండును. కాకులు, కోవెలలు,వర్ణాకారాదుల నొకరకముగ నున్నను కంఠ మెత్తినఁ గాకి కాకియే, కోవెల కోవెలయే.
చూ కాకపికన్యాయము

సంస్కృతన్యాయములు. పే. 14

క. ఆకామిని యటు నే నిటు
కాకః కాకః పికః పిక యటన్నవిధం
బై కవఁ బాయఁగవలసె......

రాధా. 2 ఆ. 20 పు.

కాకతాళీయము

కాకి వాలఁగానే అప్రయత్నముగ తాటిపండు పడినట్లు. అప్రయత్నముగఁ గలుగు సందర్భము.

చూ. కాకతాళీయన్యాయము

సంస్కృతన్యాయములు. పే. 14

తే. కాకతాళీయముగ మహాకాళికరుణ
నుజ్జయినిరాజ్య వైభవ మొనరెఁ గాక
యుట్టిచేరులు గోయుట యెట్టి యరిది
యెలుక గొఱుకదె యట్టివి యెన్నియైన.

విక్ర. 4. 61

కాకదంతపరీక్ష

కాకికి దంతము లుండవు. కావున, దానికి దంతము లెన్ని యని పరీక్షింపఁ బూనుట నగుబాటు.

చూ. కాకదంతపరీక్షాన్యాయము

సంస్కృతన్యాయములు. పే. 15

సీ. ఇందాక నినుఁ జేర నీక న న్నిట్టుల
యుంచుట చాలక యింక నిలిపి,
వాని నే మడిగె దెవ్వఁడు గాక నీ కేమి
యిది కాకదంతపరీక్ష సుమ్ము.

కళాపూ. 3. 272.

కాకిగోల

ఏదే నొక కాకి కొక మెతుకు పిండము కనఁబడిన నది తోడికాకులకై యెలుగెత్తి చెవులు చీములుగట్ట గోల

చేయును. తుదకా కాకిమూక పెద్ద దండుగఁ జేరి అర్థము
గాని అఱవగోల చేయుచు తలనొప్పి పుట్టించును.

కాకులను గొట్టి గ్రద్దలకు వేయు

పిండాదఃలం దిను కాకులను ద్రోలి గ్రద్దలకు వేయు.
ఎవరో యొక రని యనుకొనక కానివారి కిచ్చుట అని
భావము.

కాకులకుఁగాని ముసిఁడి పండిన నేమి, యెండిన నేమి?

కాయ, కసరు దిని బ్రదుకు కాకులకుఁ బనికిరాని విష
ముష్టికాయ పండి యేమి? యెండి యేమి?
(నిష్ప్రయోజనమని భావము)

ఖోజ్జామగఁడు ఒడిలో నుండియేమి, దడిలో నుండియేమి?
అను తెనుఁగుసామెతవలె.

ద్వి. చక్కఁదనాలకుఁ జాల మోహించి
నిక్కమై నమ్మితి నెఱజాణ వనుచు
లందుఁబోతవు కాకులకుఁ గాని ముసిఁడి
పండిన నెండిన ఫలమేమి రోరి!

సారం. 1. 649

కాకియు దూరని కారడవి

దట్టమైన ఘోరాటవి.

వ. నీ వెవ్వ రివ్విధంబున నేకాకివై కాకియుఁ దూరని యీ
కారడవి నేల తిరిగెదవు?

నలచ. 6. 23

కాటఁ గలియు

నశించు

తే. ఆవగించంత భూతి మై నలఁదికొనిన
వెలఁది! గుమ్మడికాయంత వెఱ్ఱిపుట్టుఁ
గటకటా! యెట్లు తనబుద్ధి కాటఁ గలియ
నిసువుఁ జంపంగ నెంచెనో నీమగండు!

హరవి. 2 ఆ.

కాటికిఁ గాళ్లు సాచు

చావ సిద్ధ మవు.

ద్వి. కటకటా! కాటికిఁ గాళ్లు సాఁచియును
విటతనంబులజాడ విడువఁ డీబడుగు
కొండంగి వీని నెక్కురు తల దఱుగ
ముండగోష్ఠికి మఃకుఁ మొగ మేడ తనకు.

హరి. 2 భా. 1056

కానక కన్న సంతానము

కనక, కనక, గన్న సంతానము.

సీ. ...కానక కన్న సంతానంబు శిశువులు
జీవనస్థితి కేన తావలంబు.

నైష. 1. 107

సీ. కానక కన్న సంతానంబు గావునఁ
గానక కన్న సంతాన మయ్యె.

రామాభ్యు. 5. 12

వ. ...ఇప్పు డే నళినంబు గానక కానక కన్నయిక్కన్నియం బ్రైలాసకాననంబునం గుసుమంబులు కోయుదానిం గని కనికరం బుడిగి.........

మను. 5. 27

కానివాపి

సరిపడనిది, సరిరానిది.

సీ. తే. చేయుఁ జెప్పఁగ నేల నీవిలసనంబు
ల్లుల్లముసఁ దలపోయుట యొకటి దక్క
బహుదినంబులనుండి యాపడఁతి కితర
వస్తురుచు లన్నియుం గానివాపి యయ్యె.

ప్రభా. 4. 79

సీ. దనుజశుద్ధాంతకాంతాకటాక్షములతోఁ
కలికికాటుకులకుఁ గానివాపి.

ఉ. హ. 3. 147

ద్వి. కొలఁదె హరిశ్చంద్ర గుణములు వొగడఁ
దనువెల్ల సత్యంబు తలపెల్లఁ గరుణ
పనులెల్ల ధర్మంబు పలుకెల్లఁ బ్రియము
బొంకు నాలుకకుఁ జేర్చుట కానివాపి.

హరి. 1 భా. 235

చ. ...విచారము కోరికకిఁ గానివాపి యే.

భార. విరా. 2. 260

సీ. అన్యనిందాధృతి యాత్మగుణస్తుతి
కలనైనఁ గలుగుట కానివాని.
రామాభ్యు 1. 110

తే. కోపమా లేదు నీరార్చు గోడవ యెఱుఁగ
గడ్డి వేయఁడు కవణంబు కానివావి
జంబుకాధీశ చూడు మీచాయ నేను
గుజ్జమై పుట్టి యీగోడు గుడువవలసె.
శుక. 3 ఆ. 153 పే.

తే. ...చంపు టొండెనుగాని నేఁ జచ్చు టొండెఁ
గాని యూరక మరలుట కానివావి.
మొల్ల. యుద్ధ. 18

సీ. ఆ. కలలు కల్ల లయ్యెఁ దలఁపు లభ్రసుమమ్ము
వలపు లయ్యెఁ గానివావి యయ్యె
గోర్కు లెల్లఁ జెల్లె గూఁకటివ్రేళ్ళతో
జీవద్రుమమ్ము దేవదేవ!
వ్యాఖ్యా. చాటు.

కానిక నైనఁ గొనక

కించిత్తైనను లక్ష్యపెట్టక

శా. ఆనీలుండు వరూథినీపరివృతుండై పోయి తేజోనిధిన్
మానిం గానికినైనఁ గైకొనక........
వరాహ. 5. 19

గోఁపురములు కూల్చు

అలువుగలకుఁ గారుండఁజేయు.

తే. తత్సమీపంబుననె ఘోరదారుయంత్ర
సక్తపదుఁ డొక్కఁ డారసి జార యెన్ని
గోపురంబులు కూల్చితో గద యటంచుఁ
బలుక నావంటివాఁ డిందుఁ గలిగెననుచు.

శుక. 3 ఆ. 132 పే.

గొమపరపు జీడి

తగులుకొనిన వదలనిది.

కంబళిపురీషము మాదిరి.

గాయగసరులు

కాయలు మున్నగునవి.

క. జడలు ధరియించి యడవుల
నిడుమలఁ బడి కాయగసరులే మెసవెడు పెఁ
బడుగు నినుఁ గవయఁ దగునా
విడువిడు నీకేల పట్టె వెట్టి లతాంగీ!

రామాభ్యు. 6. 152

తే. పూని తమతమ కొనివచ్చు భూరుహముల
కాయగసరెల్ల వెరవార తాయి అప్ప
డెచ్చు వారికి నోరూరఁ జించు వత్తు
రెవ్వ రడిగినఁ బుడుకక నవ్వు లెసఁగ.

భాస్క. యుద్ధ. 262

ఆ. ఓరి కోతికూళలార కాఱడవులఁ
దూఱి కాయగసరు లేరుక తిని
బ్రదుక లేక రాచగుదియతోఁ బొత్తూని
పొలసుదిండ్ల నెదిరి పోరఁ దగునె.

అచ్చ. రా. యుద్ధ.

కాయ గాచు

కడుపు ఫలించు (సంతతి కలుగు)

చ. ఇతఁ డొక కాయ గాచి సుతు నిల్లనిపించె మునీంద్ర పీని
సంతతి కభివర్ధనం బరయఁ దావకథన్యకటాక్షపాతమే.

కకుత్థ్స. 2. 64

కాయో పండో

విముఖమో, సుముఖమో, (అవునో, కాదో,)

సీ. పొలఁతి కాయో పండొ పోయిన పని యున్న
చిలుకమాటక నవ్వ సొలపుఁదేట.

విజ. 1. 141

క. ఆయింతిచూపు చూచుక
కాయో పండో తెలియదు గాని మదాత్మన్
బాయక తగు నాశాపా
థేయం బిడి వెంటనంటితిఁ జెలికాఁడా !

చంద్రా. 4. 106

క. అంపజసత్కులమండన
నిండారుముదంబుతోడ నిక్కము చెప్పుమా

గుండియ లవరెడుఁ గాయో
పండో నీ వేగిరట్టి పని వైళమునన్

రసిక. 5. 75

క.... ...నాపని
కాయో పండో నిజఁబుగాఁ దెల్పుమయా.

వేంకటా. 5 ఆ. 134 పు.

ఉ. ఆయవనీశుఁ డీకరణి నంగభవానలబాధ్యమానుఁడై హా యని వెచ్చనూర్చు నకటా యని దైవము దూఱుఁ బచ్చపుల్గా యెడ నష్టమైనఁ దన యర్మిలి దూత యటంచుఁ గాయొ పండో యని కార్యపద్ధతుల నొయ్యన వేఁడును భ్రాంత చిత్తుఁడై.

తపతీ. 2. 95.

కారాకూరము

(నా.) మనసు కలఁచివేయు పని. (విశే.) కలఁత నొందినది.

శా. నాకుం జుట్టముఁ దల్లిదండ్రులుఁ జెలుల్ నాథుండు నీ దైవమే మీ కిచ్చోఁ బనిలేదు కస్తిపడఁగా మీపల్లెకుం బొండు కారాకూరంబులు చేసినం గదలి నేరా నిచ్చటన్ బ్రాణముల్ పోకార్తుం దుది నాదువేలుపునకై బొంకన్ నిజం బింతయున్.

కాళ. 3. 82.

క. సారెకుఁ గేకలు వేయుచుఁ
గారాకూరమయి మనసు కళకళపడఁగన్.......

సారం.

స్రగ్ధర. కారాకూరంబులై రాక్షసులహృదయముల్ కార్పడన్
ఉ. రా.
పరమయో. 3. 271.

కార్యము పాకము దప్పు

పని బెడియు. (అదను దప్పు)

చ. మతిఁ దలపోసి యీపలుకు మానుఁడు పాకము దప్పెఁ
గార్యముల్.......
భార. భీష్మ 1. 13.

కారాలు మిరియాలు నూరు

కోపగించి పోరునకు కాలు ద్రవ్వు, పంతగించు.
నో రెఱుఁగని వారిపై కారాలు మిరియాలు నూరుచు.
ధర్మజ. 9పే. 15పం.

ఉ. అత్తయు మామయున్ మగఁడు నాగ్రహవిగ్రహదుర్ని
రీక్ష్యులై కత్తులలోనులై పదరి కారములున్ మిరియాలుఁ
ద్రోలఁగాన్ వా త్తినపెత్తనమ్మున ననాంద పదింబది వేపఁ
గూర్చెఁబో బొత్తిగ వంటయింటిశశమఁల్ బలెఁ గ్రుంగ
నజుండు చేడెలన్.

వ్యాఖ్యా. చాటు.

కాలనేమిజపము

రామరావణసంగ్రామమున లక్ష్మణుఁడు మూర్ఛిలినపుడు
ఆంజనేయుఁడు సంజీవికరణికై అరుగుచుండ రావణుఁ

డని పొడగట్టి ఎటులైనఁ దెల్లవారకమును పాంజనేయుఁ డచటికి నోషధులంగొనిపోక తడయునటు లొనరింప నెంచి కాలనేమిని సాయపడవేఁడెను. అతఁడును గుహా నామునియై త్రోవఁ గూర్చుండి తపస్సుచేయుచున్నట్లు నటించి హనుమని మోసగింపఁ బ్రయత్నించెనని రామాయణగాథ. ఇందుఁ గాలనేమిలక్ష్యము హనుమని మోసగించుటగాని జపము గాదు. కావున దీనికి కపటపు నడక అని అర్థము నుడవఁబడుచున్నది.

కాలు ద్రవ్వు

ఊరక పోరునకు (లోఁగొన) యత్నించు, తిరస్కరించు.

సీ. నూటి కొక్కఁడె చాలు మేటిమగంటిమిఁ
గాలుద్రవ్వుచు నుండు కాలిమూఁక
రంగా. 1. 17పే.

సీ. కరికుంభములమీఁదఁ గాలు ద్రవ్వట గాక
జక్కువకవతోడ వక్కరించు.
విక్ర. 8. 44.

సీ. శేషదర్పము చివ్వి శీతాంశురుచి నవ్వి
పాలమున్నిటిపైఁ గాలు ద్రవ్వు.
కళాపూ. 1. 76

ఆ. ఇంకఁ గాలు ద్రవ్వ నేల రాముని గెల్వఁ
దనతరంబె బ్రదుక దలఁపఁడొక్కొ?

అతఁ డ జేయుఁ డజహరాదుల కీవంక
మగిడెఁ బ్రొద్దు తొంటిమాట గాదు.
రామకథాఽమృతం. యుద్ధ. పూభా. 10. 62

కాలు దన్ను

కాలు ద్రొక్కు, కదియు.

వ. ఇట్లు వెఱచఱచి యవిసినకలంబు జనంబులు దీవి సేరిన యట్లు కర్ణుం జేరి కాలు దన్ని నిలిచె.
భార. కర్ణ 3. 165.

కాలు ముడుచుకొను

మూత్ర విసర్జనము చేయు

కాలు సాఁచు

సిద్ధ మవు.

సీ. ఎవ్వాఁడు నీచిత్త మెఱిఁయించుచున్నాఁడు
కైవల్యపదవికై కాలు సాఁచి
హరవి. 3. 43

కాలు గాలిన పిల్లి

కాలు గాలిన పిల్లి బాధ కోర్వక యెందు నిలువక అటు నిటు పరుగెత్తును.

క్షణ మెచటను నిలువక అటునిటు పిచ్చివానివలె తిరుగుట కీయుపమ యుపయోగింపఁబడును.

ద్వి. కాలుగాలినపిల్లి కరణి నీవెంట
నేల నీబంటనై యెల్లెడఁ దిరుగ
హరి. 2 భా. 1243

సీ. మద్దెలలో నెలఁ-మర్యాద, నెలు గత్తి
గన బిలుఁ- సన్యాసి యనువుమీఱ
వల్లంబు పోనాడు వైశ్యుని శేవను
గాలు గాలిన పిల్లి క్రమము దోఁపఁ
గంతుమాయల నుమ్మెత్త కాయఁ దినిన
వెఱ్ఱితెలుఁగున వెసనంపు వెఱపు వాడమి
చికిలి నెఱవన్నె కాంౘడకు సివము లెత్త
నెనసి చరియించు పీట నా హేమరేఖ.

ఆ. అనుభవింప నైన యంతకు సుఖదమౌ
దారసంగ్రహం బతఃపరంబు
విరసభావ మొదవ వీడఁగాఁ గూడఁగాఁ
గాలు కాలు పిల్లి కరణిఁ గాఁడు.
శంకరవిజయ కథా. 1. 119.

కాలువ, క్రంత

పెద్దకాలువ, పిల్లకాలువ.

సీ. తోట దొడ్డి యనెడు మాట లేకుండఁగఁ
గాలువక్రంతలక్రం దండంగ
సుదక్షి. 4. 69.

కాలును నోరును బాదు గానక

కాలినిలుకడ, చెప్పు కలహపు మాటలలో నోటిజంకమి, ఉనికి తెలియక.

చ. కలపనగంప యీతపసి కాలును నోరును బాదు గాన కె
వ్వలనఁబరిభ్రమించుచు నుపాయపు ప్రేలరి మాట లాడి ధీ
రులమది కైన నూరక విరోధ మొనర్చుచు నుండు రాజులం
బెలుచన రేఁచి తెచ్చి తలపెట్టు వినోదపుఁదీఁట వోవఁగన్.

హరివం. పూర్వ. 5. 110

(ఆదేశము, ఈదేశము అనక యిష్టమువచ్చినట్లు కలహములు పెట్టుచు క్షణమైన నెట నిలువక తిరుగుచు అని భావము.)

కాలు త్రొక్కికొను

తత్తరపడు

ఆ. కాలుత్రొక్కికొనుచుఁ గళవళపడుచున్న
నెన్నొ యట్టిస్థితులు మున్ను కన్న
వార లౌట నాయొయారులు వారక
పదిలపఱచి సరగ స్వాంతములను.

భద్రావత్యా. 2 ఆ.

కాలు త్రొక్కికొనివచ్చు

కదిసివచ్చు

మీకును మాకును నీవైరం బెక్కడనుండి కాలుత్రొక్కికొని వచ్చెనో యెఱుంగ.

ధర్మజ. 59 పు. 17 పం.

కాలిగోరునఁ బోలకుండు

కాలిగోరునకైన సరిరాకుండు
ఎందును సరిరాకుండు

తే. సురగరుడసిద్ధసాధ్యకింపురుషసతులఁ
దివిరి మొఱపెట్టఁ జెఱఁబట్టి దెచ్చినాఁడు
వారల యగణ్యరూపలావణ్యతతులు
బాల! నీకాలిగోరునఁ బోలవరయ.

రామాభ్యు. 5. 179

శా. ...ఈడితరూపసంపదల నెన్నఁగ నం దొకఁడైనఁ బోలదో
చేడియ! యానృపాలకులశేఖరుఁడౌ నలు కాలిగోరునన్.

నలచ. 3. 151

...నాకోరిక సఫలంబుగాఁ బునఃపున రాలింగనంబు గావింపుము. శ్రావకీజనంబులు నీకాలిగోరునం బోలరు. నీదర్శనంబుగదా సౌఖ్యమోక్షసాధనంబు........

ప్రబోధ. 3. 51

చమ. 3. 90

ఉ. విండ్లకు మేల్తరంబు ఘనవేణి కనుంబొమదోయి బంగరుం
గిండ్లకు మేటి సాటి తులకించు చనుంగవ లేఁతతమ్మిపూఁ
దూండ్లకు మిన్న యన్న జిగి దోర్లత-డు చేతులు లోక
మందుఁ బూబోండ్లను గానమో వినమొ పోలరు తత్సతి
కాలిగోరునన్.

హంస. 1. 61

కాలిక్రింది కసవు గా

కాలిక్రిందనున్న ధూళివలె (మిక్కిలి అలుపముగా)

తే. పరభయంకరబిరుదవిస్ఫురితుఁ డైన
కాంతు నయ్యిందుముఖి తన కాలిక్రింది
కసవుగా నెంచు వెడమాయ గప్పి జార
ధవులమాటలు వడఁకి యాదల ధరించు.

శుక. 3. 128 పే.

కాలికి ముల్లు గ్రుచ్చుకొనదు

ఏ అపాయమును రాదు.

సీ. తే. కాలు ములుగాఁడునే సదా మేలె గాక
వెఱపు వలదు......

ప్రబోధ. 4. 56

కాలికి వ్రేసిన వ్రేలికి, వ్రేలికి వ్రేసిన కాలికి

ఒక నడకం బోని యుక్తులు, కుయుక్తులు
అడ్డదిడ్డపు వితండవాదములు (మెలికలు పెట్టుట.)
కాలికి వ్రేసిన వ్రేలికి, వ్రేలికి వేసినఁ గాలికి వేయుచు
ముప్పు త్రిప్పులపాలు సేయువారై .........

ధర్మజ. 45 పు. 17 పం.

కాలికి బుద్ధి సెప్పు

కాలికొలంది పాఱిపోవు.

వేళ పాళ తెలియక మీ బుద్ధి యేల కాలికి బుద్ధి సెప్పెనో

ధర్మజ. 46 పు. 16 పం.

కాలీఁచవడు

కాలీచుకొనిపోవు

క్షణమైనను నిలువక రేయింబవళ్ళు కాళ్ళు నొచ్చునట్లు

క. కాలీఁచవడఁ జరింపుదు
నీలోకమునందు నెల్ల......

పాండు. 2. 204.

సీ. కాలీఁచపడ నిండ్లకడ కేగి వసరుచుం
డెడివాఁడు వైరాగ్యనిష్ఠుఁ డయ్యె.

పాండు. 4. 210

కాలుదూయు

పాఱిపోవు, లేచిపోవు

తే. ఆలు కాలు దూసిన నాఁటఁగోలెఁ బవలు
రాతి రనఁబోక దాసరి రామలక్ష్మి
పీల్చి పిప్పి జేసిన వట్టి బెరడుపైని
వలపు గొననేల? నీకింత వంతమేల?

భద్రావత్య. 2 ఆ.

కాళ్ల కడుపులు పట్టుకొను

అనేకరకముల బ్రతిమాలుకొను.

కాళ్లు బారజాచు

అసమర్థతం జూపు.

కావేరిగుజ్జములు

కాలికొలఁది పరుగిడున వని భావము.

తే. తేరు లన్నియు గూరాటితేరులుగను
గుజ్జముల నెల్లఁ గావేరిగుజ్జములుగ......
మొల్ల. సుం. 172 పు.

కాసంత

ఇంచుక

సీ. ఆచెంత కాసంత యాసంతజిగిపొంత
సొగసుగా నిడు చాదుచుక్కఁ బెట్టి
హంస. 5. 105

కాసు వీసము

లోలీ

ఉ. ఎన్నఁడుఁ గాసువీస మొక టిచ్చిన వాఁడవు గావు...
విప్రనా. 4. 27

తే. ఆడుపుట్టువు లోకంబునందుఁ గష్ట
మందుఁ గాసువీసములకై యబ్బినట్టి
పురుషులకు నెల్లఁ గొంగొడ్డి పొట్టపోసి
కొనెడి వెలయాలి బ్రదు కిట్టి దనఁగ నేల?
పరమ. 3. 207

కాసుకప్పర

కాసు వీసము.

ఉ. అంగడి యంగడిం దిరుగులాడుటకుం బలువిత్తు విష్టతిం
బొంగుచుఁ గాసుగప్పరకుఁ బోవుచుఁ బెక్కుపదార్థముల్
గ్రహింపం గొఱగాక రోఁతలకుఁ బాల్పడి బిట్టుడికింప
ప్రమోఁత లెల్లం గను కూరగాయకవుల్ సర కించుక
సేతురే కవుల్.

బహులా. 1. 11

సీ. కాసుకప్పరకును గాక పృష్ఠోష్ఠప
ర్యంతమ్ము కక్కుర్తి యడర మెక్కి
యూకాశపంచాంగ మల్లికొంచును వీది
నడుమఁ గొందారిమాందారిప్రొద్దు
చనుదాఁక.........

వ్యాఖ్యా. చాటు.

కాసుకుఁ గాకపోవు

దమ్మిడీయైన చేయక పాడగు
ఎందుకు పనికిరాక వ్యర్థ మగు.

సీ. కపురంపు జిగి మించు కరి నెక్కి యూరేగు
క్రమ మొకట కాసుకుఁ గాకపోయె

వ్యాఖ్యా. చాటు.

కిందాకు మీఁదాకు వాసి

క్రిందియాకు, మీఁదియాకువలె
ఒకపుడు కాలవశమునఁ బరిణమించి క్రిందియాకు రాలిన
మీఁదియాకు తనపైనున్నయాకునకుఁ గ్రిందా కగును.

అది రాలిన పైది క్రిందా కగును. ఇట్లే ప్రస్తుతము తా నున్నతస్థితినున్నను గాలవశమున నధోగతి నొందక తప్పదు. అట్లే బ్రదుకులును ప్రస్తుతము బాగుగ నున్నను దక్షి వచ్చిన అధోగతిపాలు గాక తప్పదు.

తే. చచ్చిపోయినవారికై చాల వగల
దుఃఖపడుదురు మఱునాఁడు దొడరి చనరొ
తాము బ్రదుకుట కేది తథ్యంబు తడవ
వనిత! కిందాకు మీఁదాకు వాసి గాదె ?

కుచే. 1. 80

కిమ్మను

నోరుమెదల్చు, ఏమే నను.

ఉ. కమ్మని కుందనంబు కసుగందనిమే నెలదేఁటిదాఁటులక్
బమ్మెరపూవఁ దోలుఁ దెగబారెడు వెండ్రుక లిందుబింబ
ముం గిమ్మన నీదు మోము గిరిక్రేపులు మూఁపులు
కాను గానరా దమ్మకచెల్ల వానివికచాంబకముల్ శతపత్ర
పైత్రముల్.

మను. 3. 6

ఉ. కిమ్మననీరు వృత్రగళకృంతనపండితుఁ డా నిలింపవ
ర్గమ్ములయేటికోళ్ళుగొను కన్నులవేలుపునాజ్ఞసేని... ...

వ్యాఖ్యా. చాటు.

వ. అది యెల్లఁ దెల్లమ్ముగ నమ్మస్కరికులతిలకుం డెఱింగియ యెఱుంగని తెఱంగునఁ దఱి నరయుచుఁ గిమ్మనక మిన్న కుండె......

శ్రీవిద్యా. 4 ఆ.

...ఆమె కన్నుదమ్ములు తుమ్మెదదిమ్ములఁ గిమ్మన నీకుండును......

ప్రేమసా. పే. 10. పం. 12

కిల్లాకు

చీటి

క. ముల్లోకంబుల నేలుదు
బల్లిదుఁ డను గింకరులు సుపర్వులు నాకుం
గిల్లాకు పంపు సేయం
బల్లవలవకృద్విలాస పదపద కమలా.

రామాభ్యుద. 5. 177

గీ. ఇదియు నూరకయుంటిఁ గాకేల నీకు
మాకతల్ విన బంటు కిల్లాకు పోవఁ
దొత్తుకొడుకులు వోలెఁ దోడ్తో దిగంత
భూమిపతు లంపుచున్నారు కామితములు.

కళాపూ. 7. 267

సీ. గీ. తనవచోదోషము క్షమింపు మనెడువాఁడె
యేమనిన లేని వాతప్పు లెంచసాఁగె

వినుము మహికాంత కొండంత పనికినైనఁ
బలుకు లేటికి కిల్లాకు పనుపసాఁగె.

కువల. 2. 24.

కీర్తిపటములు

కీర్తులం దెల్పు ధ్వజపత్రపటములు

తే. హంసడిభకులు లోనుగా నఖిలధరణిఁ
బెరుగు కంటకకోటిచేఁ బేదలైన
నరపతుల కీర్తిపటములు సిరుగకుండ
వెరపుతో నుద్ధరించిన వేల్పు శౌరి.

ఉ. హ. 4. 2

కీ లెఱుఁగు

మర్మ మెఱుఁగు (గుట్టు తెలుసుకొను)

క. భూలోకవార్త లన్నియు
నాలోకనచేయఁ జారు లరిగి రయమునం
గీ లెఱిఁగి వచ్చి చెప్పిన......

వేంకటే. 2. 20.

క. లోకంబున నాకీటం
బాకైటభవైరి యెల్లయాత్మలకు నభీ
ష్టాకాంక్ష యొక్క చందమ
యీ కీ లెఱుఁగంగవలదె హృదయములోనన్.

శృం. నై. 3 ఆ.

ఉ. మేలగుఁగాత పొమ్ము తరమే యిది నాకును నీకు శిష్యు
లీ కీ తెఱఁగంగనైనఁ దలఁగింపరె ప్రొద్దున రమ్ము
సిద్ధమై నాలయ మాలయంబునఁ బొసర్చెదుగాక యటన్న
వాఁడు సో నాలలికిం బ్రసిద్ధుఁ డగు నస్మదుపాస్యు
స్మరింతు నెమ్మదిన్

శంకరవిజయకథా. 4. 6.

కుంచములతో మంచు కొలుచు

మంచు కుంచములతోఁ గొలువ వలనవునా ?
అసంభవములై యలవికాని పనులలో వర్తించుట.
వింతలు పుట్టించుట.

సీ. నేలయు నింగియుఁ దాళముల్ వాయింప,
నెండమావులఁ బట్టి, బండతలయు
మోకాలు ముడి వెట్టి, రోఁకటఁ జిగుళులు
గోయఁ, జట్రాతిపైఁ గ్రుంక, నిడుపు
లేక చిత్రము వ్రాయ, నాకాశమున దాఁప
రము విడ, మంచు గుంచములఁ గొలువ,
నేనుంగుపురు డోమ, రానారఁ గొన, గాలి
గంటిడ, నినుమునఁ గట్టు దాల్పఁ,
నీరినడుము దొప, నేల దెన్నుండి చే
వెల్పఁ, గలియుఁ దచ్చి వెన్న గొనఁగఁ
గడవ నేర్పు గలిగి కందువు మానేఁడై
కత్తి గొంటులయిన యత్త గంతు.

కుమార. 8. 135

కుంచె విసరు

కుంచె సారించు, ఉల్లాసపడు, (తోఁక జాడించు.)

తే. కలిగెఁబో యిన్నినాళ్ళకుఁ గడుపునిండ
నిష్టమృష్టాన్న మని పరితుష్టుఁ డగుచుఁ
గుంచె విసరుచు వచ్చె విరించికొడుకు
కడు రయంబున నపుడు భార్గవునికడకు.

తారా. 4. 189

కుంచె వీచు

కుంచె విసరు

చ. ... ... నారదుం డుడుగక కుంచె వీచుచును నుబ్బున దబ్బర
యాట లాడఁగన్.

హరివం. (ఉత్త) 7. 186

చ. జగడపుఁగూటిస త్తరువు సారెకుఁ గోరుచు వీరి వారినిన్
దగిలెడు తందనాలజడదారి పొరింబొరిఁ గుంచె వీచుచున్
మిగులఁగ వీణె మీటుచును నేఁడు పడంతులయొద్దనుం
గదున్ నెగడెడు విందు గల్గె నని నెమ్మది మెచ్చుచు
వచ్చెఁ జెచ్చెరన్.

కళాపూ. 3. 197

కుంచె సారించు

కుంచె వీచు

వ. .........కాంచనగర్భసంభవుండు నిర్భరాహ్లాదంబునఁ గుంచె సారించి యింతకాలంబునకు నీబుభుక్షు దీక్ష మదీయ వీక్షణంబులకు జగడంపుఁగూడు కుడువం గలిగె నని లేటి కొదమచందంబునఁ జంగుచంగునం దాఁటుచు...

వరాహ. 3. 33

కుంచెడు మానెడుగా

కుంచెడు మానెడు యవునట్లు.
ఎక్కువను దక్కువచేసి యధిపేక్షించుట నిత్యాది తెలుపును.

చ. కులికెద వేటికే చెలియ! కుంచెఁడు మానెఁడు గాను నెల్లవా
రలు వినినారులే విజయరాఘవరాయఁడు నిన్నుఁగూడు
టల్......

కుండగోకరి

(కుండలు తోముచు గోకువాఁడు.)
వంటలవాఁడు.

ద్వి. కుండగోఁకరిఁ జేసి కువలయేశులకు
వండిపెట్టఁగఁ జేసి వాని నీరీతి
చీకాకుపడ మాయ సేయకయున్న
నాకేశ! వినుము నే నలునికి బంటను.

నలచ. 2. 700

కుండమార్పు

ఒకదాని నిచ్చి మఱొకటి, దాని నిచ్చి యింకొకటి పుచ్చుకొనుచుండుట.

సీ. చండాంశుసుతుపోల్కిఁ గుండమార్పులు గాక...

నరసభూ. 5. ఆ

కావ్యాలం. 5 ఆ.

కుందికుట్టాడు

గీచినగీటులు దాటి పోక పరిమితస్థలమున నొంటికాలిపై కుందుచు నాఁడు నాట బాలు రాడుచుందురు. ఇందు ఎన్ని దినములాడినను ఆస్థలమునందే వారు కుందుచుందురు గాని బెత్తెడైనను గదలి యీవలకు రారు.

దీనినిబట్టి పైపదమునకు ఒకచోటనే యుండుట నర్థముగఁ గైకొందురు.

ఇంటిలోనే రాత్రింబవళ్ళు కుందికుట్టాడు దేల ?
(వాకిలి మొగమే చూడక యింటిలోనే గంతులు వేయవలెనా? అని భావము.)

కుందేటికొమ్ము

కుందేటికి కొమ్ము లుండు టసత్యముగదా.
హుళక్కి- అని భావము.

తే. ఆచకోరాక్షి నిలు వెల్ల సాభిలాషఁ
దివిరి వీక్షింపఁ గలిమి కుందేటికొమ్ము

తపతీ. 2. 60

చూ. శశవిషాణన్యాయము
సంస్కృతన్యాయములు పే. 139

కుంపటిలో దామర మొలచినక్రియ

కుంపటిలో తామరకమలము మొలచినట్లు.
తగనితావున నుత్తమద్రవ్య మున్న దనుట
పెంటదోడ్డిలో చిక్కుడుపాదు అన్నట్లు.

క. నీమగని తేజమున ను
ద్దామశమసమగ్రుఁ డనఁగఁ దగి కుంపటిలోఁ
దామర మొలచినక్రియఁ ద
న్వీ! మునినిభుఁడైన సుతుఁడు, నీ కుదయించున్.
నృసిం. 3. 127

క. కలిగెఁ గదా కుంపటిలో
పలఁ దామర వ్రాలె నిట్టి పాషండపురిన్
జలజాక్షుప్రతిమభాగ్యము
గల నారికి నెచట నైనఁ గల వభిమతముల్.
పరమయో. 5. 84

కుంభకర్ణనిద్ర

అంతు పంతు లేని నిద్ర.
కుంభకర్ణునకు ఆఱుమాసములు నిద్రయఁట. శయనించిన పిదప ఏనుఁగులచే త్రొక్కించినను వానికి మెలకువ గలుఁగదఁట.

తే. చెలువుఁ డెప్పుడుఁ బగలెల్లఁ జేసి పనులు
కోరి మెలఁగుట రేలెల్లఁ గుంభకర్ణ

నిద్రఁ బాల్పడి రతికి సంధింపకునికి
వార లిద్దఱు గడిదేరి జారలైరి.

శుక. 2 ఆ. 84 పే.

కుంభకోణము

మాయ, మోసము, డాంబికముతోఁ గూడిన కపటము.

ఉ. కుంభినిఁ గుంభకోణమునఁ గొంకుచు డొంకు నెఱుంగనట్టి
దుర్దంభులు కుంభకోణబుధరాజులమోల శ్రుతుల్ తగం
గవీగుంభము తల్లక్రిందులుగఁ గూరిచి చెప్పిన మావ
ధానిదా శుంభదురుశ్రవస్సు సొగసుం బ్రథితిం గడి
యించె నూరికిన్.

వ్యాఖ్యా. చాటు.

కుంభద్రోణముగా

కడవలతోఁ గ్రుమ్మరించునట్లు.
...అకాలవర్షంబు గురియింపఁ బంపు మొగుళ్ళగములఁ
బగళులు రేలు కుంభ ద్రోణములుగాఁగ.

హరవిలాసం.

శా. ... ...పాథోధరశ్రేణి కుంభద్రోణమ్ములు గ్రుమ్మరించె
విమలాంభఃపూరధారావళిన్.

పాండు.

శా. కుంభద్రోణముగాఁగ వాన గురిసెన్ ఘోరాంబుధా
రాకృతిన్

వైజ.

కుంభముమీఁది పొట్టేలువలె

అన్నపురాశిపైఁ గలియఁబడిన పొట్టేలువలె.
(అది వెనుక ముందు లారయక, కొంచెమైనను మిగుల్పక, మ్రింగును.)

క. మగవాఁడ ననుచు చున్నా
వగు నగు నే కడుపుగట్టి యప్పాలు మిగుల్చన్
దెగిచి యిటు వండిపెట్టినఁ
బాగులవు కుంభంబుమీఁది పొట్టేలుక్రియన్.

శుక. 3 ఆ. 139 పే.

కుక్క ముట్టిన కుండ

ఎంగిలిబడినది (అపవిత్రము)

సీ. తే. ...వాయుసూనుని సుతుఁ డింత సేయకున్న
పాలఁతి శశిరేఖ వ్యర్థమై పోవునమ్మ
కుక్క ముట్టినకుండయై కుందరదన.

శశి. (అప్ప) 4. 75 పు.

కుటిలత్వము కూఁడుగాఁ గుడుచు

కపటమె ప్రధానముగ మెలఁగు.

క. అటుగాన నెన్నిభంగులఁ
గుటిలత్వమ కూడుగాఁగఁ గుడుతురు మగవా
రిటువంటివారి మదిలో
నెటుగా నమ్ముదురు సతులు హితు లని పతులన్.

విక్ర. 7. 131.

క. ఉడుగక కపటమె కూడుగఁ
గుడువం దొడరియునికిఁ గలుకులు మగలు నెదం
జెడి విశ్వాస మ్మొరులొరు
లెడ స్వైరవిహారసరణికే డిగిరి హరీ!

ఆశ్వినమా. 1 ఆ.

కుట్టినఁ దేలు, కుట్టకున్న కుమ్మరిబూచి

శక్తిసామర్థ్యములు చూపిన ఘనుఁ డనుట, లేదా చెవు
లకుఁ జేటలు గట్టి తాళము వాయించుట యనుట.

ఆ. కుట్టఁ దేలు కుట్టకున్నఁ గుమ్మరబూచి
తోసిరా జటంచుఁ దోఁచెఁ జెలియ
దాని వ్రేలు దీసి దానికన్ను బొడిచి
నటుల సేయకున్న నగునె చిలుక.

రాధ. 3 ఆ.

కుడుముల వ్రేట్లాటలు

కుడుములు విసరుకొనుట.

చాల తేలికయైన పనులు.

క. కుడుముల వ్రేట్లాటలు గా
వుడురాజానన రణంబు లూహించిన వెం
బడి రా వేమటు తొడరినఁ
దొడఁబడు నెవ్వాఁడు బిట్టు ద్రుంగునొ మాచేఁ.

ప్రభా. 5, 195.

కుడువఁ బెట్టి కంచ మాఁడిగొన్నట్లు

భోజనము పెట్టి కంచము కాఁజేసినట్లు.

ఆ. అతఁడు మంత్రిశక్తి నసిఁబోయెఁ గాక కా
కున్న మృత్యుబాధ నొందకున్నె
కానఁ గుడువఁ బెట్టి కంచ మాఁడిఁగొను
కంటె మిగులఁ బాతకంబు లేదు.

భోజ. 6. 182

క. కడఁగుడురుగా కొకొకపుడు
పుడుకఁగ నది యడరు దంభమూలమవై తా
రిడి కుడువఁగఁ గంచము నా
ఆడిఁ గొనుపని నెల్లఱుం గఱకఱులు నృహారీ !

ఆశ్వాసమా. 1 ఆ.

కుడియెడమ

మంచి, చెడు (తారతమ్యము)

క. జడివాన కురిసినట్లే
విడువక వాదింతు రాత్మవేత్తల మనుచుఁ
గుడియెడ మెఱుఁగని మాటల
జడమతులగు కొంద అన్న సంపగిమన్నా!

సంపగిమ. శ. 56

కుడిబుజము

గొప్పఅండ.

సీ. కుడిబుజమై రమ్మ్య గొబ్బున నెనుఁబోఁతు
కానుక సేతు నూకాలతల్లి.

కవిచకోర.

కుడిచి కూర్చుండు

తిని నిర్వ్యాపారముగఁ గూర్చుండు.

ద్వి. కొనకొన్న వేడ్కతోఁ గుడిచి కూర్చుండి
పని లేని పని అవ్వపాలుగా నయ్యె.

సారం. 1. 985

తే. కుడిచి కూర్చుండి మీరేల కొఱంతయైన
కుమ్ములాడెదరో యన్నదమ్ములార
గొత్తై కొరివ్వియు సెలకట్టె గొఱికినట్లు
కటకటా మీవివేకంబు గాడుపడఁగ.

భీమే. 4. 53

తే. ...కుడిచికూర్చుండి తనచేసికొనిన నేర
మికి వగచు......

సారం. 2. 146

తే. ...కుడిచికూర్చుండి యిదె యొక బెడఁద దెచ్చు
కొంటిమి......

విజ. 1. 61

సీ. గీ. ఆగడంబున బ్రహ్మస్వ మపహరించి
తెచ్చి పుణ్యంబు సేయంగఁ దివురు శెల్లఁ

గుడిచి కూర్చుండి శిలఁ జెప్పకొయ్యఁ జేసి
జలధిలో నీఁదులాడంగఁ దలఁచినట్లు.
జైమి. 1. 68

తే. కుడిచి కూర్చుండి వెతఁ దెచ్చుకొంటి మొకటి.
ప్రభా. 4. 16

తే. కుడిచికూర్చుండి రాజ్యంబు విడిచి పోవ
విభునకును నీకు నెటువంటి వెఱ్ఱిపుట్టెఁ
బురజనులు మీరు నెట్లైనఁ బొందు నేను
వేయుఁ జెప్పిన నిలయంబు వెడల ననిన.
జైమిని. 2. 108

తే. కుడిచి కూర్చుండి యిపు డిట్టి బెడద దెచ్చు
కొంటి........
చెన్నబ. 3. 307

తే. అంకురింప బ్రహ్మద్వేష మాఁగడమునఁ
బంగనామము లునిచి పైవారికెల్లఁ
గొల్లగొట్టినముల్లెతోఁ గుడిచి కూరు
చుండి పద్యాలు యజనించుచుండి రిపుడు.
ఆశ్వినమా. 1 ఆ.

కుత్తుక విసము, నాలుక బెల్లము

మాటమాత్రము చాల రుచిగ, ప్రేమపాత్రముగ నుండుట;
హృదయముమాత్రము విషపుకుండ.

ఎడ్డకత్తెర, నాలుక బెల్లము.
పయోముఖవిషకుంభమువలె.

ఉ. చేరి నృపాలుఁ డర్పణము చేసిన చక్కెర లుప్పతిల్లు పం
దేరము లారగించుచు నుతింపఁదొడంగె మహీశు డింపునన్
సారెకు గుత్తుకన్ విసము నాలుక బెల్లము వెట్టి యాడుటల్
మేర లటయ్యొ సామి కని మేలము లాడుచు గౌరి నవ్వఁగన్.
సారం. 1. 23

తే. కైరవాప్తకళంకంబు పేర విషము
లోన జీర్ణించి యుండఁ బైపైని చంద్రి
కలు వెలింగించెదవు కుత్తుకను విసంబు
నాలుకను బెల్లమును గాదె పాలసునకు.
కవిరా. 3 ఆ.

కుప్ప చిచ్చిడి పేలాలు కొఱుకు

కుప్ప తగులఁబెట్టి పేలాలు తిను.

సీ. తే. తలఁచు బ్రహ్మదేవస్వములకు నెగ్గు
కుప్పఁ జిచ్చిడి పేలాలు కొఱుకఁ దివురు
గ్రహణకాలంబునందు మున్గఁడు జలముల
నెబ్రచెంచడ మా బ్రాహ్మణబ్రువుండు
పాండు. 4. 196

కుప్పఁగూర

కుప్పపడు (కుప్పలు కుప్పలు)

చ. ఎడగని యబ్బలంబు గడు నేడ్తెఱ గిట్టి మహాస్త్రశస్త్ర
ములఁ గడువడిఁ గుప్పఁగూరగఁ జలంబునఁ బైఁ
దొరఁగింప......

భార. ద్రో. 3. 152

మ. ...సముద్యద్వేగుఁడై తోలి తొప్పఱఁబెట్టెన్ శరజాల
మున్ బిఱుఁదఁ గుప్పంగూర నాటించుచున్.

నిర్వ. 5 ఆ.

కుప్పనఁగూర

కుప్పపడు (కుప్పలుకుప్పలు)
(కుప్పఁగూర రూ.)

క. అప్పుడు గురుతనయాద్రిం
గప్పఁగ వజ్రోపమానకాండములు వెసం
గుప్పనఁగూర వఱప నరుఁ
డప్పురుసఁదనమున కోర్చి యతఁడుఁ బెసంగెన్.

భార. కర్ణ. 2. 298

క. అప్పుడు సతియును బతియును
నొప్పుగ సమదృష్టి నుండి రుచితాసనులై
కుప్పనఁగూరలుగా మరుఁ
డప్పువ్వులకోల లేయ నదనయ్యె ననన్.

భో. 7. ఆ.

కుమారిలు

కుములు

క. మానవతి యిట్లు మానని
మానక్రోధములచేఁ గుమారిలి చింతా
దీనగతి నుండ మదిలో......

పారి. 1. ఆ.

తే. ఇంతి! సిగ్గుగదా యని యింతదాఁకఁ
దలఁపుఁ డాఁచి లోలోఁ గుమారిలఁగ వచ్చు
నదియుఁ గా కేను లాతినే.........

కళాపూ. 6. 257

కుమ్మరావమున రాగిముంత లేఱు

కుమ్మరావమున రాగిముంతలు దొఱకునా అనిలోకోక్తి.

నీచకులమందు నీచుఁడుండుఁగాని సుజనుండు లభించునా?

తే. చక్రి పాదమంగఁ బార్థివస్థాన మయ్యె
నోరి! మీవంశమందుఁ దా కోర్వఁ జాలు
వారిఁ జూపుము కుమ్మరావమున రాగి
ముంత లేఱుంగఁ గలవె నీకింత యేల?

ఉ. హ. 3. 48

కుమ్మసుద్దులు

గుసగుసలు.

(కుమ్మసుద్ది—సంకేతవృత్తాంతము)
గ్రుద్దులాట.

తే. తునితగవుకు వారిత్రోడను మతేమి
కుమ్ముసుద్దుల దిగక యీకొమ్ము పొమ్ము.
నందక. 71 పే.

కుయ్యో మొఱ్ఱో

కుయ్యిడుటయందలి ధ్వన్యనుకరణము.

మ. చని కైలాసముఁ జొచ్చి శంకరునివాసద్వారముం జేరి
యీశునిదౌవారికు లడ్డపడ్డఁ దలమంచుం జొచ్చి
కుయ్యో మొఱో.........
భాగ. 8. 219

క. ఇయ్యసురులచేఁ జిక్కితి
మెయ్యది తెరు వెందుఁ జొత్తు మిటు వాలయఁగదే
అయ్యా దేవ జనార్దన
కుయ్యో మొఱ్ఱో యటంచు కుయ్యిడి రమరుల్.
భాగ. 8. 338

క. వ్యయ్యలు వాఱఁగ వ్రచ్చినఁ
గ్రయ్యఁగ రక్తములు గ్రమ్మఁగా వడిత్రోడన్
గుయ్యో మొఱ్ఱో యని వా
రయ్యెడ సుగ్రీవుకడకు నరిగిరి భీతిన్.
మొల్ల. సుం. 238

అది అక్కఱలేదు, కుయ్యో, మొఱ్ఱో అను నాకీ బలవం
తపుబ్రాహ్మణార్థ మెందులకు?......
కవిమాయ. అం 3. పే. 55

కుస్తరించు

ఊరడించు, సమాధానపఱుచు, చఱచు, సవరించు.

ఆ. దానిఁ బట్టఁబూను తఱిబీజుఁ గనుఁగొని
సాని నిట్లు సేయఁజనదు, నాకుఁ
గూర్మి మీఱ మీరు కుస్తరిం చిటు తోడి
తెచ్చి కూర్పవలయు నిచ్చలమునఁ.

చంద్రరేఖా. 3. 32

కూరాకుసేయు

పొడిచి కూర పెట్టిన ఆకువలె సేయు.
నిస్సత్త్వము సేయు.

తే. పులుల జట్టలు చీరి దుప్పులను లేళ్ళ
నేకలమ్ములఁ గ్రుమ్మి కూరాకు సేసి
యమరఁ జమరులఁ బట్టి పాలార్తు మిపుడు
సామి! చూడుము నీబంట్లసత్తు వనుచు.

సారం. 1. 90.

కూఁకటుల్ గొలుచు

పిల్లజుట్లు కొలతపెట్టు.
(ఈడు జోడు విచారించు)

ఉ. యౌవనమందు యజ్వయు ధనాఢ్యుఁడు నై కమనీయ
కౌతుక శ్రీవిధిఁ గూఁకటుల్ గొలిచి చేసిన కూరిమి సోవి
దమ్మి సౌఖ్యావహాయై భజింప సుఖులై తలిదండ్రుల

గూడి దేవియుఁ దేవరవ్రాలె నుండి యిలు చేర్పఁగఁ
గాఁపుర మొప్పు వానికిన్.

మనుచ. 1. 53

కూకులు వత్తులు నగు

మిక్కిలి కృశించి వత్తు లగు.

(అసహ్యపడు)

ద్వి. నెట్టిన నిష్ఠలు నిలిపెడు ఋషుల
గుట్టు లన్నియును గూకులు వత్తు లయ్యె.

ప్రభులిం. 3. 24. పు.

క. చిలువదళవాయు లప్పుడు
తలబీకనకాయలై యథాయథలై కూ
కులు వత్తులునై మొనతల
నిలువక శేషాహికడకు నెఱి చెడి పాఱన్.

కైమి. 2. 102

ఉ. దండమె దీనివాలధి సుధానిభవాఃకరకంబె దీనియీ
కుండపాదుంగు దీనిముకుగోళులు భూమిబిలాంతరంబు లే
గండపటంబె దీనిమెడ కంబళి మంచుఁ ద్యజించె రోసి య
కొండొకబ్రహ్మచారి మదిఁ గూకులు వత్తులు నై
యసహ్యతిన్.

పాండు. 5. 244

ఉ. క్రమ్మి చతుష్పురిం జనురు తొలువలై ప్రవహింప రోమపుం
గుమ్మలఁ బార్శ్వభూజములు కూకులు వత్తులు గా ...

పంచ. (వేం.) 2 ఆ. 90 పు.

**కూటి పేద తోడు తప్పినట్లు**

కూడు లేని నిఱుపేద యితరులతోడ్పాటును స్వార్థ బుద్ధితోఁద్యజించి తా నొకరుఁడ తన పని సాధించు కొనును.

తే. అనుడు నొకింత నవ్వి ధరామరుండు
కువలయాధీశ! చాల్చాలుఁ గూటి పేద
తోడుదప్పినజాడ సిద్ధుండు చనినఁ
గానఁ గాచిన వెన్నెల గావె బ్రదుకు.

సుదక్షి. 2. 74

**కూటువమూఁక**

ధైర్యము పురికొల్పి అచ్చటచ్చటఁ బట్టి తెచ్చిన పిటికి పందలబలము.

చ. అడవులఁ గొండలంబడి మహాపద రూపటి చన్నవారి ని
ప్పుడు కొనివచ్చి కృష్ణుఁడొక ప్రోవుగఁ గూటువమూఁకఁ
గూర్చినన్ ... ... ...

భార. ఉద్యో. 2. ఆ.

**కూడిమాడి**

కలసి మెలసి

సీ. తే. కొలిచెదము నిన్ను మే మెల్లఁ గూడిమాడి

హరవి. 2. 139

వ. ...ఒక్కనాఁ డేనునుం గామమంజరియునుం బ్రేమం
జరింపఁ గలసి మెలసి కూడిమాడి పొంది పెనంగి యనఁగి
పెనఁగి చొక్కి డక్కి యుండి........
క్రీడాభి. 1. 58

సీ. తోడికన్నెలుఁ దానుఁ గూడిమాడి చరించు
సురపొన్నసీడలఁ జూచిచూచి
రాజశే. 2. 35

తే. అరమరలు లేని కూరిమి ననఁగి పెనఁగి
కొదలు దీఱని కోర్కులఁ గూడిమాడి
కపట మెఱుఁగని మమతలఁ గలసి మెలసి
యున్న విభుఁ డిట్లు సేయునే యోలతాంగి!
పారి. 1. 94

సీ. తే. లేఁడు ధరలోన రతిసేనఁ గూడిమాడి
యున్న విటులందు రతి యందుచున్నవేళ
నందు గనిపెట్టుకొని పెట్టు మందుగుళిగ
మహిమ యెటువంటిదో కాని మధురవాణి!
హంస. 5. 120

సీ. తే. కూర్చు నెచ్చెలు లొకయెడఁ గూడిమాడి
తొడరు వేఁడుక నొకరెండుగడెలసేపు
గడుప నొల్లదో హల్లకగంధు; లిందు
గుసగుసల్పోవ నేదెస దొసఁగు పొసఁగు?
వ్యాఖ్యా. చాటు.

తే. అట్లు మణితంపుగుణముల ననఁగి పెనఁగి
కుసుమగంధంబులట్టులఁ గూడిమాడి
చెలగి తిలతైలములరీతిఁ గలసిమెలసి
యున్న విభుఁ డిట్లు చేసెనో సన్నుతాంగి!

రాధి. 3 ఆ.

ఉ. తానుఁ గుమారరజంగమసుధాకరవక్త్రాళియుఁ గూడిమాడి
యింపైనరతిప్రసంగముల నర్ధనిమీలితనేత్రపద్మముల్
మానని చుంబనంబులును మాటలచొక్కులు పేడి పేడిపో
నిని కవుంగిలింతలు ననేకవిలాసములుం జెలంగఁగన్.

కాళ. 1. 42

సీ. తే. పండితులుఁ బూజ్యులును సభాపతులుఁ దగవ
రులు నయిరి; పలుకులం జెయువుల నవారిఁ
గూడిమాడి బో లోక తెప్పకొయ్యఁ జేసి
కడవనున్నది కడలి జగమ్ము దేవ!

ఆశ్వినమా. 1 ఆ.

కూడు గుడుచు

పాలుపడు (పాల్పడు)

క. బిడ్డలకు బుద్ధి సెప్పని
గ్రుడ్డికిఁ బిండంబు వండి కొనిపోం డిదె పైఁ
బడ్డాఁ డని భీముం డొాఱ
గొడ్డెము లాడంగఁ గూడు కుడిచెద వధిపా!

భాగ. 1 స్కం.

కూడుగూటి ప్రాయము

చిఱుతప్రాయము

క. ఇసుమంత గాని లేఁ డీ
పసిబాలుఁడు కూడుగూటిప్రాయమువాఁ డి
ట్లెసరి బహుభక్ష్యరాసులు
మెసఁగెడి విసువఁడు ప్రతుష్టి మేకొనఁడుగదే.
పాండు. 4. 180

కూఁతవేటుదూరము

ఒక కూఁత వేసిన అంతపాటి దూరము

సీ. విను మిచ్చటికిఁ గూఁతవేటుదూరంబునఁ
గల దొక్క హ్రదము నిర్మలము జలము.
హరి. 3. 65

కూనలమ్మసంకీర్తనలు

(లల్లాయిపదాలు)
నిస్సారములై యలుపులఁ బొగడ నుపకరించునవి.

కం. నేరని గురుబోధలు సం
సారములై కూనలమ్మసంకీర్తనలై
దూరములై ముక్తికి ని
స్సారములై పోవునన్న సంపఁగిమన్నా!
సంపగిమ. శ. 34

'కూనగుంత

మీఁట మొదలు ఆనుకొనుపల్లము

గీ. ప్రాను మీఁటుగ నెగయ గోమాయు వప్పు
డేకతాళప్రమాణమ ట్లెగసి కూన
గుంతలోఁ బడి గ్రుడ్లు వెల్కుఱుక నాల్క
నడుము కఱచుక నఱచుచు బెడిసి మడిసె.

కూపమండూకము

బావిలోనికప్ప

బావిలోనికప్ప తా నున్నదె మహాప్రపంచమనియు, నంత కన్న నితరము మఱొండు లేదనియు భావించుచు నుండును. అల్పజ్ఞుఁ డనుట.

తే. బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు
శాంతి నిష్పచ్చరంబు, మచ్చరము ఘనము
కూపమండూకములుబోలెఁ గొంచె మెఱిఁగి
పండితమ్మన్యు లైన వైతండికులకు.

భీమే. 1. 13

...ఈనాలుగింట నొకటియుఁడే నెవ్వానికి లేకుండు వాఁడు కూపస్థమండూకంబుంబోలె దనముక్కునకుం జకటి మీఁదిదె యాకాశంబు తనగొందియాలోకంబని యెంచి...

సీతిచం. పే. 55. పం. 13

తే. సర్వదోచ్ఛిష్టపంకసంచయనము లగు
కూపమండూకముల కెట్లు కోరవచ్చు

భట్టపాదకుమారిలపండితేంద్ర
వాగ్ఝరీజృంభణవిలాసవైభవంబు.

శంకరవిజ. 1. 65

కూరలు నారలు

శాకపాకాలు.

క. కూరలు నారలు చాలవె
పూరింపఁ మృష్ట మేల పొట్టకు......

పంచ. (వేం.) 2 ఆ.

క. కూరకు నారకు బయలికి
రారా దను మేర గలదా రానో పోనో.......

పంచ. (వేం) 1 ఆ. 26 పు

క. నానాటఁ గూర నారకు
నోనాటఁగ వేసి యింట నుండఁగ చూసఁ
గోనల్ దిరిగి మెకంబుల,
సేసల్ గాఁ దెత్తు రింతసేపున నృపతీ!

రాజవా. 3. 44

సీ. తే. జనకగృహమున నైనను మనసు వఱపి
కూరనారకుఁ బంపుట గుణము గాదు.

శృం. శా 4. 91 పే.

కూరగాయ కవిత్వము

వచ్చి రాని కవిత్వము.

క. ...................

ఘనమగు నుతి గనక కూరగాయకవిత్వం

బనక కృపామతిఁ గైకొను—

సంపగిమ. శ. 3

కూరగాయకవులు

సరకు లేని కవులు.

ఉ. అంగడి యంగడిం దిరుగులాడుటకుం బలువిత్తు విష్టతిం
బొంగుచుఁ గాసుగప్పరకుఁ బోవుచుఁ బెక్కుపదార్థముల్
గ్రహింపం గొఱగాక రోఁతలకుఁ బాల్పడి బిట్టుడికింప
ప్రోఁత లెల్లం గను కూరగాయకవులన్ సర కించుక
సేతురే కవుల్ ?

బహులా. 1. 11

కూరొ్కని కూరొ్కని చెవులఁ బోయు

బాగుగాఁ నాటునట్లు బోధించు.

(నూరి పోసి చెప్పు అని భావము.)

సీ ...................

ఏను శంతనుసుతుండు

గురుఁడును విదురుండు గూరొ్కని కూరొ్కని

చెవులఁ బోయమె సవిశేషకార్య......

భార. స్త్రీ. 1. 142

కృతయుగపుమాటలు

ఎప్పటివో సుద్దులు.

తే. ...కృతయుగపుమాట లిపు డేల....
నందక. 29 పు.

కృత్యాద్యవస్థ

ఏదేని కృతి వ్రాయ సమకట్టి తత్ప్రారంభమునఁ బడు నవస్థ.

చావుదెంపులు అనుట.

క్రుయ్యక డయ్యక

వెనుదీయక, అలయక

క. అయ్యంగరాజుతోడం
గయ్యము సేయుచును పర్మఖప్రాణంబుల్
సయ్యనఁ దోమ్మిది యమ్ములఁ
గ్రుయ్యక డయ్యక యతండు గొనియె నరేంద్రా!
భార. ద్రో. 4. 198

చ. తనువులు సించుచుఁ హారివితానము నొంచుచుఁ గేయు
దండఖండనఁ మొనరించుచుం బెనఁగె డయ్యక క్రుయ్య
కతండు గండునన్.

భార. కర్ణ. 3. 169

కొంకుకొసరు

సంకోచము, వెనుదీత.

తే. తొడలపై నిద్రవోయెడు దుష్టమృగముఁ
గొంకు కొసరు లేకిటు లేలఁ గూలఁ ద్రోవు.
విక్ర. 3. 97

సీ. తే. కీలుకొన వ్రాయసంబులు వ్రాయ వ్రాయఁ
గొంకుకొసరును జేతప్పు గొనక యుండు.
పాండు. 1. 71

పంచ. (వేం.) 4. 199 పు.

క. అని రంభ సిగ్గువడఁ బ
లిక్కనదానికిఁ గొంకుకొసరు లేక దశముఖుం
డనుమానింపక యిట్లను
మనసిజదండహ్యమానమానసుఁ డగుచుక్.
నిర్వ. రా. 6. 68

తే. సింహబలుఁ డత్యుదగ్రుఁడై చిగురుఁబోఁడి
పజ్జఁ గడువడిఁ దగిలి కోపంబు గదుర
నొడిచి తలపట్టి తిగిచి మహోగ్రవృత్తిఁ
గొంకుకొస రించుకయు లేక కూలఁ దాచె.
భార. విరా. 2. 128

కొంగు పఱచు

(పక్కవేయు) రతికిఁ దయారవు.

తే. వారలెల్లను బంగారువంటి నిన్ను
జాసి పలుగాకులకుఁ గొంగుపఱుచు చెలుల
నంటి వర్తింప వాని క్షేమాయె ననుచు
నంతయు నిజం బనుచు నిండ్ల కరుగునంత.
శుక. 2 ఆ. 64 పే.

కొంగుబంగారు

తనకొంగున ముడిచి యుంచుకొనిన బంగారము.

ఎప్పటి కష్టుడు (వాడికొని) యనుభవింప ననువై స్వవశ మున నున్నది.

సర్వవాంఛాపూర్తికరము.

తే. ...కొంగుబంగారు కటకటా కోలుపోతి.

తపతీ. 3. 51

సీ. కొలిచినవారికిఁ గొంగుబంగారమై
తగుకోర్కె నిచ్చుట దలఁచుకొన్న
సింహాద్రినా. శ. 93

తే. గానకనంగోడి యేట్రంత కొంక నక్క-
నమలి యీనాలుగిఁటి దర్శనంబు లెస్స
వీనివలతీరుఁ బలుకు నుర్వీజనులకుఁ
గొంగుబంగార మంద్రు శాకునికవరులు.
క్రీడాభి. 1. 53

సీ. కుటిలకుంతలులకుఁ గొంగుబంగారంబు
ప్రాణనాయకుపాదపద్మసేవ.
హరి. 4. 174

క. కామగవీసురతరువులు
వేమాఱును నిచ్చుఁ దవులు విడి భేరముగా

రామానుజయ్య దాన
ప్రామాణికముద్ర కొంగుబంగార మగుఁ౯.

పాండు. 1. 65

చ. విటులకుఁ గొంగుబఁగరము, వేడుకకాంద్రకుఁ బట్టుగొమ్మ,
యుత్కటతరమన్మథార్తులకుఁ గల్పకుజంబు, భుజంగ
కోటికిఁ౯ ఘటితనిదానసీమ, యువకాంతుల చేరువపంట,
జారసత్పటలికిఁ బంచదార యగు దానివిలాస మయారె
యారయఁ౯.

హంస 1. 215

సీ. ముక్తిమణిక్షేత్రభక్తవర్యులకొంగు
బంగార మేమంగళాంగు భజనము
శ్రీవిద్యా. 4 ఆ.

కొంగుపసిడి

కొంగుబంగారము

క. ...తనుఁ గన్నతండ్రి సెప్పిన
పని సేసిన సుగతి గొంగుపసిఁడియ కాదే.

భాగ. 9. 557

ఉ. ...బాలశశాంకమౌళి మనపాలిటికొంగుపసిండి......

రాజశే. 1. 80

ఉ. కోప మొకింత లేదు బుధకోటికిఁ గొంగుపసిండి
సత్య మా రూపము.....

విజ. 1. 88

కొంగు మాయు

చెఱఁగు మాయు (బహిష్ఠగు)

కొంగుముడి

కొంగున ముడివేసుకొన్నట్లు.

చ. .. శుభప్రసంగ మం
గఁకు నోసంగఁ గొంగుముడి గాదె భవద్వచనంబు.....
వసు. 3. 43

కొంగున ముడిచిన మణి

కొంగున ముడిచియుంచుకొనిన మహామణి.

కొంగుబంగారము వలె.

క. నోడువులపడతుకమగనికి,
బొడచూపని తనదురూపు పొడగనిపించెన్
జడనిధిశయనుఁడు కొంగున
ముడిచినమణి గాదె భక్తముఖ్యుల కెల్లన్.
పాండు. 2. 48

కొంగుముడి వేసికొను

నిర్భయముగ నుండు, నమ్మి యుండు.

క. మది తహతహ విడిచి యిఁకన్
ముదమున సతులార కొంగుముడి వేసి కొనుం

డిదె నేఁటిమాపటికిఁ గూ
ర్చెద వాలాయముగ నేను బ్రియులను మిమ్మున్.
ప్రభా. 5. 85

కొంగున నున్న చిచ్చు

తనవస్త్రాంచలముననున్న అగ్ని.

(తుద కది తనకే తెలియకుండ వ్యాఘాతము దెచ్చును.)

చ. సురలకు గుండెతల్లడము, సూరుల డెందములోని కొఱ్ఱు, ఖే
చరతతి కంటిలో నలుసు, సాధ్యుల కొంగుననున్న చిచ్చు,
భూసురులకు నెల్ల నాఁడు మెడఁ జుట్టిన పాము, మునీంద్ర
కోటిపైఁ బోరి బడ నున్న యాపిడుగుఁ బొల్పఱఁజేసితి వీవు
రాఘవా!

భాస్క. యుద్ధ.

కొంగున నగ్ని డాఁచినట్లు

కొంగున చిచ్చు ముడిచి యుంచినట్లు.

(తనవ్యాఘాతమును దానేఁ కొనితెచ్చుకొనుట.)

సీ. తే. మమ్ము నందఱ, నెవ్వనిమహితశక్తి
యెక్కుడై సంగరంబునఁ జిక్కుపఱిచె
నట్టి కర్ణునిఁ గొంగున నగ్ని డాఁచి
నట్లు లెమ్మెయి డాఁచితో యమ్మ చెపుమ.
భార. స్త్రీ. 2. 178

కొంగొడ్డు

కొంగుపఱచు

తే. ఆమపుట్టువు లోకంబునందుఁ గష్ట
మందుఁ గానువీసములకై యబ్బినట్టి
పురుషులకు నెల్ల గొంగొడ్డి పొట్టపోసి
కొనెడి వెలయాలిబ్రదుకు కిట్టి దనఁగ నేల?

పరమ. 3. 207

చ. అనువవు రూపసంపద నొయారము మీఱిన కోడెగాఁడు
నందనుఁడో నిజానుజుండో పెరదంధనయోకన నయ్యోఁబో
చెమర్చిన మదనాలయం బెసఁగఁ జీకటితప్పులు తప్పి
జంకు గొంకును బోనరింతు రొడ్డి తమకొంగు లనంగుఁను
వేఁప నంగనల్.

ఆశ్వినమా. 1 ఆ.

కొంచసేయు

పెద్దసేయు

సీ. ఈకొండ మణికాంచనాకారరుచి గాంచెఁ
గొండలెల్లను దనుఁ గొండఁజేయ......

విక్రమా. 2. 15

సీ. లే. కొడుకులం గని తమవారు కొండసేయ.

ఉ. హ. 2. 16

క. వానరునిఁ గొండ జేయుచుఁ
బూనికఁ జింతింప నేల భుజబలశక్తిన్
వానిం జంపెద నొండెను
దీనునిఁ గావించి పట్టి తెచ్చెద నొండేన్.

మొల్ల. సుం. 164

సీ. పొనరిచి కొండఁగాఁ బొగడుపొగడ్తకు
సింగఁడు బూరఁడై పొంగువారు,

ఆశ్వాసమా. 1 ఆ.

కొండలు కోటలు చేసి చెప్పు

అతిశయోక్తిగఁ జెప్పు.

చ. మఱువఁగ రాని సఖ్య మని మాటలు వేయును నేల
పుట్టి బు ద్దెఱిఁగితి గాని యిట్టి జగదేకచరిత్రునిఁ జూడ
నెందు నో తెఱవరో యంచుఁ బాతకుగతిం గృతి సేయుప
కారకృత్యముల్ గుఱి గడవం బ్రియంబు తమిఁ గొండలు
కోటలు చేసి చెప్పితిన్.

పంచ. (వేం.) 4. 147 పు.

కొండ ద్రవ్వి యెలుకను బట్టు

గొప్పప్రయత్నము చేసి అల్పలాభము నొందుట.

తే. ఎంతదవ్వులనుండిరో యేఁగుదెంచి
కడెడు మెతుకులకై యింత కష్టపడెడు

కటకటా యమ్మహీసురాగ్రణివిధంబు
కొండ ద్రవ్వియు నెలుకను గొనుట యయ్యె.
కుచే. 2. 112

ఉత్సాహ. ఎంత వెఱ్ఱి జోగివయ్య యింక నొక్కచందముం
జింత సేయ నిప్పు డీవు చెప్పినట్టి కష్టపా
టెంత! దానవైన ఘుటిక నినుము పసిఁడి యౌట దా
నెంత వినుము కొండఁద్రవ్వి యెలుకఁ బట్టు టిదిసుమీ.
పరమ. 1. 187

కొండ వేలును పండు

లెక్కకు మిక్కిలిగ కొండలంత రాసులై పండు.

సీ. కోరినసస్యముల్ కొండ వేలును బండు
నెల్లకాలము ఫలియించుఁ దరులు.
రుక్మాం. 1. 14

కొండపై తగరు డీకొనినట్లు

పొట్టేలు కొండపై డీకొనినట్లు.

అధికుని అల్పుఁ డభిభవింపఁ బూనుట.

క. గాండీవధన్వునాహవ
పాండిత్యముఁ దలఁప నతనిభండనమున మా
ర్కొండు నని యొకఁడు గడఁగుట
కొండం గని తగరు దాఁకఁ గోరుట గాదే.
భార. ఉద్యో. 1. 237

కొండ పిండి గొట్టు

కొండలు చూర్ణము చూర్ణము చేయు.

ఎంతి పని నైన సాధింపఁ గలుగు.

మేము ముగ్గురము పనికిఁ బ్రొగ్గితి మేనిఁ గొండ పిండి గొట్ట నేర్తుము.

ధర్మజ. 40 పు. 4 పం.

" కొండ లన్ని పిండి గొట్ట వచ్చు "

వేమన.

కొండంత దేవరకు కొండంత పత్రి

ఎంతవానికి అంత యనుట.

క. ఇటుఁ బూజింతము నేర్చిన
యటుల గిరీశు నొక యూకు నలమునఁ గొండం
తటి దేవరకును గొండం
తటి పత్త్రిరి వెట్టువారు ధరణిం గలరే?

సారం. 1. 7

క. కొండికలము మన కెంతటి
దండి గలుగు నధికవస్తుతతి హరి కొసఁగఁ
గొండంత దేవునకు మఱి
కొండంతయుఁ బత్త్రి యిడెడు కుశలులు గలరే?

కుచే. 1. 110

కొండంతయాస

గంపెఁడాస.

సీ. కొంపకు పుట్టెడు నని కొండంతయాసతో
నుండఁగఁ దుదిఁ గూఁతు రుద్భవించె.
భోజ. 3. 140

కొండొకవాఁడు

పసివాఁడు.

ద్వి. వీఁడు కొండొక వాఁడు విపినభూములకుఁ
గనికరింపక పంపఁగా నెట్లు వచ్చు?
హరిశ్చం. ఉ. భా. పం. 1861. 263 పే.

కొంప తీయు

పుట్టి ముంచు, మోసగించు
మనసహానమే మన కొంప తీసినది.

సాక్షి. 46 పు.

ఉ. ఆవిధి యేమి సేయును మహామునిముఖ్యుల మంచుఁ
గొంద ఱజీవులకొంప దీయఁ గడుఁ జిక్కఁగ వ్రాసిరి
ధర్మముల్; వెతం దైవము ద్రోవ వారల నఁం బని యేమి?
య దేమి సేయు? నీ యావదపాయ మేను మఱియాదకుఁ
బోయి గదా గడించితిఁ.

కవిమాయ. 4 అం. పే. 73

సీ. పిన్న పెద్ద లటంచు భేద మొకింత లే
కుండ నే జంపాల లూఁగుమనిరొ,
నాగురుం డని పంగనామ ముంచినవాని
గుడిమీఁది కెక్కింపఁ గూడు ననిరొ;

అది న్యాయ్య మిది న్యాయ్య మని లేక యె ద్దీనె
నన గాటఁ గట్టుమం చాడు మనిరొ,
బాపలఁ బడిపంచఁ బడ్వైచి మాలల
మంచమ్ము లెక్కించి మనుపు మనిరొ

వారిసొమ్ము దినిరొ వీరు, వీరలకొంప
వారె తీసినారొ, వచ్చె నేల
ఇపుడు పోవు నెట్టు లీసంధి యెట్టిది
కుదురకున్న నేమి? కుదుర నేమి?

త్రిశంకుస్వర్గం. అం. 7. పే. 71

నందక. 28 పు.

కొంప ముంచు

నాశము తెచ్చి పెట్టు

కొంప చెఱుచు

కొంప పాడుచేయు (ముంచు)

క. అని వారు తన్ను దునుమం
బనుచుటయును వారి కొంప చెఱచుటకై దే
వుని వెనుకనుండి తా నా
డినమాటకు వార లచ్చటికి వచ్చుటయుఁన్.

శుక. 3. 14 పే.

కొంప కూల్చు

కొంప పడునట్లుచేయు (చెఱుచు)

ఉ. ...నీవగలెల్లఁ గంటి మిటు నేర్చితివా యతివా కుమా
రుఁడుఁ నీవును గొంప గూల్చితిరి నేర్పరికూఁతలు
చాలుఁ జాలు......

సానందో. 5. 179 పు.

గీ. వరు లనేకులు పరిణయావసరమందుఁ
బొందఁగా నేల పంచత్వ మందువేమొ,
జారవృత్తికిఁ గడఁగి దుర్వార యవుచుఁ
గూల్చె దెందఱకొంపలీ కులుకులాఁడి.

వైశాఖమా. ఆ. 2.

కొంపలు కోలాహలము చేయు

హడావిడి చేయు

తే. ...కొంపకు కోలాహలము చేసి కూలఁ గ్రుమ్మి
చెండి చెకపికలాడమా యుండె నేని.

సారం. 1. 74

కొట్టిన పిండి

పూర్వ మనుభూతము (ఎఱింగినది)

ఉ. కోమలి నాకు నెట్టియెడఁ గొట్టిన పిండి సమస్తలోకముల్
నీమది కింపులైన యవి నిర్భరశక్తిని దే సమర్థుఁడఁ
నీమహనీయరూపరమణీయతకుం దగునట్లుగాఁగ నే
నేమగరూపులైన ధరియింపఁగ నేర్తును గామరూపినై.

కళాపూ. 6. 36

ఉ. పట్టిసకార్యముల్ విడువఁ బాడియె పాడి యెఱుంగవోటు
నేఁ బట్టిన సుక్కి చచ్చు విడిబాటున నొక్కట గాలిఁబోవు
యేఁ గొట్టినపిండి వాఁ డతఁడు గూర్చుతపంబన నెంత
దుమ్మొకుం బెట్టు కుళాయి దుడ్డుపెనుపెట్లకుఁ దాళు నటే
తలోదరీ ?

చంద్రాం 3. 60

కొట్టుమిట్టాడు

కలఁగి కొట్టుకొను, బాధపడు.

క. రక్కసులు వేడబంబుల
మిక్కిలి నాముకొని కొట్టుమిట్టాడంగా....

యయా. 2 ఆ.

తే. నట్టడవిలోన న న్నిట్టు నట్టుపఱచి
కొట్టుమిట్టాడ నేటికిఁ బట్టభద్ర
పుట్టునకుమున్న లేమకు బొట్టుగట్టి
చెట్టపట్టుట కొకరుండు పుట్టెఁ జూవె.

శకుం. (కృష్ణ.) 2. 74

వ. తట్టం బడిన పులుగులగతిఁ గొట్టుమిట్టాడి .....

కృష్ణరా. 3. 37

కొనలు సాగు

ఈడేరు, వర్ధిల్లు.

వ. ...కొనలుసాగు కోర్కెలు గులుకుతలంపులఁ దమకంపు మొలకలు వాడము.

ఉ. హ. 5. 99

కొనాకులు మేయు

చివర ఆకులు తిను.

కల యంతయుఁ దెలిసికొనక పైఁబైఁ బరికించిచూచుట.

'కొనాకులు మేసిన చదువు'

రహస్యమెఱుఁగక పైఁబైన చూచిన చదువు.

...నేను మాత్రము భావికార్యమునెడ కొనాకులు మేయఁబోను....

ధర్మజ. 65 పు. 8 పం.

కొన్నయంగడిలోనె మాఱుబేరమా

తాను కొనిన యంగడిలోనే మఱల మాఱుబేరము చెల్లునా ?

అచట దానిని మూచూచువా రైన నుండరు.

అమ్మపుట్టినిల్లు మేనమామదగ్గర పొగడినట్లు.

తెలిసినవారియెదుటనే తెలియఁబలుకుట.

క. నిన్నుం దే మానిసియే
నిన్నేలిం జేయబూనె నెలతఁ బలాకే
కొన్నంగడిలోపలనే
యన్నవలా మాఁరుబేరమగునే చెలియా?

రాధి. 3 ఆ.

సీ. కుసిగుంపు లిడ కేగు కొన్నయంగడిలోన
మాఱుబేరము లేలె మంజువాణి!
చంద్రాం. 6. 135

సీ. తే. ఇన్ని యిన్నెఱి మే మెన్నికొన్నఁ గొన్న
యంగడిని మాఱుబేరము లౌన. కాని,
పలికికొన కుండఁ గల మొట్టు లోలయుమీఁద
భవదమోఘదర్శనఘనభాగ్యలబ్ధి.
వ్యాఖ్యా. చాటు.

కొమ్ములు చూపు

తల యెత్తు, విజృంభించు.

సీ. అబల నీయెలుఁగు పికారావ మని నీకుఁ
జూతమ్ము కొమ్ములు సూప వెఱచు.
కుమార. 4. 644

సీ. కుంభోదకముఁ బోసి యంభోజముఖి వెంపఁ
జూతమ్ము కొమ్ములు సూపఁ దొడఁగె.
విక్ర. 4. 156

కొమ్ములు వచ్చు

అధికృతి వచ్చు, గర్వము గలుగు

మనము మెత్తనివారమై యాతఁడు చెప్పినట్లు వినుచు నాతని కుపచారములు సేయుటచేతనేకదా యాతనికి కొమ్ములు వచ్చినవి; ఆతని నెత్తికిఁ గన్నులు వచ్చినవి.
సాక్షి. 47 పు.

కొమ్ములు తిరిగిన వారు

ఆరితేఱినవారు (పేర్గన్న వారు)
ప్రపంచమునఁ గొమ్ములు తిరిగిన విద్వాంసు లున్నారు.
సాక్షి. 320 పు.

కొఱవిని దల గోకికొను

కొఱవితోఁ దలగోకికొనిన దురదలు తీఱునా ?
తలయంతయు మాఁడి తోలుగూడును.

చ. మెఱసినమృత్యుదేవతకు మృత్యువులైన ముకుందదాసులన్
వరలక మానుకొంటరయఁ బోఁ గొఱవిం దలఁగోఁకుకొంట
శ్రీరంగ. 3. 686.

క. చిరునవ్వు నవ్వి భళిరే
కొఱవిం దలగోకికొనుటకుం దలఁచిరి యే
త్రైఱ నిత్తఱిఁ బైకొని నే
నత్రిమొద యమనగరి దరియ నరివర్గములన్.
నలచ. 2. 124.

క. వెఱపోక యింతయు లేకీ
తెఱఁగున మిము నెవ్వఁ డింత తెగిచేసెనో
ఎఱిఁగెఱిఁగి యుండి యకటా
కొఱవిం దలఁగోఁకుకొనుటకుం దలపెట్టెన్.
రాజశే. 2. 23.

సీ. తే. ఇట్టి చలపాది నోట నన్నెఱిఁగి యెఱిఁగి
యెట్లు గైకొనె దమయంతి నీనలుండు

కొఱవిచేఁ బూని తల గోకుకొనఁ దలంచె
కటకటా గర్వమున మీఁదు గానఁ డయ్యె.

నలచ. 4. 252.

కొఱుకరానికొయ్య

సాధింప రానిది, మొండికట్టె

... మన తేటతెనుఁగుబాసను నేర్చుకొనుచున్నామా ?, అది కొఱుకరాని కొయ్యయని, యది మావంశమువారి కెవ్వరి కక్కఱ లేదని నిరాకరించితిమి ...

సాక్షి. 332 పు.

కొఱఁకుల తెరువులఁ బట్టించు

అడవులకుఁ దరుము.

క. సరసీరుహాసంభవు చే
నరకుం డేవరము వడసి నమ్మికవాఁడో
పురములు గైకొని కొఱఁకుల
తెరువులఁ బట్టించె నన్ను దిక్పాలకులన్.

ఉహా. 1. 129.

కొలికికివచ్చు

పరిపాకము (సిద్ధాంతము) నకు వచ్చు (కావలసిన విషయమునకువచ్చు)

ద్వి. నిను నేఁడు ముఖమున నెత్తురు ప్రామి
కొని గుల్లపఱపక కొలికికి రావు.

హరిశ్చ. 2. భా.

కొల్లలుఁ గొమ్మలు పోవు

అతిశయించు

ఉ. ఇమ్మెయి నేమిటం గొఱఁత యించుక లేక చరించు
చున్కికిఁ సమ్మద మంది నాదుగృహసంపద పొంపిరి
వోవనీక ముఖ్యమ్ముగ నిర్వహింపు మని వైహికభూరి
సుఖంబుగొల్లలుం గొమ్మలు వోవఁగాఁ బనిచె గోమినిశక్తి
కుమారుఁ డర్థితోఁ.

దశ. కు. 10 అ.

కోకవాక

గుడ్డగుడుసు

సీ. 2. మునుమున్న తెలిసి ఈముదివరాటమునకై
కొంచురా లే నైతిఁ గోకవాక.
3. మోసపోఁ తి దీని ముంతవాటునకైనఁ
జేకూర్ప లే నైతి రూకరుద్ర

తొలుత నే బొంకినట్టి బొంకులు సహస్ర
సంఖ్య లవి యెల్లఁ దలఁచి రోసమున నేఁడు
వచ్చుచున్నది మాటలవశము గాదు
ధూళిదర్శనమైన దొరకదయ్యె.

నిరం. 2.123

కోటలోఁ గొల్లవంకదారలోఁ బోయినట్లు

కోటలోఁ గల వైభవము కోటవాకిటిపుండటివంకర
దారిలోనుండి పోయినట్లు.

కోటలోనికొల్ల యెల్లపుడ వంకదారఁ బోవుట సహజము.
అట్లై (పూర్వోద్దిష్టాంశము) సహజ మగుట.

తే. ఇంత చెప్పినచో దమయంతి నిచ్చు
నెంత ఘన మిఁకఁ జెప్పఁగా నేల నీతి
కుశలతను జూడుఁ గోటలోఁ గొల్ల వంక
దారలోఁ బోయినట్టి విధించు గాదె. నలచ 4. 68

కోటాన కోటులు

కోట్లకొలఁది (అసంఖ్యాకములు)

సీ. 3. వింధ్యశైలముకాడ వియరించుబెబ్బులుల్
కోటానకోటులు కువలయేశ.
షట్చక్రవర్తి. 2. 92.

క. హాటకములు దక్షిణగాఁ
గోటానం గోటు లొసఁగి.
విక్ర. 5. 130

కోటికిఁ బడగ యెత్తు

అరితేఱు

కోటి రూప్యముల కొక పడగవంతున తమవద్ద నెన్ని
కోట్లున్న అన్ని పడగలు ధనికు లెత్తుచుందు రఁట.
(మచిలీపట్టణమున తొమ్మిది పడగ లెత్తిన "నవకోటి
నారాయుఁడు" అను ధనికుఁ డుండువాఁడని నుడువుదురు.)

క. అన నిట్టి పలువయఁ ఉపుల
కును గోటికి బడగ యెత్తి గుటియగుపెద్దన్

నిను నమ్మరాదు గా క
ట్లొనరించితె నిట్టి లంచమొసఁగనె నీకుఁ.
కళా. 7. 27.

ద్వి. కోటికిఁ బడగెత్తి కోరువస్తువులు
పాటించి యొసఁగు సంపాసారులార.
హా౽. ద్వి. 2 భా 381

సీ. 4. మేటి సంపదలచేఁ గోటికిఁ బడగ లె
త్తని వారు వెదక మందునకు లేరు.
నలచ. 2. 87.

వ. శతైకవృద్ధి లబ్ధంబులైన ధనంబులఁ గోటికిం బడగయెత్తిన
యక్కరాటవంశకిరీటాలంకారంబు. హరవి. 2. 33

సీ. 2. కోటికిఁ బడగెత్తి టాటోటులుగుణియింప
నే నేర్తు మఱియును నేనె నేర్తు.
విప్రనా. 4. 29

సీ. కోటికిఁ బడ గెత్తుకొనియున్న శెక్కముల్
పెక్కులై వర్ధిల్లు బేరిజనులు
హంస. 2. 9

కోటికొండలుగ

కొండలంతలుగ మిక్కిలి ఉన్నతములై లెక్క కెక్కువ
వచ్చునట్లుగ.

తే. నృపులపదహాలరేఖల కెల్ల మాభు
జాగ్రహాలరేఖలే మూల మనుచుఁ గోటి

కొండలుగ ధాన్యరాసులు పండ వీట
సుజనభజనైకవిఖ్యాతి శూద్రజాతి.

ఆము. 2. 27

కోడిగ్రుడ్డుకు తంటసమా

కోడిగ్రుడ్డు పుచ్చుకొనుటకు తంటసము వలెనా?

కోడికూసినదాఁక

తెల్లవాఱుదాఁక.

కోతలుకోయు

హెచ్చులుపలుకు

సాక్షి. 13. పు.

కోతిని బ్రహ్మరాక్షసుని జేసి నట్లు

అల్పుని అధికునిగాఁ జేసి సేవించుట కీయుదాహరణము కైకొనఁబడును.

ఆ. వీరధర్మ మిట్లు విడిచి విభీషణ
రాజు నెదుట దాశరథులఁ బొగడఁ
బాడి యగునె క్రోతి బ్రహ్మరాక్షసుఁ జేయ
వచ్చినాఁడ వెంతవారు వారు? భాస్క-యుద్ధ. 119

కోతిపుండు బ్రహ్మరాక్షసి

ఒక కోతికి పుండు లేచిన జాతి కోతు లన్నియు వచ్చి ఒక్కొక్కటిగ ఆపుండును కెలికి తుద కొక చెఱువంత గావించి అసాధ్యము చేసి దాని చావుకుఁ దెచ్చునఁట.

ఉ. ఎన్నిభవంబులం గలుగు నిక్షుశరాసనసాయకవ్యథా
ఖిన్నత వాడి వత్తలయి కేలఁ గపోలము లూఁది చూపులన్
విన్నఁదనంబు తోఁపఁ గను వేదుఱునం బయిగాలి సోఁకినన్
వెన్నవలెం గరంగునలివేణులఁ గౌఁగిటఁ జేర్చుభాగ్యముల్

మను. 2. 57

కన్నదే గాతి

(గాతి=తిండి, గ్రాసము)

చూచినదే తిండి.

శా. తండ్రీ!సారెకు నువ్వు నాగ్రహముమీఁదం గన్నదే గాతిగా
గుండ్రాలం గొని దాయగాక యిది నాకుం దల్లియే యెన్నడున్
పిండ్రం జూచిన జాడ నన్ను యమునన్ వీక్షింప దంతాంతకున్
బిండ్రం బయ్యోఁ గసిండికోఁత వలదా మీకున్ విచారింపగన్

వరాహ. 5, 93

కన్నాఁకు

రక్షకుఁడు, అగ్రేసరుఁడు, ముఖ్యుఁడు, ఆకులకట్టలోని మొదటి ఆకు.

క. కన్నాకు మనకు భీష్ముఁడు......

భార. భీష్మ. 1 ఆ

మ. చల మెచ్చంగ దినాష్టకం బిటులు వాచాస్ఫూర్తి శోభిల్లఁ
జిద్వలితశ్రీకులు వారు వారనివివాదప్రౌఢి రూఢిం గనం
గలయం గన్గొని పద్మపాదముని సక్రౌం జేరి మ్రొక్కంగ **ము**

కోరిక లీరిక లెత్తు

కోరిక లంకురించు

ఉ. గ్రుచ్చి కవుంగలించుకొని కోరిక లీరిక లెత్త
రాజశే. 3. 222

వ. ఇత్తెఱంగున మత్తగజంబులు వచ్చి సరోవరంబుఁ జొచ్చి మచ్చికలు హెచ్చుమీఱం గరంబుల జలంబులు పూరించి కరులు కరేణులమీఁదను గరేణులు కరులమీఁదనుం జల్లుచు నుల్లసిల్లుచు దంతకోరకంబులం గోరిక లీరిక లెత్త మెత్తమెత్తఁ గండూయనంబులు సేయుచు.
జైమి. 2. 13.

సీ. ఎలమితోఁ గోరిక లీరిక లెత్తిన
సరణి మేఁ బులకలు జాదుకొనఁగ
విక్ర. 1-122

కోర్కులపంట

కోర్కులను ఫలింపఁజేయునది.

ఉ. ముంగిటి కల్పభూరుహము, మూలధనంబు, నివేశనంబులో బంగరువాన, చేతి కగపడ్డ తలంపులమానికంబు, ముం గొంగుపసిండి, భక్తులకుఁ గోర్కులపంట జగంబులందు మా మంగళశైలవల్లభుసమం బగు దైవము లేదు చూడఁగన్.
అని. 1. 42

కోర్కులు క్రేళ్లు ద్రిప్పు

కోరికలు చలింపఁజేయు

మ. మునుముం బుట్టెడు కొంకు, కాల్యము నిడం మోదంబు
విస్తీర్ణతం జొనుపం, గోరుకు-లు గ్రేళ్ళు ద్రిప్ప మది
మెచ్చుల్ దెప్ప లల్లార్ప, సత్క్షనుమంగస్థితి ఱిచ్చుపా
టోసఁగ నొయ్యారంబునం జంద్రికల్ దనుకం జూచెలతాంగి
భూసురుం బ్రఫుల్లనేత్రపద్మంబులం.

మను. 2-30

కోఱలు తీసిన పాము

కోఱలు తీసిన బోసినోటిపాము పోగ రడఁగి ఏమియుఁ
జేయఁజాలని దై యుండును
ఏదియుఁ జేయనేఱక లోఁబడి యున్న అప్రయోజకుఁడు

ద్వి. వెడగొడ్డుఁ బులి నాకి విడచిన ట్లైన
జడిసి తొల్లిటి తన జంజాట మెల్ల
నుడిగి కోఱలు లేని యురగంబు బోలె
వడి చెడి హరి. 2. భా. 973.

కోలక్రోఁతులు

కోఁతికొమ్మంచి

గంగలోగలుపుఁ

పాడుచేయు (గోదావరిలోఁ గలుపు)

తే. అట్లుకావున నీకార్య మనఁగ నెంత
నీదుప్రాపున నవ్విప్రునియతి మాన్పి
దిటము దప్పించి యజ్జటిదేవు తపము
గంగలోఁ గల్పెదను నాకు- గడియలోన.

వేంక టే. 2. 29

"ఈ రసాభాసపు శృంగారముకోసమై నాతపస్సు గంగలో కలుపుకొ మ్మందువా ?" కవిమాయ.

1 అం. పే. 7

గంగి

పూజ్య మయిన, యజ్ఞసంబంధమైన.

ఉత్సాహ... అనుచు సలుక దెచ్చుకొనుచు నతఁ డొకింత
మేర వే చనియె గంగిగోవువంటి సాదుబాపనిన్ నిన్
జనునె పలుఁవ యనఁగ నింక సారె కనము పోక ర
మ్మనియె నృపతి యతఁడు దిరిగి యధిపుతోడ నిట్లనున్.

కళా. 7. 30

శా. అన్నా చెల్లెల నయ్యెదన్ విడువు నీకన్నంబు వెట్టింతు నా
హృన్నాథున్ ద్విజు గంగికుక్షి నకటా హింసింప నేలయ్య

భాగ. 9 స్కం.

ఆ. గంగిగోవుపాలు గంటెఁడైనను చాలు
కడవెఁడైన నేమి ఖరముపాలు

వేమన.

గంటవాయించు

ఎగవేయు, పూజరికము చేయు, ముంచిపోవు,
(గుంటఁబెట్టి గంట వాయించు.)

సీ. గ్రామంబు లన్నియుఁ గాల్చి దీపారాధ
నలు జేసి రౌర యానందముగను
వడి సాధుజనుల సర్వస్వమ్ము గొని శఠ
గోపంబు వెట్టిరి గురుతరముగ.

పటుఫలాదులు వోము బలిమాలువారి కే
మీయక గంట వాయించి రహహ.
సింహాద్రినా. శ. 27

గంతకుఁదగిన బొంత

దేనికి తగినది దానికి.

సీ. కొడుకు లెన్నైన యున్నఁ గోడ లెందుకు రాదు
నీపుత్రి నీకున్న నిలుపఁబోదు
గంతుకుఁ దగినట్టి బొంత లోకమునందుఁ
గల్పించె మొదటనే కమలభవుఁడు.
శశి. (అప్ప) 2. 27పు.

క. భోగేచ్ఛ నాకుఁ గల్గిన
నీగతిఁ జరియింప నేటి కింటనె యున్నన్
సాగదె మున్నిటివిటసం
భోగము గంతలకుఁ దగిన బొంతలు లేవే?
వైజ. 2. 101

గందవాడిలో బూరుగు పట్టినట్టు

గందపుపొడిలో బూరుగు పట్టినమాదిరి.
సంతోషసమయమున ననిష్టము సంభవించుట.

చ. సరసనయానుభావమునఁ జక్కని చక్కెరబొమ్మలాగుగా
దొరకెనటంచు నమ్మితిని దోడన యింటిమగం డసూయఁ బ
గ్గొలుకుచు వచ్చె గందవాడిలోపల బూరుగుపట్టినట్టు లి
ద్దఱ కొక సౌఖ్య మబ్బినను దైవముఁ కంటికిఁ గంటగించెనో
తారా. 4. 58

గంప తిరుగుడు

డొంకమెలికలంబోలె చాల చిక్కైనది.

చూ. మహాభారత రహస్య విమర్శనము.

గగనపుష్పము

గగనకుసుమము శూన్యము గదా (హుళక్కియనుట)

క. 3. ఎన్నంగ నీదుసముఖము.
క్రొన్నెలపొద వయ్యె గగనకుసుమం బయ్యెన్.
రాధా 1-7 పు.

గగనప్రసూనవాదము

గగనప్రసూనము, ఉన్నదని, లేదని వాదన. లేనిదానిం గూర్చిన వాదోపవాదములు

క. అగజకు నైనం దగు నిల
మగువలకుం-దగదు మాను మత్సర మింకన్
గగనప్రసూనవాదము
జగతిం బ్రత్యక్షమునకు సరియనఁ దగునే.
కాళ 3. 169

గగనము చేసికొను

శూన్యము చేసికొను.

సీ. 3. పసిగొను పిడికిటఁ బట్టి చూచెద నన్నఁ
జెలి యది గగనంబు చేసికొనెడు
సారం. 2-224

గగన మగు

శూన్యమగు

సీ. గగనఘంటాపథక్రమణశీలున కెంత
గగన మయ్యె లతాంగికౌను చదలు
వసు. 3. ఆ

గగ్గులకాడు

సారము లేనిది.

క. చదిపెఁ గాలుబలంబులఁ
గదిమెఁ గుఱ్ఱంపుఁబౌజు గగ్గులకాడై
చెదరంగ గంధగజముల
మదమడఁచెఁ జండవీరమండలిఁ దాఁకెన్
కాళ. 2-41

క. సిగ్గువడి విఱియఁ బాఱిరి
ఒగ్గనఁ బొఱివుచ్చు వీరభద్రునిధాటిన్
నుగ్గులయి యపురుసపురయి
గగ్గులకాడై వికావికలయి యమర్త్యుల్.
కాశీ. 7-87

చూ. సగ్గిసముగ్గిసలు.

గచ్చువిచ్చగు

వికలమగు

కి. ఆఱుమూడయ్యె గచ్చువిచ్చయ్యె ననఁగ
బెడిసె బుసివోయె ననఁగను జెడియె ననఁగ
నాఖ్య లగుఁ గార్య వైకల్య మయ్యె ననుటకు.
ఆం. శే.

తే. అతుల జయభేరికారవం బతిశయించఁ
జెలఁగి చనుదెంచు నతనికో ల్లలకుఁ గాఁగఁ
జెదరి బెదరి కలంగి కకావికల
గచ్చువిచ్చయ్యెఁ బారశీకవ్రజంబు.

కృష్ణరా 3. 59

గజస్నానము

ఏనుగు లోతుగల నీటిలో శుభ్రముగ స్నానము చేసి యీవలకు వచ్చినంతనె మఱల త్రోవలోని దుమ్ము దుమారము పైన జల్లుకొనును.
ఏదేని కార్యము చేసియు వ్యర్థ మగు ననుట.

క. ఉదకము నళినీపత్రము
గడిసియు నెరవైన యట్లు కలయవు నీమా
హృదయములు గజస్నానము
తుది మఱి నీతోడిపొందు దుష్టచరిత్రా!

భాస్క. యుద్ధ. 138

చూ. సంస్కృతన్యాయములు పే. 19
(గజస్నానలు)

గజరుగజరులుపోవు

పొడి పొడి యగు; నలిగి పోవు

కం. జవరాలగు కాపాలిని
కవుఁగిటఁ దనమేను గజరుగజరులుపోఁగా
నవిరళ సుఖమున హృదయం
బివతాళింపంగ బొద్దుఁ డిట్లని తలఁచెన్.

ప్రబోధ. 3-46

గట్టెక్కు

నెఱవేఱు. కృతార్థుఁడగు. కృతార్థురా లగు
సమరంబున నరి నేలమట్టి కార్యంబు గట్టెక్కించుకొను
వాఁడను

ధర్మజ 53 పు. 21.

"అమ్మయ్యా ! ఇప్పటికి గట్టెక్కినట్లే"
కవిమాయ. అం 1. పే. 20.

గట్టు చేరినంతఁ బుట్టివానికి బొమ్మ గట్టినట్టు

గట్టుచేరునంత దనుక పడవవాని నీవు నీవని ఘనముగ
కొనియాడి గట్టుచేరిన వెనుక వాని నెగతాళి చేసినట్లు.
"ఓడ యెక్కిన దాఁక ఓడమల్లయ్య, ఓడ దాటినమీఁద
బోడి మల్లయ్య" అను తెనుఁగుసామెతవిధమున

ఆ. తగులుదాఁక మేళ మగపడ్డ తాళముల్
గాఁగఁ జేసినట్టి కాంత వింత
గట్టు చేరినంతఁ బుట్టివానికి బొమ్మ
గట్టు సామ్య మాయెఁ గదటె చెలియ !

రాధి. 3. ఆ.

గడిఁదేఱు

ఆరితేఱు.

సీ. తే. 3. అసమసాయకకేళిలో ననుదినంబు
నంతకంతకు గడిదేఱి యామిటారి

కవిజనరం. 3. 125

క. గడిదేఱి జారవిద్యకు
వడిఁ గట్టి దురంతకంతు వనజ శరాళిం
బడ జాలనికతమున నా
వడువున నత్తోఁగటబోటి వర్తిల దొడఁగెన్
హంస. 2. 25

తే. మీర గడిదేఱి భోగము కేరి చేర
జీరి చిన్నారి వగ గేరి వారి దారి
కోరి విటు జేరి రానిచో మారుబారి
సారె వేసారి పొరలు నాహారినారి.
హంస. 5. 103

గడ్డిగఱచు

గడ్డిదిను, నానాకూళ్ళు గుడుచు.
అడ్డమయినచోట గడ్డిగఱచుచు సొమ్ము సంపాదించె.
ధర్మజ 11 పు 1 ప

గతజలసేతుబంధము

నీరుపోయిన పిదప గట్టు వేయుట, గడచిన దానికై వగ
చుట, నిరుపయోగ మని భావము.

చ. గతజలసేతుబంధములు గావె ధనార్జనపుం బ్రసంగముల్.
విప్రనా. 4. 22

తే. కన్న మోహంబు విడువను గాన నేను
వగపుపై నెంత దూరిన వనజనాభ

సెలవు లే దింక గతజలసేతుబంధ
నంబు చేసిన నాదట నవ్వుఁబాటు.

ఉ. హ 1. 187

వ. ఇంక నమ్మాటలాడుట గతజలసేతుబంధనంబు దానిం జాలింపుము.

భార. భీష్మ 3-84

గతోదగసేతువు

గతజలసేతుబంధనము

ఆ. చిత్తగింపు మబల చేతప్పి పోయిన
యపుడె పోయెఁ గాక యడిచి పడిన
నెచటనుండి వచ్చు నీ గతోదకసేతు
వులఁ బ్రయోజనంబు గలదె తండ్రి.

భోజ. 5. 64

చ. పతిహితభక్తిచే వెలయు పద్మదళప్రతిమానసేత్రముల్ వ్రతనియతిఁబోవ లేటికి ధ్రువంబుగఁ బుణ్యము లబ్బు నెప్పుడున్ బతిని దిరస్కరించి పరభర్తలఁ జెందిన భాను పుణ్యముల్ గతజలసేతుబంధములు గావె వచింపఁగ నెంత నోచినన్.

హంస 1. 128

గతోదగబంధనము

గతోదకసేతువు

సీ. తే. ఇంక నీ వేమి పలికిన నృపవరేణ్య
పనికిరాదు గతోదకబంధనంబు.

హరి. 4. 134

"గతజలసేతుబంధనన్యాయము"
చూ. సంస్కృతన్యాయములు

వే. 19

గణపతిపూజ

ఏపని కేని గణపతిపూజ మొదటి కృత్యముగదా!
ప్రారంభము, అంకురార్పణము అనుట.
తిరుగఁ గలహామునకు గణపతిపూజ నారంభించు చుంటివా ?

సాక్షి. 240 పు.

గళ్ళుఁ బాళ్ళు చిక్క

పొలిమేరలతో సహా స్వాధీనమవు.

శా. ఆకర్ణింపుము మత్స్యమాగమసకార్యం బష్టదిక్పాలకీ
లోకంబుల్ విడళించి వచ్చితివి గిళ్ళుం బాళ్ళు చిక్కంగ నా
లోకంబుల్ మనుపోలె నుండ మది నాలోకించి మా కీ
వృథా పోకార్పం బని లేమ నావుడు దృగంభోజంబులన్
నవ్వుచున్.

వరాహ. 3. 67.

గ్రగ్గుల కాంగ్రగు

నిస్సారులగు

సీ. తలలు వేడంగ విద్యాధరుల్ పఱచిరి
గ్రగ్గులకాండ్రైరి ఖచరవరులు
చట్టుపై పోకలై చనిరి గంధర్వులు
గరుడులు పంచబంగాళమైరి

కన్నదే గతి గాఁగఁ గిన్నరుల్ సురిగిరి
పన్నగేంద్రులు పటాపంచలైరి
పోయిన పోకలై పోయిరి సిద్ధులు
దిక్కా-మొగములైరి దిగధిపతులు.
పారి. 5. 37

గ్రచ్చపొద కదలించినట్లు

గ్రచ్చపొద కదలించిన నొక్క-మాఱుగ గలగల లాడుచుఁ బెద్దధ్వనితోఁ గదలును. కావున నీపదమున కా సామ్య మున "గలగలలాడు" అను నర్థము కవులచేఁ గూర్పఁబడి యున్నది.

వ. కుచ్చితురాలైన యచ్చపలలోచనం జూచి పౌరు లందఱు గచ్చకొని గ్రచ్చపొద గదలించినకైవడి విచ్చలవిడి నోరికి వచ్చినట్లు వెచ్చానికి వచ్చు వాఁడను.
సారం.3. 217.

గ్రచ్చ కదలినట్లు

గలగలలాడు

క. అచ్చోటి తీర్థవాసులు
వచ్చి తగునె నీకుఁ బుణ్యవాహిని నిటు వా
క్రుచ్చితి వని వడి నందఱు
గ్రచ్చ కదలినట్లు గుమ్మకరిగొని తిట్టన్.
జైమి. 472.

గాజులపేర్లు రోఁకలి దాఁకినట్లు

దంపునప్పుడువిదచేతి గాజులపేర్లు రోఁకలికిఁ దాఁకిన నవి గల్లున ్రమోఁగి చూర్ణము చూర్ణ మగునుగదా. అట్లే ్రమోఁతలతోఁ పొడిపొడియగున ట్లనుట.

సీ. 3. గాజులపేర్లు రోఁకలి దాఁకు గతిఁ దోఁప
ముంజేత నంగముల్ మోదిమోది.
భాస్క. యుద్ధ. 675

గాజులం దొడవుగాఁ గల్పించు

గాజులు తొడిగి (పరా్రకమములేని యనదలం జేయు)

మ. కలరా, యింతకు మున్ను యాదవులచేఁ గప్పంబు దెప్పిం
పఁగాఁగల రారాజులు గాజులం దొడవుగాఁ గల్పించి రా
కాకులంగల కంతం బులఁజేసెనా......
ఉ.హ. 4. 157.

గాడిదపిల్లకోమలము

తొల్దొల్త చాల అందముగ నుండి ముద్దు వచ్చు, పెరిగిన కొలఁది గాడిదపిల్ల ఏవగింపు పుట్టుటయే గాక వరిసి వెనుకకాళ్ళతో మూతిపల్లు విఱుగం దన్నును.

ఉ. చేడెలు పిన్నకాలమున జిన్నెలు వన్నెలు లేక యెంతయుఁ
బూడిదబుస్స నాకృతిని బొందియు నంతట నీడు వచ్చుచోఁ
బాడుగఁ జేతు రెంత మతిపారగు చిత్తము నైన, అయ్యయో
గాడిదపిల్లకోమలము గాదె విచారణ జేసి చూచినన్.
్రశవణా. 3. 76.

గాడిదెగుడ్డు

హాస్యోక్తి-

(ఏమున్నదా అక్కడ, గాడిదగుడ్డు)

...కోటలో నే మున్నదిరా గాడిదగుడ్డు! కోటిలో నుండ వలయునురా...

సాక్షి. 176 పు.

గాడిదగత్తర

గాడిదలగోల.

...ఇంత మాదిగమంచ మగునప్పుడు శ్లోకము కీర్తనము గాఁగ నెంతగాడిదగత్తర యగునో శ్లోకములోని శబ్దములకు...

సాక్షి 285. పే. 20

గాదములోని దోసకాయలు వలె

అనుభవయోగ్యములైనను దోసకాయలు మట్టిలో నున్నపుడు దానిలోనే కలిసి పస దక్క యుండును. వెలికిఁ దీసిన దాని స్వాదుత్వము మున్నగునవి కన్పట్టును.

చ. అలఘుబలాఢ్యుఁ డయ్యును దయాళువు గావున శాంత
చిత్తుఁడై నిలిచిన తండ్రికాలమున నెమ్మది గాదములోని
దోసకాయలు వలె నున్నరాజులు బలారిభయంకర నిన్ను
నట్లు కాఁ దలఁచిరి దాడి వెట్టి భుజదర్పము చూపుము
వేయు నేటికిన్.

వరా. 3. 24

గార ద్రావిన మీనువలె

జాలరులు గాలములను నోటికందించు ఒక దినుసు ఓషధివిశేషముఁ (ద్రావి మత్తిలి తన్నుకొను మీను వలె)

తే. గారఁ ద్రావిన మీనుసంగతి మనోజ
వేదన నతండు పొరల...

వైజ. 2. 140

ద్వి. గార త్రాగిన చేపకైవడిఁ దాను
నారాటమున మన సారంగలేక.

సారం. ద్వి. 1. 879.

గాలిగంగలు

పిశాచరూపములతో నుండు క్షుద్రస్త్రీదేవతలు.

క. ఆతతిఁ దన్నగరీపతి
జాతర సాటించెఁ బశువిసర మనితరసా
ధ్యాతతవాతానుయని
ర్ఘాతాహతిఁ దూల గాలిగంగల కెల్లన్.

పాండు. 3. 73.

గాలిపాట

వచ్చీ రాని వినికిడిపాట.

గాలిమాట

కర్ణాకర్ణికగ విన్న బూటకపు మాట, లోకప్రవాదము.

సీ. ...మలయమారుతమైన మెలఁతఁ దెచ్చు నటన్నఁ
గానరాదదియును గాలిమాట....

తపతీ. 2. 79.

గాలిగ్రుడ్డు

పేద, మూఢుఁడు.

గాసటబీసట

సలక్షణముగాక అస్తవ్యస్తమయినది; కలత నొందినది.

ఉ. భాసురభారతార్థములభంగులు నిక్క మెఱుంగనేరమిన్
గాసటబీసటే చదివి గాథలు ద్రవ్వ తెనుంగువారికిన్
వ్యాసమునిప్రణీతపరమార్థము తెల్లఁగఁ జేసినట్టి య
బ్జాసనకల్పులం దలఁతు నాద్యుల నన్నయ తిక్కనార్యులన్
నృసింహ 1. 9

గింజగిట్ర

గింజలు

ఉ. క్రౌంచము గొంచు రండతనిఁ గొల్చి భుజించెను గింజ
గిట్రలున్

బసవ. పు 2. 21

సీ. 3. కోలమున్ ముత్యాలు గూర్చునంటయెకాని
కిటి పోలంబున గింజగిట్ర కరుగు.

బహుళా. 1. 54

గిడిగిళ్లు

నమస్కారములు.

రగడ. భక్తసారమునఁ బ్రబలు జగత్పతి
కిని సంధించిన గిడిగిళ్లోయని.

హంస 4. 213

గీటునఁబుచ్చు

అనాదరించు, త్రోసివేయు

క. విని వినని వానిచందం
బున గీటునఁబుచ్చి బుద్ధి యతులన
ద్విసయము న నిలిపి యపుడా
తనయునకును ఋషులుపలుకు తథ్యం బనుచున్.

జైమి. 8. 39

వ. వీఁడు సంయమి వనుమాట గీటునం బుచ్చి తనవలసినయట్లు
చేయువాఁ డయ్యె.

భార. సౌ. 2. ఆ

గీరన గింజలు

బాలక్రీడావిశేషములు

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం బొమ్మపెండ్లిండ్లు,
గుజ్జెనగూ, ళ్ళచ్చనగండ్లు, పిప్పిళులు, కుచ్చిల్, గీరనగింజ
లోమన గుంటల్, కనుమూసిగంతనలు, కంబాలాట, లోనైన
ఖేలనముల్ మీఱఁగ బోంట్లతో నలరె బాలారత్న
మెల్లప్పుడున్.

కళా. పూ. 6. 202

గుంటఁ బెట్టి గంట వాయించు

మోసగించు, ఎగవేయు, మఱచిపోవు.
ఔరౌర ! వారల నిసర్గాభినయప్రభావ మెట్టిదియొ కాని
మార్గగుల నట్టె కాలుగట్టి నిలువఁబెట్టి పయనంబును నడి

గుంటఁ బెట్టి గంటవాయించు నట్టుల గనుకట్టు చేయ గలరా.

ధర్మజ. 49 పు. 3 పం.

గుంటయోనమాలు

పూర్వము వీథిబడులలో చెక్కలపై అక్షరములు చెక్కించియు; ఇసుక, బూడిద మున్నగువానిలో నక్షరములు వ్రాసి దిద్దఁబెట్టియు మొదటి మెట్టువారికి వర్ణములు నేర్పెడివారు. వీనిలో మొదటిరకపు టక్షరములకు "గుంట ఓనమాలు" అని వ్యావహారిక పేరు. దీనినిబట్టి పైపదము— "మొదటి ఓ న మః" తొలిమెట్టు అనునర్థమునఁ బ్రయోగింపఁబడుచున్నది.

తాను సర్వవిద్యాపారంగతుఁడై యుండియు మనకు గుంటయోనమాలైన నేర్పినాడా.

సాక్షి. 47 పు.

గుంటచిక్కులు

నానాయాతనలు.

ధనసంపాదనమునందలి గుంటచిక్కు లెక్కువగఁ దెలిసినవాఁడు.

సందక. 116 పు. సాక్షి. 406 పు.

గుంటచిక్కులుపెట్టు

నానాచిక్కులుబెట్టు

గుంటఁబెట్టు

నశింపఁజేయు (రూపు మాపు)

తే. తొంటిచాకచక్యం బెల్ల గుంటఁబెట్టె.

సందక. 17 పు.

గుండెలో గాలము

హృదయవిదారకము, భయజనకము

తే. అనిమిషుల గుండెలోగాల మఖిలలోక
నేత్రమున నాటి వేధించు నెరసు గాలి
కాలిముల్లు కుభృత్పాలి పాలి లిడుఁగు
రావణుఁడు డిందె భువనముల్ రక్తిఁ జెందె.

ఉ. రా. 1. 149

గుండెతల్లడము

గుండె అదరు (భయకారణము)

చ. సురలకు గుండెతల్లడము, సూరుల డెందములోని కొఱ్ఱు, ఖే
చరతతి కంటిలో నలుసు, సాధ్యుల కొంగున నున్న చిచ్చు,
భూసురులకు నెల్ల నాఁడు మెడఁ జుట్టిన పాము, మునీంద్ర
కోటిపైఁ బొరిఁ బడ నున్న యాపిడుగుఁ బొల్పఱ జేసితి
వీవు రాఘవా!

భాస్క. యుద్ధ.

గుండెలు క్రుళ్లు

దుఃఖాదులవలన లోలోన కుములు.

తే. అయ్యునిటఁ గనుఁగొని గుండె లెల్లఁ
గుళ్లుచుండంగ వదినెలు గుంది కుంది.

భోజ. 6 ఆ.

గుండె చెఱువు చేసికొను

పిఱికిపడు

ఆగొల్లకుఱ్ఱఁడు కాసంత కనులెఱ్ఱచేసినంతన యింతగా బెంగపడి, గుండె చెఱువు చేసికొనవచ్చునా?

ధర్మజ. 76 పు. 16 పం.

గుండె ఱాయి చేసికొను

ధైర్యము బూను

వృద్ధులు కఱపినబుద్ధులు పెడచెవిం బెట్టినఁ జెట్టయగుగాన నెట్టకేని గుండె ఱాయి చేసికొని మిముఁ బొం డనవలసి వచ్చినది.

ధర్మజ 40 పు. 20 పం.

గుండెపైఁ జేయిడి నిద్రపోవు

ఆద మఱచి నిద్రించు

సీ. హితబహుశ్రుతధర్మరతశూరతాస్వ
పూర్వీతల మన్ద్విజుల దుర్గముల నిలిపి,
పులిజున్ను మొదలుగాఁ బురుషాయుషావధి
కం దుండ సవరణ లొప్పిందుపఱచి,
చీమంతయైనను సామంతకోటికి
మితము దప్పకయుండ క్షితు లొసంగి,
యాయాధికవ్యయానధికంబునుం బ్రజా
విరుజంబు గాఁగ బండరువుఁ గూర్చి,
తే. క్షీణరిపుధాత్రిఁ జరదృష్టిచేతఁ జూచి
బకగతి హరాద్గ్రహించి తాఁ బ్రజయు నొవ్వ

కయ పగఱగాత్రములనె చీకాకుపఱచు
నృపతి డెందానఁ జేయిడి నిద్రవోవు—
ఆము. 4. 261

గుండె గూడుదిగు

గుండెతల్లడమాఱు

చ. నదులకు గుండెగూడు దిగె నాగకులంబులు నిద్రవోయె ని
ర్జరులును మిన్నుదన్నిరి ధరామరకోటియుఁ దృప్తిఁబొందె
కా8. 2. 61

గుండియ గూడు వట్టు

గుండె తల్లడపడు

ఉ. మోవి యొసంగ, దాఁపు. దొక ముచ్చట గుబ్బపయంట
మీఁదఁ జే వైవగనీదు కాదు కడ వక్కయు నాకిడి
కొమ్మటుంటకై యేవగ నుండినాఁడొ హృదయేశుఁడు
గుండియ గూడువట్టి తా దేవుఁడుగానఁ గొంత కడతేఱె
మనోభవుధాక కన్యుఁడే.

బహుళా. 4. 60. పే

ఉ. పట్టఁగనీదు చన్నుఁగవ, పాణితలం బిడనీదు కొప్పుపై
ముట్టఁగ నీదు మేను పలుమోపఁగ నీ దధరోష్ఠ మాకు
లం జుట్టదు చూడ దాడ దొక సుద్దియు గుండియ గూడు
పట్టి నా డెట్టు భరించినాఁడొ హృదయేశ్వరుఁ డవ్వల
రాహళాహళిక.

పాంచా 3. ఆ

గుండె గూడఁబెట్టు

నిబ్బరించు

ఆ. నీవు కల్గియున్న నిఖలసంపదలను
బడయవచ్చు నేఁటి బారి తప్పె
నదియ చాలు వాని యలుకకు నేనైన
గుండె గూడఁబెట్టియుండ వెఱతు.

విష్ణు 1. 157

గుండ్లు తేలి బెండ్లు మునిఁగినట్లు.

నీట యినుపగుండ్లు తేలి బెండ్లుమునిఁగినరీతి "తాఱుమాఱు అయి అనిభావము"

వ. పొడివిన యగ్గురు(ప్రాపున భవదీయసైనికులు గొంద ఱా కృష్ణులం జేరి పరాక్రమించుట గుండ్లు దేలి బెండ్లు మునింగిన ట్లయ్యె.

భార. ద్రో 3. 67.

"మజ్జం త్యలాబూని శిలాః ప్లవన్తే
ముహ్యన్తి నావ్రాంభసి శశ్వదేవ" అన్నట్లు.
చూ. సంస్కృతన్యాయములు.

262. పేజి.

గుక్క మిక్కను

గుక్కిరి మిక్కిరి లాడు.

వ. అంత నొక్క బక్కనక్క గుక్కమిక్కనుచు డొక్కం బిక్కటిల్లిన క్షుదానలంబున దందహ్యమానంబై డస్సి.

హంస. 1. 188.

గుక్కుమిక్కనక

గుక్కిఁమిక్కిలాడక, మాట లేక.

క. పడిన భరతాదియోధుల
తోడవ్రలు గొని లవుఁడు ముదముతోఁ గని నోకచోఁ
గడు నాచ్చి గుక్కుమిక్కన
కడఁగిన భల్లూకనాథు ననిలతనూజున్.

జైమి. 6. 231.

గుజగుజపేకులు

ఒకరకపు బాలక్రీడలు.

గుజగుజలువోవు

త్రొక్కులాడుకొను. చూ. సవిసప్పడు.

క. గుజగుజలు వోవువారును
గజిబిజియగువారు...

భాగ. 8 స్కం.

గుజ్జనగూడు

చిన్న చిన్న పాత్రలతో నన్నము మున్నగునవి వండి బాలిక లాడుకొనుచుందురు. అట్లు వండఁబడినవానికి గుజ్జనగూళ్ళు అని పేరు.

సీ. గుజ్జనగూడులు కొమరొప్ప వండించి
చెలులకుఁ బెట్టించుఁ జెలుఁపు మెఱయ.

భాగ. స్కం. 10. (రుక్మిణీకళ్యా)

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడునర్థిం బొమ్మపెండ్లిండ్లు
గుజ్జెనగూ, ళ్ళుచ్చనగండ్లు, పిప్పిళులు, కుచ్చిల్, గీరన
గింజ, లోమనగుంటల్, కనుమూసిగంతనలు, కంబాలాట,
లోనైన ఖేలనముల్ మీఱఁగ బోంట్లతో సలరె బాలా
రత్న మెల్లప్పుడున్.

కళాపూ. 6. 202.

గుటకలుమ్రింగు

భక్ష్యాపేక్షఁ దిన నాశించి అందు నంతలో నోట రసమూరి మ్రింగు.

చ. ఇటులను నన్ను జూచి ధరణీశ్వర! కౌతుక మొప్ప
దోయలిం; దటుకున మూర్ధభాగమునఁ దాలిచి మేలి
భయమ్ము భక్తియుం; బుటుతయుఁ దోఁప మ్రొక్కి- నిజ
వాస్తవమున్ స్తవ మాదిగా ననెన్; గుటకలు మ్రింగు
చుం ద్రిదశకోటిగతుం డిటు తాటకాంతకా!

రామకథా. ఉ. కాం. ఉ. భా. 6. 219.

గుట్టుమట్టు

రహస్యము (లోతుపాతు).

మీబండారాలను కొండల కెగఁబ్రాకుచున్నను మీలోని గుట్టుమట్టు నే గట్టిగా గనిపెట్టినాఁడను.

ధర్మజ. 63. పు. 11 పం.

గుడి నుండి గుడిదాళ్ళు దీయు

సీ. తే. ఎవ్వఁ డారెడ్డి యింటికి నెగ్గు చాల
జేయు గుడి నుండి గుడిదాళ్ళు దీయుకరణిఁ

గపటనటనాటకుఁడు త్రొక్కటఁ గట్టుబోయ
కాయజామేయసాయకాఘాతభీతి.

పాండు. 3. 68.

గుడి మ్రింగువారికి నంది పిండివడియము

గుడిని మ్రింగినవానికి నందివిగ్రహము శక్యముగాకుండునా? చిన్నవడియ మవుచు. గుడిమ్రింగువానికి గుడిలోనిలింగం అల్పప్రాయమన్నట్లు.

సీ. తే. అంతలేసి మహాత్ముల నింతసేయు
మాకు నిను సంహరించుట మాత్ర మెంత
యొందు గుడిమ్రింగువారికి నంది పిండి
వడియ మను పల్కుఁ జెలంగవే పుడమిలోన.

విక్ర. 2. 238

గుడియుఁ బాడును జిక్కె

గుడి, పాడు మిగులునట్లు సర్వము శూన్యమవు.

సీ. 2. అంగళ్ళయందు మిట్టాడ మానిసి లేక
గుడియుఁ బాడును జిక్కె జెడియె...

కాశీ. 5. 267

గుడినుండి గుడిత్రాళ్ళు గోయు

గుడిలో నుండి గుడి కాధారము లవు త్రాళ్ళు కోసి కూల్చు. కుడిచినయింటికి వొసరుపెట్టుట.

అట్లు త్రాళ్ళు కోయఁబడి యాగుడి వానినెత్తిపైననే కూలును. తా నున్న కొమ్మ గొడ్డండ నఱికినట్లు అవి వేకమునఁ దమకుఁదామే వ్యాఘాతము దెచ్చికొనుట.

క. కుడిచిన యింటికి రెం డే
ప్పుడు దలఁతు రనంగవలదు భూతల మెఱుఁగున్
గుడినుండియె గుడిత్రా ళ్ళే
కుక్కడుగాఁ గోయుట సగోత్రగుణములు సుమ్మీ.
పాంచా. 4 ఆ.

గుడి గుండము ననక

గుడి యనియు, గుండ మనియు విచారించక. ప్రాణమున కైనఁ దెగించి యల్లాడ ననుట.

క. గుడిగుండ మనక పల్లెను
పడుసర నాకరయు
పంచవే. 1. 25 పు.

గుడిసెవాటు

కులట

గుడికి ముద్ర వేసికొను

దేహము నమ్ముకొనక స్వవశమున నుంచుకొను.

ఆ. గుడికి ముద్ర వేసికొని కులమున వన్నె
వాసిఁ గాంచి మాట వాసిఁ బెఱిఁగి
సానిమగఁ వలందు జాణ్మైన మగనాలి
పాటు కోర్చి తెట్లు పద్మనయన!
ప్రబంధరాజ. 654.

గుడుగుడు గుంచములాడు

ఒకరకపు బాలక్రీడ. ఇసుకలో నక్కడనే తిరుగుచుండుట. ఒకభార్య నంటగట్టుకొని లాఁడితెడుసంసారములో గుడ

గుడగుంచము లాడుట కిష్టపడక బ్రహ్మచారినై లోకము మీఁద విఱుచుకొని పడి తెగిపడ నుపకారము చేయు చున్నాఁడు.

సాక్షి. 109 పే.

గుది గ్రుచ్చి చెప్పు

చాలసంగతులుఁ బోవుచేసి చెప్పు.

ద్వి. ముదిలంజవిధమున మున్నిట్టికథలు
గుది గ్రుచ్చు కొని చెప్పికొని పోవవలదు.

ప్రభువిం. 7-60 పు

గుదిగుంపులు చేయు

మాఱుమూలల వన్నియు నొకచోఁ గుదిగూర్చు

క. అది గనుక దేవవేశ్యల
సదనంబుల నున్నమానిసంతతి తలఁపుల్
గుదిగుంపులు జేసి మదిం
పదె... ... నిరం.

గుమ్మడికాయలో నావగింజంత

ఏకొద్దియు ననుట. ఆవగింజలో అరవదవవంతు అన్నట్లు

ఆ. ఇల్లు జొరకమున్నె యెఱుక రాయిడి యన్న
పగిది తోఁచె మీరు పలుకు టెల్ల
కొలఁది మీఱఁ బెద్ద గుమ్మడికాయలో
నావగింజయుంత యైన గలదె.

సానం. 2 ఆ 26 పు

మ. పరిశీలించితి మంత్రతంత్రములు చెప్పన్ వింటి సాం
   ఖ్యాదియోగరహస్యమ్ములు వేదశాస్త్రములు వక్కా-
   ణించితిన్ శంక వోదరయన్ గుమ్మడికాయలోన నవగిం
   జంతైన.........

కాళ. హ. శ. 77

సీ. ఇపు డేమి గంటి నా కెక్కడి సిద్ధసం
   కల్పత గుమ్మడుకాయలోన
   నావగింజయుఁ బోదు హాంసి నా చింతాభ
   రంబులో లేశమాత్రము నుడుగుట
   గలదె......

ప్రభా. 4-52

గురు దేకాదశమం దున్నాఁడు

స్థితి చాల ఉచ్ఛదశలో నున్నదనుట
అబ్బో! కుఱకుల కిప్పుడు గురుఁ డేకాదశమం దున్నాడు.
ఎక్కడఁ జూచిన మామిడాకుతోరణములు; మంగళ్ళ
వీరణములు.

సాక్షి. 245 పు.

గురువునకు బొమ్మ వేయుట

గురువుకు పంగనామములు పెట్టు.

చ. కర మనురక్తిఁ గొమ్మ కరకంజమునం దిడి మీకుఁ
   బాలుఁ జక్కెరలును బెట్టి పెంచి పలికింపుచు మాటలు
   నేర్పినందుకా విరసపుఁ గూతలన్ మిగులవేదన గొవ్వెడ

ఁంతికియ్యోడక గురువుకు బొమ్మ పెట్టితిరి క్రూరవిచారము కీరవారమా

కవిరా. 3. ఆ

తే. అప్పుడే వాని బావ బా వనుచు మేర
మీఱ నడువంగఁ గని మందె మేల మంచు
నోర్చుకొని నోర్చుకొనియుంటిఁ గాక యీయుత్పలాక్షి
గురువుఁకు బొమ్మపెట్టుట యరయనైతి.

కువల. 5. 45

గురువుతో గుటగుటలు

గురువుగారితోనే పాండిత్యప్రకర్ష ? గురువుగారితోనే గర్వపు పలుకులా ?

వ. ......కుటిలాత్మా అటమటమ్మున విద్య గొనుటయుం గాక గుటగుటలు గురువుతోనా యని కటకటంబడి...

మను. 5. 19

క. కటకట గురువులతోనే
గుటగుటలా నేను గోరు కోరిక వితగా
నటునిటు ప్రొద్దులు పుచ్చుచు
నటమట జెరగాయ సుద్దులాడెద వౌరా !

తారా 3. 78

సీ. గుట్టెఱుంగు ది దేల గురులతో గుటగుటల్
బిగియక చనఁగదే బిసరుహాక్షి

చంద్రాం. 6. 135

తే. శిష్యుఁడై యింటఁ జనువునఁ జేరె రత్న
హారి కేఁ డౌట సురభి ని మ్మనుచుఁ గోరె

సంతకంతకు మత్సరం బతిశయిల్లె
గురుపుత్రులో గ్రుద్దులాట చేకూరె నిపుడు.
త్రిశంకు. అం. 2. పే. 17

గుల్లపఱుచు

నాశముచేయు, ఏదియు లేకుండ చేయు, అవమానపఱచు.

ద్వి. బోయబాంకులు బాంకి పోయెదో లేక
మాయప్పు నేఁటితో మాన్పి పుచ్చెదవొ
నిను నేఁడు ముఖమున నెత్తురుఁ గ్రామి
కొని గుల్లపఱుపక కొలికికి రావు.
హరిశ్చ. 2 భా. 165

గువ్వకుత్తుక

హీనస్వరము.

ద్వి. నెవ్వగఁ గుందుచు నీరస్నానములఁ
గ్రొవ్విద బల్తురె గువ్వకుత్తుక పడక.
హరి. ద్వి. 2 భా

గువ్వకరిగొను

చుట్టుకొను. (గలగల మను)

క. అచ్చోటి తీర్థవాసులు
వచ్చి తగునె నీకుఁ బుణ్యవాహిని నిటు వా
క్రుచ్చితి వని వడి నందఱు
గచ్చు కదలినట్లు గువ్వకరిగొని తిట్టగా.
జై. 4. 72

గుసగుసలువోవు

లోలో రహస్యముగా నొరులదోషములు మున్నగువానిం
గూర్చి మాటలాడుకొను.

ఏ. తే. కూర్చు నెచ్చెలు లొకయెడఁ గూడిమాడి
తొడరువేడుక నొకరెండుగ దెలిసేపు
గడుప నొల్లదో హల్లకగంధు; లిందు
గుసగుసల్వోవ నేదెస దోసఁగు పోసఁగు ?

వ్యాఖ్యా. చాటు.

గుక్కు మిక్కనక

కిమ్మనక, కుక్కురి బిక్కిరి లాడక (కదలక, మెదలక)

చ. బలిమి దదీయు లప్పుడు సభాముని ముఖ్యుల రెట్టఁబట్టి యరా
తలఁ బడవైచుచుఙ దమకుఁ దామె 'యవారణఁ దత్తదాస
నంబులు గొని కూరుచుండిరి తపోధనులుఙ సురలుఙ
వెడంగుపాటొలయఁగ గ్రుక్కుమిక్కుమనకుండి రొదిఁగం
గుచు నక్కడక్కడఙ.

ప్రభా 1. 82

తే. ఏటువడి గ్రుక్కుమిఁక్కన కిట్టు లొంటి
నేసి తా గాసి నొందుట కేమి కతమొ ?
యగు నగును మేలు మేలు గయాళికలికి
కలికితను గంటి తెరగంటి కలువగంటి.

శకుం (కృష్ణ) 3. 20

గుక్కిళులు మ్రింగు

లోలోపల నాసపడుచు (గుటకలు మ్రింగు)

తే. ఎనయ నేవేళ నెందైన నేపు రేఁగి
పురిని గల జారు లత్యంతమోహు లగుచు,
గ్రుక్కిళులు మ్రింగికొనుచు నొక్కొక్క రొకరి
తిరుగుచుందురు దానింటితెఱవు బట్టి.

హంస. 4. 35

గ్రుడ్లులోపలి చిన్నకూన

ప్రపంచపు మొగ మెఱుఁగని పసికూన

ద్వి. అటువలెఁ బసిబాలుఁ డని పలుమాఱు
తటపటమాటలఁ దప్ప నాడెదవు
వెఱవక నోటిలో వ్రేలు పెట్టినను
గఱవనేఱఁడుగదే కాంత! నీసుతుఁడ
డ్డపట్టులపాప యవునఁటే లేక
గ్రుడ్డులోపలి చిన్ని కూనయో యమ్మ

సారం. 2. 305

గ్రుడ్లుతినుటయెగాక గూడెక్కి కూసెదవు

గూటిలో పెట్టిన పక్షిగ్రుడ్లను బట్టి పొట్టన బెట్టుకొంటయు కాకఁ జాల గూడెక్కి కూసినదఁట.

తీఱని ఒక అప్రియ మొనర్చుటయగాక, మఱొక దానికిఁ గూడఁ దలపడుట.

వ. ఏమేమీ గ్రుడ్లు దింటయుంగాక గూడెక్కి కూసెద వీ వేశ్యయు దాసియు నీకన్నుల కెంత ప్రియమైన నయిఁరిగాక నాకు సవతుగా నిట్లు పలుక నెట్లు నోరాడె ?

గ్రొచ్చికోరాడు

గ్రొచ్చు=తవ్వుసాధనములతో నేలఁ ద్రవ్వు.
కోరాడు=నేలఁ బొడిచి (ఏనుగులు మున్నగునవి) దుమ్ము (కొమ్ములు, తొండములు మున్నగువానితో) పైకెత్తి చల్లు.
గ్రొచ్చికోరాడు అనిన=గుద్దలిమున్నగు సాధనములతో ద్రవ్వి, ఆత్రవ్వినమట్టి వెలుపలఁ జేర్చు అని అర్థము.

తే. వారుసీయేఁడుదీవ్రులవరుసవెదకి
మఖతురంగము లేకున్న మగిడిరాక
ప్రాభవంబునదోర్దండబలము మెఱసి
గ్రొచ్చికోరాడిత్రవ్విరినుతలమెల్ల.

భాగ. 9. 205.

గెంటు, గొంటు

కొంకు, టొంకు,

గెంటు గొంటులేక •

చెకుకు-చెదరక

సీ. లే. భవనఘటనకు మొదునికంబమునుబోలె
భువనములఁకెల్ల నీవాదిభూతుఁ డగుట
నిట్టనిలుచునికి-చేఁగాదె నెట్టుకొనియె
గెంటు గుంటును లేక లక్ష్మీకళత్ర !

పాండు. 2. 55.

గేదఁగితేనె నాకించు

మొగిలిపూవుఁతేనె నాకించు.

తీపిచేయు, ఏదేని రుచి చూపు.
ఏమాటలు చెప్పి లో గొను.

కల్లికి తికట చనుదెంచినపుడెల్ల
గేదఁగి తేనె నాకించవలయు
చింతా. 5. 47. పు.

కోరికలు

సాగని, అంతులేని తగని కోరికలు.

చాలకుండిన నగుఁ జెట్టబాలుఁ డితఁడు
కొసరి గొంతెమకోరికల్ కోరినేని
యిపక స్తోఁబోల బిడఁబోల దీరు దివియ
బేను రాకున్న తెర్లికుల్ పెళుచు లండ్రు.
పాండు. 4. 166.

తరాయఁడు

బిగాఁషు, సన్యాసి
చింతా. 2. 13. పు.

తరాయఁడు, దొంగలమిండఁడు
ఁ జూచుటకు సన్యాసి; దొంగలముతాకు నాయకుఁడు.

ర్మ నదురుగుండా పికట బెదురు లేక
ఘండవచ్చుఁ బేదయులుకు దకిట
మణి గోచిపాఁతరాయఁడు దొంగల
ఖండఁ డనెడు మాట మేలు దెలిసి.
కుచే. 3. 47

సంతకంతకు మత్సరం బతిశయిల్లె
గురువు‌తో గ్రుద్దులాట చేకూఱె నిపుడు.
త్రిశంకు. అం. 2. పే. 17

గుల్లపఱుచు

నాశముచేయు, ఏదియు లేకుండ చేయు, అవమానపఱచు.

ద్వి. బోయబొంకులు బొంకి పోయెదో లేక
మాయప్పు నేఁటితో మాన్పి పుచ్చెదవొ
నిను నేఁడు ముఖమున నెత్తురుఁ గ్రామి
కాని గుల్లపఱుపక కాలికికి రావు.
హరిశ్చ. 2 భా. 165

గువ్వకుత్తుక

హీనస్వరము.

ద్వి. నెవ్వగఁ గుందుచు నీరస్నానములఁ
గ్రొవ్వి బల్లురె గువ్వకుత్తుక పడక.
హరి. ద్వి. 2 భా

గువ్వకరిగొను

చుట్టుకొను. (గలగల మను)

క. అచ్చోటి తీర్థవాసులు
వచ్చి తగునె నీకుఁ బుణ్యవాహిని నిటు వా
క్రుచ్చితి వని వడి నందఱు
గచ్చ కదలినట్లు గువ్వకరిగొని తిట్టఁగ.
జై. 4. 72

గోడబారు

ప్రహరి (సరిహద్దులోనిది)

సీ. పుష్కరత్వము వాని ముంగొంగుబంగారు
కూహకత్వము వాని గోడబారు.
రామలిం. 12.

గోడపెట్టు, చెంపపెట్టు

ప్రహరి. (సరిహద్దులోనిది.)

ఆలుమగలు పోట్లాడికొని, ఆలు మగనిచెంపపైఁ గొట్టె నఁట. ఆ వ్రేటుధాటి కతఁ డదరిపోయి గోడపైఁ బడ రెండవ చెంపన బలముగ గోడదెబ్బ తగిలెనఁట. అంత నాతఁడు దాడ తడవికొనుచు గోడపెట్టు, చెంపపెట్టు నాదే ? అనె నఁట.

అటు, ఇటు, పోటు అని భావము.

ఆ. తలఁప నెమరుదమ్ము దెలియనివారికి
జేరి గోడపెట్టు చెంపపెట్టు.
హరిశ్చం (వీర) 3. ఆ. 76 ప.

గోడచేర్పు

జడుఁడ

ద్వి. సుకవాసి పనిపంద చూపుగుజ్జంబు
మామిడిక్రింది సోమరి మేదకుండు
భూమితుంటరి యెనుబోతుపై వాన
మొండరి చల్లచప్పుడు గోడచేర్పు.
హరిశ్చ. 2 భా.

గోడుపోసికొను

ఉసురుపోసికొను

వ...... పాపజాతికానా! కన్నులు దెరువని పాపనిపై నీలాపనిందలు గడియించి యానిసువు గోడు పోసికొంటి వందులానీ కేమి గలిగెనే?

సారం. 3. 217

సీ. గీ. లంజతల్లు లనఁగ లక్షింపఁగా నిట్టి
కట్టిడులకు నలువ కరుణలేక
బ్రాఁతి మాలినట్టి బ్రతుకులు నిడుపుగాఁ
జేసి విటులగోడు వోసికొనియె.

కవిక. 4. 110

వ......ఈక్రూరుని చేతులు వెండికొండక్రిందఁ జిక్కినవాఁడట్టె యుడంగ ద్రొక్కి నుగ్గునూచంబు సేయక మరల వరంబులిచ్చి హరుండు దమ గోడుఁబోసికొనె ననువారును.

ఉ. రా. 4. 94

గోడుకూడుచు

అవస్థపడు

తే. ఎద్దు పోట్లాడి కొమ్ముల నెత్తి వేయ
నేదె లోకదికుల్ నెలఁగఁగ గ్రేపుదల్లు
లాస్థ దన్నంగ నమ్మహావస్థచేత
గోడిగై పుట్టియును గోడు కుడువవలసె.

హంస. 5. 42

తే. కోపమా లేదు నీరార్చు గోడవ యెఱుఁగ
గడ్డి వేయఁడు కవణంబు కానివావి
జంబుకాధీశ చూడు మీ చాయ నేను
గుఱ్ఱమై పుట్టి యీగోడు గుడువవలసె.

శుక. 3. ఆ. 153 పే.

క. 2. కుందుచు మొఱబెట్టికొనుచు గోడు గుడుచుచున్

బసవ. పు. 6. 198

గోదావరిఁ గలుపు

వెచ్చపెట్టు

సీ. విప్రధర్మం బెల్ల వీటబుచ్చి విరాళి
పోకలఁ బో నేర్చితే కుమార
కులము గోదావరిఁ గలిపి వేశ్యాసంగ
మాసచేఁ గావించితే సుపుత్రి

నిరంకు. 2. 83

గోదావరిపాలు జేయు

గోదావరిఁ గలుపు

కవిమాయ నాటకం

గోపనపరుఁడు

అంతరంగిక కార్యనిర్వాహకుఁడు.

వ......సహదేవుం జూచి నీవు మదీయ గోపనపరుండవై
సర్వావస్థలయందును మత్సమీపంబున నిల్చునది.

భార. శాంతి. 1. 378

గోముఖవ్యాఘ్రము

ఆవుముఖముఁగల పులిని చూచి ఆవను భ్రాన్తిచే నితర మృగములు సమీపమునకు రాఁగా నది వానినిబట్టి మ్రింగివేయుచుండును.

చూ. సంస్కృత న్యాయములు 22 పేజి.

పయోముఖ విషకుంభమువలె.

కుత్తుక విసము; నాలుక విసము మాదిరి.

వ...... నేయి పూసినకత్తి యగుటం దెలియక గోముఖ వ్యాఘ్రుం బగుట వివరింపనేరక.

పంచ. వేం. 1 ఆ. 24 పు.

కళా. 6. 267

ఆ. కోఱవి చేతఁ బట్టుకొని చంద్రుఁ డదె వచ్చె
గ్రీష్మసమయభానురీతి మెఱయఁ
దనకు నేల యమృతదామాఖ్య గోముఖ
వ్యాఘ్రు మనఁగ నిట్టివాఁడె సుమ్ము.

కళా. 6. 268

సీ. గోముఖవ్యాఘ్రమై గుదిగొను మాయత్త
వదినగారికి మాఱు పలుకరాదు;

రాధి. 4 ఆ.

శశి (ఉప్ప) 3. 44 పు.

గోరంత

నలుసంత.

క. ఔరా యని జను లెన్నఁగఁ
గూరిమితోఁ దండ్రిమాట గురువాక్యముగా

గోరంతయు జవ దాఁటక
యారాజకుమారచంద్రుఁ డలరఁగ నంతన్.

సారం. 1. 57

గోరంతలు కొండంతలు చేయు

కాసంత దానిని బ్రహ్మాండమంత చేయు. అల్పపు దానిని అతిశయముగ నుడువు.

ఉ. ఎంతకుఁ దెచ్చెనే సరసిజేక్షణ చెంద్రము విందుమీఁద జ
న్మాంతరవర్తనంబు హృదయంబున కిత్తఱి నెచ్చరించి గో
రంతలు కొండలంత లగునట్లుగఁ జేసితి మంచుఁ జేటికా
వాంతసతాళవృంతమృదువాతహిమాంబుకణాళిఁ జేర్చినన్.

ఆము. 5. 77

గోరుచుట్టుపై రోఁకటిపోటు

గోరుచుట్టుపై రోఁకటిపోటు పడినట్లు.
ఒక ఆపదపై భరింపరాని మహాపద యింకొకఁడు పడుట.
ఉన్నది ఉండఁగా ఉపాకర్మ యింకొకటి అనునట్లు.
"అయ మపరో గండస్యోపరి స్ఫోటః" వలె

చూ. సంస్కృతన్యాయములు— 263. పే.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చిన రాజవంశముల్
గూఁకటి వ్రేళ్ళతోఁ బెఱికి గోత్రవధంబును జేసినట్టి యా
వ్రేఁకపుఁగీడు గాక ప్రజ వేచఁ దలంచిన గోరుచుట్టుపై
రోఁకటిపోటు చందముగ రోసి జనుల్ ననుఁ జూచి తిట్టరే.

జైమి. 1. 64

ఆ. సుజనవినుత గోరుచుట్టుపై రోఁకటి
పోటు దాఁకినట్లు పో తలంప
మొదల శోకజలధి మునుగంగ నంతపై
నీవు పల్కినట్టి నిష్ఠురోక్తి.

హరి. 5. 89

క. అటవిఁ బతి బాసి కడు లం
పటములు పడు నన్ను పాము పట్టె నయో య
క్కట గోరుచుట్టుపై రోఁ
కటిపో టనుమాట నిజము గాఁనగ నయ్యెన్.

నలచ. 6. 19

గోవావులకోడెలు

పోట్లావుల కోడెదూడలు.
(గోవావు=గోవ+ఆవు. సాధువుకాని యావు)
కోడెదూడలను నియమించుటే కొంచెము దుష్కరము. అందు పోడుచువానిని నియమించుట మఱింత కష్టము. అట్లే-ఆడఁచివైవ నలవి కానివని భావము.

మ. తలపోతల్ దలలెత్తెఁ దాల్మి సడలెం దాపంబు దీపించెఁ జే
తలు డిందెన్, ధృతి వీడుకోలుగొనియెన్ దైవాఱెఁ గన్నీరు
కోరుకులు గోవావులకోడెలై నిగిడె, సిగ్గుల్ దూరమై
పోయె నగ్గలమయ్యెం దమకంబు పద్మముఖికిం గందర్పుచే
నెంతయున్.

విక్ర. 4. 154

గోవిందలు

నమస్కారములు.

రగడ. సత్యలోకమున సతముగ నెనసిన
విష్ణువునకు గోవిందలు సలుపుచు.

హంస. 4. 213

గోళ్లురాచు

ఒరసికొని కదియు

ఉ. ఆయెల ప్రాయమున్ భవదుదంచితకీర్తియు గోళ్లురాచఁగాఁ
గాయజుఁ డాకెపై సలిగి కత్తులు నూఱుచు నుండు సంతటన్
నీయవలోకనం బాదవ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నవాఁ
డాయెలనాగబోంట్లు తెలియన్ వినిపింతురు నాకు నెంతయున్.

కళా. 7. 35

గౌతముని గోవు

తాకినంతనే క్రిందఁ బడి చచ్చి బ్రహ్మహత్యాదోష మాపాదింపఁ జేయునది.

తే. ఒండొకఁడ వైన నిపుడు నీ పిండియిడమె
బ్రాహ్మణుఁడవౌట మాచేత బ్రదుకుఁ గంటి
తడవఁ బని లేదు నిన్నా గౌతముని గోవ
నుచు వాదించి విడిచిన నాగ్రహించి.

మను. 4. 90

ఘంటాపథము

చాల వెడలుపు గల రాజమార్గము

సీ. తే. 2 వేదశాస్త్రపురాణాది విద్య లెల్ల
దరుణి నీయాన ఘంటాపథంబు మాకు.
నైష. 2.49

సీ. గీ. నడచె దుండీరదేశంబు నడిమిచాయ
గగనఘంటాపథంబునఁ గమలహితుఁడు
పాండ్యభూపాల శుద్ధాంతభవన హేమ
దీర్ఘికలయందుఁ దననీడ తేజరిల్ల.
కాశీ. 1.128

ఘంటాపథముగఁ జెప్పఁగలదు

కొంకు టొంకు లేక చెప్పఁగలదు.

తే. నిదుర మబ్బుననున్న నెన్నెఱిని నెఱను
బోరయఁబోక ఘంటాపథమ్ముగ నిగమములు
వ్యాఖ్యా. చాటు.

ఘటాఘటీలు

చూ. హేమాహేమీలు.

తే. ..... న్నిగమము లోలి నుడువఁజాలుఘటాఘటీలయుండు
నందె వేసినచేయి రామాఖ్యు డనదె
వ్యాఖ్యా. చాటు.

ఘుణాక్షరన్యాయము

ఘుణ మను నొక జాతి పురుగు కఱ్ఱలను దొలువఁ దొలువ నొకపు డది యక్షరముల యాకారముగ నేర్పడును. అది యప్రయత్నముగ నేర్పడినదే కాని పురుగు యొక్క ప్రయత్నముచే గాదనుట.

అప్రయత్నముగ మేలితనము లభించుట.

కం. ప్రతిపద్యముఁ జోద్యముగాఁ
గృతిఁ జెప్పిన నొప్పుఁగాక కృతి నొక పద్యా
బతిమూఢుఁడైనఁ జిత్రతఁ
బ్రతిపాదింపఁడె ఘుణాక్షరన్యాయమునన్.

విక్ర. 1.17

చూ. సంస్కృతన్యాయములు పే. 23

ఘోటకబ్రహ్మచర్యము

ఆ. కదిసిచూడ ఘోటకబ్రహ్మచర్యంబు
పింగళాజపంబు పిల్లిశీల
మజగరోపవాస మల బకధ్యానంబు
నక్కవినయ మిట్టి నయము లెల్ల.

నైజ. 2.19

చూ. సంస్కృతన్యాయములు పే. 23-24

ప్రథమభాగము సమాప్తము.